ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము: ఇరవై ఏడవ రోజు)

సోమవారం, 27 మార్చి, 1989

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

సభా కార్యక్రమము

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, నేను మీ దృష్టికి ఒక విషయాన్ని తీసుకు రాదలచుకొన్నాను. మేము అత్యవసర విషయం మాట్లాడవచ్చు ఉంది. కాబట్టి మీ సమయాన్ని తీసుకోవడం జరుగుతున్నది. మాకు ఈ శాసనసభలో జరుగుతున్న కొన్ని విషయాల మీద, శాసనసభ మీద నమ్మకం పోయేవిధంగా ఉంది. ఇవ్వాళ ఒక పేపర్లో స్పెసిఫిక్‌గా బీఫ్ విప్‌గారు స్పీకర్‌గారి మీద క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్య తీసుకోబోతున్నట్లు వచ్చింది

మిస్టర్ స్పీకర్:- మీకు ఎందుకు?

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:- ముసుగులో గుద్దులాటలాగా ఉంది. మొత్తం అంధ్ర దేశంలో ఏమనుకొంటున్నారంటే, ఈ శాసనసభలో గత నెల నుంచీ ఏ చర్చా జరగడం లేదూ, కేవలం బడ్జెట్ లేకేజ్ మీద గురించి, అనారోగ్యం గురించి చర్చ జరుగుతోంది తప్ప రాష్ట్రంలో ఉన్న సమస్యల గురించి ఏమీ జరగడం లేదు నమ్మకం లేకుండా పోతోంది అనుకొంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- ముందు క్వశ్చన్ అవర్ కానివ్వండి.

శ్రీ సివాచ్ విద్యాసాగరరావు:- మీర మాకు నమ్మకం కలిగించే విధంగా చూడాలి కదా అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- నేను చూస్తాను దెన్ ఐ విల్ డిస్మిస్డ్.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి (గద్వాల్):- అధ్యక్షా, సభలో కొన్ని క్రొత్త కళ్ళు కనిపిస్తున్నాయి. ఎవరు పెట్టారు? ఎందుకు? ఏమిటి?

Mr. Speaker:- We have put a closed circuit T.V. on experimental basis.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- టెలికాస్ట్ చేస్తారా? లేక క్లోజ్డ్ సర్క్యూటా?

మిస్టర్ స్పీకర్:- క్లోజ్డ్ సర్క్యూట్.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు):- ముఖ్యమంత్రిగారు ఈ అసెంబ్లీ వదిలిపెట్టి మద్రాసు వెళ్లిపోయారు? ఎందుకు వెళ్లారు?

Mr. Speaker:- He has written a letter to me requesting that he be permitted to go to Madras. I have permitted him.

ప్రశ్నలు - వాయిదా సమాధానములు.

Mr. Spe

Mr. Speaker:- Q.No. 251 (*10537) is postponed at the request of the Member; and Q.No. 252 (*10586) is passed over.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఎలా పాస్ ఓవర్ చేస్తారు?

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు లేరు కాబట్టి పాస్ ఓవర్ చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఎందుకు లేరు?

Mr. Speaker:- The Minister is not here. When he is not here, whom should I ask? I don't want any interruption in the Question Hour.

Sri Mohd. Jani (Guntur):- Who is the Leader of the House?

Mr. Speaker:- Let the Question Hour be over.

సర్పంచులకు గౌరవ వేతనం

253.

*10994-సర్వశ్రీ సిపాచ్. విద్యాసాగరరావు, ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలకపేట):- పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) సర్పంచులకు గౌరవ వేతనం ఇచ్చే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) అయినో, చెల్లింపదలచిన మొత్తమెంత, దానిని ఎప్పుడు చెల్లించే అవకాశం వుంది?

పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ పి. చంద్రశేఖర్):-

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, సర్పంచులకు గౌరవ వేతనాన్ని చెల్లించడం గురించి ప్రశ్న ఈనాడు సర్పంచులకు ఎస్·సి·, ఎస్·టికి చెందిన సర్పంచులకు కొంత గౌరవ వేతనం ఇస్తున్నారు· అదే విధంగా మరి ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన గ్రామ పంచాయతీలకు కొంత డబ్బు ఇచ్చేది ఉంది· కానీ అసలింతవరకూ డబ్బు ఇవ్వలేదు· రాష్ట్ర బడ్జెట్‌లో లోటు వల్ల ఇవ్వలేకపోతున్నారు· నా రిక్వెస్టు ఏమంటే – గ్రామ సర్పంచులకు 100, 150 రూపాయలు కాక, గౌరవప్రదంగా వారు విధి నిర్వహిస్తున్నారు కాబట్టి నయాపైసా కానీ, రూపాయి కానీ ఇవ్వండి· గౌరవ వేతనానికి ప్రతిపాదన చేస్తారని నేను కోరుతున్నాను·

శ్రీ పి· చంద్రశేఖర్:– ఎస్·సి·, ఎస్·టి·లకు మాత్రం ఇస్తున్నాము· మిగతా వారికి ఇచ్చే ఆలోచన లేదు·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి (నకిరేకల్):– ఇప్పుడు మంత్రిగారు ఎస్·సి·, ఎస్·టి·లకు మాత్రమే ఇస్తున్నాము, మిగతా వారికి లేదంటున్నారు· ఇప్పుడు మండలాభివృద్ధి అధికారికు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లకు, అలాగే మిగతా పబ్లిక్ రిప్రజెంటేటివ్‌లకు ఏదో కొంత గౌరవ వేతనం ఇస్తున్నాము· కొన్ని నోటిఫైడ్ పంచాయతీలకు తప్ప దాదాపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లేకుండా విధి నిర్వహణలో వీళ్ళు డైరెక్ట్‌గా డే అండ్ నైట్ అటెండ్ కావలసిన అవసరం వుంటుంది గనుక వీరికి కూడా గౌరవ వేతనం ఎందుకు యివ్వకూడదని ప్రభుత్వం అనుకొంటున్నది? వీళ్ళకు ఎంతో కొంత యివ్వడంలో తప్పని ఎందుకు అనుకొంటున్నది?

శ్రీ పి· చంద్రశేఖర్·– తప్పని అనుకోవడం లేదు· ఇప్పుడున్న నిధుల ప్రకారంగా ఇస్తున్నాము· ఇదివరకు ఎప్పుడు వారికి యివ్వలేదు గనుక ఆలోచన చేయడం లేదు· ఇక ముందు ఏదయినా అవసరపడితే ఆలోచన చేస్తాము·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– చాలా లో ఇన్‌కమ్ వాళ్ళు గ్రామాలలో ఎన్నిక అయినారు· మంత్రిగారు చెప్పిన ప్రకారమయితే అర్థం అయ్యేది పేదవారు ముందుకు రాకూడదనేది ప్రభుత్వ ఉద్దేశ్యమా? అసలు లో ఇన్‌కమ్ వారికి ఏమీ లేకుండా వుంటే ఎలా? అందుకని వారికి కొద్దిగా అయినా ఇప్పించడానికి ప్రభుత్వం ఇప్పుడయినా పరిశీలిస్తుందా?

శ్రీ పి· చంద్రశేఖర్:– ఇంతవరకు ఆ ఆలోచన లేదు· చూస్తాము·

శ్రీ ఎం· బాగారెడ్డి (జహీరాబాద్):– ఎస్·సి·, ఎస్ టి·లకు ఇచ్చే ఆనరోరియం గ్రామ పంచాయతీ దగ్గరవున్న డబ్బు నుంచి యిస్తున్నారా? లేక గవర్నమెంట్ వాళ్ళకు ఏమయినా చెల్లిస్తున్నదా?

శ్రీ పి· చంద్రశేఖర్:– ఇప్పుడు వారు గ్రామ పంచాయతీ నిధుల నుంచి తీసుకొంటున్నారు· ప్రభుత్వం చెల్లించే ప్రతిపాదనలో వున్నది·

శ్రీ ఎం· బాగారెడ్డి:– మన గ్రామ పంచాయతీల పరిస్థితి ఎలా వున్నదంటే కొన్ని బోర్లు స్క్రీట్ లైట్లు పెట్టుకొనేందుకు కూడా డబ్బులు లేవు· ఏమయినా పనులు చేయించుకోవాలంటే డబ్బు లేదు· వారి డబ్బు వారే తీసుకోండనే ధోరణి గాకుండా ప్రభుత్వం దగ్గర నుంచి వీరికి చెల్లించేందుకు ఏమయినా ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ పి. చంద్రశేఖర్.– ఒక రూపాయి గ్యాంటు వాళ్లకు యివ్వడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):– ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి సంవత్సరం వాటింది. రెండవ సంవత్సరం కూడా నడుస్తున్నది. గ్రామ పంచాయితీలలో నిధులు లేని కారణంగా ఇప్పటి వరకు ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన ఒక్క గ్రామ సర్పంచ్ కూడా గౌరవ వేతనం తీసుకోలేదనేది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? అలాగే యునానిమస్‌గా ఎన్నుకో బడ్డ వాటికి ఏదో ఒక 5 వేల రూపాయల చొప్పున ఇస్తామన్నారు. అది కూడా ఒక్క పైసా యివ్వలేదు. వీటన్నిటిని చెల్లించడానికి ఎప్పటిలోగా ఏర్పాట్లు చేస్తారు? కనీసం మార్చి 31వ తేదీలోగా అయినా ఏర్పాట్లు చేస్తారా?

శ్రీ పి. చంద్రశేఖర్:– మొదటి ప్రశ్న మా దృష్టికి రాలేదు. రెండవ ప్రశ్న సపరేట్ క్వశ్చన్ వున్నది. ఆల్‌రెడీ పోస్టింగ్ వున్నది. దానిలో ఆన్సర్ ఇస్తాము.

శ్రీ ఎం. ఓంకార్:– మొదటి ప్రశ్న ప్రభుత్వ దృష్టికి రాకపోవడం ఏమిటి? ఎన్ని సార్లో మేము ఈ శాసనసభలో తీసుకువచ్చాము. జనరల్ డిస్కషన్ సందర్భంలో స్పెసిఫిక్ క్వశ్చన్ కూడా వేశాము.

మిస్టర్ స్పీకర్:– అప్పుడు వారు లేరు గదా?

శ్రీ ఎం. ఓంకార్:– ఇప్పుడు వచ్చినారు గదా. ఇంతవరకు వారు ఒక నెల జీతము కూడా తీసుకోలేదు. మార్చి 31వ తేదీలోగా అయినా లేకపోతే ఏప్రిల్ 1వ తేదీలోగా అయినా ఎప్పుడు ఏర్పాటు చేస్తారో హామీ యివ్వాలి

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అవర్‌లో హామీ ఎలా ఇస్తారు?

శ్రీ పి. చంద్రశేఖర్:– మొదటి ప్రశ్న గురించి మాత్రం ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఇప్పుడు సభ్యులు చెబుతున్నది తెలుసుకొంటాను. రెండవ ప్రశ్న ఆల్‌రెడీ పోస్ట్‌పోన్ అయినది దాని ఆన్సర్‌లో ఇస్తాను.

శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి (లక్కిరెడ్డిపల్లి):– ఇప్పుడు పార్లమెంట్‌లు, అసెంబ్లీలు, కోఆపరేటివ్ సొసైటీలు వున్నాయి. ఇక్కడ ఎస్.సి., ఎస్.టి.లే గాకుండా అందరికి గౌరవ వేతనం ఇస్తున్నాం గదా! అలాంటప్పుడు గ్రామ పంచాయితీలకు కూడా గౌరవ వేతనం ఇవ్వే దానికి ఎందుకు అభ్యంతరం? ఇది సమంజసమైనది కాబట్టి ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి ఏర్పాట్లు చేయలేరా? ఎప్పుడు చేస్తారు?

శ్రీ పి. చంద్రశేఖర్:– అభ్యంతరకరమని చెప్పలేదు – ఆలోచన లేదని చెప్పాను.

శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి.– అవసరం ఎందుకు లేదు. వున్నది.

ఉక్కు కర్మాగారంకోసం వడ్డూడివద్ద భూమిని సేకరించిన రెవిన్యూశాఖ అధికారులపై ఫిర్యాదు

254– 10547–సర్వశ్రీ ఎన్. జనార్దనరెడ్డి (సంతనూతలపాడు):– ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్), కె. ఆదెన్న (సంతనూతలపాడు):– రెవిన్యూశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియ

(అ) విశాఖపట్టణంలోని, ఉక్కు కర్మాగారంకోసం భూసూకరణ ప్రత్యేకాధికారి, స్పెషల్ గ్రేడు డిప్యూటీ కలెక్టరు, ప్రత్యేక డిప్యూటీ తహసిల్దారు, ప్రత్యేక సర్వేయరు, వడ్డపూడి గ్రామంలో బేదఖలు చేసినట్లుగా భావింపబడుతున్న 269 మంది గుడిసెవాసుల బాబితాను తయారుచేసి ఐదవ్వేలక్షల రూపాయలను కాజేయడానికి ప్రయత్నించిన విషయం వాస్తవమేనా;

(ఆ) వ్రేన పేర్కొన్న ఐదుగురు అధికారులవ్రేన ఎ·సి·బి· కేసు దాఖలుచేసిందా;

(ఇ) అయినచో, వారివ్రే శాఖాపరంగా తీసుకున్న చర్యవివరాలెవ్వి;

రెవిన్యూశాఖ మంత్రి (శ్రీ డి· వీరయ్యచౌదరి):–

(అ) ఉక్కుఫ్యాక్టరీకి రైలు సౌకర్యాన్ని కల్పించడానికి వడ్డపూడి గ్రామానికి చెందిన రెవినర్యూ సర్వే నెం· 99/2, 99/3 లలోని 0·92 సెంట్లు విస్తీర్ణంగల భూమిని భూసేకరణ చట్టంలోని 4(1) విభాగం క్రింద ప్రాథమిక ముసాయిదా ప్రకటనను ప్రచురణ కోసం ప్రత్యేక అధికారికి పంపినారు· అందులో 270 మంది వ్యక్తుల పేర్లు ఉన్నాయి· ఇది అనుమానాస్పదంగా ఉన్నందున ప్రత్యేక అదికారి విచారణ కోసం ఉత్తరువు చేశారు· అవినీతి నిరోధకశాఖ కూడ ఈ విషయంవ్రే విడిగా విచారణ చేపట్టింది·

(ఆ) అవినీతి నిరోధకశాఖ పరిశీలించిన తరువాత, ప్రాథమిక నివేదిక పంపింది· ఎట్టి కేసులు దాఖలు చేయలేదు·

(ఇ) ప్రత్యేక అధికారి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టరును అక్కడ నుండి బదిలీ చేయడ మయింది· తుది నివేదిక అందిన మీదట అవసరమయిన చర్యతీసుకోవడం జరుగుతుంది·

ఎ·సి·బి· వాళ్లు 22–2–89వ తేదీన వారి నివేదికను పంపారు·

శ్రీ కె· అదెన్న:– ఇది ప్రత్యేక అధికారిగారికి విచారణకు ఉత్తర్వు జారీచేశామన్నారు· ఎ·సి·బి వారు కూడా దీని మీద దర్యాప్తుచేశారన్నారు· ఇందులో ప్రత్యేక అధికారి విచారణ ముందు జరిపారా? అసలు ఎ·సి·బి· వారు దర్యాప్తు జరపడానికి గల కారణాలు ఏమిటి? ప్రత్యేక అధికారి విచారణ పూర్తి అయితే ఆ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించారా? ఆ రిపోర్టును సభముందు ఉంచుతారా?

శ్రీ డి· వీరయ్యచౌదరి:– ఎక్విజేషన్‌కు సంబంధించి నోటిఫికేషన్‌చేసిన తరువాత దీనిలో అనుమానాస్పదమైన ఉద్దేశ్యాలు ఉన్నాయని వాటిని వివరణంగా తెలుసొనేదాని కోసం ఎంక్వయిరీ చేయమని ఆదేశాలు జారీచేసినట్లు ఈ ప్రశ్నవేసిన తరువాత అక్కడున్న జాయింట్ కలెక్టరుగారు పంపిన నివేదికలో సమాచారం యిచ్చారు· అయితే ఇదే సందర్భంలో తీవ్రమైన ఆరోపణలు వచ్చిన తరువాత ఎ·సి·బి· వారు రంగంలో దిగినప్పుడు, వారికి రికార్డ్స్ హాండోవర్ చేసినప్పుడు ఈ నివేదిక మధ్యలోనే వారియొక్క విచారణ ప్రత్యేక అధికారియొక్క ఆదేశంమేరకు చేయబడిన విచారణ ఆగిపోయింది· వారు ఆ విచారణ కొనసాగించలేదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు (వింతలపూడి):– మిత్రులు అదెన్నగారు వేసిన ప్రశ్న చాలా···

Mr. Speaker:- Mr. Vidyadhar Rao, is it your maiden supplimentary question?

Sri K. Vidyadhar Rao:- Sir, you have given me a maiden opportunity.

Mr. Speaker:- There cannot be any maiden opportunity.

Sri K. Vidyadhara Rao:- Sir, the question is very clear. I would like to know whether this Special Officer had initiated any enquiry, if so, whether he had submitted a report. If he had submitted a report, what are the contents of the report? Whether the enquiry initiated first by the Special Officer or by the A.C.B.? If the Special Officer had initiated the enquiry, why was he transferred from that place? You would have taken action on the Officer who has initiated enquiry under Section 4 (1).

శ్రీ డి. వీరయ్యచౌదరి.– ఇప్పుడు జాయింట్ కలెక్టరుగారు పంపిన రిపోర్ట్‌లో ప్రత్యేక అధికారిగారు విచారణకోసం ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు, కాని ఫైల్‌లో ఎక్కడా లేదని ఎ.సి.బి. వారు చెప్పడం జరిగింది.

శ్రీ కె. విద్యాధరరావు.– వాస్తవం ఏమిటో చెప్పాలి. ఎ.సి.బి. వారు ప్రతి ఆఫీసర్ మీద ఇలాంటి నిరాధారమైన ఆరోపణ చేయడం చివరకు ఏదీ పైనలైజ్ అవకపోవడం జరుగుతూ ఉన్నది.

శ్రీ డి. వీరయ్యచౌదరి:– వాస్తవం అంటే విచారణ చేయమని కలెక్టరుగారు కిందివారికి చెప్పినట్లు నివేదికలో వచ్చింది. అయితే ఆ విచారణ పూర్తికాలేదు. ఎందుకంటే రికార్డ్స్ అన్నీ కూడా పరిశీలన నిమిత్తమై ఎ.సి.బి. వారికి స్వాధీనంచేశాము. ప్రత్యేక అధికారిగారు ఆదేశించినట్లుగా ఇలాంటి ఎంక్వయిరీ జరగలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– ఇది వాస్తవంకాదు. మంత్రిగారు తప్పుడు సమాచారం అందించారు. స్పెషల్ ఆఫీసర్ కిందియర్‌కట్‌గా రిపోర్ట్ పంపించడం జరిగింది. అది వారు తెలుసుకుంటే వారికి పూర్తిగా స్పష్టం అవుతుంది. స్పెషల్ ఆఫీసరే కాన్సిల్ చేయమని చెప్పడం జరిగింది. వాస్తవం ఏమిటంటే స్పెషల్ ఆఫీసర్‌కు సంబంధంలేని విషయంలో స్పెషల్ ఆఫీసర్‌మీద నిందలువేసి వాస్తవంగా ఎంక్వయిరీ చేసిన వాళ్లమీద ఇంతవరకు ప్రభుత్వం ఇలాంటి చర్యతీసుకోలేదు. ఇది కేవలం స్పెషల్ ఆఫీసర్‌మీదనే తీసుకోవడం జరిగింది. వాస్తవంగా స్కాండిల్‌లో ఇన్‌వాల్వ్ అయిన వారి మీద చర్యతీసుకోలేదు. మంత్రిగారు మరొకసారి రికార్డ్స్ తెప్పించుకొని స్వయంగా పరిశీలిస్తే వాస్తవాలు బయటకు వస్తాయి.

శ్రీమతి ఎ. భానుమతి (విశాఖపట్నం-I):– విశాఖ కర్మాగారానికి సంబంధించిన నిర్వాసితులకు ఆర్. కార్డులు ఇచ్చారు. ఆ.ఆర్. కార్డులు ఇచ్చిన వారి మీద ఇప్పుడు ఎంక్వయిరీ జరుపుతున్నారు. అక్కడ చాలా అలజడిగా ఉన్నది చాలా మంది ఉద్యోగాలు వేస్తున్న వారందరికి ఉద్యోగాలుఇస్తామే పరిస్థితి ఉన్నది. ఇక్కడ అధికారుల అండదండలు లేకుండా ఈ బోగస్ ఆర్. కార్డులు బయటకురావు. ముందు అక్కడున్న అధికారులను సస్పెండ్‌చేసి వారిని ఉద్యోగాల నుంచి తీసివేయడం కాసే, కోర్టులలో కాన్సిల్ చేయడంకానీ

చేస్తే బాగుంటుంది· లేకపోతే విశాఖపట్టణంలో ఉన్న వేదప్రజలందరు కూడా చాలా అవకతవకలు జరిగాయన్న ఆందోళనతో ఉన్నారు· ఇంత లాంగ్ డిస్మెన్స్‌లో ఎందుకు ఎంక్వయిరీ చేయవలసివచ్చింది? ముందు ఆఫీసర్స్‌మీద చర్యతీసుకోకుండా లబ్ధిదారుల మీద చర్యతీసుకోవడం ఎంతవరకు సమంజసం? దీని క్రింద మన రెవిన్యూ మంత్రిగారు సరైన సమాధానం చెప్పాలి·

శ్రీ డి· వీరయ్యచౌదరి:– దీనిలో అయిదుగురు అధికారులు ఇన్వాల్వ్ అయినట్లు ఎ·సి·బి· వారు చెప్పారు· అయిదుగురిలో ఇద్దరు రిట్మెర్ అయినారు· ముగ్గురు మాత్రం సర్వీసులో ఉన్నారు· ఆ ఇద్దరిమీదా శాఖాపరమైన చర్యతీసుకోమని చెప్పడం జరిగింది· మరొక విషయం ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ సర్వీసెస్‌కి సంబంధించి, వారిపై చర్య తీసుకోవడం విషయంలో లబ్ధిదారులపై చర్యతీసుకొనే ప్రసక్తిలేదు· కారకులైన వారిపైన వాస్తవాలు తెలుసుకొని ఎ·సి·బి· ఫైనల్ రిపోర్టు ఆధారంగా ప్రభుత్వం చర్యతీసుకోవడం జరుగుతుంది·

శ్రీమతి ఎ· భానుమతి:– ఆఫీసర్స్‌కి ఎఫెక్ట్ అయితే తప్ప, ఇటువంటివి జరగవు· అక్కడ అలోమని ఏడుస్తున్నారు· రూ· 10 వేలు, రూ· 20 వేలు ఒక్కొక్కరు ఖర్చు పేశామన్నారు· డబ్బు ఖర్చుపెడితే పెట్టనివ్వండి· కానీ ఇటువంటి పరిస్థితిలో వారిని ఏ ఏటిలో వదులుతారు? ఆఫీసర్స్‌కి ఎఫెక్ట్ కాకుండా, బోగస్‌కార్డుల విషయంలో ఏవిధమైన చర్య తీసుకోరాదని మనవిచేస్తున్నాను·

శ్రీ డి· వీరయ్యచౌదరి:– ఇది రెండవసారి జరిగింది అంతకుముందు ల్యాండ్ ఎక్విజిషన్ విషయంలో ప్రొసిజర్‌లో డిలే అయి, రెండవసారి బేకప్‌చేస్తే ఈ కాన్సిక్వెన్సెస్ వచ్చాయి· మొదటి దానిలో, 1985లో నోటిఫికేషన్‌చేస్తే, అప్పుడు కూడా 208 మంది క్లెయించేశారు· వారికి నష్టపరిహారం కావాలని అక్కడ ఉన్నట్లుగా 25 మంది హాట్స్ కన్‌స్ట్రక్షన్స్ అక్కడ ఉన్నట్లు చెప్పారు సబ్సిక్వెంట్‌గా నోటిఫికేషన్‌లో ఎడిషనల్‌గా 270 మంది అని వచ్చింది·

శ్రీ పి· అప్పలనాయుడు (పరవాడ).– ఈ ఉక్కుకర్మాగారం భూమి ఎక్విజిషన్ నా నియోజకవర్గంలో కూడా జరిగింది· కొన్ని గ్రామాలను తరలించడం జరిగింది· ఐదుగురు అధికారులు ఇన్‌వాల్వ్ అయినట్లు మంత్రిగారు చెప్పారు· ప్రైమాఫేసీ ఉందని ప్రత్యేకాధికారి రిపోర్టు ప్రకారం తెలిసిందా? ఎ·సి·బి· ఎంక్వయిరీ తెలిసిందా? రిట్మెర్ అయిన వారు ఇద్దరు ఉన్నట్లు చెప్పారు· వారి పేర్లు ఏమిటి? ఉద్యోగంలోగల వారి పేర్లు ఏమిటి? ప్రైమాఫేసీ ఉన్నట్లు కనుగొనబడగానే, వెంటనే అధికారులను సస్పెండ్‌చేసి, ఎంక్వయిరీ చెయ్యాలికానీ, అధికారులను అక్కడే ఉంచి ఎంక్వయిరీచేస్తే న్యాయం జరగదు· మంత్రిగారు విచరణ ఇవ్వాలి·

శ్రీ డి· వీరయ్యచౌదరి:– ఎ·సి బి ఎంక్వయిరీలోనే దీని గురించి చెప్పారు డిపార్ట్ మెంటల్ ఎంక్వయిరీ జరిగే సందర్భంలో రికార్డ్స్ హాండోవర్ చేశారు కనుక ప్రత్యేకాధికారి ఆదేశం ప్రకారం జరగలేదు· దీనిపైన జాయింట్ కలెక్టరు నివేదిక పంపారు ఎప్పుడయితే మొదటిగా వారిని బదిలీ చేయమన్నారో, అప్పుడే బదిలీచేయడం జరిగింది ఇద్దరు రిట్మెర్ అయినారు· ఎ·సి బి· నివేదిక ప్రకారం చర్యతీసుకోవలసిన సందర్భం ఉంది·

శ్రీ సి· నర్సిరెడ్డి (మఖ్తల్):– ఎ సి బి· ఎంక్వయిరీ అన్నారు· అసలు ఆ రిపోర్టులో ఏముంది? అధికారుల ఇన్వాల్‌మెంట్ ఏమేరకు ఉంది? ఏమేరుకు ప్రభుత్వ డబ్బు నష్టపడింది? ఏ బేసిస్ మీద ఎ·సి·బి· ఎంక్వయిరీ వేశారు?

శ్రీ డి· వీరయ్యచౌదరి:– కొంతమంది స్వాధీనంలో అక్కడ స్క్రిప్చర్స్ ఉన్నట్లు, అదేవిధంగా పునరావాసం కోసం, వేరే సరుపాయాల కోసం రూ· 60 లక్షల వ్యయం అవుతుంది అనే ఉద్దేశ్యంతో పత్రికలలో రావడం, తద్వారా ఎ·సి·బి·ని ఆదేశించడం జరిగింది· ఎ·సి·బి· వారు చెప్పినట్లు, బదిలీచేయడం జరిగింది· గత నెలలో వారి నివేదిక వచ్చింది· అది పూర్తిగా పరిశీలించి, ఏవిధమైన చర్యలుతీసుకోవాలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది·

శ్రీ పి· అప్పలనాయుడు:– నా ప్రశ్నకు సమాధానం రాలేదు· అయిదుగురు అధికార్ల పేర్లు అడిగాను· రిట్నర్ అయిన వారి పేర్లు, ఉద్యోగంలోగలవారి పేర్లు చెప్పాలి· ఏ ఎంక్వయిరీ ప్రకారం ప్రాయిమాఫేసీ ఉన్నట్లు,కనుగొనబడింది? సమాధానంరాలేదు·

శ్రీ డి· వీరయ్యచౌదరి:– ఎ·సి·బి· విచారణలో ఉద్దేశపూర్వకంగా దురుద్దేశంతో చేశారని వారు భావించారు· ఆ ప్రకారం వారు కొన్ని సూచనలు చేశారు· ముగ్గురు అధికారులు రిట్నైర్‌కావడంవల్ల వారి సూచనల ప్రకారం చర్యతీసుకోలేకపోయాము·

మిష్టర్ స్పీకర్:– ఏ బేసిస్ మీద ఎ·సి·బి· వారు టేక్‌అప్‌చేసుకున్నారు అని అడుగుతున్నారు·

శ్రీమతి ఎ· భానుమతి:– ఎంక్వయిరీ పూర్తి అయ్యేవరకూ ఆర్డర్స్ కాన్సిల్ చేయకుండా ఉంటే విధానం చూడండి·

శ్రీ డి· వీరయ్యచౌదరి:– పూర్తిగా పరిశీలించిన తరువాతనే చర్యతీసుకోవడం జరుగుతుంది·

శ్రీ సి· నర్సిరెడ్డి:– పేపర్‌లో వస్తే, ఎ·సి·బి· ఎంక్వయిరీవేస్తే ఎట్లా?

మిష్టర్ స్పీకర్:– నేను మంత్రిగారిని అడిగాను· రిప్లయి వచ్చింది· ప్రతి పేపర్ రిపోర్టుమీద చర్యతీసుకుంటారా అనేది వేరే విషయం· గవర్నమెంటుకు వదిలివేయండి· నో ఫర్‌దర్ సప్లిమెంటరీస్?

వడ్డీని మాఫీచేసినందున సహకార కేంద్ర బ్యాంకులకు చెల్లింపులు

255–

*10914–సర్వశ్రీ సి· విఠల్‌రెడ్డి (నర్సాపూర్), జి· యాదగిరిరెడ్డి (రామన్నపేట), యు· నారాయణరావు (ముషుగోడు):– సహకార శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఎ) 1987 జూన్ 30వ తేదీలోగా తిరిగి చెల్లించిన, ఋణములపై వడ్డీని మాఫీ చేసినందుకుగాను కేంద్ర బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలను చెల్లించవలసియున్న విషయం వాస్తవమేనా

(ఆ) అయినచో, సదరు మొత్తాన్ని చెల్లించుటకు తీసికొన్న చర్యలేవి?

సహకార శాఖమంత్రి (శ్రీ జి· సూర్యారావు):–

(అ) కాదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ సిహెచ్· విరల్‌రెడ్డి:– అధ్యక్షా, 1987, జూనవ్ 31వ తేదీలోగా బ్యాంకులకు చెల్లించవలసిన పరపతి చెల్లిస్తే, వడ్డీ, అపరాధపు వడ్డీ కూడా ఉండదని ప్రభుత్వం ప్రకటించిన మాట వాస్తవమా? కాదా? కొన్ని కేంద్ర సహకార బ్యాంకులకు ఇవ్వవలసిన రియేంబర్స్‌మెంట్ ఎంత? ఎంత ఇచ్చారు? వివరాలు చెబుతారా?

శ్రీ జి· సూర్యారావు:– 1986వ సంవత్సరంలో రైతులు కట్టవలసినది కడితే వడ్డీ మాఫీచేస్తారా అన్నారు, ఇది వాస్తవమే· 1986 సంవత్సరానికి ఉన్నదుపంజీ పాత బాకీలు 1987 సంవత్సరం, జూన్ 30లోగా కడితే వాటి మీద గల వడ్డీ మాఫీ అవుతుంది· అది తిరిగి చెల్లించడం జరిగింది· రూ· 82 కోట్లు ఆ మొత్తము· ఆ రూ· 82 కోట్లు కూడా ప్రభుత్వమే భరించింది· దానికనుగుణంగా బ్యాంకులకు ఇవ్వవలసినది కేవలం రూ· 28 లక్షలు మాత్రమే అని మనవిచేస్తున్నాను

శ్రీ సిహెచ్· విరల్‌రెడ్డి:– ఇచ్చిన రాయితీ ప్రకారం ప్రాథమిక సహకార బ్యాంకులు, ఎగ్రికల్చర్ బ్యాంకులు రైతుల నుంచి అసలు తీసుకొని వడ్డీని మాఫీచేశారా? కేంద్ర సహకారం బ్యాంకులకు చెల్లించవలసినది రియేంబర్స్ చేశారా లేదా? ఎంత మొత్తం చేశారు?

శ్రీ జి· సూర్యారావు:– ఆ పద్దు క్రింద 82 కోట్ల 28 లక్షల రూపాయలు మేము ఇచ్చినటువంటి రాయితీవల్ల ప్రభుత్వం చెల్లించవలసివచ్చింది· అదేవిధంగా 80 కోట్ల రూపాయలు మేము కేంద్ర బ్యాంకుకు ఇవ్వడం జరిగింది· పోతే 28 లక్షల రూపాయలు మాత్రమే మేము దానికి సంబంధించిన బ్యాంకుకు ఇవ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను·

శ్రీ పి వెంకటపతి (సత్తెనపల్లి):– ఈ సంవత్సరం మార్చి 31వ తేదీలోపల చెల్లించిన రైతులకు మాత్రమే వడ్డీ రాయితీలు వర్తిస్తాయనే ప్రభుత్వ నిర్ణయాన్ని జూన్ 30వ తేదీ వరకు పొడిగించాలని అనేక వేల విజ్ఞప్తులు ప్రభుత్వానికి అందాయా? ఆ విజ్ఞప్తులను ప్రభుత్వం ఆమోదించిందా? దానిపైన ప్రభుత్వం ఏమి చర్యతీసుకున్నది?

– శ్రీ జి· సూర్యారావు:– ప్రజలనుంచి, రైతులనుంచి అనేక వేల విజ్ఞప్తులు మాకు రాకపోయినా గౌరవసభ్యులు ఇదే హౌసులో అనధికార తీర్మానం ద్వారా ప్రవేశపెట్టి మా దృష్టికి తీసుకొనిరావడం జరిగింది· అది ప్రభుత్వ పరిశీలనలో ఉందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను

శ్రీ పి· వెంకటపతి:– మార్చి అయిపోతున్నది· అసలే రోజులు బాగుండలేదు· పరిశీలన అంటే ఎలాగ? దానిని ఎప్పుడు పరిశీలన చేస్తారు? 3,4 రోజులలో సమావేశం

అయిపోతున్నది· మాకు సమాధానం ఎప్పుడు చెబుతారు? ఈ సమావేశం ముగిసేలోపే అటువంటి ప్రకటన చేస్తారా?

శ్రీ జి· సూర్యారావు:– దానిని గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని మనవిచేసాను·

శ్రీ పి· వెంకటపతి:– ఈ సమావేశంలో ప్రకటిస్తారా·

మిష్టర్ స్పీకర్:– మంత్రిగారూ, మీకు ఈ సమావేశంలో ప్రకటించడానికి వీలు కలుగుతుందా చెప్పండి·

శ్రీ జి· సూర్యారావు:– రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు అన్నీ అనుకూలంగా ఉన్నాయి· మేము అనేక జిల్లాలు తిరిగాము· రైతులకు పంటద్వారా రాబడివస్తుంది· రైతులందరూ బాకీలుకడుతున్నారు· దీనిని వాయిదా వేయవలసిన అవసరంలేదు కాని·····

శ్రీ పి· వెంకటపతి:– ఆ పంటలు అమ్ముకునే వ్యవధికోసం దానికి జూన్ 30 వరకు వాయిదావేయండి· ఇంకొక పంటవరకు వాయిదా ఇమ్మని అడగడంలేదు· తక్కువ ధరకు అమ్ముకునే అవసరంలేకుండా జూన్ 30వ తేదీవరకు ఆ అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను·

శ్రీ జి· సూర్యారావు:– దీనిమీద గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు, మేము ఒకసారి ఆలోచించి ఏమి చేయాలనే విషయంలో రేపు, ఎల్లుండో నిర్ణయం తీసుకుంటామని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎ· ధర్మారావు:– 85 కోట్ల రూపాయలమేరకు వడ్డీ మాఫీచేసామని మంత్రిగారు అన్నారు· ఈ 85 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఎపెక్స్‌కుకాని నాబారు కు కాని ఎప్పుడు రిఎంబర్సు చేసారు? ఎప్పుడెప్పుడు ఎంతెంత మొత్తం రిఎంబర్సు చేసారో చెబుతారా? ఎందుకంటే ఈ అమౌంటు ఇంకా రూ· 50 కోట్లవరకు రిఎంబర్సు కాలేదని నాబార్డువారు ఎపెక్స్ బ్యాంకుకు క్రెడిట్ లిమిట్ రూ· 50 కోట్లు తగ్గిస్తున్నారు· ఎపెక్స్ నాబార్డు వారు అయా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులకు తగ్గిస్తున్నారు, ఆ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులవారు కన్‌సరండు సింగిల్ విండో సొసైటీలకు తగ్గిస్తున్నారు· ఈరకంగా క్రెడిట్ లిమిట్ 50 కోట్ల రూపాయలు తగ్గిపోయింది· ప్రభుత్వం రిఎంబర్సు చేసిందనేది వాస్తవం కాదని మా అభిప్రాయం· అది ఎప్పుడు రిఎంబర్సు చేసారు? కరువు కంటిన్యూ అవుతున్నప్పుడు అప్పులు చెల్లించాలనడం అన్యాయమని ఇదివరకు మనవిచేసాను· వడ్డీ మాఫీ చేసినప్పుడు వడ్డీ మాఫీచేసాము అని చెప్పి అసలు వసూలు చేసుకొనేవారు కాని ఫలానా తేదీలోగా అసలు కడితే వడ్డీ మాఫీచేస్తామనే కండిషన్సులేవు గతంలో· కొత్తగా మేమే చేసామని అంటున్నారు· 1977లో ఒకసారి వడ్డీ మాఫీచేయడం జరిగింది· గతంలో వడ్డీ మాఫీచేయడమే కాకుండా కండిషన్సు లేకుండా చేసారు· అలాగే మీరు కూడా అసలు తీసుకొని వడ్డీ వదిలివేస్తారా?

శ్రీ జి· సూర్యారావు:– 1987–88, 1988–89వ సంవత్సరాలలో వడ్డీ రాయితీ మొత్తం 82 కోట్ల రూపాయలు మేము ఎపెక్స్ బ్యాంకు ద్వారా నాబార్డుకు రెమిట్ చేయడం జరిగింది· ఈ నెల 31వ తేదీవరకు ఈ రాయితీ ప్రకటించడమనేది జరిగింది· ఆ విషయంలో ఏరకమైనటువంటి ఇంకొక నిర్ణయం తీసుకునే అవకాశంలేదని మనవిచేస్తున్నాను

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు. ఈ ప్రశ్నకు సంబంధించినది కాకుండా దానికి భిన్నంగా చర్చ జరుగుతున్నది. The budget provision shows 25 crores but Minister says 94 crores, how is it...

Mr. Speaker:- The Minister has replied. If you are not satisfied there are other provisions (to seek information).

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట):- అధ్యక్షా, ఇంతకుముందు రెవెన్యూ దగ్గర ఫోర్సుబుల్‌గా ఈ రాయితీ ఇచ్చిన జి.ఓ. ముట్టలేదని మొత్తం కలెక్టుచేసారు. ఆ మొత్తం కట్టినవారికి అది తిరిగి ఇస్తున్నారా? ఈ సంవత్సరం పంటలు పండాయని మంత్రిగారు అన్నారు. తెలంగాణా ప్రాంతంలో - వరంగల్, కరీంనగర్ జిల్లాలో ఈ సంవత్సరం ఈల్డ్ బాగుండలేదు. వరిపంట 30 బస్తాలు వచ్చేది 10 బస్తాలకన్నా ఎక్కువ పండలేదు. ప్రత్తి 10,12 క్వింటాల్సు వచ్చేది 3,4 క్వింటాల్సు కన్నా ఎక్కువ పండలేదు నోటీసు లేకుండా ఫోర్సుబుల్‌గా రెవెన్యూలనుంచి వసూలు చేయడంవల్ల కరీంనగర్ జిల్లాలో సత్యనారాయణ రెడ్డిగారు చనిపోయారు. వరంగల్‌లో నా నియోజకవర్గంలో ఎరుకల మల్లయ్య ఇంటికో బలవంతంగా వసూలుచేసారు ఆయన కాళ్లుపట్టుకొని తెల్సువారి ఇస్తామని అన్నాపోని పరిస్థితి దాపురించింది. నా గ్రామంలో 20 మంది వడ్డ కుమ్మరివారులోను తీసుకున్నవారు మంత్రిగారిని కలియడానికి వచ్చారు నోటీసు లేకుండా ఫోర్సుబుల్‌గా వసూలుచేస్తున్నారు.

Mr. Speaker:- You are deviating from the main Question. The question is simple - it is about payment to the needy.

శ్రీ వి. శ్రీరాములు:- ఆ రెవెన్యూలు కట్టిన డబ్బు వాపస్‌చేస్తారా?

Mr. Speaker:- I cannot give so much time to one Question. The members may consider my difficulty also.

శ్రీ జి. సూర్యారావు:- అధ్యక్షా, ఫోర్సుబుల్‌గా వసూలుచేస్తున్నారనడం వాస్తవం కాదు. గౌరవసభ్యులు నా దృష్టికి తేసుకొని వచ్చిన వెంటనే వరంగల్ జిల్లా అధికారులతో మాట్లాడి ఫోర్సుబుల్‌గా బకాయిలు వసూలు చేయడానికి ప్రయత్నించవద్దని చెప్పడం జరిగింది.

(ఇంటరప్షను) (ఇంటరప్షను)

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- ఇది చాలా ముఖ్యమైన విషయం, అధ్యక్షా...

Mr. Speaker:- You cannot ask like that. You put a separate question. I will admit Calling Attention tomorrow. You give it and I will admit it. You cannot combine certain things.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఒక చిన్న ప్రశ్న....

మిష్టర్ స్పీకర్:– అట్లా అయితే నేను అందరికి అవకాశం ఇవ్వాలి....

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఇది రైతులకు సంబంధించిన విషయం....

మిష్టర్ స్పీకర్:– సమాధానం రాలేదంటూ ఇంకొక సప్లిమెంటరీ అడగడం సరైనది కాదు – I will allow half an hour discussion for it.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఇది తప్పు సమాచారము....

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఈ వడ్డీ మాఫీ 30 జూన్ 1987 వరకు ఇచ్చింది – దాని ఉద్దేశం పేదవారికి లాభం కలిగించాలని – కానీ కేవలం పెద్ద రైతులు ఈ సౌకర్యం ఉపయోగించుకున్నారు – పేదవారు కట్టలేదు – వారు వడ్డీతో సహా కట్టవలసిన అవసరం ఉంది – ప్రభుత్వం ఆలోచించే పేదవారికి....

Mr. Speaker:– You, take loans. You do not pay the loans in time.... that is not the way as to how to deal it.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఎవరికి సహాయం అందించాలని అనుకున్నామో వారికి అంద లేదు....

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– 92 కోట్ల రూపాయల ఇంప్లికేషన్ రికరింగ్ అండ్ నాన్‌రికరింగ్ ప్రభుత్వంమీద పడింది – కోపరేటివ్ సొసైటీలకు రీయంబర్స్‌చేస్తే . .

మిష్టర్ స్పీకర్:– డిమాండ్సులో మాట్లాడండి....

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:– 20 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో చూపించారు – జీతాలు ఇవ్వలేకపోతున్నారు – వెంటనే రీయంబర్స్ చేయమని మీరు మంత్రికి డైరక్షను ఇవ్వండి.

(జవాబు లేదు)

హుజూర్‌నగర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నిధుల దుర్వినియోగం

256–

*11056–ఎక్స్–సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, ఎ. లక్ష్మీనారాయణ (మిర్యాలగూడ), పి. వెంకటపతి, పి. రామయ్య (నీడుమోలు):– సహకార శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్లగొండ జిల్లాలోని హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 1978 సంవత్సరము నుండి లక్షలాది రూపాయల దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు బాధ్యులైన వ్యక్తులపై మరియు రికార్డులు భద్రంగా ఉండేటట్లు చూడటానికి తీసుకున్న చర్య ఏమి,

(ఇ) నేరస్థులకు సహాయం చేయటం కోసం గతంలో మోసానికి పాల్పడిన ఒక వ్యక్తిని ప్రత్యేక విచారణాధికారిగా నియమించిన విషయం కూడా వాస్తవమేనా?

శ్రీ జి· సూర్యారావు:–

(అ) హనుమాన్‌జంక్షన్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి చెందిన రసాయనిక ఎరువుల అమ్మకంలో రూ· 65,865/– మేరకు నిధులు దుర్వినియోగం అయినట్లు కనుగొనడం జరిగింది·

(ఆ) ఈ నిధుల దుర్వినియోగంలో ఆ సంఘానికి చెందిన మాజీ బ్రాంచరరు, ఇద్దరు మాజీ ఉద్యోగులకు ప్రమేయం ఉన్నట్లు 1984, నవంబరులో అందిన విచారణ నివేదికలో వెల్లడయింది· మిర్యాలగూడ డివిజనల్ సహకార శాఖ అధికారి ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 60వ విభాగం క్రింద నిందితులకు సర్‌చార్జ్ నోటీసులు జారీచేశారు· నిందితులైన ఆ అధికారులు సమర్పించిన సంజాయిషీలను పరిశీలించిన తర్వాత, నిధుల దుర్వినియోగానికి బాధ్యతను సక్రమంగా నిర్ణయించలేదని డివిజనల్ సహకార శాఖ అధికారి అభిప్రాయపడ్డారు· అందువల్ల ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద మళ్లీ కొత్తగా విచారణ ప్రారంభించవలసినదిగా నల్గొండ జిల్లా సహకార శాఖ అధికారి ఆదేశించారు· ఆ విచారణ ఇంకా పూర్తికాలేదు·

(ఇ) కాదండి·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– నాకు అర్థంకాలేదు– మంత్రి చెప్పింది ఏమిటి నాకు అర్థం కాలేదు – 1984లో ఒకసారి ఎంక్వయిరీ చేశారు – 1984 నుంచి ఇంతవరకు అయన నుంచి డబ్బు రాబట్టడానికి, చర్య తీసుకొడానికి గానీ నోటీసు ఇచ్చి మాట్లాడకుండా ఉరుకున్నారు· ఈ నోట్‌షీట్ ఇప్పటివరకు ఆడిట్ కాలేదు· ఈ నోట్‌షీట్ ఏ పరిస్థితిలో ఉంది చెపుతారా? చర్య ఎందుకు తీసుకొలేదు ముందు చెప్పండి·

శ్రీ జి· సూర్యారావు:– మొట్టమొదట 1983వ సంవత్సరంలో స్కాములు అనే సి·ఎన్·ఆర్· ద్వారా ఎంక్వయిరీ చుయించడం జరిగింది· అయన సర్కిల్ పద్ధతిలో ఎంక్వయిరీ చేయలేదగిన అభిప్రాయం పై అధికారులకు కలిగిన తరువాత రాధాకృష్ణ అను అధికారిని వేయడం – అయన సర్‌చార్జ్ నోటీసులు ఇవ్వడం – రిప్లయ్ వచ్చాక, అధికారి సర్కిల్ రికార్డు పూర్వకమ్మైన ఎంక్వయిరీ చేయలేదని పై అధికారులు ఇంకొక ఎంక్వయిరీ వేయడం – అది ఇప్పుడు ఎంక్వయిరీలో ఉంది· ఈ సమస్య 1983లో ఉత్పన్నం అయింది· అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రత్యేకమ్మైన అధికారులు శ్రద్ధతీసుకుంటూ దుర్వినియోగం జరిగిందని కనుక్కొవడం జరిగింది· ఉద్యోగుల మీద ఏక్షను తీసుకొవడం జరిగింది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– 1983లో ఫ్రాడ్ కనుగొనడం జరిగింది· 1984లో నోటీసులు ఇచ్చారు· అయన అప్లికేషన్ పెట్టడంతో ఇది బాగాలేదని మళ్లీ ఇంకొక ఎంక్వయిరీ – అయన ఇంకొక అప్లికేషను పెట్టాడు – మళ్లీ ఇంకొక విచారణ జరుగుతున్నది – ఎప్పటికీ విచారణ జరుగుతూనే ఉంటుంది· అయన ఒక అప్లికేషను పెడుతూ ఉంటాడు, మళ్లీ ఇంకొక ఆఫీసరును వేస్తూ ఉంటారు – ఇది ఎప్పటికీ జరుగుతూనే ఉంటుంది·····

మిస్టర్ స్పీకర్:– గత మార్చి నుంచి ఈ కోపరేటివ్ సొసైటీ గురించి ప్రశ్నలు వావడం, వీర్చించడం జరుగుతున్నది. ఆఫీసర్లకు చిత్తశుద్ధి లేదని అనుకొవాలి లేక అసమర్థులై ఉండాలి. 1983 నుంచి విచారణ జరుగుతూఉంది. 1989లో ఉన్నాం – ఇంకా ఎంక్వయిరీ అంటే – వారు రిజైన్ కావడం, కొత్త కల్ప్రిట్స్ రావడం జరుగుతుంది. ఇది ఎప్పటివరకు జరుగుతుంది?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– వారు ఆడిట్ గురించి కూడా చెప్పలేదు.....

శ్రీ జి సూర్యారావు:– రికార్డ్స్ పరిశీలించాక నాకు కూడా బాధకలిగింది – ఒక నెలలో చర్య తీసుకుని నివేదిక రాఘవరెడ్డిగారికి తెలియజేస్తాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఆడిట్ బ్యా కాలేదు – ఒక నెలలో అంటే ఎలా?

శ్రీ వి. వెంకటపతి:– అసలు ఈ ప్రశ్న వేసినప్పుడే – అటువంటి సమాధానంతో – నెల రోజులకు అని చెప్పబోయే సమాధనంతో ప్రభుత్వం రావాలి – ఆత్మగౌరం, ఆత్మాభిమానం గాని ప్రజలపట్ల పక్షపాతం – అని చెప్పుకునే ప్రభుత్వం అటువంటి సమాధానంతో సభ ముందుకు రావాలి – ఈ సమాధనం ఏమిటి? – 1978 నుంచి జరుగుతున్న నిధుల దుర్వినియోగం విషయం ఇది – 1984 నవంబరులో నివేదిక అందింది. మళ్ళీ విచారణ జరిగింది. ఆ విచారణ తరువాత తేలకపోతే విచారణ – అప్పుడూ తేలలేదు – ఇప్పుడు మళ్ళీ ఇంకొక విచారణ – ఇప్పటి విచారణ ఏ పరిస్థితిలో ఉంది? ఏ ఒక్క విషయం చెప్పకుండా గందరగోళంగా చెప్పడం – ఆయన గందరగోళ పడి మమ్మల్ని గందరగోళం చేస్తే ఎలా? నిధుల దుర్వినియోగం విషయంలో – విచారణ ఇంత కాలం జరగడంవల్ల మిగతా వారు కూడా రిజైన్ అవడానికి – ఇంకా ఖాళీ ఇస్తే నేరస్థులు చాలామంది రిజైన్ అయిపోయారు. యింకా మిగిలిన వారు ఒకరిద్దరు ఎవర్నైనా ఉంటే వారు రిజైను కావలసి ఉంటే ఆ సమయం కావసి వచ్చి ఊరుకున్నారా? యిటువంటి బాధ్యతాయుతంగా లేనటువంటి సమాధానాలు స్వీకరించడానికి అనమానకరంగా ఉంటుంది....

మిస్టర్ స్పీకరు:– నేను కూడా చెప్పాపను....

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:– వారు చెప్పారు, మీరు చెప్పారు, వారు విన్నారు...

శ్రీ వి. వెంకటపతి:– యికప్పెవాడు చెప్పవలసిందే....

మిస్టరు స్పీకరు:– ప్రజలు నిర్ణయిస్తారు....

శ్రీ వి. వెంకటపతి:– యిటువంటి హామీలు ఎన్నో మరుగున పడి ఉన్నాయి. ఈ నెలము అయ్యేలోగా మా మారు వెళ్ళి అంటే సత్తెనపల్లి వెళ్ళి మంత్రిగారు మంచినీటి పధకం తూసి వస్తామని చెప్పారు. 31వ తేది లోగా వెళ్ళి వస్తారా మంత్రిగారూ యిటువంటి హామీలు ఎన్నో మరుగున పడి ఉన్నాయి.

శ్రీ జి· సూర్యరావు.– నేను గందరగోళంగా ఏమీ సమాధానం చెప్పలేదు· నేను కూడా తమరు వ్యక్తము చేసినట్లుగానే బాధను వ్యక్తము చేశాను· ఉన్న రికార్డులు పరిశీలించిన పిమ్మట నేనుకూడా బాధను వ్యక్తముచేశను· గతములో నేను ఏమీ హామీలు యివ్వలేదు·

శ్రీ పి· వెంకటపతి:– మంత్రివర్గము అంటే సమిష్టి బాధ్యత·

శ్రీ జి· సూర్యారావు:– నేను ఎంక్వైరీ జరిపి నెల లోపల చర్యలు తీసుకుంటాను·

శ్రీ ఎ· లక్ష్మీనారాయణ:– 11–2–1988వ తేదిన సహకార శాఖ నుంచి ఆర్డరు పంపిన మాట వాస్తవమేనా? అంతకుముందు అమరారం సొసైటిలో 40 వేల రూపాయలు గల్లంతుచేసిన వ్యక్తి విచారణ కమిటీలో నియమించిన మాట వాస్తవమేనా?

శ్రీ జి· సూర్యారావు:– అదే డివిజనులో పని చేసే అధికారులను ఎంక్వయిరీ చేయవమ్మ అంటే తీసివేయడం జరుగుతుంది·····1983 సంవత్సరముల స్రెదులు, సి·యన్·ఆర్· 1984 సంవత్సరములో రాధాకృష్ణారావుగారు, సి·మన్·ఆర్· 1989 సంవత్సరములో కృష్ణమాచారి, సి·యన్·ఆర్· ఉన్నారు· ఇప్పుడు నారాయణరావుగారు – వారితో తప్పుడు పనులు ఏమ్మెనా జరిగాయని అంటే – వేరే అధికారిని ఎవరిన్నెనా పిలవనంటే వారిని పంపి నెల రోజుల లోపల ఎంక్నెయిరీ జరిపించుతాను

శ్రీ పి· వెంకటపతి:– కాదండి అని మంత్రిగారు (సి) క్లాజుకు సమాధానం యిచ్చారు· ఆవేదంగా వారికి సర్టిఫికెట్ యిచ్చారు·

శ్రీ యన్· రాఘవరెడ్డి:– జాయంట్ రిజిస్ట్రారు చేత ఎంక్వయిరీ జరిపించండి·

శ్రీ జి· సూర్యారావు:– జాయింటు రిజిస్ట్రారుచేత ఎంక్నెయిరీ చేయింపుతాను·

టియ్యం టోకు వ్యాపారాన్ని కర్నకపరిషత్తులకు అప్పగింపుట

257–

*9477 సర్వ శ్రీ వై·ఎస్· రాజశేఖరరెడ్డి (పులివెందుల), పి జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్), ఎం·వి· మైసూరారెడ్డి (కమాలాపురం), ఆహార, పౌరసరఫరాలశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదారా;

(అ) టియ్యం టోకు వ్యాపారాన్ని రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర కర్నకపరిషత్తుకు అప్పగించిందా;

(ఆ) సదరు పథకాన్ని అమలు చేయుటకు అంచనా వ్యయమెంత,

(ఇ) బహిరంగ మార్కెటు ధరలను స్థిరీకరణ చేయుటకు తీసికొనదలచిన చర్యలేవి?

ఆహార, పౌరసరఫరాల శాఖామాత్యులు (శ్రీ జి· నారాయణప్ప).–

(అ) లేదండి·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) బహిరంగ మార్కెటు ధరలను అదుపుచేయడానికి లేవీలేని బియ్యాన్ని రాష్ట్రం లోపల విడుదల చేయడం జరుగుతుంది.

డా యం.వి. మైసూరారెడ్డి:– బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలుపెరిగిన దృష్ట్యా ఆ విషయంలో ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో తెలియాలి అనే ఉద్దేశ్యంతో ఈ ప్రశ్న వేశాను. రాష్ట్రములో 1987–88 సంవత్సరములో బియ్యం నిలువలు ఎంత? ఓపెన్ మార్కెట్‌లో అవసరాలు ఎంత? యఫ్.సి.ఐ. సివిలు సప్లయిస్ ద్వారా లేవీ ఎన్ని టన్నులు చేశారు? 1987–88 సంవత్సరములో బ్లాక్‌డర్ను ద్వారా ఎన్ని లక్షల టన్నులు యితర రాష్ట్రాలకు ఎగుమతి చేశారు? బియ్యం టోకు వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రకర్షక పరిషత్తుకు అప్పగిస్తుందని ముఖ్యమంత్రిగారు స్వయంగా పత్రికలలో ప్రకటన చేశారు. యిప్పుడు మంత్రిగారు సమాధానంలో లేదని చెబుతున్నారు. తరువాత చంద్రబాబు నాయుడుగారు కర్షక పరిషత్తు ఛైర్మనుగా ఉండడానికి అనర్హులు అని కోర్టు తీర్పు యిచ్చిన దృష్ట్యా ప్రభుత్వం కర్షక పరిషత్తుకు అప్పగించాలనే ప్రతిపాదన విరమించుకున్న మాట వాస్తవమేనా?

శ్రీ జి. నారాయణప్ప:– గౌరవనీయులైన సభ్యులు సభలో యిక్కడలేని వారి గురించి అడిగారు. అది ఎంతమాత్రం కాదు. టోకు వ్యాపారాన్ని కర్షక పరిషత్తుకు అప్పగించాలంటే వారు నిర్వహించాలంటే చాలా యిబ్బందులు ఉన్నాయి. యిబ్బందులు అన్నీ పరిశీలించిన తరువాతనే నిర్ణయం తీసుకుంటాము. టోకు వ్యాపారం చేయాలంటే అనేక సమస్యలు ముడిపడి ఉన్నాయి. ఈ సమస్యలన్నీ అధిగమించి, అధికోత్పత్తి విషయంలోను, మార్కెట్ ధరలు నిలకడమీదను కర్షకపరిషత్తు తీసుకోవడం అనేది ఆధారపడి ఉంది కనుక సహకరించినట్లయితే అప్పుడు ఆలోచించడానికి వీలు ఉంటుంది. ధాన్యం కొనుగోలు చేయాలంటే కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం లేవీ విధానం అనుసరించవలసి ఉందనే విషయం గౌరవ సభ్యులకు తెలుసు. కర్షక పరిషత్తు తీసుకోవడం అనేది యివన్నీ చక్కదిద్దే ప్రయత్నం చేసినప్పుడే ఈ ఆలోచన చేయడం జరుగుతుంది. 1987–88 సంవత్సరములో యఫ్.సి.ఐ. వారు 15,20,000 టన్నులు వేశారు. మిల్లర్లు 14,05,000 టన్నుల బియ్యము యితర రాష్ట్రాలకు పంపించడం జరిగిందని మనవిచేస్తున్నాను. సివిల్ సప్లయిస్ యితర రాష్ట్రాలకు పంపించడంలేదు. తీసుకున్న దానిని రాష్ట్రములోపలనే విడుదల చేస్తున్నారు.

డా. యం.వి. మైసూరారెడ్డి.– మంత్రిగారు నేను చేసిన సప్లిమెంటరీలు వ్రాసుకోలేదు అనుకుంటాను. రాష్ట్రములో ఉత్పత్తి అవుతున్న బియ్యం నిల్వలు ఎంత? సివిల్ సప్లయిస్, యఫ్.సి.ఐ. వారు సేకరించిన లేవీ ఎంత? యితర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి యిచ్చిన పర్మిట్లు ఎంతకు యిచ్చారు. ఎందుకు నేనే యీ ప్రశ్నవేశాను అంటే డీమిలన ఓపెన్ మార్కెట్‌లో ఉన్న బియ్యం నిల్వలు తెలుస్తాయని నేను ఈ ప్రశ్నవేశాను.

శ్రీ జి. నారాయణప్ప:– 1987–88 సంవత్సరములో లేవీ యఫ్.సి.ఐ. వారు 15,20,000 టన్నులు వేశారు. 15,20,000 టన్నులకు పర్మిట్స్ యిచ్చారు. కాని

మిల్లర్సు 14,05,000 టన్నులు మాత్రమే ఎగుమతి చేశారు· రాష్ట్రములో 65 లక్షల టన్నులు ఉత్పత్తి అవుతున్నది· ఈ సంవత్సరము పంట బెల్టులు బాగానే ఉన్నాయి· మిల్లర్సు 6,57,000 టన్నులు పి·డి·యస్·యన్· యిచ్చిన తరువాత వొక్కాయారు చేసిన దానికి పర్మిట్స్ యివ్వడం జరుగును· రబీపంట బాగానే ఉంది· హోక్యూరుమెంటు 16,50,000 టన్నులు చేశారు· తరువాత డిస్ట్రిబ్యూషనుకు వీడుదల చేస్తారు·

శ్రీ ఎ· ధర్మారావు (దుగ్గిరాల):– వరిధాన్యం ఉత్పత్తి రాష్ట్రములో అవసరానికి మించి 50 పర్సంటు ఎక్కువ యీ సంవత్సరం ఉత్పత్తి జరిగింది· ధాన్యం ధర క్వింటాల్ 160 రూపాయలు సెంట్రలు గవర్నమెంటు యీ సంవత్సరం నిర్ణయించింది· అంతకంటే మార్కెట్‌లో కూడా ధాన్యం ధర పలకడంలేదు· 160 రూపాయలు ధాన్యం ధర క్వింటాల్ ఉంటే బియ్యం ధర క్వింటాల్ 320 రూపాయలు రెబ్బింపుచేసి అమ్ముతున్నారు· ఎందుకు జరుగుతున్నది· ఈ విధంగా? రైతులకు గిట్టుబాటు ధర దొరకడంలేదు· ఎక్కడ జరుగుతున్నది ఈ మోసము, ఈ బీస – అది కనుక్కోవాలి· రైతులకు గిట్టుబాటు ధరలేకుండా కన్‌స్యూమర్‌కు డబుల్ రేటులో బియ్యం దొరకడం జరుగుతున్నది· ఈ చోకు వ్యాపారాన్ని కర్షక పరిషత్తో లేక యింకొక ఏజెన్సీ ద్వారా గవర్నమెంటు టేక్‌ఓవర్ చేసుకుని రైతుకు గిట్టుబాటు ధర యిప్పించేలాగున కన్‌స్యూమర్‌కు మార్కెట్‌లో సరసమైన రేటుకు బియ్యం దొరికే విధంగా, యితర రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి కాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

శ్రీ జి· నారాయణప్ప:– బియ్యం ధర, ధాన్యము ధరలను కేంద్ర ప్రభుత్వము నిర్ణయించిందని ఇదివరకే చెప్పాను· కామన్ వరి ధర రూ· 160లు క్వింటాల్ ఉంది· ఫయిన్ వెరయిటీ రూ· 170లు ఉంది· సూపర్‌ఫైన్ రూ· 180 కేంద్ర ప్రభుత్వము నిర్ణయించిన మద్ధతు ధరకంటే తక్కువకు కొనడానికిగాని, ఎక్కువకు కొనడానికి గాని వీలులేదని కేంద్ర ప్రభుత్వ విధానములోనే ఉంది· ఒకవేళ తక్కువ ధరకు కొంటే, ప్రభుత్వమే ధాన్యాన్ని కొని, మరల ఎఫ్·సి·ఐ· గాని పి·డి·ఎస్· గాని సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటుగాని కొనే ఏర్పాటు చేస్తున్నాము· మార్కెటు ధర ఎక్కువ అవడానికి ప్రభుత్వ మేమీ రైతుకు గిట్టుబాటు ధర – ఒకవేళ ఎక్కువ అయ్యేటట్లుగా ఉంటే మనము కొనాలన్నా ఇబ్బందిగా ఉంటుంది·

శ్రీ ఎ· ధర్మారావు.–నేను అడిగిన ప్రశ్నకు సమాధానము రాలేదు· ప్రభుత్వ దృక్పథం ఏమిటో, ప్రభుత్వ నిర్ణయం ఏమిటో చెప్పవచ్చు కదా? ధాన్యం ధర రూ· 160లు ఉంటే మార్కెటు ధర రూ· 320లు ఉంది· ఈ వ్యత్యాసం ప్రభుత్వానికి తెలుసా?

మిష్టర్ స్పీకర్:– ఒకటి కాంట్రడిక్టరీగా ఉంది· ఎన్నో ప్రభుత్వ అడ్మినిస్ట్రేషన్‌లో మొన్ననే కోపరేటివ్ డిపార్టుమెంటు మూడడం జరిగింది· అన్నీ సక్రమంగా జరగడంలేదు ఇపుడు Is the administration capable of undertaking the entire distribution? అది మీకు నమ్మకం ఉందా? Somewhere something is going wrong.

శ్రీ ఎ· ధర్మారావు:– తరువాత ఓవర్‌హెడ్స్‌వంటివి ఉంటాయి· రెబ్బింపు వ్యత్యాసం ఉంది· ఇది ప్రభుత్వము పరిశీలించిందా?

మిష్టర్ స్పీకర్:– మరల ఓవర్‌హెడ్ చార్జెస్ అనీ అంటున్నారు ఏదో ప్రపోజిషన్ ఇచ్చేది. ప్రభుత్వాన్ని ఇబ్బందిలో పెడితే ఎట్లా? అది కాదు. ఎక్కడో ఏదో ఒక తప్పుంది. అన్వేషణనేసి చెప్పండి.

శ్రీ ఎ. ధర్మారావు:– కనీస్యూమర్ ధర తగ్గించండి, రైతుకు గిట్టుబాటు ధర కలుగజేయడం వీటికి ప్రభుత్వము ప్రయత్నిస్తుందా?

శ్రీ మహమ్మద్ జానీ:– అటు రైతులు, ఇటు కనీస్యూమర్ బాధపడుతున్నారు. మూర్కెట్టులో బియ్యం కేజీ రూ. 5–6 లకు కొనవలసివస్తున్నది. అందువల్లనే ముఖ్యమంత్రిగారే స్వయంగా బియ్యం టోకు వ్యాపారాన్ని ప్రభుత్వపరంగా కర్షక పరిషత్తు ద్వారా తీసుకొంటామని గతంలో చెప్పారు. దాన్ని ఇప్పటికైనా టోకు వ్యాపారాన్ని తీసుకోవడం కోసము రైతుకు గిట్టుబాటు ధర యివ్వడానికి కనీస్యూమర్‌కు సరియైన ధర అందుబాటులో ఉండడానికి ఇప్పటికయినా ప్రభుత్వము ఆలోచిస్తుందా? You must always think in terms of All-India. ఏ రాష్ట్రములోనైనా టోకు వ్యాపారాన్ని స్టేట్ గవర్నమెంటు తీసుకొన్నదా? Has it been done in any State? Then, we can adopt the same thing.

(ఇంటరప్షన్)

శ్రీ జి. నారాయణప్ప:– వారికి ఇంతకు ముందే సమాధానము చెప్పాను.

శ్రీ మహమ్మద్ జానీ:– మన రాష్ట్రాన్ని అన్నపూర్ణయని అంటారు. మనకు కావలసిన దానికంటే, రెట్టింపు బియ్యాన్ని పండించే రాష్ట్రమది పుష్కలంగా పండించే ఈ రాష్ట్రములో కేజీ బియ్యం రూ. 6 లకు కొనవలసిన పరిస్థితి వచ్చింది. ఇటువంటి పరిస్థితిని ఎవాయిడ్ చేయడానికి టోకు వ్యాపారాన్ని కర్షకపరిషత్తు ద్వారా టేకోవర్ చేయడానికి స్వయంగా ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారు. ఇక్కడున్న వారంతా డిమాండు చేస్తున్నారు. అధిక ధరలతో బియ్యాన్ని కొంటున్నాము. ప్రభుత్వమిచ్చే పర్మిట్‌ద్వారా ఒక పర్మిట్‌కు ఐదు వందలు బియ్యం రాష్ట్రము వెలుపల బయటకు పోతున్నవి. ధరలను అదుపు చేయడానికి పర్మిట్‌ను రద్దుచేస్తారా? సాధారణ మార్కెటు ధరను నిరీక్షణ చేయడానికే ఈ ప్రశ్న వేయడం జరిగింది. ధరను అదుపు చేయడానికి, లేవీ బియ్యం రాష్ట్రము లోపల విడుదల చేయడం జరుగుతుందని సింపుల్‌గా సమాధానము చెప్పారు. ఇది కాదు బియ్యం ధర అదుపు చేయడానికి నిర్దిష్టమైన చర్యలు ఏమి తీసుకొంటున్నారు? పర్మిట్‌ను అదుపు చేస్తారా?

మిష్టర్ స్పీకర్:– దీని సారాంశం ఏమంటే, Producer must get better price. పండించిన వారికి మంచి ధరరావలెను. కనీస్యూమర్‌కు అందుబాటో ధరవుండాలి. ఎక్కువ డిఫరెన్స్ ఉండకూడదు. ఈ రెండింటిని సమన్వయంచేసి ఈ సమస్యను ఎట్లా ప్రభుత్వము అర్థంకొంటుంది అనేది అట్లా అడగండి. How much the consumer is paying and how much the producer is paid? Why this difference? ఈ తారతమ్యం ఎందుకుంది? దాన్ని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకొంటున్నది ప్రభుత్వము?...

(ఇంటరప్షన్)

శ్రీ జి. నారాయణప్ప:– కేంద్ర ప్రభుత్వ లెవీ విధానం అనుసరించి, ఆ ప్రకారం మిల్లర్ల నుండి కొన్న తరువాత, మిల్లర్ల నుండి లెవీ విధానంతో ఎఫ్.సి.ఐ.గాని, రాష్ట్ర ప్రభుత్వముగాని, కొనుగోలుచేసి ఆ తరువాత అంతా సమానంగా ఇతర రాష్ట్రాలకు పంపించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి అంతకు మించి చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వ విధానం ఉంది కాబట్టి, దాన్ని మించి ఏమీ చేయడానికి వీలులేదు. పర్మిట్ ఇచ్చే విషయంలో ...

(ఇంటరప్షన్) (ఇంటరప్షన్)

శ్రీ ఎం. బాగారెడ్డి – ఏ వస్తువు ధరయినా, సప్లయి ఎండ్ డిమాండు మీద ఆధారపడి ఉంటుంది ఇక్కడ సప్లయి 15 లక్షల టన్నులు – సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ఎఫ్.సి ఐ. కొంటున్నది. బయటకు 60–65 లక్షల టన్నుల బియ్యం పంపుతున్నారు. మార్కెటులోకి వచ్చే బియ్యం 50 శాతం కంటే ఎక్కువ బియ్యం బయటికి పోతున్నది. అంతేగాని బియ్యం పండడంలేదని కాదు. కేంద్ర ప్రభుత్వము నిర్ణయించిన ధరకంటే ఎక్కువ, తక్కువ తీసుకోడానికి వీలులేదని అన్నారు. రైతుకు వచ్చే ధరకంటే కన్సూమర్ పెట్టే ధర రెండు మూడు రెట్లు ఉంటున్నది. ఎందుకు ఇంత వ్యత్యాసము వస్తున్నది? లైసెన్సు ఇచ్చి బియ్యాన్ని బయటకు పంపుతున్నారు లైసెన్సు ఇచ్చేది ఆపుచేయండి. అప్పుడు సప్లయి పెరుగుతుంది. ధరలు తగ్గుతాయి. మార్కెటులో కెజీ రూ. 5–6లకు అమ్ముతున్నారంటే, అది కేవలం మన పాలసీ డిఫెక్ట్వలన్లనే షార్టేజి లేనేలేదు

శ్రీ జి. నారాయణప్ప:– గౌరవ సభ్యులు సూచించిన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యంతరం ఏమీ లేదు. అయితే ఇది కేంద్ర ప్రభుత్వ లెవీ విధానము – కేంద్ర ప్రభుత్వము వారు ఎఫ్.సి.ఐ. వారికి 15 లక్షల టన్నులు విధిగా ప్రొక్యూర్ చేయాలని విధించారు. అందులో 10 లక్షల టన్నులు రాష్ట్రములో అమ్మడానికి ఇస్తున్నారు. మిగతా 5 లక్షల టన్నులు ఎక్కడికయినా పంపించుకోడానికి.

శ్రీ ఎం. బాగారెడ్డి:– 10 లక్షల టన్నులు ప్రొక్యూర్ చేస్తున్నారు. 10 లక్ష టన్నులు బయటికి పంపిస్తున్నారు. పర్మిట్ సంగతి ఏమిటి?

శ్రీ మహమ్మద్ జానీ:– నేను పర్మిట్ సంగతి గురించి అడిగాను బయటకు [illegible] కంటే ఎక్కువ పోతున్నది. పర్మిట్లను రద్దుచేస్తారా?

(ఇంటరప్షన్)

శ్రీ సి. నర్సిరెడ్డి.– మంత్రుల నుండి సమాధానాలు రావడంలో – అధ్యక్ష, నేను అడిగిన ప్రశ్నకు కూడా సరియైన సమాధానం రావడంలేదు. మంత్రులు సరియైన సమాధానము చెప్పకపోతే ప్రభుత్వము అప్రతిష్టపాలవుతుంది అది ముఖ్యమంత్రిగారికి అగౌరవం అవుతుంది ముఖ్యమంత్రిగారి పేరుపోతుంది. ప్రశ్నను సక్రమంగా అర్థం చేసుకొని మంత్రిగారు జవాబివ్వాలని కోరుతున్నాను. అది ఏమిటంటే ఇప్పుడు బహిరంగ మార్కెట్ చర్యలను అదుపు చేయడానికి లెవీలేని బియ్యాన్ని రాష్ట్రములోపల విడుదలచేయడం జరుగుతుందని చెప్పారు అంటే ఎక్కడ నుంచి విడుదల చేస్తారు? ఈ లెవీలేని బియ్యము ఎంత ప్రభుత్వం దగ్గర ఉన్నది ఎంతెంత విడుదల చేస్తారు?

శ్రీ జి· నారాయణప్ప:– రాష్ట్రంలో పండించే దాంట్లో పోయిన సంవత్సరం సివిల్ సప్లయిస్ 6 లక్షల 50 వేల టన్నులు రాష్ట్రంలో పిడుదల చేయడం జరిగింది· తరువాత ఈ సంవత్సరం అది ప్రొక్యూరుమెంటు సిబిటి అంటే లెవీ విధానాన్ని బట్టి ఎంత వస్తుందో వాటికి మాత్రమే పర్మిట్ ఇచ్చేదానికి ప్రభుత్వానికి అధికారి ఉంది· కలెక్టర్లను ఆదేశించడం జరిగింది·

శ్రీ సి· నర్సిరెడ్డి:– లేవీ లేనిదే అంటే ఏది, ఎక్కడ ఉంది? ఎవరి దగ్గర ఉంది? వాళ్లు ఎక్కడ పిడుదల చేస్తారు? ఈ వివరాలు చెప్పగలుగుతారా?

శ్రీ జి· నారాయణప్ప:– లేవీ అంటే 50 పర్సంటు లేవీ ఇవ్వాలి· లేవీ ఇచ్చిన తరువాతనే వాళ్లు పర్మిట్లను ఇచ్చే దానికి కేంద్ర ప్రభుత్వం లేవీ విధానం ప్రకారం జరుగుతున్నది·

శ్రీ సి· నర్సిరెడ్డి:– ఇప్పటి వరకు ఎక్కడ ఉంది ఆ లేవీలేని బియ్యము? మీరు ఎక్కడ నుండి పిడుదల చేస్తారు?

శ్రీ జి· నారాయణప్ప:– లేవీ విధానం ప్రకారం ప్రభుత్వానికి లేకుంటే సివిల్ సప్లయిస్‌కి ఎఫ్·సి·ఐ·కి ఇచ్చిన దాంట్లో ఎఫ్·సి·ఐ·కి ఇచ్చినది రాష్ట్రం బయటకు పోతుంది· ఇచ్చిన దాంట్లో సమానంగా మిల్లర్సుకి పర్మిట్లు ఇవ్వడం జరుగుతున్నది·

శ్రీ సి· నర్సిరెడ్డి:– తృప్తిపడ్డాను సర్ వారి సమాధానంతో· ఇక అక్కరలేదు·

మిష్టర్ స్పీకర్:– వారు అడిగిన దానికి సూటిగా చెప్పండి· లేవీలేని స్టాకు ఎంత? దాని నిర్వచనం ఏమిటి? ఎక్కడ నుంచి వస్తుంది ఈ స్టాకు? ఇప్పుడు సమాధానం లేకపోతే రేపు చెప్పండి· ఈ ప్రశ్నను మిగతా సమాధానాల కొరకు రేపటికి వాయిదా వేస్తున్నాను· ఇది రేపు వస్తుంది·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– రేపు చెప్పే దాంట్లో దీనికి కూడ చెప్పమనండి· మన అందరి యొక్క ఫీలింగ్స్ఏమిటంటే మార్కెట్‌లోపల కన్స్యూమరుకి తక్కువ ధరలో బియ్యము లభింపచేయాలి అని ఈ క్వశ్చను యొక్క ఉద్దేశము·

Mr. Speaker:– You are foegetting the producer.

Sri D.K. Samarasimha Reddy:– That is paramount. There cannot be any compromise on that. ప్రొడ్యూసర్‌కి గిట్టుబాటు ధరకి అందిస్తూ కన్స్యూమర్‌కి కూడ అందాలి· మధ్యలో మిడిల్‌మెన్ తేనేస్తున్నారు ఎక్కువ భాగము అని సర్వత్రా తెలిసినది· మేము పత్రికలలో చదివాము· నాన్ ట్రైబింగు రైసు మిల్లర్సు అందరు కూడ ఎం·ఎల్·ఏ·లకు రిప్రజెంటేషను ఇచ్చారు· ఈ రాష్ట్రంలోపల కిలో 3 రూపాయలకు బియ్యము అందరికి అందించడానికి మేము సిద్ధముగా ఉన్నాము అన్నారు· అట్లువంటి ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వం దగ్గర ఉందా? దానిని గురించి రేపు చెప్పండి·

శ్రీ ఎం· ఓంకార్:– అధ్యక్షా, ఇందులో తమరు శలవిచ్చినట్టుగా రైతులకు గిట్టుబాటు ధర కొమగోలుదారుకు సరసమైన రేటుకి ఇది అందించడం కోసం ఈవేళ

ఉన్నటువంటి కేంద్ర రాష్ట్ర చట్టాలలో పెపెపెన చూస్తున్నప్పుడు మనకు అది సాధ్యంకాదు అని ఆందోళన కలుగుతున్నది· దీనికిగాను ఒక హామీని వేయండి· అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలిస్తారు· దీనికి ఒక సూచన ఏదైనా ప్రభుత్వానికి ఇస్తారు· జాతీయం చేయాలనా, లేకపోతే సహకార సంస్థలకు ఇవ్వాలా, వికేంద్రీకరణ చేయాలా, లేకపోతే కేంద్ర రాష్ట్ర చట్టాలలో ఏవిధంగా దీనిని తక్కువ చేయడం కుదురుతుంది అని ఆలోచించడానికి ఒక హామీని వేయమని కోరుతున్నాను·

శ్రీ బి· బాల్‌రెడ్డి (కార్వాన్):– మేము రెండుతులకు గిట్టుబాటు ధరదొరకాలనే పని చేస్తున్నాము· దొరకాలి· మరి హైదరాబాదు సిటీలో ఉన్నటువంటి పట్టనవాసులకు మూడింతలు రేటు పెరిగింది· వాళ్లకి ఈవేళ ఆరురూపాయలకు కిలో అమ్ముతున్నారు· హైదరాబాదు నగరములో బియ్యము అమ్మడానికి ఇంతకుముందలు సివిల్ సప్లయిస్ కమీషనరుగారు ఒక ప్రత్యేకమైనటువంటి లేవీవిధానంలో సడలింపు అనేది వారికి ఇవ్వడం జరిగింది· నాన్ ట్రైడింగు వారికి ఆ సివిల్ సప్లయిస్ కమిషనరుగారు అదే పద్ధతిలో ఈవేళ హైదరాబాదు ప్రజానీకాన్ని ఆదుకోడానికి ఈ ధర అదుపు చేయడానికి మూడు రూపాయలకు కిలో బియ్యము అందించడానికి కమిషనరుగారు ఏవైనా ఈ సడలింపు ఈ నాన్ ట్రైడింగు రైస్ మిల్లర్సుకి ఇవ్వడానికి ప్రభుత్వం ఒప్పుకోవడం జరిగింది· అది ఎప్పటిలోగా మీరు అమలుపరుస్తారు· ప్రజలను మీరు ఎప్పటిలోగా ఈ ధరల విషయంలో ఆదుకోగలుగుతారు?

(సమాధానము లేదు)

వ్యవసాయ కార్మికుల కోసం ఎల్·ఐ·సి· ప్రారంభించిన పథకం క్రింద ప్రయోజన గ్రహీతల పేర్లను అందజేయుట

258–

*10535–సర్వశ్రీ ఎస్· వేణుగోపాలాచారి, ఎన్· జనార్ధనరెడ్డి, కె· ఆదెన్న, సి· రామచంద్రారెడ్డి (పాయల్పాడు):– సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వ్యవసాయ కార్మికుల సాంఘిక భద్రతకోసం ఎల్·ఐ·సి· ప్రారంభించిన పథకం క్రింద, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి జిల్లాలో ప్రయోజన గ్రహీతల జాబితాలను రెవిన్యూశాఖ అధికారులు ఎల్·ఐ·సి·కి అందజేయని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు కారణాలెవ్వి?

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి (శ్రీ జి· అప్పల సూర్యనారాయణరావు):–

(అ) లేదండి·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ కె· ఆదెన్న:– లేదు అన్నారు· అంటే అందజేశారనా? అయినచో ఈ వ్యవసాయ కార్మికుల సాంఘిక భద్రతకోసం ఎల్·ఐ·సి· వారు ప్రారంభించినది ఎంత మందికి ఏ జిల్లాలో ఇవ్వడం జరిగింది? ఎంతమేరకు ఉపయోగపడింది?

శ్రీ జి· అప్పల సూర్యనారాయణ:– ఇది కొత్తగా ఏర్పాటు చేసినటువంటి స్కీము· వారు 6 లక్షల 75 వేలు ఉంటారు అనే ఉద్దేశంతో ఈ స్కీము తీసుకోవడం జరిగింది· రాష్ట్రంలో 2,396 క్లెయిమ్సు అందాయి అందితే సుమారు 2,176 క్లెయిమ్సు సెటిల్ అవడం జరిగింది· 55 క్లెయిమ్సు రిజెక్టు అయ్యాయి· 184 పెండింగులో ఉన్నాయి· ఇక పోతే ఎన్యుమరేషన్ అవుతుంది· ఎన్యుమరేషన్ కాకపోయినా సరే ఎలిజిబిలిటీ ఉండేవారు ఎవర్నైనా ఉంటే వారు ఎం·ఆర్·ఓ ఇచ్చేటప్పుడు ఇన్సూరెన్సు కంపెనీకి వారికి సెటిల్ చేస్తుందని తెలియజేస్తున్నాను·

నాగార్జునసాగర్ కుడికాల్వ క్రింద ఖరీఫ్‌పంటకు నీటిని విడుదలచేయుట

259–

*10826–సర్వశ్రీ ఎ ధర్మారావు, ఆర్· వెంగారెడ్డి (నగరి), మహమ్మద్ జాని:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:–

(అ) నాగార్జునసాగర్ కుడికాల్వ క్రింది ఆయకట్టు ప్రాంతంలోని ఖరీఫ్ వరిపంట, నీటిసరఫరా లేనందున పొలంమీది పంట చివరిదశలో దెబ్బతిన్న విషయం వాస్తవమేనా?

(ఆ) ఆ సమయంలో నాగార్జునసాగర్ డామ్‌లో నీరు విరివిగా అభ్యములోవున్న విషయం కూడ వాస్తవమేనా;

(ఇ) అయినచో, నీటిసరఫరా చేయలేకపోవుటకు గల కారణాలేవి?

ముఖ్యమంత్రి తరఫున చిన్నతరహా సాగునీటిపారుదల శాఖామంత్రి (శ్రీ జి· నాగిరెడ్డి)

(అ) కాదండి·

(ఆ) అవునండి·

(ఇ) ఉత్పన్నము కాదు·

శ్రీ ఎ· ధర్మారావు:– అధ్యక్షా, మంత్రిగారు నవంబరులో ఖరీఫ్ పంటకు నీరులేని మాట వాస్తవముకాదు అంటున్నారు· సాగరులో మాత్రము పుష్కలంగా నీరు ఉన్నమాట ఒప్పుకుంటున్నారు· కాని నవంబరు నెలలో అంతకు ముందు పడిన వర్షాలకు వరినాట్లు వేసుకుని ప్రభుత్వం నీరు ఇస్తుంది అన్న ఆశతో కాలువ క్రింద ఉన్న ఆయకట్టు క్రింద ఉన్న భూములే పెంచుకుంటూ అవసరమైనటువంటి టైము నవంబరు నెల వచ్చేటప్పటికి అక్కడ వర్షాలు పోయినాయి· సాగరు నీళ్లులేక వేసుకున్న పైరులు ఎండిపోయాయి చాల పైరులు వెడగొట్టుకోవడం జరిగింది· మళ్లీ వాటిని గ్రావుండునట్లో వేరే క్రాప్సో వేసుకోవలసిన పరిస్థితి కూడ కొన్ని వేల ఎకరాలలో జరిగింది· ఇప్పుడు నాగార్జునసాగరు రైటు కెనాలుకి సంబంధించి ఏదీలేదు అంటున్నారు అది వాస్తవమైన పరిస్థితి కాదు· మంత్రిగారు కరెక్టు ఇన్‌ఫర్మేషన తెప్పించుకోవాలని మనవిచేస్తున్నాను· దానికి కారణాం ఏమిటో కూడ తెలుసుకోవాలి· ఆ రైతులకు నష్టపరిహారము కూడ చెల్లించవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను· ఇకపోతే సప్లిమెంటల్ స్కీము గత మూడు సంవత్సరాల నుంచి కూడ చేస్తాము, చేస్తాము అంటారు తప్ప అమలుజరగలేదు· ఆ సప్లిమెంటల్ స్కీమ్సు

ఏగ్జిక్యూట్ జరగనందువల్ల ఈ నీళ్ళు సరఫరా చేయలేదు అన్నమాట వాస్తవమేనా? ఇప్పటికైనా అవి వెడగొట్టి రెండవ పంటవేసుకున్నారు. ఆ క్రాపు ఇప్పుడు పంటకు వచ్చింది. ఈ పంట అయినా దక్కేంతవరకు ఇంకా 15 రోజులు నీళ్ళు ఇస్తారా ఆ క్రాపుకి?

శ్రీ జి. నాగిరెడ్డి:– ఇప్పుడు నాగార్జునసాగరు కుడికాలువ ఆయకట్టు 11 లక్షల ఎకరాలు ఉంది. అందులో పది లక్షల పైచిలుకు ఎకరాలు ఈసారి సాగు అయింది. ఖరీఫ్‌లో పోతే 4 లక్షల 75 వేల ఎకరాలు వరిపండించినారు; ఈసారి అది ఆల్‌టైం రికార్డు కాకుండా నాగార్జునసాగరులో పుష్కలంగా నీరువున్నా కూడ కుడికాలువ కెపాసిటీ 11 వేల క్యూసెక్కుల డిశ్చార్జ్ ఉన్నది. 11 వేల క్యూసెక్కుల డిస్‌చార్జ్‌కెగాను 11,000 క్యూసెక్కులు డిస్‌చార్జ్‌లో పైరుకు నీరు సరఫరా చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో పైరుకి సరఫరా చేసినట్లు ఇంతకు ముందు ఎప్పుడూ చేయలేదుట అని మా సరఫరా లోపమువల్ల పైరు దెబ్బతిన్నది అన్న విషయాన్ని ప్రభుత్వం అంగీకరించదు అని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:– ప్రస్తుతం ఉన్న క్రాపుకి ఏమైనా సప్లయి చేస్తారా?

శ్రీ జి. నాగిరెడ్డి:– ఇపుడు ఖరీఫ్‌పంటకు సంబంధించి నీరు పుష్కలంగా యివ్వడం జరిగింది ఇంతకుముందు యిచ్చిన నీరుకంటే ఇది ఆల్‌టైము రికార్డు. ఇక రబీ విషయంలో రేపు 29వ తేదీనాడు 304 రూలు క్రింద చర్చ ఉన్నది కాబట్టి అప్పుడు చర్చ జరుగుతుంది.

డా. కె. శివప్రసాదరావు (నరసరావుపేట):– ఇపుడు ఖరీఫ్‌పంటకు నీరుబాగానే అందింది. ఇపుడు నాగార్జునసాగర్ రిజర్వాయరులో నీరు పుష్కలంగా ఉంది కాబట్టి రైతులు అందరూ కూడా రబీక్రింద కూడా పంటలు వేసుకొంటారు. ఇపుడు మార్చి 31న కాలువలు కట్టేస్తామంటున్నారు. ఆ విధంగా అయితే లక్షల రూపాయలు విలువచేసే పంటలు రబీ క్రింద ఎండిపోతాయి.

మిష్టర్ స్పీకర్:– 304 నోటీసు క్రింద 29వ తేదీన హౌస్‌లో డిస్కషన్‌కు వస్తుంది కాబట్టి ఆరోజున సభ్యులు మాట్లాడవచ్చును.

కోర్టులలో తెలుగుభాష ఉపయోగింపుట

260–

*10789–సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం), జి.వి.ఎస్.ఎస్. శివాజీ (నోంపేట):– న్యాయ, వాణిజ్య పన్నులశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కోర్టు కేసులలో తెలుగుభాష నుపయోగించవలెనను ఆదేశాలను అమలుపరచను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసికొన్న చర్య ఏమి?

న్యాయ, వాణిజ్యపన్నుల శాఖమంత్రి (శ్రీ సి. ఆనందరావు) –

(అ) వాస్తవం కాదండి, రాష్ట్రంలోని జిల్లా మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టులలో ప్రభుత్వం నిర్దేశించినమేరకు, తెలుగు అమలుజరుగుతున్నది

(ఆ) ఉత్పన్నం కాదు

శ్రీ కె· ఎర్రన్నాయుడు.– అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారికి మనవిచేసేది ఏమిటంటే క్రింద స్థాయిలో మునిసిఫ్ మేజిస్ట్రేటు కోర్టులలో తెలుగులో అమలుజరగడంలేదు· మంత్రిగారు అమలు జరుగుతోందన్నారు· ప్రభుత్వం యీ తెలుగు అమలుపరచడానికి ఏమి నిర్దేశక సూత్రాలు యిచ్చింది? వాటిని అమలుపరచకపోతే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది?

శ్రీ సి· ఆనందరావు:– 5 సందర్భాలలో తెలుగుభాషలో వాడాలని ఉత్తర్వులు ఉన్నాయి· అవేమంటే మొదటిది సంక్షిప్త విచారణ; సమ్మరీ కేసెస్; జరిపినపుడు అనుమతి యివ్వని కేసులు, నాన్ అప్పీలు కేసులతోనూ, రెండవది, ఒప్పందల, రాజీనామా కేసులు కాంపెన్సేషన్ కేసులు ఎడిక్షన్‌కు, డిస్‌పోజ్ అయిన కేసులు, మూడవది జిల్లా న్యాయస్థానానికి దానికి సంబంధించిన మున్సిసిఫ్ కోర్టుకు జరిగే ఉత్తరప్రత్యుత్తరాలకు· నాలుగవది నేరమునకు సంబంధించిన కేసులు, ఐదవది - భరణం సంబంధిత కేసు అంటే మెన్‌టెన్సు కేసులతో తెలుగులో జడ్జిమెంటు వ్రాయాలని ఆర్డర్సు ఉన్నాయి· దాని ప్రకారం ఆదేశాలు అమలు జరుగుతున్నాయా అని హైకోర్టు రిజిష్ట్రారుకు వ్రాయడం జరిగింది· 7 మార్చి, 1989 నుంచి యీ ఆదేశాలు అమలు జరుగుతున్నాయని రిజిష్ట్రారు జవాబు యిచ్చారు· అన్ని మేజిస్ట్రేటు కోర్టులలో తెలుతుభాషలో అమలు జరుగుతుందని సమాచారం హైకోర్టు రిజిష్ట్రారు పంపించారు·

శ్రీ ఎం· బాగారెడ్డి:– ఇంగ్లీషు బదులు తెలుగులో అన్నీ ప్రారంభించాలనే దానిలో అభ్యంతరంలేదు· కాని తెలంగాణా ప్రజల భాష ఉర్దూలో చదువుకున్న అడ్వకేట్సు ఉన్నారు· కాబట్టి ఉర్దు బాషకు ఎటువంటి ప్రొవిజిషన్ లేకుండా చూస్తారా?

శ్రీ సి· ఆనందరావు:– ఉర్దు వాడడానికి జి·ఓ·లు 587,371 మొదలైనవి ఉన్నాయి· దాని ప్రకారంగా 15 శాతం పాప్యులేషన్ ప్రకారంగా వాటిని అమలుపరచడానికి జి·ఓ·లు ఉన్నాయి· ఆ కాపీలు సభ్యులకు కావలసి ఉంటే పంపిస్తాను·

స్వల్ప వ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు

(20–3–89వ తేదీ నుండి వాయిదా వేయబడినది)

కర్నూలు, అనంతపూర్ జిల్లాల్లో సహకార కేంద్ర బ్యాంకు ఋణాల బట్వాడా

180–ఎ

11057–ఓ–సర్వశ్రీ జి· ప్రతాపరెడ్డి (అళ్లగడ్డ), జె·సి· దివాకరరెడ్డి (తాడిపత్రి), ఆర్· వెంగారెడ్డి, యం· రామిరెడ్డి (తిరుపతి), యం·వి· మైసూరారెడ్డి, కె· రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం), ఆర్· రామయ్య (ఆదోని), వై·యస్· రాజశేఖర్‌రెడ్డి, వి· రాంభూపాల్‌చౌదరి (కర్నూలు):– సహకార శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:–

(అ) రాయలసీమ ప్రాంతంలో, ప్రత్యేకించి కర్నూలు, అనంతపూరు జిల్లాల సహకార కేంద్ర బ్యాంకులు ఎట్టి ప్రమాణాలను పాటించకుండా విచక్షణారహితంగా లక్షలాది రూపాయల ఋణాలను బట్వాడాచేస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు బ్యాంకులకు చెందిన వాహనాలను అధికారులు తమ స్వంత పనులకోసం నిత్యం దురుపయోగం చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) సదరు బ్యాంకులలోని ఖాళీలను అర్హతగల, ప్రతిభావంతులైన అభ్యర్థులతో భర్తీచేయడం జరుగుతున్నదా,

(ఈ) లేనిచో, అందుకు కారణాలెవ్వి?

శ్రీ జి· సూర్యారావు:– అధ్యక్షా, ఇదివరకు తమరు ఆదేశించిన ప్రకారముగా 4 జిల్లాలకు సంబంధించిన బ్యాంకువారి సమాచారము నేను టేబుల్‌మీద పెట్టాను·

THE CHITTOOR DIST.CO.OPERATIVE CENTRAL BANK LTD., CHITTOOR.

ది చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, చిత్తూరు.

PROFORMA-II ప్రొఫార్మా. II

Sl No	Name of the branch and Names of the Societies వరుస సం.	Loans issued during 1987-88 ఋణాల ఇచ్చినది 1987-88				Loans issued during 1988-89 అప్పులు ఇచ్చినది 1988-89			
		S.A.O. స్వల్ప వాయిదా		M.T. Agrl., మధ్య వాయిదా.	Total మొత్తము.	S.A.O. స్వల్ప వాయిదా		M.T. Agrl., మధ్య వాయిదా	Total మొత్తము
		Khariff ఖరీఫ్	Rabi రబీ			Khariff ఖరీఫ్	Rabi రబీ		
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)
1)	Chittoor branch: చిత్తూరు బ్యాంచి :								
	1. Nangamangalam నగమంగళం	1.28	-	1.02	2.30	4.60	1.86	1.99	8.45
తెలుగుయువత అధ్యక్షుడు మండల ఎన్నికలలో తనకు మండలాధ్యక్షునిగా సీటు ఇవ్వలేదని చెప్పి మండల ఎన్నికల తరువాత కాంగ్రెసుకు పోయి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో మా పార్టీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారని చెప్పి మంత్రిగారు ఒప్పుకొన్నాడు వాళ్ళు కాంగ్రెసు పార్టీ అని మంత్రిగారు చెప్పారు కనుక కాస్త వివరణ ఇస్తున్నాను ఆనాటి నుంచీ ఈ మాజీ సర్పంచ్ అయినటువంటి ఎం. నరసింహులుగారు ఆ గ్రామానికి సర్పంచ్‌గా ఉండి గత 6 సంవత్సరాల నుంచీ చేసిన సేవలో మా పార్టీ అభ్యర్థి గెలవడంవల్ల ఇప్పుడు ఈ నరసింహులుగారిని ఖతంచేయాలని మాఫియా గ్యాంగు నరహరి, బాలనారాయణ ఇతరులంతా మంత్రిగారు చెప్పినట్లుగా సెకండ్ షో సినిమా తరువాత దేవరకొండ నుంచి కిడ్‌నాప్‌చేసి తీసుకువెళ్ళి హత్యచేసి నాగార్జునసాగర్‌లో పడేసారనీ, మంత్రిగారు కూడా ఒప్పుకొన్నారు ఆనాడు ఎస్.పి., డి.ఎస్.పి.గారు తీవ్రమయిన స్పందనవలన, సమయస్ఫూర్తి వలన మాకు ఈ శవందొరికింది. ఈ మాఫియా గ్యాంగు చేసిన మాస్టర్ ప్లాన్‌కు ఆ పోలీసుచేసిన ప్రయత్నాలవల్లే ఈ శవం దొరికింది మంత్రిగారు ఒకరినీ మాత్రం అరెస్టు చేయలేదు అన్నారు. ఆ ఒకరిని ఎవరినయితే అరెస్టు చేయలేదో వారు ఎవరు? ఒకరిని అరెస్టు చేసారు. కానీ ఎట్లా చేసారు? ఆయన బ్యాంక్ ఉద్యోగి ఆయన ఇక్కడ హైదరాబాదు నగరంలో ఉండి బాలాగౌడ్ ఎం.పి.గారితో, ఇంకా చాలా చాలా పెద్ద మనుషులతో అప్పుడున్న ఎస్.పి.గారి మీద, ఇప్పుడున్న పోలీసు అధికారులమీద అనేక మంది మీద ప్రెజర్ తీసుకువచ్చి సాక్ష్యాధారాలు లేకుండా చేసి, అతను కోర్టుకి వెళ్ళి ఏంటిసిపేటరీ బెయిల్ తీసుకువచ్చేందుకు ఛాయిస్ ఇచ్చారు ఏంటిసిపేటరీ బెయిల్ తీసుకువచ్చి కోర్టుకు అత్తగారింటికి పోయినట్లు ఉదయం పోయి సాయంత్రం వచ్చాడు. అందుకని మంత్రిగారిని నేను కోరేది ఏమంటే ఏ కోర్టు నుంచో తెచ్చారో ఆ కోర్టుకు వాళ్ళం మినష్టరుగారు అప్పీల్‌చేసి, పిటిషన్‌పెట్టి ఆ కోర్టు దగ్గర పర్మిషన్ తీసుకొని అతనిని పోలీసు కస్టడీలోకి తీసుకొని ఇంటరాగేట్ చేస్తే తప్ప వాస్తవాలు బయటపడవు ఎందుకంటే వాళ్ళు సాక్ష్యాధారాలు లేకుండా ఖతంచేసుకొని మాస్టర్ ప్లాన్‌వేసే మాస్టర్ ఇది కూడా కాకుండా ఆయన బయట చాలా మంది ఎం పి.లతో మన డిపార్టుమెంటులో ప్రెజర్ ఇవ్వి, అక్కడ ఎఫ్.ఐ.ఆర్ లో చార్జిషీటులో పేరులేకుండా చేసుకొనే పరిస్థితి ఉంది కాబట్టి, మీరు కోర్టుకు వెళ్ళి ఏ కోర్టు నుంచో అతను ఏంటిసిపేటరీ బెయిల్‌కు అనుమతి తెచ్చుకున్నాడో అక్కడ మీరు అనుమతి కోరి అతనిని మీ కస్టడీలోకి తీసుకొంటారా? లేదా?

శ్రీ ఏ. మాధవరెడ్డి:- అధ్యక్షా, అరెస్టుకానతని పేరు చెప్పమన్నారు. అది అంజయ్యగారిని అరెస్టుచేయడం జరగలేదు. అలాగే చికిర్యాల నరహరిగారి విషయంలో గౌరవసభ్యులు అడిగినట్లుగా ఏంటిసిపేటరీ బెయిల్ తీసుకురావడం జరిగింది. మనకు అవసరం అనుకొన్నప్పుడు, కావాలనుకొన్నప్పుడు పోలీసుస్టేషనకు పిలిచే అధికారం, వారిని ఇంక్వయిరీ చేయడం, ఇన్వెస్టిగేషన్‌చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది. అవసరం అనుకొంటే పిలిపించడం జరుగుతుంది.

[redacted] చౌహాన్.- అవసరంలేదని గుర్తిస్తున్నారా?

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల విషయములు : (1) నల్గొండజిల్లాకు చెందిన శ్రీ ఎం. నరసింహులును హత్యచేయుట గురించి.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– ఆ విషయాలన్నీ వివరంగా చెప్పినట్లయితే. అక్కడి కేసుకు న్యాయం జరిగేలా చూడవలసిన బాధ్యత కూడా ఉంది.

శ్రీ కె. యాదగిరిరెడ్డి:– అధ్యక్షా, పేర్యాల నరసింహ హత్య చాలా ప్రీప్లాన్డ్‌గా జరిగింది. వారు ఆ రోజు రాత్రి చింతపల్లి మండలం, కురవపల్లి గ్రామం విజయరామి రెడ్డిగారు సర్పంచ్‌గారి ఇంటిలో ఈ బాలనారాయణ – బ్యాంక్ ఎంప్లాయీ బాలనారాయణ అన్న నరహరి వీళ్ళందరూ ఒక మేకపోతును కోసుకొని డిన్నర్ చేసుకొని రాత్రి 11 గంటల వరకూ జయరామిరెడ్డిగారింటిలో ఉన్నారు. చింతపల్లి మండలం, కురవపల్లి గ్రామం నుంచీ రెండు జీపులు తీసుకొని ప్లాన్డ్‌గా ఒక జీపులో పేర్యాల వెళ్ళారు. ఒక జీపు కిరాయికి తీసుకొని ఉంటున్న ఇంటికి దేవరకొండ వెళ్ళారు. ఏదో గుర్తు ఉన్న మనుషులుగా దర్వాజా తట్టారు. నాకు తెలిసిన వాళ్ళు వచ్చారనుకొని, బనీను లుంగీలమీద ఉన్న నరసింహ దర్వాజా తీసాడు. అతని రెండు చేతులూ పట్టుకొని బయటకులాగి నోటిలోబట్టలు కుక్కి అరవకుండా ఎవరినీ పిలవకుండాచేసి, కాళ్ళూచేతులూ కట్టివేసి జీపులో వేసుకొని వోయారు. మల్లేపల్లి చౌరస్తా దగ్గరకు వచ్చేసరికి అయన అరవడానికి ప్రయత్నం చేసినప్పుడు గుడ్డపెట్టి గొంతునొక్కారు. అయనను తీవ్రంగా చిత్రహింసలు పెట్టారు. అయన ప్రాణం పోయింది. నాగార్జునసాగరు రోడ్డులో జీపులో మరణించాడు. నోరు, ముక్కు, చెవులుమూసి, చేతులు, కాళ్ళూ గిరగగొట్టి ప్రాణాలు తీసారు. ప్రధాన కుట్రదారుడు బ్యాంక్ ఎంప్లాయీ నరహరి, తమ్ముడు బాలనారయణ దేవరకొండ సినిమా కాంట్రాక్టర్లు. వారి క్రింద ఉన్న రౌడీలను ఉపయోగించి రెండు జీపుల ద్వారా ప్రీ ప్లాన్‌తో చేసారు కాబట్టి నరహరిని బెయిల్ మీద విడుదల చేయడానిక వీలులేదు. ఈ నరహరిని అరెస్టుచేసి ఇంటరాగేట్ చేస్తారా? రహస్యాలను రాబట్టడానికి తీవ్రమయిన ప్రయత్నం చేస్తారా? ఈ పేర్యాల నరసింహ కుటుంబానికి రక్షణ కల్పిస్తారా? అయన కొడుకును కూడా మర్డర్ చేయడనాకి ప్రయత్నం చేస్తున్నారు. అయన కుటుంబం మీద నిఘావేసారు. సి.పి.ఐ. కుటుంబాల వారిని బెదిరిస్తున్నారు. ఆ కుటుంబాలకు రక్షణ కలుగజేస్తారా? అధ్యక్షా, ఇది తీవ్రమయిన సమస్యగా గుర్తించి, హోంమత్రిగారిని వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఈ సంఘటనలో ఎ.పి.జి. 8995 నంబరు జీపును స్వాధీనం చేసుకోవడం జరిగింది. జీపు డ్రైవర్ మహమ్మద్ గౌస్‌ను కస్టడీలోకి తసుకొని స్టేట్‌మెంట్ తీసుకోవడం జరిగింది. మొదట ఎఫ్.ఐ.ఆర్.లో బాలనారాయణ, నరహరి అని రెండు పేర్లే ఉన్నవి ఇన్‌వెస్టిగేషన్ తరువాత డ్రైవర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం అయితే మిగతా అయిదుగురిని కూడా కేసులో ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. ఈ విషయంలో సిందితులు ఎవరయినప్పటికి తప్పకుండా వారి మీద కఠినమైన చర్యతీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. యాదగిరిరెడ్డి:– ఇందులో నరహరి ప్రధాన సిందితుడు. అతన్ని అదుపులోకి తీసుకొంటారా? దీని వెనుక పెద్ద గూఢాపుఠాణీ ఉన్నది. దీనిని సి.బి.సి.ఐ.డి. ద్వారా ఎంక్వయిరీ జరిపిస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి.– నరహరి ఈ కేసులో ఉన్నారని చెప్పాను గదా. కేసు రిజిష్టర్ చేయడం జరిగింది.

మిష్టర డిప్యూటీ స్పీకర్:– యాదగిరిరెడ్డిగారు మీరు చెప్పినది మంత్రిగారి స్టేట్‌మెంట్‌లోనే వచ్చింది.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:– ప్రధాన నిందితులను వదిలిపెట్టారు

శ్రీ పి. మాధవరెడ్డి:– ఇన్‌వెస్టిగేషన్‌లో ఉన్నది గదా!

(2) మహబూబ్‌నగర్ జిల్లా నుండి నిరుద్యోగ యువజనులను దక్షిణ అమెరికాలోని బ్రెజిల్‌కు పంపుటను గూర్చి

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:– అధ్యక్షా, మహబూబ్‌నగరు జిల్లాలోనే చిదుగ్గోర్లైన హిందూ యువజనులను కార్మికులుగా బ్రెజిల్‌కు పంపించడానికై వారి నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు 1988, అక్టోబరు, నవంబరు మాసాలలో కొన్ని తెలుగు వార్తా పత్రికలలో ప్రకటనలు వెలువడ్డాయని మహబూబునగరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మను శ్రీ గోపాల్‌రెడ్డి థీప్ కో ఆర్డినేటరుగా ఉన్నారని కూడా వార్తాపత్రికలలో పేర్కొన్నారు. 1988, అక్టోబరు చివరివారంలో అనంతపురం నివాసి శ్రీ కుమారిబాబు నాయుడు కరీంనగరుకు చెందిన మరో ఇద్దరు మహబూబునగరుకు వచ్చి, మహబూబు నగరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మను శ్రీ గోపాల్‌రెడ్డి మార్గదర్శకత్వం క్రింద దక్షిణ అమెరికాలోని బ్రెజిల్‌కు పంపేందుకు యువజనులను ఎంపిక చేసుకోవడానికి ఇంటర్‌వ్యూలను జరిపారు. బ్రెజిల్‌లోని మహేష్ యోగి స్వామిజి ఆశ్రమంలో పాలంపని చేయడానికై జిల్లా నుండి సుమారు 400 మంది అభ్యర్థులను కాన్సులిడేటెడ్ సేవలందించే తాత్కాలికంగా ఎంపికచేశారు నిర్వాహకులు పాస్‌పోర్టు మున్నగు వాటిని సమకూర్చేందుకు గాను అనుషంగిక ఖర్చుల క్రింద ఒక్కొక్క వ్యక్తి నుండి రూ. 350 లను తీసుకున్నట్లు కూడా తెలియవచ్చింది. అట్టి పేమ్మట నిరుద్యోగులైన యువజనులు ఎవరు కూడ బ్రెజిల్‌కు వెళ్లనందున ఈ ప్రాజెక్టును విరమించినట్లు కనిపిస్తున్నది.

శ్రీ జె చిత్తరంజన్‌దాస్ (కల్వకుర్తి):– బ్రెజిల్‌కు నిరుద్యోగులైన కార్మికులను పంపించడంలో ప్రభుత్వ పాత్రలేదని మంత్రిగారు ఒప్పుకొన్నారు. అయితే గత అనేక సంవత్సరాలుగా మహబూబ్‌నగర్ జిల్లా నుంచి లేబర్‌ను ఇతర రాష్ట్రాలకు కొంట్రాక్టర్ల ద్వారా పంపే ఆచారం ఇప్పటికి కూడా జరుగుతూ ఉన్నది. ఆ కొంట్రాక్టర్లు లక్షలాది రూపాయలు సంపాదించుకొన్నారు. అందులో గోపాల్‌రెడ్డిగారు ఒకరు ఎక్కడో దక్షిణ అమెరికాలోని బ్రెజిల్‌లో ఉన్న మహేష్‌యోగి ఆశ్రమం నిర్మించుకోడానికి వారు ల్యాండ్ ఇస్తే ఆ ఫారెస్టును నరకడానికి ఇక్కడి నుంచి లేబర్‌ను తీసుకువెళ్లే దానిలో ముఖ్యంగా ఈ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షుడు కొంట్రాక్టెట్ తీసుకొని చేస్తున్న కార్యక్రమం ఇది

ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల విషయములు : (2) మహబూబ్‌నగర్ జిల్లా నుండి నిరుద్యోగ యువజనులను దక్షిణ అమెరికాలోని బ్రెజిల్‌కు పంపుటను గూర్చి.

దక్షిణ అమెరికాకు లేబర్‌ను పంపించడంలో ప్రభుత్వ పాత్రలేనప్పుడు ఏ పర్మిషన్ లేకుండా విదేశాలకు లేబర్‌ను పంపియ్యడం అంటే అది చట్టపరంగా 12 సంవత్సరాల జైలు శిక్షపడుతుందని మన ఇండియన్ పీనల్ కోడ్‌లో ఉన్నది. అక్కడ ఎలాంటి లెఫ్ సెక్యూరిటీ లేదు. అందుకో చదువుకొన్న బాలురను పంపిస్తామంటున్నారు. మరి మాకు అర్థంకాలేదు. గతంలో బ్రెజిల్ ప్రభుత్వం మన ప్రభుత్వాన్ని లేబర్‌ను అడిగినప్పుడు మన ప్రభుత్వం వారు 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్‌చేస్తే పంపుతామని చెప్పినట్లుగా తెలుస్తున్నది. కానీ ఏ ఇన్సూరెన్స్ లేకుండా వాళ్లను ఏవిధంగా పంపుతున్నారనేది అర్థం చేసుకోవాలి? డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు స్వయంగా వారు పిలుస్తున్నట్లుగా పేపర్‌లో. ఇక్కడ వ్యవసాయదారులు ఉండరని, వ్యవసాయం చేయాలని అక్కడ వారికి మూడు సంవత్సరాల కోసల ఒక లక్ష రూపాయలు ఇస్తామని పిలిచి ఒక్కడ బ్రోకర్‌లతో రెండు లక్షల రూపాయలు మాట్లాడుకొని ఈ బ్రోకర్‌లందరు అక్కడ మహోష్‌యోగితో కలిసి ఒక పెద్ద కుంభకోణ కార్యక్రమంగా తయారుచేశారు. ఏవిధంగా వాళ్లను పంపుతున్నారు? మాకు ఇందులో ఎలాంటి సంబంధంలేదు. అక్కడ వ్యవసాయ క్వేత్రాలేలేవు, తప్పుడు ప్రకటనలు వస్తున్నాయి. బ్రోకర్‌లను నమ్మవద్దని పాస్‌పోర్ట్ ఆఫీసుల నుండి పత్రికలలో, టి.వి. రేడియోలలో ప్రకటనలు వెలువడ్డాయి. మరి ఈ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంక్‌కు ఏమి సంబంధం? ఆ బ్రోకర్ వచ్చి కోఆపరేటివ్ బ్యాంక్‌లో కూర్చొని ఫోన్‌లు చేయడం వలన వెలకు 40, 45 వేల రూపాయల ఫోన్‌ల బిల్లులు వచ్చినాయి. అక్కడి కారులను వాడుకొంటున్నారు గోపాలరెడ్డి డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ ఏ హోదాలో ఇలాంటి బ్రోకరేజ్ కార్యక్రమాలు చేశారు? దీనిపై సమగ్రమైన దర్యాప్తుచేయాలి? అదీగాకుండా ఒక్కొక్క యువకుని దగ్గర 350 రూపాయలు అని ఇప్పుడు 500 రూపాయలు వసూలు చేశారు. మరల 5 వేల రూపాయలు డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంక్‌లో ఏవిధంగా డిపాజిట్ చేయమంటున్నారు?

శ్రీమతి ఎం. ఇందిర (షాద్‌నగర్):- ఇందులో మా జిల్లాకు సంబంధించిన వాళ్లు కూడా ఉన్నారు. మా నియోజకవర్గం నుంచి కూడా అప్లికేషన్స్ పెట్టారు.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్:- మీ జిల్లా ఇన్‌ఫర్మేషన్ కావలిస్తే మంత్రిగారికి నోటీస్ ఇవ్వండి. మీరు నోటీస్ ఇవ్వలేదు కాబట్టి నోటీస్ ఇచ్చిన మెంబర్‌కు అవకాశం ఇచ్చాను మీరు కూర్చోండి. చిత్తరంజన్‌దాస్‌గారు మాట్లాడండి.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:- ఇక్కడ పనిలేక, అన్నంలేక చదువుకున్న యువకులను, లేబర్‌ను ఇతర దేశాలకు అమ్మడం అనేది జాతికి అవమానకరమైన విషయం, ఇలాంటి బ్రోకర్ల మీద ప్రభుత్వం చట్టపరంగా ఏమి చర్య తీసుకొంటుంది? కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్‌గా ఆయన కోఆపరేటివ్ రూల్స్‌ను అతిక్రమించి, అవమానపాలు, అప్రతిష్టపాలు చేసినందుకు కోఆపరేటివ్ బ్యాంక్ వారు అతని మీద చర్యతీసుకొంటారా? లేకపోతే చట్ట వ్యతిరేకంగా విదేశాలకు పంపిస్తున్నందులకు అతనిపై క్రిమినల్ కేసు పెడతారా? ప్రభుత్వం

ఈ విషయంలో ఆలోచనచేసి దీనిపైన ఒక కమీషనును ఏర్పాటుచేసి, ఎంక్వయిరీ జరిపి వేంటనే అక్కడ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ గోపాలరెడ్డిని అరెస్ట్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉన్నది. అరెస్ట్ చేయకపోతే అంచోళన చేయవలసిన అవసరం ఉన్నదని విజ్ఞప్తిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు:– అధ్యక్షా ప్రభుత్వం వారు ఈ చాస్తవాన్ని అంగీకరిస్తూ ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వానికి ఏమీ బాధ్యత లేనట్లుగా 'ఇలా తెలియవచ్చింది'. 'వినవచ్చింది'. ఆ తరువాత ఏమీ లేదనిపిస్తున్నదనే పద్ధతిలో సమాధానం చెప్పడం అనేది ఒక ప్రభుత్వ బాధ్యతగా దీనిని అంత సీరియస్‌గా తీసుకొన్నట్లుగా లేదు. కాబట్టి ఆ సమాధానం చాలా ఎవేడివ్‌గా ఉన్నదనేదే నా మొదటి విమర్శ. ఇప్పుడు గౌరవ సభ్యులు చిత్తరంజన్‌దాస్‌గారు చెప్పిన వివరాలలోకి నేను వెళ్తాను. కానీ ఒక జిల్లా కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు ఒక బ్రోకర్‌గానో, మధ్యవర్తిగానో ఆ మహోత్సోయోగిగారి వ్యవసాయ క్షేత్రాన్ని బాగుచేయడానికి 400 మంది దగ్గర ఆప్లికేషన్స్ తీసుకోడానికి వారి కోఆపరేటివ్ అధికారాన్ని, ఆఫీసర్ అధికారాన్ని, టెలిఫోన్‌ని, దానికి సంబంధించిన జీపును, కారును ఉపయోగించి వేలకొలది డబ్బు ఖర్చుపెట్టి ఈ ప్రయత్నమంతా చేసినారు. ఇది కోఆపరేటివ్ చట్టానికి వ్యతిరేకం అయన బాధ్యతకు విరుద్ధం. అయన తన బాధ్యతలను వ్యతిరేకంగా, తన అధికారాన్ని తన సహకార సంఘ అధ్యక్ష పదవిని దుర్వినియోగంచేసి వారి స్వార్థాన్ని మరొక దేశానికి వ్యక్తులను పంపించే దుష్ట కార్యక్రమం కొరకు వినియోగించుకొన్నారా, లేదా అనేది కోఆపరేటివ్ చట్ట ప్రకారం ఎంక్వయిరీ చేయించి అవసరం అయితే ఆయనపై తగిన చర్యతీసుకోడానికి తగు నిర్ణయం చేయాలి. రెండవది పోలీసువారు కూడా దేశాలకు పంపించడానికి ఇంత మంది దగ్గర డబ్బులు వసూలు చేసినా పాస్‌పోర్ట్ ఆఫీసర్ పాస్‌పోర్ట్ యివ్వడానికి వీలులేదు. పాస్‌పోర్ట్‌ను యివ్వలేదని చెప్పినప్పుడు ఇంత మందిని దగాచేసి మోసంచేసి వారి దగ్గర కొంత డబ్బు తీసుకొని చేసినది ఒక విధంగా క్రిమినల్ చట్టానికి వ్యతిరేకంగా పీనల్ కోడ్‌కు వ్యతిరేకంగా సి.ఆర్.పి.సి. క్రింద అతనిపైన తగు చర్యతీసుకోడానికి, అతనితోపాటు కరీంనగర్ వాళ్లు ఇద్దరు, మరో ఒకరు ఎవరో ఉన్నారు వాళ్లను పట్టుకొని వారు ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసినారని చెప్పి అరోపణమోపి, వారిపైన క్రిమినల్ కేసు ప్రాసిక్యూషన్ చేసినట్లయితే తప్పనిసరిగా తగిన విధంగా ఇలాంటి దుర్మార్గపు కార్యక్రమాలకు పాల్పడిన వారందరిని అదుపులో పెట్టడానికి, హద్దులలో పెట్టడానికి, మిగతా వాళ్లను భయపెట్టడానికి అస్కారం ఉంటుంది. ఈ రెండు చర్యలు ప్రభుత్వం తీసుకోలేదు. ఇప్పటికైనా సివిల్ యాక్షను – కోఆపరేటివ్ యాక్టు క్రింద శ్రీ గోపాలరెడ్డిగారి మీద తీసుకోవచ్చును. శ్రీ గోపాలరెడ్డిగారు ఎంత ఖర్చుచేసారు – టెలిఫోనుమీద ఎంత. ఖర్చుచేసాను, కార్లమీద ఎంత ఖర్చుచేసారు అనే విషయాలు ఎంక్వయిరీ చేయించి వారిపైన యాక్షను తీసుకోండి. దీనితోబాటు సంబంధించిన వారందరి పైన క్రిమినల్ యాక్షను కూడా తీసుకోవచ్చు. ఇలాగ దగాచేసి, ప్రజలను మోసంచేసి కొద్దోగొప్పో డబ్బులు వసూలుచేసి ఆ తరువాత వారిని పంపించడానికి వీలులేకుండా ఉన్న

పరిస్థితి ఏమిటి? అలాగ ఎందుకు చేసారు అని వారెప్పైన ప్రాసిక్యూషను చేయడానికి సంపూర్ణమైన అస్కారం ఉంది కనుక పోలీసులను కూడా మీరు కదలించి చర్యతీసుకోవాలని మనవిచేస్తున్నాను· ఈ రెండు చర్యలుతీసుకుంటే ఈ కేసులో న్యాయం జరుగుతుంది· రాష్ట్రంలో పెగిలినవారికి కొంచెము భయం ఉంటుందని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎమ్· ఓంకార్:– అధ్యక్షా, ఇది ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన సమస్యేకాదు· మా వరంగల్ జిల్లాలో – అందులో నా నియోజకవర్గంలో ఇది పెద్ద ఎత్తున జరిగింది· మొదట 500 రూపాయలు ఇవ్వాలి· ఆ తరువాత 1500 రూపాయలు ఇవ్వాలి· 500 రూపాయలలో పాస్‌పోర్టు వగ్గైరా వారే చేసుకొంటున్నారు· 1500 రూపాయలు ఇచ్చిన తరువాత ఫీల్డ్‌లో 3 మాసాలు ట్రెయినింగు ఉంటుంది· 3 మాసాల తరువాత బ్రెజిల్ పంపుతారు· ఇది మూడు సంవత్సరాల కాంట్రాక్టు· అక్కడ ఉన్నకాలంలో వారే తిండి, బట్టలు భరించి వచ్చేటప్పుడు 2– లక్షల రూపాయలు భారత కరెన్సీలో వారిచేతికి ఇచ్చి ఇక్కడకు తోలతారు· ఇది కాంట్రాక్టు పద్ధతి· ఈ రకంగా జరుగుతున్నప్పుడు ఇంటిలిజెన్సు ఐ·జి·గా ఉన్న శ్రీ హెచ్·జె· దొరగారికి నేను నాలుగుసార్లు ఫోనుచేసాను· ఇంకొక వారం, ఇంకొక వారం అన్నారు· జనంమీద మమ్ములను అడిగారు· 1500 మందికిపైన సభ్యులుగా చేరారు – 500 రూపాయలు చొప్పున ఇచ్చి· పోవడ్డం అంటే రెండు లక్షల రూపాయలు వచ్చేపి బెదగొట్టేగాడికి వచ్చారని అంటారు· పోవాలి అంటే ప్రాణాలు పోతాయేమో, అది తెలియకుండా ఉంది· దీని సంగతి ఏమిటని అంటే మన ఇంటిలిజెన్సు డిపార్టుమెంటుకు ఏమీ తెలియదు· ఆంధ్రజ్యోతి, ఈనాడు, ఉదయం పత్రికా విలేఖరులు బాగా కష్టపడి మా వరంగల్ జిల్లాలో ఆఫీసర్సునందరినీ అడిగి ప్రకటనచేసారు· ఏ ఆఫీసరు ఇటువంటి సంస్థ లేదు, రిక్రూట్‌మెంటు లేదని అన్నారు· కాని ఇక్కడ బహిరంగంగా రిక్రూట్ చేసుకొనడ మనేది జరిగింది· అసలు ఇది హోం డిపార్టుమెంటుకు పోవలసిన ప్రశ్న· ఎవరూ పట్టించు కోవడం లేదు· అక్కడ జరుగుతున్నది· అది నగ్నసత్యం దాపరికం లేకుండా చేస్తున్నది· కంటికి కనిపించకుండా చేయడంకాదు అసలు ఇది ఎట్లాగ ఉత్పన్న అయింది· ఇంతవరకు ఏఏ జిల్లాలలో ఎంతమంది ఇందులో చేరారు? మహబూబ్‌నగర్ జిల్లా గురించి గౌరవ సభ్యులు చెప్పారు· నేను వరంగల్ జిల్లా గురించి చెబుతున్నాను· నేను పత్రికా కటింగులు కూడా పంపించాను· నేను కొంతమంది అధికారులకు డి·ఓ· లెటర్సు కూడా వ్రాసాను – ఏమిటీ సంగతి అని· దీనిమీద ఇంతవరకు అతీగతీ లేకుండా ఉంది· ఇది పెద్ద రాకెట్· హైదరాబాద్ రీజనల్ పాస్‌పోర్టు కార్యాలయం నుంచి ఒక ప్రకటన వచ్చింది· బ్రెజిల్‌కోసం ప్రత్యేకంగా మేము ఏదో స్పానర్ చేసామనీ అపవాదువస్తున్నది, దానికి మీకు ఏమీ సంబంధంలేదని రీజనల్ పాస్‌పోర్టు కార్యాలయంవారు చెప్పారు ఇంతవరకు ఎన్ని వేల మందికి పాస్‌పోర్టులు లభించాయి, ఏమిటీ సంగతి అని తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది· ఇది పెద్ద కుంభకోణం· దీనిమీద కఠినమైన చర్యతీసుకోవడానికి ఏమి చర్యలు తీసుకుంటారో వివరించాలని కోరుతున్నాను·

ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన తక్షణావసర ప్రజా
ప్రాముఖ్యముగల విషయములు : (2) మహబూబ్‌నగర్
జిల్లా నుండి నిరుద్యోగ యువజనులను దక్షిణ అమెరికా
లోని బ్రెజిల్‌కు పంపుటను గూర్చి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ వెంకటరంజన్ దాసుగారు, శ్రీ రాజేశ్వరరావుగారు, శ్రీ ఓంకార్‌గారు కొన్ని విషయాలు మా దృష్టికి తేసుకొని రావడం జరిగింది. అయితే ఈ ఇన్ఫర్మేషను వచ్చిన తరువాత మేము అక్కడున్నటు వంటి కలెక్టరుగారిని ఇన్ఫర్మేషను అడిగాము. ఎస్ పి.తో మాట్లాడడం జరిగింది. అయితే వారు ఏమి అంటున్నారంటే - ఎవరూ కంప్లయింటు చేయలేదని అన్నారు దీనిని గురించి ఎవరూ కంప్లయింటు ఇవ్వకపోవడంవల్ల ప్రభుత్వపరంగా చర్యలుతేసుకోనడానికి ఏమైనా అవకాశం ఉందా, లేదా అనేటటువంటిది ఉత్పన్నం అవుతుందని మనవిచేస్తున్నాను. ఎవరైనా కంప్లయింటు ఇస్తే ఖచ్చితంగా యాక్షను తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:- ఇంత పెద్దఎత్తున బీటింగు జరుగుతూ ఉంటే, మోసం జరుగుతూ ఉంటే కంప్లయింటు ఇవ్వవలసిన అవసరం ఏమి ఉంది? కంప్లయింటు ఎందుకు ఇస్తారు? 3 సంవత్సరాలు పనిచేస్తే తీండి, బట్ట అన్నీపోయి 2 లక్షల రూపాయలు వస్తా యనే ఆశతో చేరుతున్నవారు కంప్లయింటు చేస్తారా? ఎప్పుడు చేస్తారు? పోయినవాడు చస్తేనో, వచ్చిన తరువాత డబ్బు ఇవ్వకపోతేనో చేస్తాడు.- గవర్నమెంటు సోమోటోగా దీని మీద యాక్షను తీసుకొనడానికి అవకాశం ఉంది. ఇంత పెద్దఎత్తున సెటప్పు ఉన్నప్పుడు మీ అంతటమీరే మూవ్‌కావాలి, ఇంకొకరు కంప్లయింటు ఇవ్వవలసిన అవసరంలేదు

మిష్టర్ డెప్యూటీ స్పీకర్ - మంత్రిగారూ, ఇది తీవ్రమైన విషయం కనుక మీరు హోం మినిష్టరుగారితో కన్సల్టుచేసి ధరోగా ఎంక్వయిరీ చేయించి దోషులను శిక్షించ డానికి ప్రయత్నం చేయండి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- తప్పకుండా హోం మినిష్టరుగారికి తెలియ జేయడం జరుగుతుంది.

శ్రీ కె ప్రభాకరరావు (అమలాపురం):- ఒక టెలిగ్రాం ఇస్తే దానిని బాధ్యతతో తేసుకొని యాక్షను తేసుకుంటామని అంటున్నారు. ఇటువంటి పెద్ద స్కాండల్ వచ్చినప్పుడు ఎవరైనా ఉత్తరంవ్రాస్తే చేస్తామని చెప్పడం కన్నా మీరు డైరెక్టుగా తేసుకోవచ్చు కదా?

మిష్టర్ డెప్యూటీ స్పీకరు:- నేను డైరక్టుచేసాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- మేము నోటీసు ఇచ్చి 15 రోజులు అయింది దానికి ఈవేళ మోక్షం దొరికింది. మాకు అప్లికేషను ఏమీ లేదని కలెక్టరుగారు, ఎస్ పి.గారు అన్నారని చెప్పడం హాస్యాస్పదం. వందలాది మందిని మోసంచేసారని అన్నప్పుడు తెలుసుకో వలసిన బాధ్యత వారిపైన ఉంది. శాసనసభనుంచి నోటీసు వచ్చిన తరువాత అయినా వారు కదలవలసిన అవసరం ఉంది. ఇప్పటికే ఏమీ లేకుండా ఉందంటే చాలా బాధ్యతారహితమైన విషయం. కనుక పోలీసు, కోఆపరేటివ్ డిపార్టుమెంటు - రెండు డిపార్టుమెంటుల తరపున ఏమి చర్యతీసుకోబోతున్నారు, ఏమి చర్యలు తీసుకున్నారు అనే విషయంలో ఈ శాసనసభా సమావేశాలు పూర్తి అయ్యేలోపల రిపోర్టు ఇచ్చే విధంగా ఆలోచించాలని కోరుతున్నాను.

ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల విషయములు : (2) మహబూబ్‌నగర్ జిల్లా నుండి నిరుద్యోగ యువజనులను దక్షిణ అమెరికా లోని బ్రెజిల్‌కు పంపుటను గూర్చి.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– అధ్యక్షా, వారు ఏరోజున మాకు చెబుతారో చెప్పండి

మిష్టర్ డెప్యూటీ స్పీకరు – ఏరోజునో ఏలాగ చెప్పగలుగుతారు.

శ్రీ జె. చిత్తరంజన్‌దాస్:– ఇది చిన్న ఇన్సిడెంటు కాదు. దీనిమీద సోషల్‌వెల్ఫేరు శాఖామాత్యులు దీనిమీద నిర్ణయం తీసుకునే పరిస్థితి ఉందని నేను అనుకోవడం లేదు. ఈ 4 రోజులలో వారు ఏమి నిర్ణయం తీసుకుంటారు. కనుక దయచేసి ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నప్పుడు మాకు వర్కకు అవకాశం ఇస్తే వారు చెబుతారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– పరిస్థితి తీవ్రతను అర్థంచేసుకొని చర్యతీసుకోవాలి.

మిష్టర్ డెప్యూటీ స్పీకరు:– నేను అర్థంచేసుకొని సోషల్ వెల్ఫేరు మినిష్టరుగారికి చెప్తాను. హోం మినిష్టరుగారితో చెప్పి చర్యతీసుకోమని చెప్పాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– శాసనసభ సమావేశం పూర్తి అయ్యే లోపం అంటే 31వ తేదీలోపల ఏమి చర్యతీసుకోబోతున్నారు, ఏమీ ఆర్డర్సు ఇచ్చారు అనే ఇన్ఫర్మేషను మాకు ఇప్పించండి.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ.– అధ్యక్షా, ఇది బాండెడ్ లేబరు క్రిందకు వస్తుందనే ఉద్దేశంతో నాకు రావడం జరిగిందని అనుకొంటున్నాను. నేను చదివిన తరువాత బాండెడ్ లేబరు గురించి బ్రోచర్ ఒకటి ఉంటే ఆ బ్రోచర్ తీసుకొనడం జరిగింది. దానిని స్కూటినీ చేయడం జరిగింది డెటార్, క్రెడిటార్ అనేది ఎస్టాబ్లిష్ అయి దానిక్రింద పని చేసినప్పుడు లేబరు బాండెడ్ క్రిందకు వస్తుందని ఆ బ్రోచర్‌లో చెప్పడం జరిగింది. అటు వంటి పరిస్థితులలో ఇది బాండెడ్ లేబరు క్రిందకు రాలేదు. ఆంధ్రప్రభలో ఇచ్చిన ఇన్ఫర్మేషను నేను సంపాదించడం జరిగింది. కలెక్టరు నుంచి కూడా నేను ఇన్ఫర్మేషను తీసుకోవడం జరిగింది. అటువంటి పరిస్థితులలో హ్యాకోర్టు జడ్జి దగ్గర వేరి ఒపీనియన్ తీసుకొని వారి తాలూకు వాలంటరీ ఓపీనియన్ ఉంటే అది తీసుకొనడం జరుగుతుందని అయితే తెలియజేయడం జరిగింది. అటువంటి పరిస్థితులలో ఇది బాండెడ్ లేబరు క్రిందకు రాదు కనుక ఆ విధంగా యాక్షను తీసుకొనడానికి అవకాశం దొరకలేదు. పోలీసు యాక్షను తీసుకునే ఉద్దేశంలో తెలుసుకుంటే ప్రయివేటు కంప్లయింటు ఏమీ లేదని అన్నారు. దానిని గురించి గౌరవసభ్యులు కావాలని అంటే హోం మినిష్టరుగారికి ఫార్వార్డు చేయడానికి నాకెటువంటి అభ్యంతరంలేదని సభాముఖంగా సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకరు:– మంత్రిగారూ, మీరు హోంమినిష్టరుగారితో సంప్రదించండి.

శ్రీ ఎమ్. ఓంకార్:– ఒక్క మహబూబ్‌నగర్ జిల్లానే అని కాకుండా వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం గురించి కూడా చేయించండి.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్.- అటువంటిది ఏ జిల్లాలో ఉన్నప్పటికి మొత్తం అంతా ఎంక్వయిరీ చేయించమని హోం మినిష్టరుగారితో సంప్రదించండి.

(ఇంకిరప్పను)

The remaining two Calling Attention matters are postponed for tomorrow.

సభా సమక్షములో ఉంచిన పత్రములు

Mr. Deputy Speaker:- All the papers to be laid on the Table are deemed to have been laid on the Table.

Reports of the Comptroller and Auditor General of India for the year ending 31-3-1987.

Copies of Reports of the Comptroller and Auditor General of India for the year ending 31-3-1987, Government of Andhra Pradesh, No. 1 of 1989 (Drought and Flood Relief) and No. 2 of 1989 (Autonomous Bodies), as required under clause (2) of Article 151 of the Constitution of India.

Andhra Pradesh Land Grabbing (Pronibition) Special Court Reulations, 1988.

Copy of the Andhra Pradesh Land Grabbing (Prohibition) Special Court Regulations, 1988, as required under sub-section (5) of Section 7 of the Andhra Pradesh Land Grabbing (Prohibition) Act, 1982.

సమితుల నివేదికల సమర్పణ : (1) అనుసూచిత కులాల సంక్షేమ సమితి నివేదికలు

Mr. Deputy Speaker:- All the Reports of the Committee on welcome of Scheduled Castes to be presented on the Table of the House are deemed to have been presented on the Table.

(i) Seventh Report on implementation of rule of Reservation in services for Scheduled Castes in the Offices of the Commissioner, Commercial Taxes (Main Office) Principal Chief Conservator of Forests and Engineer-in-Chief (Irrigation).

(ii) Eighth Report on implementation of rule of Reservation in services for Scheduled Castes in all the Government Offices, Undertakings, Corporations, Municipalities, Cooperatives, Panchayati Raj, Educational and Endowment Institutions in Nizamabad District; and.

(iii) Ninth Report on implementation of rule of Reservation in services for Scheduled Castes in all the Government

Offices, Undertakings, Corporations, Municipalities, Cooperatives, Panchayat Raj, Educational and Endowment Institutions in Mahboobnagar District."

(2) ఎ·పి·ఐ·డి·సి· మరియు ఎ·పి·ఇ·డి·సి·లు లైసెన్సులను మంజూరు చేయుటకై సభాసమితి యొక్క నివేదిక

Mr. Deputy Speaker:- The Report of the Committee of the House is deemed to have been presented.

Presented the Report of the Committee of the House on the issue of the licences by the Andhra Pradesh Industrial Development Corporation and Andhra Pradesh Electronics Development Corporation.

Mr. Deputy Speaker:- Now the House is adjourned for 15 minutes for tea-break.

(The House then adjourned at 11-12 a.m.)

(సభ తిరిగి ఉదయం 11-25 గంటలకు సమావేశమైనది

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ప్రభుత్వ బిల్లులు : (1) 1989 ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములోనికి సరకుల ప్రవేశపు పన్ను (సవరణం బిల్లు

Sri C. Ananda Rao:- Sir, I beg to move --

That leave be granted to introduce the Andhra Pradesh Entry of Goods into Local Tax (Amendment) Bill, 1989."

Mr. Deputy Speaker:- Motion moved.

The Question is --

"That leave be granted to introduce the Andhra Pradesh Entry of Goods into Local Area Tax (Amendment) Bill, 1989."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(2) 1989, నిజాము వైద్యవిజ్ఞాన సంస్థ బిల్లు

Minister for Medical and Health (Sri P. Subbaiah):- Sir, I beg to move --

"That leave be granted to introduce the Nizam's Institute of Medical Sciences Bill, 1989."

Mr. Deputy Speaker:- Motion moved.

The question is--

"That leave be granted to introduce the Nizam's Institute of Medical Sciences Bill, 1989."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

విద్యాశాఖమంత్రి వివరణ : ఒంగోలువద్ద రిజర్వేషనులపై చేసిన ప్రకటన గురించి

Minister for Education (Smt. Y. Sita Devi):- Sir, I want to make a statement. It has been brought to my notice that to-day in the press, I have stated abou reservations against the Government policy. I want to correct this misinformation given to the press. I had clearly stated that the Pre-College i.e., in Primary, Upper Primary and High Schools, the strength of the children from the reserved castes is very low. So, I wanted the parents to encourage more children from all weaker sections to send their children to school as the Government is providing free education upto the age of fourteen. I strongly reaffirm once again of the policy of the Government on the reservations and we will abide by our Constitutional obligations to the people.

1989-90 సంవత్సరమునకు బడ్జెట్టు :- గ్రాంట్లకొరకు అభ్యర్థన.

(1) అభ్యర్థన నెం. XXXIII - మత్స్య పరిశ్రమలు
(2) అభ్యర్థన నెం. XLVIII - పౌరసరఫరాల నిర్వహణ
(3) అభ్యర్థన నెం. XXXV - సహకార
(4) అభ్యర్థన నెం. XXXII - పశుసంవర్ధకశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి
(5) అభ్యర్థన నెం. XXXIV - అడవులు
(6) అభ్యర్థన నెం XXXI - వ్యవసాయం

Sri C. Ananda Rao:- Sir, with your permission and on behalf of the Chief Minister I beg to move --

"that the Government be granted a sum not exceeding Rs. 15,38,07,000 under Demand No. XXXIII - Fisheries."

Sri G. Nayaranappa:- Sir, I beg to move --

"That the Government be granted a sum not exceeding Rs. 651,25,78,700 under Demand No. XLVIII - Civil Supplies Administration."

Smt. Y. Sita Devi:- Sir, with your permission and on behalf of the Minister for Cooperation, I beg to move--

"That the Government be granted a sum not exceeding Rs. 71,61,53,000 under Demand No. XXXV - Cooperation."

Sri K. Surendra Reddy:- Sir, I beg to move--

"That the Government be granted a sum not exceeding Rs. 48,66,96,000 under Demand No. XXXII - Animal Husbandry and Dairy Development."

"That the Government be granted a sum not exceeding Rs. 49,86,86,000 under Demand No. XXXIV -- Forests."

Sri B. Veera Reddy:- Sir, I beg to move --

"That the Government be granted a sum not exceeding Rs. 97,12,76,000 under Demand No. XXXI - Agriculture."

Mr. Deputy Speaker:- Demands are moved.

All cut-motions are deemed to have been moved.

DEMAND NO. XXXI - AGRICULTURE Rs. 97,12,76,000/-

Sri M. Baga Reddy:-

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

Non-recruitment of Agricultural Engineering Graduates in the Department concerned for the last 5 years.

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

Non-recruitment of B.Sc. (Agr.) Graduates as Agricultural Officers since 1979.

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

దాదాపు గత పది సంవత్సరాలుగా ఏ ఒక్క వ్యవసాయ పట్టభద్రుడిని ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

వ్యవసాయశాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేట్లను ఇదివరలో మాదిరిగా సరాసరి కొంత కోటా ప్రకారం అసిస్టెంటు జీల్లా వ్యవసాయ అధికారిను నియమించుటకు చర్యలుతీసుకో నందులకు నిరసనగా.

Dr. R. Ravindra Nath Reddy:-

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

అలంపూర్ ఎక్స్‌రోడ్‌లో మార్కెట్ యార్డ్ నిర్మాణము చేయనందుకు నిరసనగా.

Sri Jakka Venkaiah:-

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

మిరపకాయల రేటు పడిపోయినందున, దెబ్బతినిపోతున్న రైతుల ఆదుకొనేందుకు మిరపకాయల రేటును పడిపోకుండా కాపడలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

నెల్లూరు జీల్లాలోని నెల్లూరులో ఉన్న రైస్ రిసర్చి స్టేషన్ అప్ గ్రేడ్ చేయుటకు అవసరమైన నిధులను కేటాయించనందుకు నిరసనగా.

Sri (Dr.) R. Ravindra Nath Reddy:-

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

కార్వాన్ నియోజకవర్గములోని సబ్జీమండిని జామసింగ్ దేవాలయంవద్ద మార్కెటింగ్ కమిటీవారు కొత్త కూరగాయల మార్కెట్‌ను యింతవరకు నిర్మించనందులకు నిరసన తెల్పు తున్నాను.

Sri P. Venkatapathi:-

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

మారుతున్న పంటల పద్ధతుల కనుగుణ్యంగా సరియైన వితనాలను చాలినన్ని సప్లయి చేయనందుకు నిరసనగా. సనగా.

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

మిర్చి రైతులకు కనీసపుధర నిర్ణయించి ఉదారంగా బుతాలిచ్చి ధరవచ్చేంతవరకు సరుకు నిల్వవుంచుకొనేందుకు తగు ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

 విద్యాశాఖమంత్రి వివరణ · ఒంగోలువద్ద రిజర్వేషనులపై చేసిన ప్రకటన గురించి.

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

ఋణభారంతో బ్రతుకుభారమైన ప్రతి రైతాంగానికి ఋణవిముక్తి సదుపాయాన్ని కల్పించనందుకు నిరసనగా.

Sri Alapati Dharma Rao:-

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

ప్రతి రైతులను ఆదుకొనుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

వెరకు, మిర్చి పంటలకు గిట్టుబాటు ధర నీలబెట్టలేనందుకు నిరసనగా.

Sri D. Chinna Mallaiah:-

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

నూతన వంగడాలను అధికోత్పత్తి సాధనలో రైతులకు అందించటములో వైఫల్యము చెందినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

వ్యవసాయాభివృద్ధికి కావలసిన మెట్ట ప్రాంతాలకు ఎత్తిపోతల పథకాలు లేదా. భూగర్భ జలాలు ఇన్వెస్టిగేషన్ బోర్‌వెల్సులాంటివి. చిన్నకారు, సన్నకారు రైతులకు ఉపయోగించే అవకాశము కల్గించలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లభ్యంకావడం లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

వ్యవసాయాభివృద్ధికి కావలసిన ఎరువులు, క్రిమిసంహారకమందులు చిన్నకారు, సన్నకారు రైతులకు సబ్సిడిపై యివ్వలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

రైతులు కోరినప్పటికి వరంగలు జిల్లాలో పంటలకు బీమా పథకాన్ని అమలుజరపక పోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

మార్కెటు యార్డులలో దడవాయిలకు, హమాలీలకు స్టేటులో ఈనాడు పెరిగిన ధరలకు అనుగుణ్యంగా, యిన్షెడ్ రేట్సును నిర్ణయించనందుకు నిరసనగా

Sri B. Venkateswara Rao:-

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

వ్వెరామండల కేంద్రంలో, మార్కెటు యార్డు నిర్మాణంకోరకు, స్థలశేనికరణచేసి, 2,3 సంవత్సరములు గడచినా, యార్డు నిర్మాణం ప్రారంభించనందుకు నిరసనగా.

Sri A. Chittaranjan:-

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటమండలం, ఆచంటవేమవరం గ్రామంలో 1988 ఆగస్టు నెలలో వచ్చిన వరదలమూలంగా వరిపంట మునిగి పాడయిపోయిన వారికి తిరిగి ఉప్పెనవారికి ఎకరా ఒకటికి ఒక యూరియా బస్తా ప్రభుత్వం ఇచ్చిన సందర్భంలో యూరియా పంపిణీకి జరిగిన అవకతవకలపై ముఖ్యమంత్రిగార్కి లేఖవ్రాసినప్పటికి అవకతవకలకు పాల్పడిన వారిపై ఎంక్వయిరీ చేయించి తగిన చర్యతీసుకోనందుకు నిరసనగా.

Sri Kunja Bojji:-

To reduce the allotment of Rs. 97,12,76,000/- for Agriculture by Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గములోని రైతులకు తీయించిన బావులకు కరెంటు మోటారులు సప్లయి చేయనందుకు నిరసనగా.

DEMAND NO. XXXII - ANIMAL HUSBANDRY AND DAIRY DEVELOPMENT Rs. 48,66,96,000/-

Sri R.S. Vasu Reddy, Dr. R. Ravindra Nath Reddy, Sri Baddam Bal Reddy:-

To reduce the allotment of Rs. 48,66,96,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

రామాయంపేట నియోజకవర్గములోని పాతూరు, దొంగల ధర్మారములో పశువుల దవాఖానను, కాంపౌండరుని నుంజూరి ఇచ్చి తిరిగి అబెన్సులో పెట్టినందుకు నిరసనగా

Sri D. Chinnamallaiah:-

To reduce the allotment of Rs. 48,66,96,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

పాడి పరిశ్రమ అభివృద్ధికి చేతివృత్తుల పేదలకు కూడా పాడి గేదెలను సప్లయిచేసి వాటి పోషణ బాధ్యతవహించి· అభివృద్ధి చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 48,66,96,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ఆర్·ఎల్·జి· సబ్‌సెంటర్ ప్రారంభమై 15 సంవత్సరాలు ।। గడచినా దాని పర్మనెంట్ నెరవేర్చలేనందుకు దానిని అప్ గ్రేడ్ చేయమని కోరినా చేయలేనందుకు నిరసనగా·

Sri A. Dharma Rao:-

To reduce the allotment of Rs. 48,66,96,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

పాలసేకరణ ధరకు పాలవిక్రయ ధరకు మధ్య పెరిగిపోతున్న వ్యత్యాసాన్ని అరికట్ట లేనందుకు నిరసనగా·

Sri A. Narsimha Reddy:-

To reduce the allotment of Rs. 48,66,96,000/- for Animal Husbandry and Dairy Development by Rs. 100/-

ఆలేరు చిల్లింగు సెంటరుకు కలెక్ట్ అవుతున్న పాలలో 80 శతం జనగామ ప్రాంతం నుండి కలెక్ట్ అవుతున్న దృష్ట్యా పాల ఉత్పత్తిదారులు వరంగలు జిల్లా జనగామ సెంటరులో చిల్లింగు సెంటరు ఏర్పాటుచేయాలనే కొర్కెను అమలుజరపక పోవడానికి నిరసనగా·

DEMAND NO. XXXIII - FISHERIES Rs. 15,38,07,000/-

Sri D. Chinna Mallaiah:-

To reduce the allotment of Rs. 15,38,07,000/- for Fisheries by Rs. 100/-

మత్స్య కార్మికుల వృత్తినే వేలమువేసే జి·ఓ·ను రద్దుచేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 15,38,07,000/- for Fisheries by Rs. 100/-

మత్స్య కార్మిక వృత్తిలో పేదలకు చేపల పెంపకములో కావలసిన ప్రోత్సాహం ఇవ్వబడనందుకు నిరసనగా·

DEMAND NO. XXXIV - FORESTS Rs. 49,86,86,000/-

Sri K. Venkateswar Rao:-

To reduce the allotment of Rs. 49,86,86,000/- for Forests by Rs. 100/-

Promoting total destruction of Forests in Kollapur, Lingal, Atchampet, Mannanur and Amarabad areas of Mahaboobnagar areas District.

DEMAND NO. XXXV - CO-OPERATION Rs. 71,61,53,000/-

Sri N. Raghava Reddy:-

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

నల్గొండ జిల్లా మజూర్‌నగర్ పి.ఎ.పి.యస్.లో లక్షల రూపాయలు దుర్వినియోగ మైతే బాధ్యులపై ఎంక్వయిరీ వేరుతో సంవత్సరాలుగా ఏమీ చర్యలను తీసుకోనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

నల్గొండజిల్లా హుజూర్‌నగర్ పి.ఎ.సి.యస్.లో 1976 నుండి లెక్కలను ఆడిట్ చేయించకుండా రికార్డులను అధికారులకు అందచేయకున్నా బాధ్యులపై ఏమి చర్యతీసుకో నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

నల్గొండజిల్లా హుజూర్‌నగర్ పి.ఎ.సి.యస్.లో జరిగిన లక్షలాది రూపాయల అవకతవకలను విచారించేందుకు అవినీతి ఆరోపణలతో అంతకుముందే ఉన్న అధికారిని నియమించినందులకు నిరసనగా.

Sri Baddam Bal Reddy:-

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

రాష్ట్ర వ్యాప్తంగ రుణాలు సహకార రంగానికి చెందినవి పూర్తిగా రుణాలు మాఫీ (రద్దు) చేయనందులకు నిరసన తెల్పుతున్నాము.

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

సహకార రుణాలను మాఫీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

సహకార రుణాల వసూళ్లలో సహకార బ్యాంకు అధికారులు చిన్నకారు రైతులు వ్యవసాయదారులపైన బలవంతంగా తలుపులు, బీండెలు జప్తుచేస్తున్న విధానానికి నిరసనగా·

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

పశ్చిమ్గోదావరిజిల్లా గూడూరు పట్టణంలో ఉన్న హౌసుబిల్డింగు కోఆపరేటివ్ సొసైటీలో జరిగిన అక్రమాలు, అవినీతిపై విచారణ జరుపుటకు నేను యిచ్చిన ఆర్జీలన్నీ బుట్టదాఖలు చేసినందున·

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

పశ్చిమ్ రైతులకు చేనేత కార్మికులకు యిచ్చిన సహకార ఋణములు మాఫీ చేయనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

సహకార సంఘాలకు, రైతులకు అప్పులు మంజూరు చేయుటలో వివక్షత పాటించుచున్నందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

వడ్డీ బకాయిలను పూర్తిగా మాఫీచేయనందుకు నిరసనగా·

Sri D. Chinna Mallaiah:-

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

కరీంనగరం జిల్లా కేంద్ర బ్యాంకును అన్ లిమిట్ నుండి, లిమిట్ బ్యాంకుగా పడగొట్టినందుకు కోఆపరేటివ్ సంస్థను చిన్నచూపు చూస్తున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

కరీంనగరం జిల్లాలో జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్ సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటరెడ్డిగారు జీవిత భీమాల డబ్బులు రైతులకు పంటలు నష్టపడిన వారికి చెల్లించవలసిన

చేసిన ప్రకటన గురించి.

దాదాపు లక్ష రూపాయలు కాజేసిన దానిపై వెంటనే విచారణ జరిపించి తగు చర్యతీసుకోలేక నాన్చుడీని నడుపకుండా చేసిన చర్యకు నిరసనగా.

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

కరీంనగరం జిల్లా కేంద్ర బ్యాంకువారు సింపుల్ పి క్రిషన్ ద్వారా కొందరగా లోన్లు యివ్వటములో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

సింగిల్ విండోలో ఎలక్షన్లలో అవకతవకలు జరిగినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

రైతులకు బకాయిలపై ప్రకటించిన వడ్డీ రాయితీని అమలుజరిపే విషంగా ఉత్తరువ్వలు చేయనందుకు నిరసనగా

Sri A. Narsimha Reddy:-

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

వరంగలు జిల్లా సెంట్రలు కోఆపరేటివ్ బ్యాంకులో డబ్బు దుర్వినియోగము చేసిన వ్యక్తుల నుండి డబ్బు రాబట్టుటకు నిర్దిష్ట చర్యలు తీసుకోనందుకు నిరసనగా

Sri K. Venkateswar Rao:-

To reduce the allotment of Rs. 71,61,53,000/ for Co-operation by Rs. 100/-

Discriminatory and unjust treatment to genuine members of Legislators Housing Society by keeping the issue unsettled.

DEMAND NO. XLVIII - CIVIL SUPPLIERS ADMINISTRATION
Rs. 651,25,78,700/-

Sri M.V. Mysoora Reddy:-

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

Increased rates of rice due to the wrong policies of the Government in issuing permits to carry the stocks to outside the State.

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

Failure of the Government in not supplying 25 Kgs. rice properly to the Green Card Holders.

Dr. R. Ravindra Nath Reddy:-

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

రాష్ట్రములోని బీద ప్రజలకు ఆరువేలకు తక్కువ ఆదాయం ఉన్నవారికి రెండు రూపాయలకు కిలో బియ్యము అకుపచ్చకార్డులు ఇచ్చి కూడ మరల తిరిగి తీసుకొనుచు వీరికి ఇస్తానన్న బియ్యం ఇవ్వనందులకు నిరసన తెలుపుతున్నాము.

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

రెండు రూపాయలు కిలో బియ్యం గ్రీన్‌కార్డ్‌ల వారందరికీ ఇవ్వనందులకు నిరసన తెల్పుచున్నాము.

Sri Jakka Venkaiah:-

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

ఓపెన్ మార్కట్‌లో బియ్యం ధరలు విపరీతంగా పెరిగిన ధరలను తగ్గించలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

ధాన్యం ధరతో సంబంధంలేకుండా మార్కెట్‌లో పెరిగిపోతున్న బియ్యం ధరను అదుపు చేయటంలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

1989వ సంవత్సరం రెండవ అర్ధభాగములో కిలో రూపాయలు 2లకు బియ్యం పంపిణీలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

నిత్యావసర వస్తువుల ధరలు అదుపు చేయుటలో విఫలమైనందుకు నిరసనగా.

Sri A. Chittaranjan:-

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

రేషన్‌కార్డులు ఎన్యుమరేషన్ చేసిన సమయంలో లేనివారికి, క్రొత్తగా పెండ్లయి కుటుంబములు వేరయిన వారికి రేషన్‌కార్డులు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లా పోడూరు మండలంవద్ద పర్రుగ్రామంలో ఒక డీలరు అవకతవకలకు పాల్పడుతూ ప్రజలకు నిత్యావసర సరుకులు సక్రమంగా అందించటంలేదని ముఱువయినప్పటికి ఎం.ఆర్.ఓ. పోడూరు వారు సదరు డీలరుపై చర్యతీసుకోనందుకు నిరసనగా.

Sri A. Narsimha Reddy:-

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

హోస్టల్సుకు 2 రూపాయలకు కిలో బియ్యం రెగ్యులరుగా ఇచ్చేందుకు గ్యారంటీ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

గ్రామాలలో ప్రభుత్వ నిర్ణయానుసారంగా అప్లయిచేసిన, అర్హులు అయిన వారందరికి రేషను (రేను) కార్డులు ఇవ్వలేకపోతున్నందుకు నిరసనగా.

Sri M. Ramakishan Rao:-

To reduce the allotment of Rs. 651,,25,78,700/- for Civil Supplies Administration by Rs. 100/-

ఖమ్మంజిల్లాలో అనేక గ్రామాలలో వౌక దుకాణాలకు పామోలివ్ నూనె సప్లయి చేయడంలో జరుగుచున్న జాప్యానికి నిరసనగా.

సభా కార్యక్రమము

శ్రీ కె.వి. నారాయణరావు (సిరిపూర్):- పత్రికలలో స్పీకరుగారిని నేను ఏదో అన్నానని వచ్చింది. వాస్తవం కాదు. పత్రికలలో వచ్చిన వార్తలు వాస్తవం కాదు. స్పీకరుగారిపట్ల, వారి స్థానముపట్ల నాకు ఎంతో గౌరవం ఉంది. పార్టీ క్రమశిక్షణ సందర్భములో ఎవరైనా అతిక్రమిస్తే పార్టీ క్రమశిక్షణా సంఘము, రాష్ట్ర కార్యవర్గము చర్యలుతీసుకోగలిగే అధికారము ఉంటుంది అని మాత్రమే అన్నాను. స్పీకరుగారి గురించి నేను ఏమీ అనలేదు.

శ్రీ యం. ఓంకార్:- ఇది చాలా సీరియస్ విషయం. డిమాండ్సు తీసుకునే ముందు యీ విషయం నేను చెప్పదలచుకున్నాను. నెల్లూరు జిల్లాలో గూడూరులో శ్రీ విశ్వేశ్వరయ్య మైనింగు ఇనిస్టిట్యూట్, సౌత్ ఇండియా మైనింగు అండ్ సర్వే ఇనిస్టిట్యూట్ రెండూ కూడా గవర్నమెంటు పరిశీలను లేకుండా నడుస్తున్నాయి. అవి రిజిష్టరుకాలేదు. గవర్నమెంటు పరీక్షను యివ్వలేదు. 200 మంది విద్యార్థులు అందులో చదువుతున్నారు. యిందులో దేశం అంతట నుంచి వచ్చి చదువుతున్నారు. ఒక్కొక్కరి దగ్గర 800 రూపాయలు నుంచి 900 రూపాయలుదాకా ఒక్కొక్క విద్యార్థి దగ్గర వసూలు చేస్తున్నారు. రెండు సంవత్సరాల పాటు ఈ ట్రైనింగు యిస్తారు. అక్కడ ఈ విధంగా పరీక్షను లేకుండా రిజిష్టరు కాకుండా ఇనిస్టిట్యూషన్సు నడుస్తూ ఉంటే మైనింగు డిపార్టుమెంటు కాని, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకాని దీని మీద ఏ విధమైన చర్యలుతీసుకోవడంలేదు. యిది ఎవరి అధికారములో ఉంది? దీని గురించి ఎడ్యుకేషను డిపార్టుమెంటు చర్యలు తీసుకోవాలా? ఏ డిపార్టుమెంటు చర్యలుతీసుకోవాలి? ఈ విషయం ఏ డిపార్టుమెంటు చూడవలసింది, ఏ మంత్రి చూడవలసింది తెలుసుకుని వారు దీనిని సీరియస్‌గా తీసుకుని దీని మీద చర్యలుతీసుకోవాలి, యీ విషయంలో వెనువెంటనే ఆదేశాలు యివ్వాలని కోరుతున్నాను. దీని మీద కనీసం న్యాయశాఖామాత్యులుగారు అయినా నెల్లూరు జిల్లాలో గూడూరులో శ్రీ విశ్వేశ్వరయ్య మైనింగు ఇనిస్టిట్యూట్, సౌత్ ఇండియా మైనింగు అండ్ సర్వే ఇనిస్టిట్యూట్ ఈ రెండు బోగస్ ఇనిస్టిట్యూట్స్ కనుక, వీటికి రిజిష్ట్రేషను లేదు, పరీక్షను యివ్వలేదు కనుక, అక్కడ 200 మంది విద్యార్థులు దేశం అంతట నుంచి వచ్చి చదువుతున్నారు కనుక, వారు 3000 రూపాయలు నుంచి 9000 రూపాయల వరకు ఫీజు కడుతున్నారు కనుక ఈ బోగస్ ఇనిస్టిట్యూషన్సు మీద చర్యలుతీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ట్రైనింగు అయిన తరువాత సర్టిఫికేట్స్ యిస్తున్నారు దయచేసి చర్యలుతీసుకోండి.

1989-90 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. - – పరిశ్రమలు

అభ్యర్థన నెం. – గనులు మరియు ఖనిజములు

అభ్యర్థన నెం. – గ్రామీణ మరియు లఘు పరిశ్రమలు

అభ్యర్థన నెం. – మరియు ఉపాధికల్పన

శ్రీ పి ఇంద్రారెడ్డి (చేవేళ్ల):- అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక ఉపాధికల్పన డిమాండును బలపరుస్తూ ఆ పద్దుమీద కొన్ని సూచనలు చేయదలచుకున్నాను.

ఈనాడు మన దేశములో ఉన్న సామాజిక, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు తలోచించి నట్లయితే ఈ దేశములో కార్మికులు గురించి నేను చెప్పవలసిన అవసరం ఉంది. ఈ సందర్భముగా కార్మికుల సంక్షేమం అను అంశము మీద మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు ఈ దేశములో ఉన్నటువంటి కార్మికులు కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలోను, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలోను, ప్రయివేటు వ్యక్తులరంగ సంస్థలలోను పనిచేస్తున్నటు వంటి వారి సంక్షేమ పరిస్థితులు మెరుగయ్యే పరిస్థితులు లేవు స్వాతంత్ర్యము రాకముందు అనేక కార్ఖానాలలోను, మిల్లులలోను పనిచేస్తున్నటువంటి వారి స్థితిగతులు స్వాతంత్ర్యము వచ్చిన తరువాత వారి పరిస్థితులు తీర్చిదిద్దవలసిన అవసరం. వారిని కాపాడడం కోసము సృష్టించినటువంటి చట్టాల ద్వారా వారి మౌలిక ప్రయత్నాలను కాపాడడం కోసం సరియైన ప్రయత్నాలు జరగలేదనే చెప్పాలి. గత భారతదేశ చరిత్ర మూసినట్లయితే కార్మికుల ప్రయత్నాలను కాపాడడం కోసం మౌలికమైన మార్పులు తీసుకుని రానందువలన ఈ దేశంలో – ఈ రాష్ట్రానికి సంబంధించి కార్మికుల సంక్షేమం విషయంలో ఆశించినటువంటి ఫలితాలు తీసుకుని రాలేకపోయామనే చెప్పవలసిన అవసరం ఉంది 1983 సంవత్సరములో శ్రీ యన్.టి రామారావుగారి నాయకత్వాన అధికారము లోనకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రములో ఉన్నటువంటి ఒక కోటి 50 లక్షల కార్మికుల గురించి వారి సంక్షేమం గురించి ఒక నిర్దుష్టమైన కార్యక్రమాల గురించి రూపకల్పన చేసి చట్టాలకు ఎమెండుమెంట్సు తీసుకుని వచ్చి కార్మికుల ప్రయోజనాలను కాపాడడం కోసము చొరవ తీసుకొవడం జరిగింది. ఆ చొరవ పర్యవసానంగానే ఆనాడు మూడు ప్రధానమైన కార్మిక సంక్షేమ బిల్లులను ప్రవేశపెట్టడం జరిగింది. ఆ రోజున ఉన్న పరిస్థితులలో కార్మికులకు నోటీసులు యివ్వకుండా ఫ్యాక్టరీలు మూతవేసి యజమానులు పరుగెడుతున్న సందర్భాలలో కార్మికులకు రక్షణలేని సంఘటనలు ఆ రోజులలో కోకొల్లలు. పరిశ్రమలకు సంబంధించినంతవరకు చాలామంది సభ్యులు ఆ డిమాండు మీద చెప్పారు. రాష్ట్రములో వేలాది కార్మికుల విషయంలో వారికి మౌలికమైన కారణాలు మూపించకుండానే ఫ్యాక్టరీలు మూత పెడుతున్న సందర్భాలలో లక్షలాది కార్మికులు బజారున పడుతున్నారని ఆవేదన, ఆవేశము వెలిబుచ్చడం జరిగింది. అందువల్లనే ఈ సంస్థయొక్క పరిస్థితులు మెరుగుపరచాలనే కాకుండా, నాటి చట్టాలలో మార్పులు తీసుకుని రావలసిన సందర్భాలు ఉన్నాయి. నేను అప్పుడు కార్మిక మంత్రిగా ఈ చట్టాన్ని ప్రవేశపెట్టి దాని మీద యిక్కడ గౌరవ సభ్యులు, ప్రతిపక్షనాయకులు యిక్కడ జరిగినటువంటి చర్చలో పాల్గొని వారి అమూల్యమైన సలహాలు యివ్వడం దానికి ఆమోద ముద్రవేయడం జరిగింది. యిప్పుడు ఉన్న కార్మికమంత్రి శ్రీ బి. జనార్ధన్‌గారు – వారికి బాగా తెలుసు. పారిశ్రామిక వివాదాల చట్టానికి మార్పులు తీసుకుని రావడం జరిగింది. దీనికి నిర్దుష్టమైన రూపకల్పన చేసి, కార్మికులు తీసుకునిరావడం జరిగింది. దీనికి స్పిక్ట్‌గా అమలుచేసే విషయంలో ముందుకురావాలి. కార్మికశాఖ అధికారులు ఈ పారిశ్రామిక వివాదాల చట్టాన్ని అమలుచేసి మూతపడుతున్న ఫ్యాక్టరీలు మూతపడకుండా చూసి కార్మికులతో చెలగాటమాడుతున్న ఫ్యాక్టరీ యాజమాన్యంతో రాజీలేకుండా కార్మికుల సంక్షేమం కాపాడలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. అందుకే ఈ సమగ్రమైన చట్టము తీసుకుని వచ్చారు. ఈ చట్టములో 13 బి, 12 ఎ, 13 క్లాజులలో మార్పులు తీసుకుని రావడం జరిగింది. యిదివరలో కార్మికుని తీసి వేసిన సందర్భములో మూడు సంవత్సరాలైనా కూడా ఆ విషయం తేలకుండా కాలయాపన

ురుగుతూ, ఉండేది. మొట్టమొదటసారిగా 2 ఎ సెక్షనుకు ఎమెండుమెంటు తీసుకుని వచ్చినందుకు ప్రభుత్వ యంత్రాంగం మరింత గట్టిగా కృషిచేయాలని నేను మనవి చేస్తున్నాను. పారిశ్రామిక వివాదములో అధికారులు వెనుకంజ వేయకూడదని కార్మికుల సంక్షేమం వారి ధ్యేయంగా పెట్టుకోవాలని కోరుతున్నాను. చట్టములో 2 ఎ సెక్షను ప్రకారం ఇదివరకు ఎవరిన్నైనా సస్పెండు చేసినట్లయితే అప్పటి పరిస్థితులను బట్టి ఎసిస్టెంటు కమీషనరు ఆఫ్ లేబరు. డిప్యూటీ కమిషనరు ఆఫ్ లేబరు, జాయింటు కమీషనరు ఆఫ్ లేబరు, ఆ తరువాత కమిషనరుకు, ఆ తరువాత సెక్రటేరియట్‌కు, ఆ తరువాత మంత్రిగారికి వస్తుంది ఆ ఫైల్. ఈ లోగా మూడు సంవత్సరాల కాలయాపన జరుగుతుంది. యిప్పుడు ఈ చట్టానికి తీసుకుని వచ్చిన ఎమెండుమెంటు వలన సస్పెండు అయిన కార్మికుని విషయంలో ఒక గంటలోపలే న్యాయస్థానానికి వేళ్ళి పరిస్థితులు కల్పించారు. దీనికి విస్తృతంగా ప్రచారం జరగాలి. కాబట్టి ఈ చట్టము గురించి కార్మికలోకములో కార్మికుల సంక్షేమం గురించి ఉన్నటువంటి వివిధ చట్టాలలో చేసినటువంటి మార్పులు విషయంలో కార్మికులను ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం ఉంది. ఈ కార్యక్రమము వెనువెంటనే చేపట్టవలసి ఉంది. మీరు ఆ విధముగా వారిని ఎడ్యుకేట్ చేయకపోతే మనం చట్టములో చేసిన మార్పుల వలన మనం ఆశించినటువంటి ఫలితాలు రావని నేను అనుకుంటున్నాను. అందువల్లనే పారిశ్రామిక వివాదాలవల్ల సెక్షన్ 2-ఎ, గాని సెక్షన్ 11-ఎ గాని 12-బి గాని, 13-సి గాని కార్మికులను కాపాడడంలో అడ్డగోడలుగా నిలుచుకొన్న చట్టాలను వారికి అనుకూలంగా ఎమెండ్‌చేసి ప్రవేశపెట్టిన ఈ సెక్షన్స్‌యొక్క పరిస్థితులను వివరించవలసిన అవసరం ఉంది. రాష్ట్రప్రభుత్వ రంగసంస్థలుగాని, కేంద్రప్రభుత్వ రంగ సంస్థలుగాని, ప్రయివేటురంగ సంస్థలుగాని, అందులో పనిచేస్తున్న లక్షలాది కార్మికులు, వాళ్ల సంఘాల నాయకులను పిలిపించి, ఒక సంఘటిత వేదికను నిర్మాణముచేసి, చట్టాల యొక్క విధానాలను కార్మికలోకానికి తెలియజేయవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. గతములో కొన్ని కారణాలవల్ల, రాష్ట్రములో ప్రయివేటురంగములో ఉన్న కొన్ని పరిశ్రమలు మూతపడినప్పుడు, ఉదాహరణకు డి.బి.ఆర్. మిల్లుగాని, సర్‌సిల్కుగాని, హేమలత టెక్స్‌టయిల్‌గాని, గుంటూరు జిల్లాలోని భజరంగ్ జూట్‌మిల్‌గాని, అందులోని కార్మికులను కారణము లేకుండా - కొన్ని సందర్భంలో యాజమాన్యం ఇష్టానుసారంగా మూయించినప్పుడు - కార్మికశాఖలోని అధికారుల చాకచక్యంవల్ల, వారి ఓపికవల్ల, నిర్దిష్టమైన కార్యక్రమాలను ఏర్పరచి, కొంతవరకు న్యాయం చేయడం జరిగింది డి.బి.ఆర్. మిల్లు పరిస్థితిమాస్తే, వయబిలిటీ సంపాదించి, ఒక కాంప్రిహెన్సివ్ స్కీమును ఎవాల్యుచేసి, రాష్ట్ర ప్రభుత్వమే ఒక కొత్త యాజమాన్యాన్ని ముందుకు రమ్మనిచెప్పి, రాష్ట్రప్రభుత్వమే హుచేగా నిలబడి, బ్యాంకులద్వారా ఆర్థిక సహాయాన్ని లభ్యమయ్యేటట్లు చూచి, ఆరోజు ఉపాధికల్పించే కార్యక్రమం చేయడం జరిగింది. ఈరోజు ఆ మిల్లు పరిస్థితి చూస్తే, ఈవాళ కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని మంత్రివర్యులకు తమ ద్వారా మనవిచేస్తున్నాను. దాని విషయంలో వెనువెంటనే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. అక్కడ స్థితిగతులను తెలుసుకోవడానికి, కార్మికులను రోడ్డుమీద పడకుండా, ప్రోత్సాహం యివ్వడం కోసం, వెంటనే పరిశ్రమలశాఖ, కార్మికశాఖ వారు బ్యాంకుల వారిని, యాజమాన్యాన్ని ఆహ్వానించి ఒక కార్యక్రమం తీసుకోవలసిన అవసరముందని

మనవిచేస్తున్నాను. పూర్వంవున్న అసంతృప్తి కలిగించే పరిస్థితులకు తావివ్వకూడదని మనవిచేస్తున్నాను

భజరంగ్‌జూట్ మిల్లు పరిస్థితిచూస్తే, కొన్ని కొన్ని సందర్భములలో యాజమాన్యానికి మాయాలనే ఉద్దేశము లేకున్నా, మార్కెట్‌లో ఉన్న ముడిసరుకు సక్రమంగా లభ్యముకాని సందర్భములో కర్మాగారము మూతపడే పరిస్థితి ఉంది. అటువంటప్పుడు రాష్ట్రప్రభుత్వము చొరవ తీసుకొవలసిన పరిస్థితి ఉంది. అక్కడ 3 వేల మంది కార్మికులు పనిచేస్తున్నప్పుడు, భజరంగ్ జూట్ మిల్లు విషయంలో మంత్రి జనర్ధనరెడ్డిగారు చొరవ తీసుకోవలెనని, మొన్న ఒక సందర్భంలో నేను చెప్పినప్పుడు, శాసనసభా కార్యక్రమాలు ముగిసిన వెంటనే, యాజమాన్యాన్ని, కార్మిక నాయకులను కార్మికశాఖాపరంగా పిలిపించి, న్యాయంచేయడానికి ప్రయత్నిస్తానని వారు చెప్పడం జరిగింది.

అదేవిధంగా హేమలత టెక్స్‌టయిల్స్‌లో ఇపుడు కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ కూడా, చక్కగా జరుగుచున్న పరిస్థితులున్నప్పుడు, కర్మాగారాన్ని మూతమూసిన తదుపాత, కార్మికశాఖ రంగములోకి దిగేముందు, కాంప్రహెన్సివిగా రెగ్యులేట్‌చేసే ఒక యాక్ట్‌ను తీసుకొనిరావలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. రాష్ట్రప్రభుత్వరంగ సంస్థలలో, కేంద్రప్రభుత్వరంగ సంస్థలలో, పనిచేస్తున్న కార్మికుల స్థితిగతులను కార్మికశాఖ వెను వెంటనే విధిగా తెలుసుకోవలసిన అవసరముంది. కార్మికుల న్యాయం కోసం పోరాడుచున్న కార్మికశాఖవారు ఎక్కడయినా కర్మాగారం మూతపడే సందర్భంలో, అది మూతపడే అవకాశం కలిగించకుండా, పనిగంటలకు నష్టముకలిగించకుండా, ఉత్పత్తికి విఘాతం కలిగించకుండా రాష్ట్రప్రభుత్వము ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ విఘాతం కలిగించ కుండా, వెనువెంటనే కాంప్రెహెన్సివిగా ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసుకొని, పరిశ్రమల శాఖావారు కూడా కలిసి, ఒక కాంప్రెహెన్సివ్ విధానాన్ని తీసుకోవలసిన అవసరముంది ఈనాడు దేశములో 5 వేల కోట్ల కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలున్నాయి రాష్ట్రములో కూడా కేంద్రప్రభుత్వరంగ సంస్థలు అనేకం ఉన్నాయి. ఉదాహరణకు, బి.హెచ్ ఇ ఎల్ గాని, హెచ్.ఎం.టి. గాని, ఐ.డి.పి.ఎల్ మున్నగునవి ఉన్నాయి. బి.హెచ్ ఇ ఎల్ కర్మాగారంలో 5వ వేతనానికి సంబంధించిన సవరణ అది యింకొక సంవత్సరంలో పూర్తి కావచ్చినప్పటికీ, ఇంతవరకు బి హెచ్.ఇ.ఎల్ లో పనిచేస్తున్న కార్మికుల ప్రయోజనం గురించి రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన అంశము కాకున్నా కూడా, వెంటనే కార్మికశాఖ వారు రాష్ట్రములో ఉన్న కేంద్రరంగ పబ్లిక్ సెక్టారులోని కార్మికుల సంక్షేమం గురించి వెనువెంటనే కేంద్రప్రభుత్వానికి ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా లేదా ఒక స్పెషల్ ఆఫీసరును ఎపాయింట్‌చేసి, వారి సంక్షేమం చూడడం కోసం రాష్ట్రప్రభుత్వ కార్మికశాఖ కూడా చొరవ తీసుకోవలెనని కోరుతున్నాను. ముఖ్యంగ బి.హెచ్.ఇ.ఎల్.లో 5వ వేతన సవరణ అది పూర్తి కాపచ్చినప్పటికి కూడా ఢిల్లీలో చర్చలు జరుగుచున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వము సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ కార్మికుల ప్రయోజనాన్ని కాపాడాలని కోరుతున్నాను. సెంట్రల్ పబ్లిక్ సెక్టార్‌లో 5 వేల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్‌మెంట్‌చేస్తూ ఉంటే, 31 లక్షల మంది కార్మికులు జాతీయ స్థాయిలో పనిచేస్తూ ఉంటే, రాష్ట్ర ప్రభుత్వము కూడా, రాబోతున్న

సాంకేతిక పరిజ్ఞానమువల్ల, నూతనంగా ప్రవేశపెట్టే హైటెక్నాలజీని ప్రవేశపెట్టడంవల్ల, కార్మికుల భవిష్యత్తు దెబ్బతినే పరిస్థితి ఉంది· దీని విషయంలో రాష్ట్ర ప్రభుత్వము జాగ్రత్తంగా ఉండవలసిన పరిస్థితి ఉంది· బహుళ జాతివున్న ఈ దేశములో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెడుతున్న తరుణంలో పబ్లిక్ సెక్టారులో ఉన్న 31 లక్షల మంది కార్మికులు మొత్తం నష్టపోయే పరిస్థితి ఉంది· జాతీయ స్థాయిలో దాని ప్రభావం రాష్ట్రములోని కార్మికులమీద పడే ప్రమాదముంది· దీని విషయంలో రాష్ట్ర ప్రభుత్వము విధిగా, తప్పనిసరిగా పరిస్థితి అవగాహన చేసుకొని, ముందుకు రావలెను· ఈ సందర్భంగా స్టేట్ గవర్నమెంటుకు సంబంధించిన రాష్ట్రప్రభుత్వరంగ సంస్థలలో ఆల్విన్ కర్మాగారం, ఇతర కార్పొరేషన్లకు సంబంధించిన విషయంలో కూడా రాష్ట్రప్రభుత్వము పెట్టుబడి పెడుతున్న సందర్భంలో అందులో పనిచేస్తున్న కార్మికులకు అక్కడక్కడ, అసంతృప్తి ఉండే పరిస్థితి ఉంది· తెలుగుదేశం ప్రభుత్వము పవర్‌లోకి వచ్చిన తరువాత, రాష్ట్రప్రభుత్వరంగ సంస్థలు నష్టాల నుండి లాభాల దశలో పయనించే పరిస్థితి ఉంది· ఒకసారి రాష్ట్రప్రభుత్వ రంగసంస్థలు నష్టాల నుండి లాభాలవైపు ప్రయాణము సాగిస్తున్నాయని అంటే కార్మిక సోదరులు ఉద్యోగస్థులు కష్టించి పనిచేస్తున్నారని అర్థంచేసుకోవలెను అందువల్ల కార్మిక సోదరులకు ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ద్వారా వారికి వస్తున్న జీతభత్యాల విషయంలోగాని, వారి న్యాయమైన కోరికల విషయంలోగాని, వారి ప్రయోజనాలను చూడవలసిన అవసర ముందని మనవిచేస్తున్నాను· దీని విషయంలో లేబరు డిపార్టుమెంటు చొరవతీసుకోవలెనని మనవిచేస్తున్నాము· ఏ సెక్టారులోనైనా పనిచేసే కార్మిక సోదరులు సంఘటితంగా నిలబడే వేదికను ఒక దానిని నిర్మాణముచేసుకొని న్యాయమైన వారి కోరికల కొరకు పోరాడిన సందర్భాలున్నాయి· వారికి న్యాయంగా జరిగే అవకాశాలున్నాయి·

ఈనాడు దేశములో కోట్లాది ప్రజలు వ్యవసాయాన్ని నమ్ముకొని జీవితాన్ని సాగించే వ్యవసాయ కార్మికుల పరిస్థితి దుర్భరంగా ఉంది· గ్రామీణ ప్రాంతాలలో దోపిడీకి తయారవు తున్నారు· వ్యవసాయ కార్మికుల కోసము స్పష్టమైన, నిర్దిష్టమైన కార్యక్రమాలను రూపకల్పన చేసుకోవలసిన అవసరంవుంది· రాష్ట్రములో కోటి 60 లక్షల కార్మికులుంటే, 90 లక్షల మంది వ్యవసాయరంగములో వ్యవసాయ క్షేత్రాలలో కూలీలుగా పనిచేస్తున్న కార్మికులున్నారు· వారి కోసము కూడా గతములో ముఖ్యమంత్రిగారిని, వారి ఆశీస్సులతో ఏవిధంగానైతే కార్మికులకు సంబంధించిన అంశము వచ్చినప్పుడు వారొక బిల్లును తీసుకొని రావలెనని కోరడం జరిగింది· వ్యవసాయ కార్మికుల భద్రతా పథకానికి సంబంధించి, ఒకటి రాష్ట్రప్రభుత్వ పరిశీలనలో ఉంది· సోదరుడు జనార్దన్‌గారు దాని విషయంలో త్వరలో దానికి ఒక రూపాన్ని ఇచ్చి, చట్టపరంగా సభలో ప్రవేశపెట్టి, వ్యవసాయ కార్మికుల భవిష్యత్తు కోసము వారి సంక్షేమం కోసము, వారి ఆర్థిక స్థోమతను పెంచడం కోసం జాతీయ భద్రతా పథకాన్ని ప్రవేశపెట్టవలెనని కోరుతున్నాను· దీని విషయంలో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వము 5 సంవత్సరాల కొకసారి కనీసవేతనాలను సవరించే విధానము ఉన్నప్పటికీ కూడా ఈ రోజున అత్యవసరికంగా, అసంఘటితంగా ఉన్న వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసము, ఈ కనీస వేతనాలను రెండు సంవత్సరాల కొకసారి పెంచవలసిన పరిస్థితి ఉంది· కావ్యము లేకుండా, ఈ విధానాన్ని ఫస్టు జోన్, సెకండ్ జోన్ మాదిరిగా

ఒక విధానాన్ని పెట్టుకొని, ఎక్కడయితే మెట్ట పొలాలు ఉన్నాయో, వాణిజ్యపంటలు పండే ప్రాంతాలలో, పండని ప్రాంతాలలో ఈ వేతనంలో వ్యత్యాసం ఉండే పరిస్థితి ఉంది. ఈ విషయం అనేక సందర్భాలలో కార్మికశాఖతో చర్చించుకోవడం జరిగింది.

వ్యవసాయ కార్మికుల విషయంలో జోనల్ విధానం మీద విస్తృతమైన చర్చ జరగవలసిన అవసరమున్నది. వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం అనేక సంవత్సరాలుగా వారి మధ్యలో ఉంది వారితో కృషిసల్పుతున్న కార్మిక నాయకులను ఆహ్వానించి వారిని గురించి వారి అభిప్రాయాలను కూడ తీసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను అదే విధంగా కేంద్రప్రభుత్వరంగ సంస్థలు, రాష్ట్రప్రభుత్వరంగ సంస్థలలో ప్రయివేటురంగ సంస్థలలో పనిచేసే కార్మికులకు వారి సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వ ఇండస్ట్రియల్ పారిశ్రామిక వివాదాల చట్టమును సవరించాలి. దానితోబాటు దుకాణాల సంస్థల చట్టము ఉంది. షాప్సు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు చట్టము; సుమారు 20 లక్షల మంది కార్మికులు ఈ చట్టము క్రింద పనిచేస్తున్నవారు ఉన్నారు. యజమానుల ఇష్టానుసారము ఎప్పుడు పడితే అప్పుడు వారిని పనిలోనుంచి తొలగించడం మొదల్నైన కార్మిక వ్యతిరేక విధానాలు జరుగుతున్నాయి దీని కోసం గతములో రాష్ట్ర ప్రభుత్వమే ఇండస్ట్రియల్ డిస్‌ప్యూట్ యాక్టులాగ షాప్సు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు యాక్టును తీసుకురావడం జరిగింది. దానిని కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. దానిలోని కొన్ని షరతులను కొట్టివేసి దాని మీద ఆమోదముద్ర వేయడం జరిగింది. ఇప్పుడు కార్మికశాఖ అధికారులు దానిని మరుకుగా అమలుజరపడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. షాప్సు అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్సులో పనిచేసే కార్మికులను తీసివేయకుండా చూడడంకోసం వారి ప్రయోజనాలను కాపాడడంకోసం వారి అభద్రతను తొలగించవలసిన అవసరం ఉంది. చట్టాలు ఉన్నాయి. దానిని పిస్తృత ప్రాతిపదిక పైన కార్మికులను ఎడ్యుకేట్ చేయవలసిన అవసరం ఉంది. రాష్ట్రంలో ఉన్న ఈ 20 లక్షల మంది కార్మికుల భవిష్యత్తును తీర్చిదిద్దడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గతములో ఈ బిల్లుని ప్రవేశపెట్టిందని మనవిచేస్తున్నాను. కార్మిక సంక్షేమ నిధి అనేది ఒకటి ఉండాలి కర్మాగారాలు మూతపడి వారు పనిని కోల్పోయినప్పుడు, ఉపాధిని కోల్పోయినప్పుడు వారికి ఆదుకోడానికి కార్మిక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ఈ బిల్లు విషయంలో కొద్ది జాప్యము జరుగుతొంది. కేంద్ర ప్రభుత్వము ఒక కండిషన్ పెట్టింది కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ పబ్లిక్ సెక్టారు వర్కర్సును ఈ కార్మిక సంక్షేమ నిధినుంచి తొలగించాలని షరతు పెడుతున్నది మంత్రిగారు దానిని ఒప్పుకోకూడదని మనవిచేస్తున్నాను కార్మిక సంక్షేమ నిధిలో వారు కూడ వచ్చేట్లు చూడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను ఇది కార్మికుల ప్రయోజనాన్ని కాపాడడానికి ప్రవేశపెట్టినటువంటి బిల్లు దీని మీద వర్కర్సును ఎడ్యుకేట్ చేయాలి. సెంట్రల్ పబ్లిక్ సెక్టారు, స్టేటు పబ్లిక్ సెక్టారు, ప్రయివేటు పబ్లిక్ సెక్టారుల యజమానులను కార్మిక నోదరులను అందరిని ఆహ్వానించి ఈ సందర్భంగా షేరు క్యాపిటల్ కలెక్టు చేయడంలో జాప్యము లేకుండా చూడవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

ఇ.ఎస్.ఐ. హాస్పిటల్సుని స్టీమ్‌లెస్సుచేసి కంట్రాక్టు లేబరులో పనిచేస్తున్న వారికి ఎన్.ఎం.ఆర్.గా పనిచేస్తున్నవారికి కూడ కార్డులు ఇవ్వాలని కొన్ని కర్మాగారాలలో ఇవ్వని

పరిస్థితి ఉందని మనవిచేస్తున్నాను. జాప్యములేకుండా లేబరు డిపార్ట్మెంటు ఈ కేసుల్లో డాక్టర్సుని నియమించడం కోసం ప్రయత్నంచేస్తే బాగుంటుంది. డాక్టర్సుని నియమించే కార్యక్రమం అలస్యము జరుగుతున్నందువల్ల కార్మికులు చాల నష్టపోతున్నటు వంటి పరిస్థితి ఉన్నది.

ఇక బీడి కార్మికుల విషయం. వీరు అనేక సందర్భాలలో శాంతియుతంగా ఉద్యమాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తులు కూడా పంపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసినటువంటి బీడి సెస్సు ఇంతవరకు ఎంత కలెక్టు అవుతున్నది, అన్న విషయంలో అవసరమనుకుంటే స్పెషల్ ఆఫీసరుని నియమించి దీనిలో స్పష్టమైన ప్రకటన రాష్ట్ర ప్రభుత్వం చేయాలి. ఈ సేస్సు ద్వారా బీడి కార్మికులకు ఉపాధి కల్పించడం, పాఠశాలలు స్థాపించడం మొదల్నైన సదుపాయాలు చేయాలని మనవిచేస్తున్నాను. ఒక పంచదార కార్మికుల విషయంలో కూడ కొందరు రిప్రజెంటు చేయడం జరిగింది. ప్రభుత్వానికి, సెంట్రల్ గవర్నమెంటు వారు పెట్టిన టాండన్ రిపోర్టు పెట్టారు. ఈ టాండన్ రిపోర్టు పంచదార కార్మికుల భవిష్యత్తును దెబ్బతీసే రీతిలో ఉన్నది. దీని విషయంలో స్పష్టమైన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలి. తరువాత జర్నలిస్టుల పేజ్ బిల్సుకి గతములో ట్రైపార్టయిటు కమిటీ వేయడం జరిగింది. దీనికి సంబంధించి బచావత్ కమిటీ రిపోర్టు ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇవ్వవలసిన గ్రెడుల్నెన్సు ఇవ్వడంలో జాప్యము జరుగుతున్నది. వెంటనే సెంట్రల్ గవర్నమెంటుకి వ్యాయాలి. అదేవిధంగా ట్రైపార్టయిటు కమిటీ విపరీతమైన జాప్యము చేయకుండా నెలకు ఒకసార్నైనా ఆ కమిటీ సమావేశాలు ఏర్పాటు ఏర్పాటు చేసేట్లుచూసి పత్రికా సోదరులు సంక్షేమ విషయాలు చర్చించాలి వారికి కావలసిన మానిటరీ బెనిఫిట్సు ప్రభుత్వాలను గురించి మేనేజిమెంట్సని ఆహ్వానించి వారికి న్యాయం జరిగేట్టు చూడవలసిన అవసరం ఉన్నది. రంగారెడ్డిజిల్లాలో హైదరాబాదు చుట్టు ప్రక్కల పరిశ్రమల పొల్యూషన్ సమస్య ఉన్నది. దీని విషయంలో కార్మికశాఖామంత్రిగారు మేనేజిమెంట్సును పిలిపించి పరిశ్రమల మంత్రిగారితో కూర్చుని వారికి ఏదైనా అల్టరనేట్ ప్లాంటుకి, కెమికల్సుకి ఏదైనా సహాయంచేసి పొల్యూషన్ అరికట్టడానికి అవసరమనుకుంటే రాష్ట్రప్రభుత్వం బ్యాంకుల ద్వారా గాని రాష్ట్ర ప్రభుత్వం ఇన్సెంటివ్ ద్వారా గాని పొల్యూషన్ వచ్చిన చోట కార్మికుల భవిష్యత్తు దృష్ట్యా ఆ పొల్యూషన్ పేరిట కర్మాగారాలు మూతపడే చర్యలుతీసుకోకుండా పొల్యూషన్ కంట్రోలుకి సహాయపడవలసిందిగా మనవి చేస్తున్నాను. కర్మాగారాలు మూతపడే చర్యలను మాత్రం తీసుకోకూడదని పరిశ్రమలశాఖ మంత్రిగారికి లేబరుమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను. వారిని ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రిగారు విధానం ప్రకటించడం కూడ జరిగింది. కర్మాగారాలు మూతపడే కార్మికుల భవిష్యత్తు దెబ్బతినే రీతిలో చేస్తే హైదరాబాదు చుట్టుప్రక్కల ఉన్న కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని గౌరవ మంత్రివర్యులకు మనవిచేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలోని 14,000 కర్మాగారాలలో అనిశ్చిత పరిస్థితి ఉంది. ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పారిశ్రామిక శాంతినినెలకొల్పడానికి చూస్తున్నాము. ఎక్కడయినాసరే పోలీసు జోక్యము లేకుండా కార్మికశక్తిని పరిశ్రమలలో ఉపయోగించి కార్మికులను భాగాస్వాములుగాచేసి శాంతియుత పంథాలో, డెమోక్రటిక్ పద్ధతిలో కార్మికుల న్యాయమైన కోర్కెలు తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నాము కాని సింగరేణి కంపెనీలో

కార్మికులను అణచడానికి ఎస్మా చట్టాలు ఉపయోగిస్తున్నారు. అది మంచిదికాదు, సమంజసంకాదు. ఎక్కడయినా ఎస్మా చట్టాన్ని కార్మికులపైన ఉపయోగిస్తే యీ తెలుగు దేశం ప్రభుత్వం అటువంటి విధానాలను అరికట్టాలి ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కార్మికుల ప్రయోజనాన్ని కాపాడడము కోసము నిర్దుష్టమైన చట్టాలలో మార్పులు తీసుకురావడం జరుగుతున్నది. పారిశ్రామికంగా అభివృద్ధికావడానికి మనం దోహదం చేయాలి. ఏడైనా సంస్థగాని, ప్రభుత్వరంగ సంస్థగాని ప్రయివేటురంగ సంస్థ గాని కార్మికశాఖకు తెలియకుండా కార్మికులపై యీ ఎస్మా చట్టాలను ప్రయోగిస్తున్నారు. కాబట్టి కార్మికమంత్రిగారు వెంటనే ఒక సమావేశమును ఏర్పాటుచేసి సింగరేణి కాలరీస్ కంపెనీవారితో మాట్లాడి ఎస్మా ఎక్కడైనా ప్రయోగిస్తే, ఎవరినైనా అరెస్టుచేస్తే బాగుండదని మనవిచేస్తున్నాను. కొందరు ఫ్యాక్టరీల యజమానులు యీ నల్లచట్టాలను ఉపయోగించి కార్మికులను అణచాలని చూస్తున్నారు. అటువంటి విధానాలు మంచివికావని మనవిచేస్తున్నాను ఒక కార్మికులకు ఉపాధికల్పన విషయంలో వారికి జీతాలు యివ్వడం విషయంలోనూ కార్మికుల విశ్వాసం యీ ప్రభుత్వంపై ఉండేట్లు చేయాలి. రంగారెడ్డిజిల్లా రాజేంద్రనగర్ నా నియోజకవర్గంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉంది. అక్కడ 760 మంది కార్మికులు 20 సంవత్సరాల నుంచి రోజుకూలీమీద పనిచేస్తున్నారు. నేను కార్మికమంత్రిగా ఉన్నప్పుడు 750 రూపాయల జీతం క్రింద వారికి కాంప్రహెన్సివ్‌గా యివ్వాలని కోరడం జరిగింది. దానినిక సంబంధించిన ఫైలు ఫైనాన్స్ డిపార్టుమెంటులో పెండింగులో ఉంది కాబట్టి మంత్రిగారు వెంటనే శ్రద్ధతీసుకొని అగ్రికల్చరల్ యూనివర్సిటీలో వ్యవసాయ కార్మికులకు శాశ్వతంగా ఉపాధి కల్పించాలని కోరుతున్నాను. వెంటనే దీనికి సంబంధించిన శాఖలతో సమావేశము జరిపి మంత్రిగారు దీనిమీద నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఇక ప్రమాదాలకు సంబంధించి అనేక సందర్భాలలో రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసినది. సంవత్సరానికి చాలా తక్కువగా 2 శాతం 3 శాతం ఇన్సిడెంట్సుగా ప్రమాదాల సంఖ్య తగ్గించడం జరిగింది. ఇంకా డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ సేఫ్టీ మెజర్స్ తీసుకోవడంలో ఎఫెక్టివ్‌గా పనిచేయాలి. డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌శాఖను కూడా పటిష్టముచేయాలి. వారికి వాహనాలు ఉండడంలేదు. అందువల్ల వారు జిల్లాలలో పర్యటించలేకపోతున్నారు. వారు ఫ్యాక్టరీలలో సేఫ్టీ మెజర్స్ చెక్‌చేయలేకపోతున్నారు. కాబట్టి వారికి వాహనాలు ఎక్కువ సమకూర్చాలని కోరుతున్నాను. ఇక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది. ఎంప్లాయిమెంటు ఎక్సేంజీలలో లక్షపైగా సంఖ్య ఉన్నదోట తప్పనిసరిగా కంప్యూటరైజేషన్ చేయడం జరిగింది ఆ విధంగా యింతవరకూ 6 జిల్లాలలో కంప్యూటరైజేషన్ చేయడం జరిగింది. ఎంప్లాయిమెంటు ఎక్స్‌ంజీలలో జరుగుతున్న అక్రమాలు, అన్యాయాలు నిర్మూలించడం కోసం అన్ని జిల్లాలలో కూడా యీ కంప్యూటరైజేషన్ ఎంప్లాయిమెంటు ఎక్స్‌ంజీలలో ఏర్పాటు చేయాలి. ఈ విధంగా సెంట్రల్ గవర్నమెంటు, స్టేటు గవర్నమెంటువారు కూడా ఎంప్లాయిమెంటు ఎక్స్‌ంజీలను ఆధునీకం చేయాలి. కార్మికమంత్రిగారు నేను చేసిన సూచనలను అంగీకరించి వెంటనే వాటి మీద తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, కార్మిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటుమీద, ముఖ్యమంత్రిగారి ఇండస్ట్రీస్ డిమాండుమీద మాట్లాడవలసి వచ్చినప్పుడు యీ కార్మికులకు

ఏమిచేసారు అంటే యింతవరకూ ఏమీ చేయలేదని నేను చెప్పవలసి వస్తున్నది· ఇపుడు మూడేమంత్రి ఇండ్రారెడ్డిగారు అన్నీ చెప్పారు· అవన్నీ అయన అధికారంలో ఉన్నప్పుడు అమలుచేస్తే బాగుండేదేమో! వారి తెచ్చిన చట్టాలు అమలు కావడంలేదని వారే చెప్పారు· కాబట్టి నేను మనవిచేసేది ఏమంటే యీ ఫ్యాక్టరీలు పవర్ కట్‌తో నడుస్తున్నాయి· ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఇండస్ట్రీస్‌కు 60 శాతం కట్ ఉన్నప్పుడు ఏ విధంగా కొత్త ఫ్యాక్టరీలు వస్తాయి? నిరుద్యోగ సమస్య ఏవిధంగా తీరుతుంది? తమకు జ్ఞాపకం ఉండవచ్చును 1982వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ఏర్పడినపుడు వారు స్వయంగా ముఖ్యమంత్రిగారు ఎలక్షన్ కాంపైన్ చేస్తూ కార్మికుల యూనిఫారమ్ కాకి బట్టలు వేసుకొని అంతటా తిరిగి కార్మికులకు మేలు చేస్తామని చెప్పడం జరిగింది· కానీ తరువాత ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరువాత వారు ఖాకీ బట్టలను వేసుకోవడం ఎలా మర్చిపోయినారో అదే విధంగా కార్మికుల సమస్యలు కూడా పక్కకు పెట్టారు· ఈ ఇండస్ట్రీస్‌కు సంబంధించి కార్మికులకు అందులో ప్రాతినిధ్యము యిస్తామన్నారు· ఎక్కడ ప్రాతినిధ్యము యిస్తున్నారు? ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కాంగ్రెసువారు అధికారంలో ఉన్నపుడు యీ రాష్ట్రంలో సరిపోయే కరెంటు కాకుండా బయట రాష్ట్రాలవారికి మహారాష్ట్ర, కర్నాటకాలకు కూడా కరెంటు సప్లయి చేయడం జరిగేది· కానీ యిపుడు మనం యితర రాష్ట్రాలనుంచి కరెంటు బిచ్చం అడిగినా యిచ్చేవారు లేరు· ఈ కరెంటు లేనందువల్ల యిక్కడ ఇండస్ట్రీస్ ఎన్నో మూతపడ్డాయి· కార్మికులు ఉపాధి కోల్పోయారు· దీనిని బట్టి యీ కార్మికులంటే ముఖ్యమంత్రిగారికి ఎంత అభిమానము ఉన్నదో తెలుస్తున్నది· రాష్ట్రంలోని 6 కోట్ల జనాభాలో 5 1/2 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు, బీడి కార్మికులు, చేనేత కార్మికులు యీ విధంగా ఉంటే వారిమీద వారి జీవితాలమీద దాడిచేస్తున్నారు· ఇటువంటి కార్మిక సమస్య వర్ణిస్తున్నపుడు ముఖ్యమంత్రిగారు యీ సభలో లేరు· దానికి నేను గట్టిగా ప్రొటెస్టు చేస్తున్నాను·

ఆల్విన్, తెలుగుదేశం ప్రభుత్వంలోకి రాకముందు, ప్రభుత్వంలోకి వచ్చాక అనేక కర్మాగారాలను ప్రైవేటుచేస్తామని చెప్పారు· ప్రైవేటు యాజమాన్యం క్రింద వుండి, యాజమాన్యం సరిగా పనిచేయకపోవడంవల్ల లాకౌట్ చేయబడిన కర్మాగారాలను తీసుకొంటామని ఎన్నో వాగ్దానాలు చేశారు· ఈరోజు ఆల్విన్ ఫ్యాక్టరీ, రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ – ఈ రెండు ఇండస్ట్రీస్ బాగా నడుస్తున్నాయనీ ముఖ్యమంత్రిగారు ఇండస్ట్రీస్ డిమాండ్‌లో చెప్పడం జరిగింది ఇప్పుడు ముఖ్యమంత్రిగారు లేరు కాబట్టి పరిశ్రమల మంత్రిగారిని ఒక విషయం అడగదలచుకొన్నాను· ఆల్విన్ ఫ్యాక్టరీ ఒకప్పుడు బిర్లావారి చేతులలో ఉండింది, అది చాలా నష్టాలతో నడుస్తుండింది, కార్మికులకు సరిగా జీతాలు ఇవ్వక రిట్రెంచ్‌మెంట్ చేసే పరిస్థితిలో ఆ రోజులలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పరిశ్రమను తీసుకొని ఏవిధంగా అభివృద్ధిచేసిందో మీకు తెలుసు; వాచ్ ఫ్యాక్టరీ అనీ, స్కూటర్ ఫ్యాక్టరీ అని ఆల్విన్ సంస్థను విస్తరించడం జరిగింది· కానీ ఈనాడు ఒక ప్రైవేట్ ఇండస్ట్రీని ప్రభుత్వం తీసుకొంటుందని చెప్పే ధైర్యం, శక్తి, సాహసం ఈ ప్రభుత్వానికి ఎక్కడ వుందని అడుగుతున్నాను· అదేవిధంగా రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ కార్మిక సంఘానికి నేను అధ్యక్షుడిగా వుండేవాడ్ని· రెండు సంవత్సరాల క్రితం ఆ ఫ్యాక్టరీ 20 కోట్ల రూపాయల నష్టంతో

నడుస్తుండింది, కానీ ఈనాడు అది బాగా నడుస్తున్నది మీకు తెలుసు, ఆ ఫ్యాక్టరీలో పనిచేసే 45 మంది కార్మికులను సస్పెండ్ చేసినప్పుడు, ఆ కార్మికులను పనిలోకి తీసుకోండి, మేము కోఆపరేట్ చేసి ప్రొడక్షన్ బాగా వచ్చేటట్టు చేస్తామంటే ఆనాడు ముఖ్యమంత్రిగారు వినకుండా మేము ఎంక్వయిరీ పెడతాము, వారిపై చర్య తీసుకొంటామని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారి మాటకాదని అక్కడ ఉన్న యం.డి. యూనియన్‌తో చర్చించి కార్మికులను తీసుకొన్న తరువాత ఈనాడు ఫ్యాక్టరీ విషయం తీసుకొంటే ఇదివరకు రు. 10 కోట్ల నష్టంతో నడుస్తుండింది, కాని దానికి మంచి ఆర్డర్స్ వచ్చే సమయానికి ముఖ్యమంత్రిగారికి ఒక్కసారే మహేంద్ర అండ్ మహేంద్ర యాజమాన్యంపై ఎందుకు ప్రేమ పెరిగిందో తెలియదు – దాని బేక్‌గ్రౌండ్ ఏమిటో తెలియదు. ఎవరికి ఎవరు ముడుపులు చెల్లించారో ఎంక్వయిరీ పెట్టమని వ్రాతపూర్వకంగా ఫిర్యాదు ఇస్తే ఇంతవరకూ ఎంక్వయిరీ పెట్టలేదు. నేను అనుకొనేది వారికి డైరెక్టుగా సంబంధం ఉంది, అందువల్ల బాగా నడిచే ఆల్విన్ నిస్సాన్‌ను వారికి ఇచ్చారు. ప్రభుత్వం ఇట్లాంటి పనులుచేయడంవల్ల ప్రైవేటు ఇండస్ట్రీల యజమానులు తమను ప్రభుత్వం ఏమీచేయలేదన్న ఉద్దేశంతో కార్మికులను లెక్కచేయడం లేదు. గవర్నమెంట్‌ను లెక్కచేస్తారేమో, వారి సంబంధాలు బాగా వుండవచ్చు. కాని కార్మికులతో వారు ఏవిధంగానూ సహకరించడంలేదని మీ దృష్టికి తెస్తున్నాను. ఇక రాష్ట్రంలో కొత్త ఇండస్ట్రీస్ పెట్టాలంటే నీళ్లు చాలా అవసరం, ఎలక్ట్రిసిటీ అవసరం. కాని ఈనాడు నీళ్లులేవు, కరెంటు లేదు, అలాంటప్పుడు రాష్ట్రంలో ఇండస్ట్రీస్ పెడితే ఏమి సహాయం చేస్తామని మీరు వాగ్దానం చేస్తున్నారో అర్థం కావడంలేదు. రాష్ట్రంలో ఎక్కువ పరిశ్రమలు లేక నిరుద్యోగులు ఇబ్బందులకు గురి అవుతున్నారు, అలాంటప్పుడు నీరు, విద్యుచ్ఛక్తి లేకుండ పరిశ్రమలు ఏవిధంగా రాగలుగుతాయో, దానిగురించి ప్రభుత్వం ఫలానా ఆలోచన చేస్తోందని చెప్పడానికి ప్రభుత్వం వద్ద ఏవిధమైన మెటీరియల్ లేదని మీ దృష్టికి తెస్తున్నాను. అందువల్ల కొత్త పరిశ్రమలు రావాలంటే వాటికి నీరు, కరెంటు సదుపాయాలు కల్పిస్తామని చెప్పడం చాలా అవసరం. ఇకపోతే పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ విషయం తీసుకొంటే వాటి యాజమాన్యాన్ని ఫేస్ చేయాలంటే ప్రభుత్వానికి కావలసిన మిషనరీ ఉండాలి. ఈనాడు ఇండస్ట్రీస్ ఇంప్రూవ్‌మెంట్, డెవలప్‌మెంట్ విషయంలో ప్రభుత్వం ఏమీ శ్రద్ధ తీసుకోవడంలేదు. అట్లాచేస్తే రాను రాను నిరుద్యోగ సమస్య ఎక్కువవుతుందని మనవిచేస్తున్నాను.

ఇక మూతపడ్డ ఫ్యాక్టరీల విషయం తమకు తెలుసు. కృషి ఇంజన్ ఫ్యాక్టరీ ఒకప్పుడు ప్రైవేటు యాజమాన్యం క్రింద ఉండింది, కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా దానిని స్వాధీనం చేసుకొని రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీకి అప్పజెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన రిపబ్లిక్ ఫోర్జ్ కంపెనీ స్వాధీనంనుంచి తీసివేసి నాలుగు సంవత్సరాలైంది ఆ ఫ్యాక్టరీ మూతపడివుందో, నడుస్తున్నదో కార్మికులకు తెలియకుండా ఉంది వెయ్యి మంది కార్మికులు నాలుగు సంవత్సరాల నుంచి జీతాలు లేక రోజూ ఆ ఫ్యాక్టరీకి వెళ్ళి ఉదయం నుంచి సాయంత్రంవరకు కూర్చునిరావడం జరుగుతోంది. 50 మంది కార్మికులు ఆత్మహత్యలకు గురికావడం జరుగింది, ఇంకా కొందరు ఆకలి చావులకు గురికావడం జరుగుతోంది. ఈ విధంగా జరుగుతుంటే ప్రభుత్వానికి బాధ్యతలేదా? కార్మికులు ఆత్మహత్య చేసుకొంటే అందుకు పనిష్‌మెంట్ ఎవరికి ఇవ్వాలి, ఉరి ఎవరికి ఇవ్వాలి? చాలా మంది

కార్మికులు నిరుద్యోగులయ్యారు, సర్‌సిల్క్‌లోగాని, డి.బి.ఆర్. మిల్స్‌లోని కార్మికులుగాని ఆత్మహత్యలకు గురి అవుతున్నారు. దానికి ముఖ్య కారకుడు ముఖ్యమంత్రిగారు, దానికి అంతా బాధ్యుడు ముఖ్యమంత్రిగారే వహించాలి, ఉరి తీయాలంటే ముఖ్యమంత్రిగారినే తీయాలని నేను గట్టి నమ్మకంతో చెపుతున్నాను. ఎందుకంటే నాకు బాధకలుగుతున్నది, ఇక్కడవుండే కార్మికులకు తిండితిప్పలు లేక, వారి పిన్న పిన్న పిల్లలు రోడ్లమ్మె బిచ్చం అడుక్కొంటున్నారు, ఏజ్ అయిపోయినా కూడా కార్మికులకు ఉద్యోగాలు లేక బాధపడుతున్నారు, అయినా ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితిలో ఉందని మనవిచేస్తున్నాను.

(శ్రీ కె సుబ్బారెడ్డి అధ్యక్ష స్థానములో వున్నారు)

కార్మిక, ఉపాధి శాఖామంత్రి (శ్రీ బి. జనార్థన్):- మన రాష్ట్రంలోనే ఇండస్ట్రీస్ మూతపడడంలేదు, రదేశం యావత్తులో ఇండస్ట్రీస్ మూతపడుతున్నాయి. అయితే ముఖ్యమంత్రిగారిని ఉరితీయాలనడం భావ్యంకాదు, ఇక్కడ అవుతే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని ఉరితీయమని చెపుతున్నారు, రేపు దేశంలో కూడా అట్లాగే రాజీవ్‌గాంధీని ఉరితీస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- డి.బి.ఆర్. మిల్స్ మూతపడిందా లేదా? సర్‌సిల్క్ మూత పడిందా లేదా? బజ్‌రంగ్ బూట్ మిల్ మూడపడిందా లేదా? కృషి ఇంజన్స్ మూతపడిందా లేదా?

శ్రీ సి. ఆనందరావు:- ముఖ్యమంత్రిగారిని అన్నది దయచేసి రికార్డులోంచి తీసివేయండి.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, ...

శ్రీ పి.వి. కృష్ణారావు (కొవ్వూరు)):- కూర్చోవోయ్.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. ధర్మారావు:- నువ్వు ఎవడివోయ్.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- వాడెవ్వడు సార్ అనేటందుకు? సభలో 'కూర్చోవోయ్' అంటే ఏమిటి? మాట్లాడే పద్ధతి ఇదేనా?

శ్రీ ఎ. ధర్మారావు:- పాలసీ మేటర్‌లో తప్పుచేసినప్పుడు ఉరితీయవచ్చు అన్నమాట ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి రాజేశ్వరరావుగారు ఈ సభలోనే ఉన్నారు అదేమాట రాజేశ్వరరావుగారు అంటే ఎలా చేయవచ్చు, కాంగ్రెస్‌వారు అంటే ఎలా చేయకూడదా? రంతంలో మీ రికార్డులో ఉంది.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- అన్నీ స్టడీచేసి డెసిషన్ ఇవ్వండి, తొందరపడి ఇవ్వవద్దు.

గౌరవ సభ్యుడు:- అది ఎక్స్‌పంక్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- 'కూర్చోవోయ్' అనడం ఏమిటి? క్షమాపణ చెప్పమనండి.

శ్రీ సి. ఆనందరావు:- అమర్యాదకరమైన మాట ఉంటే తీసెయ్యమంటాము.

శ్రీ పి. జనార్థన్‌రెడ్డి:- డి.బి.ఆర్. మిల్లును పాత యాజమాన్యం నడిపించడం లేదు. ప్రభుత్వం తీసుకుని వేరే వారికి ఇవ్వాలి. లేకపోతే ప్రభుత్వం కొత్తవారికి ఇచ్చి నప్పుడు వారి పాత చరిత్రను చూడాలి. వారు ఇండస్ట్రీ బాగా నడిపిస్తున్నారా, లేదాయని చూడాలి. ఒక ఫ్యాక్టరీని నడిపించలేనటువంటి వారిని తీసుకొచ్చి డి.బి.ఆర్. మిల్లు ఇవ్వడం జరిగింది. వారి ఫ్యాక్టరీ సనత్‌నగర్‌లో మూతపడింది. అదే విధంగా ఈరోజు నాగార్జున ఫెర్టిలైజర్స్‌గాని ఇతర సహకార రంగాలలో ఉన్న ఫ్యాక్టరీస్‌ను ముఖ్యమంత్రిగారు వారిచేతుల్లో పెడుతున్నారు. అంటే, వాటి వెనుక ఉద్దేశ్యం ఏమి ఉన్నది? వారు ఇండస్ట్రీస్ నడిపించలేని పరిస్థితుల్లో ఉంటే వారికి కొత్త ఇండస్ట్రీస్ ఇస్తే ఎలా నడుపుతారని మీ దృష్టికి తెస్తున్నాను. సర్‌సిల్క్ విషయంలో ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందు 'మే డే' రోజున కార్మికులకు చిరుకానుక అని చెప్పి దాన్ని తెరిపిస్తామని చెప్పడం జరిగింది దాన్ని ఇప్పటివరకు తెరువలేదు. దానిలో 4 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారు రోజు రోడ్డుపాలయ్యారు. సానియో స్ప్లిట్ విషయం అదే విధంగా ఉన్నది. వీటి గురించి ముఖ్యమంత్రిగారికి ఏమైనా ఆలోచన ఉందా? ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ఆర్థికం ఎక్కువ కావాలంటే, ఇన్‌కం బాగా రావాలంటే, ఇండస్ట్రీస్ డెవలప్ కావలసి ఉంటుంది. ఇండస్ట్రీస్ డెవలప్ కాకుంటే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుండదని మనవిచేస్తున్నాను. ఇప్పుడు, కార్మిక మంత్రిగారు వారి నోట్‌లో ఎన్నో విషయాలు చెప్పడం జరిగింది. కొత్త చట్టాలు తీసుకువచ్చామని ఇంతకుముందు శ్రీ పి. ఇంద్రారెడ్డిగారు చెప్పారు. కాంగ్రెసు పార్టీ వాయాంలో తీసుకురావడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఇండస్ట్రియల్ వర్కర్స్ కొన్ని లక్షల మంది ఉన్నారు. అదే విధంగా వ్యవసాయ కార్మికులు కోట్లాది మంది ఉన్నారు. ఈరోజు వ్యవసాయ కార్మికులు ఎక్స్‌ట్రీమిస్టులుగా తయారవుతున్నారు. ఎందుకు అలా తయారవుతున్నారో ఆలోచించాలి. వారికి మినిమమ్ వేజెస్ ఎనౌన్సు చేస్తుంది కాని ఇంప్లిమెంట్ చేయడానికి మెషినరీ లేదు. మన రాష్ట్రంలో 32 మంది ఎసిస్టెంట్ కమీషనర్సు ఉన్నారు. మంత్రిగారు తెలుసుకుని జవాబు చెప్పాలి? సుమారు 10 ఎసిస్టెంట్ కమీషనర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జాయింటు కమీషనర్స్, డిప్యూటీ కమీషనర్స్ వారికి కొన్ని కొన్ని పోస్టు హైదరాబాదు నగరంలో మరియు రంగారెడ్డి జిల్లాలో టెలిఫోన్ కనెక్షన్లు కూడా లేవు. కర్నూలు ఆఫీసులో బిల్లు కూడా కట్టలేదు. మినిమమ్ వేజ్ చట్టాలు అమలు చేయాలంటే వెంటనే ఈ పోస్టులను భర్తీచేయాలి. ఎసిస్టెంట్ కమీషనర్సు లేకుండా ఏవిధంగా ఉంటుంది. కోట్లాది మంది వ్యవసాయ కార్మికులుగాని, బీడి కార్మికులుగాని, మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్సుగాని, ఫ్యాక్టరీ వర్కర్స్‌గాని వారికి సంబంధించిన చట్టాలను మెషినరీ లేకుండా ఎట్లా ఇంప్లిమెంట్ చేస్తారు? ఎలా అమలు చేస్తారో నాకు అర్థం కావడంలేదు. కొన్ని ఫ్యాక్టరీలను యాజమానులు క్లోజ్ చేస్తున్నారు. లాకౌట్ చేయడం జరుగుతోంది. వాటి గురించి కార్మిక మంత్రిగారు ఏమి ఆలోచిస్తున్నారు? యజమానులు కొన్ని ఇండస్ట్రీస్‌లలో లక్షలాది రూపాయలు సంపాయిస్తున్నారు కాని కార్మికులకు మినిమమ్ వేజెస్‌కన్నా తక్కువ వేతనాలు ఇస్తున్నారు. ఎక్కువ చేయాలని అడిగితే వారు పరిశ్రమలను మూత వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కార్మికులు ఎంతవరకు నిలబడి పోరాడగలుగుతారో ఆలోచించాలి?

గవర్నమెంటు ఇంటర్‌ఫియర్ అయి వారికి ఎందుకు చెప్పదు? యజమానులకు పోలీసు సపోర్టు ఉంటుంది? వారికి డబ్బు ఉంటుంది· పెద్ద పెద్ద ఎడ్వొకేట్స్‌ను పెట్టి, కోర్టు ఆర్డర్లు తీసుకువచ్చి కార్మికులను ఎన్నో విధాలుగా అణచి వేస్తున్నారు· నాచారంలో కొన్ని ఫ్యాక్టరీలు బాగా నడుస్తున్నాయి· ఏప్రిల్ ఫస్టు నుంచి విశ్వామిత్ర సినిమా షూటింగు జరుగుతుందని అక్కడున్న చుట్టుపక్కల ఉన్న ఇండస్ట్రీస్‌ను క్లోజ్ చేయాలని నోటీసు ఇవ్వడం జరిగింది· నేను అక్కడి పెర్సిడెంటుగా ఉన్నాను? నేను విన్నాను· నేను పేరు చెప్పితే బాగుండదు· వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటారని చెప్పుతున్నారు· ఈ విధంగా ముఖ్యమంత్రిగారు సినిమాలో ఏక్టు చేస్తుంటే చప్పుడు అవుతుందనే ఉద్దేశ్యంతో ఆ ఇండస్ట్రీస్‌ను మూయాలని చెప్పారు· ఈ ప్రభుత్వం ఉద్యోగులకు భద్రత కల్పిస్తుందా అని అడుగుతున్నాను·

ఒక గౌరవ సభ్యుడు:– విశ్వామిత్ర షూటింగు గురించి ఎందుకు మాట్లాడుతున్నారు·

శ్రీ పి· జనార్దన్‌రెడ్డి:– అక్కడ ఫ్యాక్టరీలను క్లోజ్ చేయాలని ప్రభుత్వం చెప్పుతున్నది· లక్ష్మి ఫ్యాక్టరీకి వగైరా వాటికి మూసివేయాలని నోటీసులు ఇచ్చింది· వారు కోర్టుకు వెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నారు· ఈ విధంగా చేస్తే కార్మికులను రక్షించే వారే ఫ్యాక్టరీలను మూసివేయండంటే ఎవరి దగ్గరకి వెళ్లి చెప్పాలి? ముఖ్యమంత్రిగారు ఉంటే డైరెక్టుగా చెప్పుతుండేవారు కాని వారు లేరు· ఇండస్ట్రీస్ మినిస్టరుగారిని ఇండస్ట్రీస్ మూతపడకుండా చూడాలని నేను వారికి మనవిచేస్తున్నాను·

ఛైర్మెన్:– పేపరులో కూడా రాలేదు కదా?····

శ్రీ డి· బుచ్చయ్య చౌదరి:– రెండు విషయాలు వారు చెప్పారు· ఒకటి – పొల్యూషన్ గురించి; అది అయితే స్టేటుకు సంబంధం లేదని వారు గతంలో చెప్పారు· చర్యలు తీసుకోవడంలేదని అడుగుతున్నారు· ఇప్పుడు తీసుకొచ్చి షూటింగుకు లింకు పెడుతున్నారు· సెంట్రల్ గవర్నమెంటును అడగాలి, రాష్ట్ర ప్రభుత్వాన్ని కాదని చెప్పుతున్నాను·

శ్రీ పి· జనార్దన్‌రెడ్డి:– నేను పొల్యూషన్ గురించి చెప్పలేదు సౌండు వస్తుందని, షూటింగు సమయంలో ఇండస్ట్రీస్‌ను మూసివేయాలని చెప్పడం జరిగింది· ఈరోజు హైదరాబాదు డిస్ట్రిక్టు చుట్టుపక్కల బిస్కట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి· అందులో లేడీస్ సుమారు 16 గంటలు పని చేస్తున్నారు· వారికి కనీస వేతనాలు దొరకడం లేదు· రాత్రి 10-11 గంటలవరకు కూడా పని చేస్తున్నారు·

స్త్రీలకోసం 30 శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించామని చెబుతున్న తెలుగుదేశం ప్రభుత్వం, స్త్రీలకు కావలసిన సరియగు సదుపాయాలను కల్పించకుండా, వోవర్ టైమ్ పనిచేసినందుకు డబుల్ వేజ్ యివ్వకుండా వున్న పరిస్థితి ఉంది· తెలుగుదేశం ప్రభుత్వం మాటలు చెప్పడమే తప్ప, చేతలలో కార్మిక వ్యతిరేక విధానం అవలంభిస్తున్నది అనే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను· నేను ఈ విషయాలను ఫ్యాక్టరీ యిన్స్పెక్టర్ల దృష్టికి కూడా తీసుకువెళ్లాను· పనిచేసే కార్మికులకు సరిఅయిన వేతనాలులేవు· రోజుకు 16 గంటలు పని చేయించుకొని ఓ·టీ· డబ్బు యివ్వడంలేదని చెప్పినా పట్టించుకోలేని పరిస్థితిలో వారు

వున్నారు· మీతో మనవిచేసేది ఏమంటే, ఫ్యాక్టరీ యిన్స్పెక్టర్లు ఎవరయితే వున్నారో, వారి సంఖ్యను పెంచండి· లేడీ యిన్స్పెక్టర్లు రాష్ట్రం మొత్తానికి యిద్దరే వున్నారు· ఒకరు ఆంధ్రలో, ఒకరు తెలంగాణాలో వున్నారు· ఇద్దరు లేడీ యిన్స్పెక్టర్లు ఎంతమంది స్త్రీలను యిన్స్పెక్టచేసి సదుపాయాలను కల్పించగలుగుతారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను· అధ్యక్షా, యిప్పుడు నేను మీతో మనవిచేసేది ఏమంటే, కొన్ని యిండస్ట్రీస్లో ఏదయినా యాక్సిడెంటు జరిగినా, కాళ్లు లేదా చేతి వ్రేళ్లు తెగినా, వెంటనే హాస్పిటల్కు తీసుకువెళ్లడానికి కారు, లేదా అంబులెన్సు వసతులు లేవు· మీరు దయచేసి, వంద మంది, అంతకంటే ఎక్కువ మంది కార్మికులు పనిచేస్తే, అటువంటి చోట తప్పకుండా ఒక అంబులెన్సు పెట్టి, కార్మికులను యాక్సిడెంటు జరిగిన వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లే సదుపాయం కల్పించవలసిందిగా కోరుతున్నాను· ఇంతకుముందు ఇంద్రారెడ్డిగారు లేబర్ మినిష్టర్గా వున్నప్పుడు లేబర్ వెల్ఫేర్ ఫండ్ విషయంలో ఒక చట్టం తీవడం జరిగింది· చట్టం బాగానే వుంది కానీ ఆ చట్టం ఏ కార్మికుని విషయంలో అయినా ఆమలు అయిందా అని అడుగుతున్నాను· కొన్ని లక్షల రూపాయలను అటు కార్మికులు, ఇటు యాజమాన్యం కాంట్రిబ్యూట్ చేయడం జరిగిందే తప్ప ఒక్క కార్మికునికి కూడా వెల్ఫేర్ ఫండ్ ఒక్క నయాపైసా దొరకలేదని మీ ద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను· ఫ్యాక్టరీలు క్లోజ్ అయినప్పుడు, లాకౌట్ జరిగినప్పుడు ఎడ్వయిజరీ బోర్డువంటి మెషనరీ ఒకదాన్ని క్రియేట్ చేసి, అటువంటి పరిస్థితుల్లో యాజమాన్యంతో మాట్లాడి, లేదా ప్రభుత్వం యిన్స్పిక్షన్స్ యిచ్చి పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలి· అటువంటి మెషనరీ ఏదీ లేదనే విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను·

అన్ఎంప్లాయ్మెంటు వషయం మనవిచేస్తాను· కాంగ్రెస్ ప్రభుత్వం వున్నప్పుడు, 35 సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనలో కాంగ్రెస్ పార్టీ ఏమిచేసింది అని సోదరులు చెప్పడం జరుగుతూ వుంటుంది· 1982 వరకు అంటే కాంగ్రెస్ అధికారంలో వున్నప్పటివరకు 15 లక్షల మంది నిరుద్యోగులు వుండగా, ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వారి సంఖ్య మరో 15 లక్షలకు పెరిగింది· ఎంతోమంది యువకులు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే, రామారావు రాజ్యం వస్తే ఎన్నో సదుపాయాలు కలిగిస్తారు, ఉద్యోగాలు కల్పిస్తారని అనుకున్నారు· ఎన్నో కలలు కన్నారు· కానీ ఈనాడు 6 సంవత్సరాల పీరియడ్లో నారుద్యోగుల సంఖ్య మరో 15 లక్షలు పెరిగి 30 లక్షలకు చేరుకోవడం ఎంతో విచారకరం· ఈనాడు నిరుద్యోగుల సంఖ్య 30 లక్షలు వుంటే, వారి గురించి, నిరుద్యోగం గురించి ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు అని చెబుతున్నాను· ఈ ప్రభుత్వానికి మాటలే తప్ప చేతల్లో ఏమీ లేదు· ముఖ్యమంత్రిగారు సిక్ ఇండస్ట్రీస్ గురించి మొన్న చెప్పడం జరిగింది· సిక్ ఇండస్ట్రీస్ విషయంలో ఏమి చేస్తారో వారు చెప్పలేదు· మహారాష్ట్రలో కంటే, కేరళలో కంటే, తమిళనాడులో కంటే, కలకత్తాలో కంటే సిక్ యిండస్ట్రీస్ విషయంలో పర్సెంటేజ్ మనదే తక్కువ వుంది అని చెప్పడం జరుగుతుంది· ఇది ఏవిధంగా వుందంటే, ఇక్కడ హత్యలు జరుగుతున్నాయంటే, పంజాబులో కంటే తక్కువే జరుగుతున్నాయని చెప్పడమే తప్ప, ఈ హత్యలను నివారించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఇక్కడ కొన్ని యిండస్ట్రీస్ సిక్ అయి మూతపడ్డాయి· వాటిని తెరవడం గురించి చెప్పడం లేదు· వేరే రాష్ట్రంలో కంటే శాతం తక్కువ వుందనీ, రెండు రూపాయలకు

కిలో కీయ్యం గురించి చెప్పడమే తప్ప, సమస్యా పరిష్కారం గురించి వారు చెప్పడంలేదు. ఇంతకు ముందు మోటర్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ గురించి ముఖ్యమంత్రిగారు రెస్ట్ హౌసెస్ కట్టిస్తామని చెప్పారు. ఎక్కడ కట్టించారు? మోటర్ డ్రైవర్, క్లీనర్స్ గురించి వ్హావే రోడ్డుమీద రెస్టు హౌసెస్ కట్టిస్తామని చెప్పారు. ఎక్కడ, ఏవిధంగా కట్టించారు అనేది మీ ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి, మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. అంతే కాకుండా రిక్షా పుల్లర్స్ వున్నారు. రిక్షా పుల్లర్సుకు రెండు జతల బట్టలు యిస్తున్నామని చెబుతున్నారు. ఇది 'సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది' అన్నట్లుగా వుంది జనతా బట్టల గురించి మేము ప్రశ్న వేసినప్పుడు సెంట్రల్ సబ్సిడీ రూ. 22 వుంటే, స్టేట్ సబ్సిడీ రు. 9 వున్నట్లుగా చెప్పడం జరిగింది. రెండు సంవత్సరాలకు ఒకసారి రిక్షా పుల్లర్స్‌కు రెండు జతల బట్టలు యిస్తే వారు సంతోషపడతారు అనుకుంటే, అది వారి పొరబాటు. నేను మనవిచేసేది ఏమిటంటే గోదావరిఖని యిండస్ట్రియల్ ఏరియా. అక్కడ కార్మికులు చాలా మంది వున్నారు. అక్కడ వున్న లేబర్ కోర్టును కరీంనగర్‌కు తీసుకురావాలని కొంతమంది మంత్రులు ప్రయత్నం చేస్తున్నట్లుగా విన్నాము. గోదావరిఖనిలోనే లేబర్ కోర్టును వుంచ వలసిందిగా మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంతే కాకుండా బసవనగర్‌లో కేసోరాం సిమెంట్ ఫ్యాక్టరీ వుంది. లయన్స్ క్లబ్ వారు, యాజమాన్యం కలిసి అక్కడ కార్మికులకోసం ఒక ఆసుపత్రిని కట్టించారు. ఆ ఆసుపత్రిని కట్టించి 3 సంవత్సరాలు అవుతున్నా మంత్రిగారు వచ్చి యినాగ్యురేట్ చేసేవరకు ఆసుపత్రి పనిచేయరాదని చెప్పినందు వల్ల, యింతవరకు ఆసుపత్రి పనిచేయడం లేదు. ఇప్పటికి ముగ్గురు మంత్రులు మారారు, కానీ యింతవరకు యినాగ్యురేట్ చేయలేదు. ఆసుపత్రి అదే విధంగా పడివుంది. కార్మికులకు యిబ్బందిగా వుందని మనవిచేస్తున్నాను. చెప్పే విషయాలు చాలా వున్నప్పటికి, సమయం ఎక్కువ కేటాయించలేక పోతున్నారు. నేను మనవిచేసేది ఏమిటంటే ఈ ప్రభుత్వం ముఖ్యంగా కార్మిక వ్యతిరేక ప్రభుత్వం. ఉట్టి మాటలు చెప్పే విధానమే తప్ప పనిచేసి చూపడం లేదు.

'జై హింద్, జై ఇందిరా'

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా, ఈరోజు అతి ప్రధానమైన 3 రంగాలకు సంబంధించిన డిమాండ్స్ మీద చర్చ ముగింపులో వున్నాము. రాష్ట్రం యొక్క ఆర్థిక పరిస్థితి, ఈ రాష్ట్రంలోని పరిశ్రమల అభివృద్ధిమీద ముడిపడి వున్న విషయం తమకు బాగా తెలుసు అధ్యక్షా. అక్షలాది మంది పారిశ్రామిక కార్మికుల స్థితిగతులు, కోటికి మించి వున్న వ్యవసాయ కార్మికులకు సంబంధించిన స్థితిగతులు, వారి జీవనోపాధికి సంబంధించిన విషయాలు ఈనాడు డిమాండులో ముడిపడిన విషయం తమద్వారా ఈ ప్రభుత్వానికి గుర్తించ వలసిందిగా మనవిచేస్తున్నాను. నేటి సమాజంలో క్యాన్సరులా వ్యాపించిన ఈయొక్క నిరుద్యోగ సమస్య, ఉద్యోగ కల్పన, ఉపాధి కల్పన అనే అంశం అతి ప్రధానమైనది ఈ రాష్ట్రాభివృద్ధికి, ఈ రాష్ట్ర సంక్షేమానికి సంబంధించి అతి ప్రధానమైన విషయంగా ఈనాటి డిమాండ్సులో ముడిపడి వున్న విషయం ఈ ప్రభుత్వం గుర్తించవలసిందిగా తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ముందుగానే చెప్పాను, ఈ రాష్ట్రంయొక్క ఆర్థిక పరిస్థితి ఈ రాష్ట్రంలోవున్న పరిశ్రమల యొక్క అభివృద్ధితో ముడిపడివున్న విషయం. అధ్యక్షా, ఈ

యొక్క డిమాండ్ విషయంలో ఎలకేషన్ మనం ఒకసారి చూసినట్లయితే ప్లాన్, నాన్-ప్లాన్ రెండింటికి కలిపి రు. 61 కోట్లు, ప్లాన్ క్రింద రు. 44 కోట్లు, నాన్-ప్లాన్ క్రింద రు. 17 కోట్లు కేటాయించారు. దురదృష్టవశాత్తు రాష్ట్రం యొక్క ఆర్థిక స్థితిగతులను మార్చవలసిన, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మార్చవలసిన ఈ పరిశ్రమలను ఎంత చిన్నచూపు ఈ ప్రభుత్వం చూస్తున్నదో దీనినిబట్టి అర్థం అవుతుంది. 1982-83 ఆర్థిక సంవత్సరానికి రు. 60 కోట్లు ఆనాటి ప్రభుత్వం కేటాయించగా, ఆ కేటాయింపును నేటి కేటాయింపుతో పోల్చినట్లయితే, ఈ ప్రభుత్వం యొక్క వాస్తవ దృక్పథం పరిశ్రమల అభివృద్ధి కాదు అనేది తేటతెల్లం అవుతుంది. అనాడు రు. 62 కోట్లు కేటాయిస్తే, నాటికి నేటికి పెరిగిన యిన్ఫ్లేషన్‌కు, అందరికీ ఉద్యోగాలు యివ్వాలన్న మన ఉద్దేశానికి, లక్ష్యం ఏదయితే వున్నదో దాన్ని నెరవేర్చడానికి కనీసం 5, 6 వంతుల కేటాయింపు పెంచితే తప్ప సాధ్యంకాదు. ఈ విధంగా మేగర్ ఎమవుంట్స్, అతి తక్కువ ఎమవుంట్స్ కేటాయిస్తే, పరిశ్రమల అభివృద్ధి, ఆర్థికపుష్టి, కార్మికుల స్థితిగతులు, అంతకుమించి ఉపాధికల్పన సాధ్యంకాదని మనదిచేస్తున్నాను. అందుచేత ఈ ప్రభుత్వం యొక్క పారిశ్రామిక దివాలాకోరు విధానాన్ని ఇప్పటికయినా మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా గత రెండు, మూడు సంవత్సరాలుగా మూస్తున్నాము. మన రాష్ట్రం విద్యుత్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది విద్యుత్ మీదనే పరిశ్రమలు ఆధారపడినాయని మనవిచేస్తున్నాను. దీనివల్ల పారిశ్రామిక ఉత్పత్తులలో సంక్షోభాన్ని రాష్ట్రం ఎదుర్కుంటున్నదని చెప్పడానికి నేను వెనుకాడడం లేదు. దీనివల్ల ఆర్థికపరమైనా సంక్షోభంలోకి పాలకులు రాష్ట్రాన్ని నెట్టివేస్తున్నారని చెప్పవలసిన అవసరం ఉంది. నేడు రాష్ట్రం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న విషయం ప్రతి ఒక్కరికి తెలుసు. అందుకనే ఇప్పటికయినా సరే ప్రభుత్వం పారిశ్రామిక విధానంలో మూలమైన మార్పులు తేవలసిన అవసరం ఉంది, తదనుగుణంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడాలి అని మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు అప్పుడప్పుడు చెబుతూ ఉంటారు. కేంద్రం సహాయం చేయడం లేదు. అడ్డం పడుతోంది. క్రొత్త పరిశ్రమలు పెట్టాలి అనుకుంటే కేంద్రం అనుమతించడం లేదు, అంటారు. ఇది అబద్ధపు మాట. వాస్తవం కాని మాట. ఈ రాష్ట్రానికి చెందిన పాలకులు పదేపదే చెబుతారు. దురదృష్టకరం 1987 జూన్ వరకు గల కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో గల ఫైనాన్సింగ్ ఇన్‌స్టిట్యూషన్స్ లెక్కలుతీస్తే, ప్రభుత్వం మాకు అందించిన నోట్స్‌ని పరిశీలిస్తే కేంద్ర ప్రభుత్వం రే మేరకు అడ్డం పడుతుంది, రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఖరానితనం ఎట్లా ఉంది అనేది తేటతెల్లం అవుతుంది. 1987 జూన్ వరకు ఐ.డి.బి.ఐ.వారు ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఖర్చుచేసినది రు. 2,028.52 కోట్లు. భారతదేశం మొత్తం మీద ఇది నాలుగవ స్థానం. ఐ.ఎఫ్.సి.ఐ. ఖర్చుచేసినది రు. 372.87 కోట్లు. దేశం మొత్తంమీద ఇది నాలుగవ స్థానం. ఐ.ఎఫ్.సి.ఐ. రు. 355 కోట్లు ఖర్చుచేసింది. దేశంలో ఇది అయిదవ స్థానం. సిక్ ఇండస్ట్రీల విషయంలో రీసెంట్‌గా ఐ.ఆర్.బి.ఐ. నుంచి కేవలం 1988వ సంవత్సరంలోనే రు. 34 కోట్లు రాష్ట్రానికి వచ్చింది. 26 పరిశ్రమలను ఆదుకోవడం జరిగింది. మరొక 18 పరిశ్రమలకు సంబంధించిన నివేదికను పంపవలసిందిగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగింది. ఈ సిక్ ఇండస్ట్రీలను రీఓపెన్ చేయలేక పోవడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ దాష్యమే అని చెప్పడానికి నేను విచారిస్తున్నాను. అంధ్ర

ప్రాంతంలో ఉర్దూలో ఒక ముతక సామెత ఉంది.
ఆ విధానం మార్చుకోవాలి. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్ట వలసినవి అందరం కలసి రాబట్టి, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి దోహదం చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ డి. మల్లేష్ (ఆసిఫాబాద్):- మనకు ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ రావలసినది ఎందుకు రాలేదు? కర్నాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలను చూశారు. ఆంధ్రప్రదేశ్‌లో నా నియోజక వర్గంలో అంతర్గాంలో పెట్టాలని సిపుణులు సూచించారు. వేరే రాష్ట్రానికి ఎందుకు పోయింది?

శ్రీ మహమ్మద్ జానీ:- సారీ సర్. దానికి సమాధానం చెప్పడానికి నేను స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మినిస్టర్‌ని కాను. లేకపోతే కేంద్రంలో మంత్రినే కాను. ఈ డిమాండ్స్ మీద, ప్రస్తుత పరిస్థితుల మీద చర్చించి, సూచనలు ఇచ్చి, రాష్ట్రాన్ని బాగుచేయడానికి సిలబడ్డాను తప్ప వేరేకాదు. ఇండస్ట్రీస్ మంత్రిగారు సమాధానం ఇస్తారు. దయచేసి నన్ను ఇంటరప్ట్ చేయవద్దు. మరొకసారి చెబుతున్నాను:- కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు రావలసిన పర్మిట్లుకానీ, రాయితీలు కానీ మనం గుంజుకోవలసిన అవసరం ఉంటే, గుంజుకోక తప్పదు. కేవలం నెపంవేసి మన బాధ్యతని మనం తప్పించుకోరాదని గుర్తు చేస్తున్నాను. కేంద్రాన్ని ఉదాశీన వైఖరి వహించాలని మేము చెప్పడం లేదు. కేంద్రం ఇచ్చింది పుచ్చుకొని ఇవ్వవలసినది రాబట్టుకొనే ప్రయత్నం చేయాలి. మన పరిస్థితులను బాగుచేసుకొనే ప్రయత్నం చెయ్యాలి. పారిశ్రామిక విధానంలో దివాలాకోరు విధానం ఉంది. దానిని మార్పు చేసుకోవాలని పొచ్చరిస్తున్నాను. దురదృష్టం ఏమంటే పరిశ్రమల మంత్రిగా ముఖ్యమంత్రి గారు సభలో లేకపోవడం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన, రాష్ట్రంలోని కోట్లాది మంది కార్మికులకు చెందిన సమస్య, లక్షలాది మంది నిరుద్యోగులు ఆర్గనైజ్డ్‌గా గల మన ఎంప్లాయిమెంటు ఎక్సేంజీలో నమోదుచేసిన చదువుకొన్నవారు 33 లక్షల మంది పనిలేకుండా బజారుపాలైన నిరుద్యోగులు, కార్మికులు ఉన్నారు. వారికి సంబంధించిన ఇటువంటి ప్రధానమైన సమస్యను చర్చించేటప్పుడు, పరిష్కరించడానికి ప్రయత్నించేటప్పుడు, ప్రభుత్వం ఒక ప్లాన్ ప్రకారంగా, స్పష్టంగా జవాబు చెప్పవలసిన సందర్భంలో, ముఖ్యమంత్రిగారు సభలో లేకపోవడం, ఆ పోర్ట్‌ఫోలియో వారి వద్ద ఉంచుకోవడం చాలా విచారకరం అని విజ్ఞప్తి చేస్తున్నాను.

పబ్లిక్ సెక్టార్ గురించి చెప్పాలంటే ఈ రంగాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని చెప్పడానికి నేను వెనుకాడడం లేదు. వారి ఉదాసీన వైఖరివల్ల, దివాలాకోరు విధానం వల్ల, పబ్లిక్ సెక్టార్‌లో ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. ముఖ్యమంత్రి గారు మూడు, నాలుగు సంవత్సరాల క్రితం, ఈ రాష్ట్రంలో పబ్లిక్ సెక్టార్ రంగాన్ని బాగుచేయడానికి టెక్నోక్రాట్స్‌ని, స్పెషలిస్టులను తెచ్చి ఎం.డి.లుగా, ఛైర్మన్‌లుగా వేస్తున్నామని అన్నారు. కానీ ఈరోజు ఏ పరిస్థితి ఉందో మీకు బాగా తెలుసు. ఎ.పి.ఎస్.ఎస్.ఐ.డి.సి.కి కాజా సత్యనారాయణగారిని వేశారు. ఎస్.టి.సి.కి యశస్వీగారిని వేశారు. ఐ.ఐ.సి.కి నృపేంద్రరావును వేశారు. ఐ.డి.సి.కి భానుప్రసాద్‌గారిని వేశారు.

అగ్రో ఇండస్ట్రీస్‌కి డా. వెంకటస్వామిని వేశారు. ఎన్.టి.సి.కి స్వామినాథరెడ్డిని వేశారు. వారంతా ఎక్స్‌పర్ట్స్, టెక్నోక్రాట్స్. వారి వల్ల పబ్లిక్ సెక్టారులో ఎంతో బ్రహ్మాండమైన మార్పు వచ్చి, ఉత్పత్తులు పెరిగి రాష్ట్రం బాగుపడుతుందని చెప్పిన ముఖ్యమంత్రిగారు ఒక్క కలంపోటుతో వారిని తీసేసి, ఎం.ఎల్.ఎ.లను వారి స్థానంలో పెట్టడం జరిగిందంటే ఇదేం విధానం? ఈ పాలసీ ఏమిటి? అది కూడా శాసనసభ జరుగుతున్నప్పుడే. అందుకే అన్నాను, ఈ ప్రభుత్వం పారిశ్రామిక విధానంలో దివాలాకోరుతనాన్ని అనుసరిస్తున్నదని. ఇప్పటికయినా సరే ఈ పబ్లిక్ సెక్టారును జాగ్రత్తగా, సృజనాత్మకమైన ఆలోచనతో నడిపితే మంచి ఫలితాలు పొందగలము. అప్పుడే నిరుద్యోగాన్ని తొలగించడానికి వీలుంటుంది. ఒకవైపున ఈ విధంగా ఉంటే, మరొకవైపు క్రొత్త విధానం. అల్విన్ నిస్సాన్ విషయం జనార్ధనరెడ్డిగారు చెప్పారు. ఇది బ్రహ్మాండమైన అర్రన్జిమెంట్. దీనిలో హైదరాబాదు అల్విన్ వాటా రు. 6 కోట్లు – 38 శాతం. నిస్సాన్ మోటార్స్, జపాన్ రు. 2.5 కోట్లు పెట్టుబడి – 15 శాతం షేర్స్. ప్రజల వాటా దీనిలో ఎక్కువగా ఉంది. రు. 15.49 కోట్లు – 49 శాతం కేంద్ర ప్రభుత్వం, ఇతర ఫైనాన్సింగ్ ఏజెన్సీల నుంచి దాదాపు మిగతా డబ్బు అంటే సుమారు రు. 15 కోట్లు ఈ కంపెనీలో ఉంది.

ఇటువంటి ఈ అర్రన్జిమెంట్‌ను మహేంద్ర అండ్ మహేంద్రాకు అమ్మడం యొక్క ఉద్దేశ్యం ఏమిటి? నష్టంవస్తే నష్టం నుంచి లాభాలలోకి మార్చుకొనే విధానం మీరు రూపొందించండి తప్ప మొత్తంగా పబ్లిక్ సెక్టార్‌లో ఉన్న ఇండస్ట్రీస్‌ను ప్రైవేట్ వాళ్లకు అమ్మే విధానం దివాళాకోరు విధానం. సామ్యవాదానికి వ్యతిరేకమయిన విధానం. పెట్టుబడి దారులకు దాస్యం చేసే విధానం. మొత్తం పబ్లిక్ సెక్టార్‌లను వాటాలవారీగా అంచెలంచెలుగా పెట్టుబడిదారులకు అమ్ముతున్నది ఈ ప్రభుత్వం అన్నదానికి ఒక ఉదాహరణ అని సవినయంగా మనవిచేస్తున్నాను. గత 4, 5 సంవత్సరాల నుంచీ చెప్పుకొంటున్నాము.

ఆర్.టి.సి.కి నష్టాలు వస్తున్నాయి ఈ రాష్ట్రంలో ట్రైన్లు ఉత్పత్తి లేదని. అందుకోసం ఆర్.టి.సి.ని పటిష్టం చేయడానికి ఒక ట్రైన్లు ఫ్యాక్టరీ పెట్టాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. నాకు బాగా గుర్తు. మంగళగిరి నా కాన్‌స్టిట్యూయన్సీ దగ్గర 12, 15 కిలోమీటర్ల దూరంలో, నా జిల్లాలో ఉంది. ఆయన అక్కడ మీటింగులో చెప్పారు. మంగళగిరి ట్రైన్లను జాతికి అంకితం చేస్తాను అని. మంగళగిరి ట్రైన్లను జాతికి అంకితం చేసారు. మరి ట్రైన్లు ఎక్కడున్నాయో నాకు తెలియడం లేదు. ఫ్యాక్టరీ అంతకన్నా అక్కడ లేదు. పెద్ద అడ్వర్టైజ్‌మెంట్ కూడా ఇచ్చారు లక్షల రూపాయలు ఖర్చుచేసి. నీలువెత్తు బొమ్మ వేసారు. ఎక్కడ ఉంది మంగళగిరి ట్రైన్స్ ఫ్యాక్టరీ అని అడుగుతున్నాను. ఏమయింది? సమాధానం చెప్పగలుగుతారా ఇప్పుడు ఈ ప్రభుత్వం అని అడుగుతున్నాను పబ్లిక్ సెక్టార్ రంగంలో ఉండవలసిన విధానమా? అందుకనే దివాళాకోరు పారిశ్రామిక విధానం మీది. ఇప్పటికయినా మార్చుకోండి. పరిశ్రమలు పెట్టండి. రాష్ట్రాలను ఆర్థిక పటిష్టం వైపు నడపండి అని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, మీకు ఇది బాగా తెలిసిన సబ్జెక్టు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సభా కమిటీ రిపోర్టు కూడా సభలో పెట్టడం జరిగింది. దానిలో ఎన్ని లోపాలు ఉన్నాయో మీరు కూడా భాగస్వాములుగా ఉండి ఈ రిపోర్టు సభకు ఇవ్వడం జరిగింది.

ఆ డిటెయిల్స్‌లోకి పోయేముందు – ఈ రిపోర్టులో మీరు భాగస్వాములుగా ఉండి ఇచ్చిన రిపోర్టు అని మనవి చేస్తున్నాను· దానిలోని విషయాలు చర్చించి, దానిలో విషయాలు ఇంప్లిమెంటు చేసినట్లయితే కార్పొరేషన్ బాగుపడుతుందని మనవిచేస్తున్నాను· దీనిలో రెండు విషయాలున్నాయి· ఇప్పటికే మనం 13 లెసెన్సులు ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చాము· మేము ఇంతకు ముందు నుండే కోరుకొంటున్నది ఎలక్ట్రానిక్ పరిశ్రమ ప్రభుత్వపరంగా పెట్టండి· తద్వారా రాష్ట్రానికి అపారమయిన లాభాలు ఏర్పడతాయి· పది మందికీ ఉద్యోగాలు కల్పించవలసిన అవసరం ఉంది· దానికి అవకాశం ఇవ్వండి· ఈ రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చేసిన వాళ్ళవుతారు· రాష్ట్రం బాగుపడుతుంది· ఒక పరిశ్రమ కూడా పబ్లిక్ సెక్టార్‌లో ప్రభుత్వపరంగా తీసుకోలేదు· 13 లెసెన్సులు మాత్రం ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం జరిగింది· ఆ ఇవ్వడం కూడా లెసెన్సులు ఇచ్చేముందు పెర్‌ఫార్మెన్స్ గ్యారంటీ ఇస్తేనే ఇస్తామంటున్నారు· పని చేయలేదు· అప్పుడు పెర్‌ఫార్మెన్స్ తెలుస్తుంది తప్ప పరిశ్రమ పెట్టకముందే పెర్‌ఫార్మెన్స్ ఎట్లా తెలుస్తుంది? గ్యారంటీ ఎట్లా ఇస్తారు? తమరు కూడా దీనిని వొందుపరచారని అనుకొంటున్నాను· ఈ ఎలక్ట్రానిక్ కార్పొరేషన్‌కు సంబంధించిన విషయంలో జాగ్రత్త పడుతోంది· ఈ గ్రేడ్‌లెన్స్ విషయంలో పాటిస్తున్నది· పెర్‌ఫార్మెన్స్ గ్యారంటీ అనే మాట ఎత్తివేసి లెసెన్సులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను· అలాగే ఈ పరిశ్రమకు ప్రభుత్వం ఎన్నో రాయితీలు ఇచ్చారు· రాయితీల మీద రాయితీలు ఇచ్చారు· రాష్ట్ర హెడ్‌కోర్టు కూడా మిమ్ములను పాయింట్ అవుట్ చేసేవిధంగా మీరు రాయితీలు ఇచ్చారు· ఆ పరిశ్రమ ఇచ్చిన వ్యక్తి ఎక్కడున్నాడు? సంవత్సరం తిరగకముందే పరిశ్రమను ఇంకొకళ్ళకు అమ్ముకుపోతే మీరేమి చేస్తున్నారు? ఇదేనా మీ విధానం? రాజన్ నరేన్‌కు ఇచ్చారు· రాజన్ నరేన్ ఈ కంపెనీని సంవత్సరం తిరగక ముందే అమ్ముకుంకటి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంది? అందుకే ఈ విధానంలో మార్పు రావాలి· కాకపోతే అది బాహాటంగా ప్రభుత్వం అవినీతిని, బంధుప్రీతిని ప్రోత్సహించి తద్వారా పారిశ్రామిక సంక్షేమాన్ని సంక్షోభం వైపు తీసుకు వెళతారని కూడా మనవి చేస్తున్నాను· అందుకే ఇప్పటికయినా సరే మీరు సృజనాత్మకంగా ఆలోచించండి· నిర్మాణాత్మక మయిన కార్యక్రమాలు రాష్ట్ర ప్రజలకు, రాష్ట్రానికి లాభం వచ్చే కార్యక్రమాలు తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను· ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌కు వేలాది కోట్ల రూపాయలు మేము పంచాము· పరిశ్రమలు అభివృద్ధి చేయడానికి· నూతనంగా ఈ రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టుకొనేవాళ్ళను ప్రోత్సహిస్తామని చెప్పుకొంటున్నాము· అధ్యక్ష మాకు కూడా అవకాశం కలిగింది – సభా కమిటీ తరపున ఆ కార్పొరేషన్ చూడడానికి వెళ్ళాము· వారిచ్చిన నోటులో కూడా చెప్పుకొన్నారు· బ్రహ్మాండంగా బలహీన వర్గాలకు, ఎస్·సి·, ఎస్·టి·లకు మేము పరిశ్రమలు పెట్టుకోవడానికి ఎన్నో అవకాశాలు కలగజేస్తామని అన్నారు· దురదృష్టవశాత్తు నేను అడుగుతున్నాను ఈ కార్పొరేషన్‌కు సంబంధించిన అధికారులను, మంత్రిగారిని బలహీనవర్గం వారికి ఒక్క ఫ్యాక్టరీ పెట్టుకోవడానికి మీరు సహాయం చేస్తారా? అనాడు ఎం·డి·గారిని ప్రశ్నించడం జరిగింది· స్పెసిఫిక్‌గా అడిగాను+ మీరు బలహీన వర్గాలకు సంబంధించి ప్రజలను పారిశ్రామికంగా బాగుచేయడం కోసం మీరు ఇచ్చింది ఎంతమందికో చెప్పగలుగుతారా? మీ దగ్గర గ్రేడ్‌లెన్స్ ఉన్నాయా అని అడిగాను· కానీ ఏమీలేవు అనే సమాధానం చెప్పడం కూడా

జరిగింది. అయితే ఈ పుస్తకంలో చెప్పుకోవడం మాత్రం నేటి మాటలు మాత్రమే ప్రజా నీకాన్ని, సభను కూడా తప్పుదోవ పట్టించే విధంగా ఉంది. బడా బడా పెట్టుబడిదారులకు ఇది దాస్యం చేస్తున్నది. సామాన్యులకు, చదువుకొన్న వాళ్ళు అనేకమంది ఉంటే వాళ్ళను ప్రోత్సహించడం లేదు. గత సంవత్సరంలో 1987లో అనుకొంటా మీరు రూల్సు మార్చి ఎగ్జంప్షన్స్ ఇచ్చి ఏడు స్మాల్ ఇండస్ట్రీలకు ఫైనాన్స్ చేయడం మానివేసింది. బ్యాన్ పెట్టింది. ప్రభుత్వంలో ఉన్న అధికారంలో ఉన్న వాళ్ళయొక్క చొరవ వల్ల, వాళ్ళకు సంబంధించిన వ్యక్తులకు ఫైనాన్స్ చేయడం కోసం 7 స్మాలు ఇండస్ట్రీలను 3 నెలల కే.ఓ. సస్పెండుచేసి ఇవ్వడం జరిగింది. ఇది బంధుప్రీతి కాదా? ఇదేనా మీ పారిశ్రామిక విధానం? ఈ విధంగా బంధుప్రీతితో ఈ వ్యవస్థను నడుపుతున్నారు. బడా బడా పెట్టుబడిదారులను, భాగ్యవంతులను సపోర్టు చేస్తున్నారు తప్ప బలహీన వర్గాల వారికి ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించిన ఏ.ఎమ్.ఐ.ఇ., పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ పాస్అయిన చదువాలి ఎక్కడయినా పరిశ్రమ పెట్టుకోవాలంటే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ సెక్టార్‌లోనే పరిశ్రమ పెట్టుకోవాలంటే షూరిటీస్ కావాలంటే ఎక్కడినుంచి తెస్తారు? ఎలా తెస్తారు? బాగా డబ్బున్న వాళ్ళను, భూస్వాములను పెట్టుబడిదారులనూ వారినే ప్రోత్సహిస్తున్నారు తప్ప చదువుకొన్న బలహీన వర్గాలకు సంబంధించిన వారికి పరిశ్రమలు-పెట్టుకొనే టెక్నోక్రాట్స్‌కు కూడా మీ యొక్క వ్యవస్థ ఈ కార్పొరేషన్ ఆదుకోవడం లేదు, అని చెప్పడానికి చింతిస్తున్నాను.

అలాగే రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉంది. చాలా హృదయక్షేత్రకంగా పని చేస్తున్నదని చెప్పడానికి విచారిస్తున్నాను. 19.1.80లో స్థాపించాము అన్నారు. అది వాస్తవం కాదు. 1984 ఆగస్టులో స్థాపించారు. 5 సంవత్సరాల కాలంలో రు. 3.81 లక్షలు దీనికి మేము నిధులు కేటాయించామన్నారు. దానిలో సగభాగం పాలనాపరమైన ఖర్చులకు ఖర్చుపెట్టారు. ఇప్పటివరకూ అంటే 3.12.88 వరకూ రు. 1.2 కోట్ల రూపాయలు మాత్రమే ఈ కార్పొరేషన్ ద్వారా మైనారిటీలకు మార్జిన్ మనీ రిలీజ్ చేసిన సత్యాన్ని గ్రహిస్తారా? మొత్తంగా రు. 16,525లు మాత్రమే 5 సంవత్సరాలలో మీరు ఋణం చేసిన సంగతి మీకు తెలుసా? సగటున సంవత్సరానికి కోటి మంది ఉన్న మైనారిటీలకు చేరు ఇచ్చినవి రు. 3,500లకు మించి లేదు. ఈ లెక్కలు నావి కావు. వాళ్ళు చెప్పిన లెక్కలే చెబుతున్నాను. మంత్రిగారు పుస్తకంలో పొందుపరిచినది, ముఖ్యమంత్రిగారు నోట్‌లో పొందుపరిచిన లెక్కలే నేను చెబుతున్నాను. నా లెక్కలు కాదని మనవిచేస్తున్నాను. ఒక పక్క మైనారిటీలకు ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా పరిశ్రమలను పెట్టుకోడానికి సహాయం చేస్తున్నాము, ఆదుకొంటున్నామని వారు సంవత్సరానికి 2,000, 3,500 రూపాయలకు మించి యివ్వడం లేదే? మరి ఏ మేరకు సహాయం చేస్తున్నారు? ఇది ఒక పేపర్ ఆర్గనైజేషన్‌గా మిగులుతుందని హెచ్చరిస్తున్నాను. అక్కడున్న పాలనాపరమైన వాళ్ళు, ఎం.డి. కానీ, మేనేజర్ కానీ వాళ్ళ ఇష్టారాజ్యంగా సాగిస్తున్నారు. మంత్రిగారు కాస్త వినండని మనవిచేస్తున్నాను. మైనారిటీ ప్రజలు ఫైనాన్స్ కార్పొరేషన్‌కు వెళ్ళితే అక్కడున్న ఎం.డి. తృణీకార భావంతో చూస్తున్నారు. ఆ ఎం.డి. మహానుభావుడికి తెలుగు తప్ప ఇంక ఏమీరాదట. హైదరాబాద్‌లో వున్న మైనారిటీలకు వుర్దూ తప్ప ఇంక ఏమీ రాదు. వీళ్ళుపోయి అక్కడ వుర్దూలో అడిగితే ఆయన తెలుగులో సమాధానం చెబుతాడట. అలా కాకపోతే జవాన్‌నుపెట్టి నెట్టించే పరిస్థితి ఈ కార్పొరేషన్‌లో వున్నందున మంత్రిగారు

నగ్రత్త వహించమని పెచ్చరిస్తున్నాను మంత్రిగారికి నా తెలుగు అర్థం కాకపోతే ంగ్లీషులో ట్రాన్స్‌లేట్ చేయమనండి ఆయన వాసుకొంటారేమో·

చైర్మన్:- ట్రాన్స్‌లేట్ అవుతూ వున్నది·

శ్రీ మహమ్మద్ జానీ:- ఆ విధంగా అక్కడున్న కార్మికులను ఏడిపించే పరిస్థితి వున్నది· - దీనిని బాగుచేయాలి· 10 మంది మ్నెనారిటీలను ఆదుకోడానికి యోచన చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను· ఈ పారిశ్రామిక విధానాన్ని ఇప్పటికయినా మార్పు చేసుకొని కేంద్ర ప్రభుత్వంతో మంచి సంబంధాలు ఏర్పరచుకొని పారిశ్రామికంగా రాష్ట్రాన్ని బాగుచేస్తే ఆర్థికపరంగా ఈ రాష్ట్రంలో స్థాపించగలుగుతామని విజ్ఞప్తి చేస్తున్నాను· ఇవాళ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాము· బడా కంపెనీలు మూతపడ్డాయి· లాకౌట్‌లు, చే ఆఫ్‌లలో వున్నాయనే సంగతి మనం ఈ హౌజ్‌లోనే చర్చించుకొన్నాము· అయితే జనార్థన్‌గారు ఇచ్చిన ఈ నోటులో సమస్యా పరిష్కారం మాత్రం ఎక్కడా లేదని మనవి చేస్తున్నాను· ఇది దురదృష్టకరమైన విధానం· ఇంతకు ముందు బ్రిజరీ బెంచీలలోని మిత్రులు ఇందారెడ్డిగారు బ్రహ్మాండమైన సలహాలు యివ్వడం జరిగింది· ఈ రాష్ట్రంలో పారిశ్రామిక శాంతిని స్థాపించడం కోసం మేము ఇచ్చే సలహాలను కూడా జోడించి దోహదం చేసుకోడానికి కాస్తా శ్రద్ధ చూపించవలసిందిగా మనవిచేస్తున్నాను· పారిశ్రామిక శాంతిని కాపాడటమే మా బాధ్యత చెప్పుకోంటున్నారు· ఎక్కడ కాపాడారు? వారు ఇచ్చిన రిపోర్ట్ ఎంతో గందరగోళంగా వున్నది· లక్షలాది కార్మికులు రోడ్ల మీద వున్నారు· కార్మికుల తిండి లేక అల్లాడుతూ వారి సంక్షేమ కార్యక్రమాల సంగతి తరువాత మాట్లాడుకొందాము· గత రెండు సంవత్సరాలుగా బజరంగ్ జూటమిల్లు మూసివేస్తే అక్కడ ఆరుగురు కార్మికులు ఆత్మహత్యలు చేసుకొన్నారు· సర్‌సిల్క్ పరిస్థితి అలాగే వున్నది· ఇలాంటి దారుణాతి దారుణంగా కార్మికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితులలో రాష్ట్రం వున్నది· మాటలలో కార్యక్రమాలు కావని మనవి చేస్తున్నాను· బడాపెట్టుబడిదారులకు దాసోహం అయ్యే పనిని మానుకోవాలి· ఇప్పుడయినా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకొని కార్మికులను ఆదుకోడానికి శాంతిని ఈ రాష్ట్రంలో కాపాడగలుగుతాము· గత నాలుగు సంవత్సరాలుగా లే ఆఫ్‌లలో, లాకౌట్‌లలో ఉన్న పెద్ద, చిన్న ఫ్యాక్టరీలు అనేకం ఈ రాష్ట్రంలో వున్నాయి· మరి మన మంత్రిగారేమో గొప్పగా చెప్పుకొంటున్నారు· కార్మిక చట్టంలో 10 (ఎ), 10 (బి), 2 ఎ) తీసుకరావ్యాము· వీటినన్నిటిని ఇంప్లిమెంట్ చేస్తే పారిశ్రామిక ప్రశాంతి ఏర్పడి కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయి· ఈ చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయడానికి కృషి చేస్తారా? ఇంతవరకు చాట్టాన్ని ఇంప్లిమెంట్ చేయలేదు· ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం దగ్గర యంత్రాంగం లేదు· అనేక విధాన నిర్ణయాలు తీసుకొవలసిన యంత్రాంగంలో డెప్యూటీ కమిషనర్· అసిస్టెంట్ కమిషనర్ లాంటి పోస్ట్‌లు భర్తీ చేయకుండా ఖాళీగా పెట్టుకొన్నారు· ఇవి భర్తీ చేయలేని వాళ్ళు ఇంక యాక్షను ఎక్కడ ఇంప్లిమెంట్ చేస్తారు? మన దగ్గర 21 యాక్ట్‌లు వున్నాయి· ఒక పిటిషన్మైన పాలనా మంత్రాగాన్ని పెట్టి ఈ యాక్ట్‌ను ఇంప్లిమెంట్ చేస్తే ఈ రాష్ట్రంలో ఒక్క కార్మికుడు కూడా బాధపడడని మనవిచేస్తున్నాను· మొత్తం కార్మిక సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి· దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వానికి లేదని చెప్పడానికి చింతిస్తున్నాను· అందుకనే

యంత్రాంగాన్ని పటిష్టం చేయాలి. దాదాపు 10 అసిస్టెంట్ కమీషనర్ పోస్టులు ఖాళీగా వున్న వాటిని భర్తీచేయాలి. వారి యంత్రాంగాన్ని పిన్ప్రతం చేయాలి ఇందాకా శాసనసభ్యుడు, మిత్రుడయిన ఇందారెడ్డిగారు, మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం ఇప్పించడం ప్రభుత్వంయొక్క ఉద్దేశ్యంలో వుందని చెప్పారు. అయన మంత్రిగా వున్నప్పుడు నేను అడగడం కూడా జరిగింది. అయ్యా, వ్యవసాయ కార్మికులు గ్రామీణ ప్రాంతాలలో, కుగ్రామాలలో వుంటారు. ఆ కుగ్రామాలదాక వారి యంత్రాంగాన్ని పంపించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. ఆ గ్రామాలదాకా పంపించే యంత్రాంగం ప్రస్తుతానికి కావాలి. వారి అధికారుల్ని కుగ్రామాలకు వెళ్ళి వ్యవసాయకూలీలకు కనీస వేతనం ఇస్తుందా, లేదా అని చూడగలిగినప్పుడే దానిలో వున్న విషయాలు బయటపడతాయి తప్ప మేము కనీస వేతనాల చట్టం అగ్రికల్చర్ లేబర్ కోసం వేశాము కాబట్టి మాకొక కుండ అగ్రికల్చర్ లేబర్‌కు తీరని ద్రోహంచేసిన ప్రభుత్వం అవుతుందని చెప్పరిస్తున్నాను. [illegible] వేతనాల చట్టాన్ని అమలుచేయడం కోసం పటిష్టమైన కార్యక్రమాలు [illegible] వున్నది. అంతకు ముందు కార్మిక మంత్రిగారు చెబుతూ పేరియబుల్ డి [illegible] మన్నారు. ముఖ్యమంత్రిగారు చెప్పారు. అలా ఇప్పించిన ఇన్సెంటివ్ [illegible] మించనీయమని అడుగుతున్నాను. ధరలు పెరుగుతూ వుంటే కనుపుభత్యం పెరుగుతూ [illegible] వేజెస్‌తో ముడిపడి వున్నదనే విషయం కాదని నేను మనవిచేస్తున్నాను. అప్పుడు మినిమమ్ వేజెస్‌ను కార్మికులకు ఇప్పించడానికి మన దగ్గర చట్టాలు వున్నాయి. కాబట్టి [illegible] ఇండెక్సేషన్ చేయడం లేదు కార్మికులందరికీ వేరియబుల్ డి.ఏ. కవర్ అవుతుందని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. కనుపుభత్యం అంటే ధరలు పెరుగుతూ వుంటే కూడా పెరుగుతుంది దానికి భత్యం ఇవ్వాలనేది కనుపుభత్యం వారు చూసే ఇప్పిన ప్రకారం డియర్‌నెస్ ఎలవెన్స్ ఇచ్చిన సంఘటన వుంటే ఒక్కటి చెప్పమనండి. ఇంతవరకు ఒక్క ఫ్యాక్టరీలో అయినా ఇప్పించగలిగారా అని అడుగుతున్నాను. గమనించగలరని మనవిచేస్తున్నాను. ఇక పబ్లిక్ సెక్టార్‌లలో కొంతమేరకు [illegible] ప్రైవేట్ సెక్టార్‌లలో కనీస వేతనాల చట్టం ఎక్కడా ఇంప్లిమెంట్ చేయబడలేదు [illegible] తమరికి కూడా తెలుసు. అబర్ అడ్వయిజరీ బోర్డును మనం నియమించి [illegible] సంవత్సరాలు గడుస్తున్నా కానీ ఒక్కసారి కూడా అది మీట్ కాలేదు. పారిశ్రామికంగా కార్మికులకు, యాజమాన్యాలకు మధ్య సత్సంబంధాన్ని ఏర్పాటు చేసుకొని పరిశ్రమలలో శాంతిని ఏర్పాటు చేయడానికి ఏర్పడిన ఈ బోర్డ్ ఒక్కసారి కూడా మీట్ కాలేదు. ఒక్క పాలసీని కూడా అడాప్ట్ చేయలేదు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే మరల రివ్యూ చేయండి. దానిని పటిష్టం చేయాలి. తద్వారా మంచి ఫలితాలు సాధించడానికి వీలు వుంటుంది. పారిశ్రామిక శాంతిని ఈ రాష్ట్రంలో కాపాడడానికి వీలు వుంటుందని నేను సెలవిస్తున్నాను. అలాగే మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ కమిటీ కూడా వున్నది అది కూడా ఎక్కడా మీట్ కాలేదు. దానిని కూడా రెవ్యూ చేయవలసిందిగా నేను మనవిచేస్తున్నాను అలాగే ఆంధ్రప్రదేశ్ స్టేట్ లేబర్ అడ్వయిజరీ కమిటీ కూడా వున్నది. ఇది కూడా పనిచేయడం లేదు. వీటన్నిటిని కూడా మనం పని చేయించినట్లయితే మంచి ఫలితాలు వస్తాయి. దానిని ఇంప్లిమెంట్ చేస్తే ఈ రాష్ట్రంలో లే ఆఫ్‌లు, లాకౌట్స్ నివారించడానికి వీలుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. పారిశ్రామిక అశాంతి ఏ విధంగా వుందో ఒక్క మాటలో

పెట్టాను· 1986, 1988 యీ రెండు సంవత్సరాలు సరాసరిగా తీసుకుంటే 50 లక్షల మ్యాన్ డేస్ పరిశ్రమలు నష్టపోయాయని మనవిచేస్తున్నాను· తద్వారా కోట్ల రూపాయల ఆర్థికమైన ఉత్పత్తిని యీ రాష్ట్రము నష్టపోయిందనే సంగతి యీ సభ దృష్టికి తెస్తున్నాను· 13 లక్షల కార్మికులు దానివల్ల నష్టపోయారని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను· ఇప్పటికైనా యీ పరిస్థితిని బాగుచేయడానికి తగిన కార్యక్రమము యీ ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను· అనేకమైన ఫ్యాక్టరీలు మూసివేయబడినాయి· ఆంధ్రా సిమెంటు కంపెనీ, విజయవాడ, కోఆపరేటివ్ స్పిన్నింగు మిల్స్, పరాల, ఇ.ఐ.డి· ప్యారీ కంపెనీ, తాడేపల్లి, కృషి ఇంజన్స్, డి·బి·ఆర్· మిల్స్, సర్‌సిల్క్ బజరంగ్ బ్యాట్ మీబ్స్, ఏ·వి· కార్మయిడ్స్ యింకా అనేకమైనటువంటివి కంపెనీలను లే ఆఫ్‌లు, లాకౌటులు అనే యిల్లీగల్‌గా మూసివేశారు· వాటి అన్నింటిమీద చర్య తీసుకోవలసిన అవసరం వుంది· ఆంధ్రా సిమెంటు మూడు మాసాలనాడు యిల్లీగల్ లాకౌట్ ప్రకటిస్తే 250 మంది వర్కర్లను బజారోకి పడ్డారు· అలాగే కోఆపరేటివ్ స్పిన్నింగు మిల్స్, నాలుగు నెలలనాడు యిల్లీగల్‌గా లేఆఫ్ ప్రకటిస్తే 770 మంది వర్కర్లను యిబ్బంది పాలు చేశారు· కారణాలు లేకుండా ముందు ప్రభుత్వానికి చెప్పకుండా యిల్లీగల్‌గా లేఆఫ్ చేస్తే ప్రభుత్వం ఎందుకు ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నదో అర్థంకావడం లేదు· ఎందుకు సైతమున్నానంటే, ఎవరి బడా పెట్టుబడిదార్లను యీ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది· కార్మికుల పొట్టలను కొడుతున్నది· ఇప్పటికైనా రెక్టిఫై చేయవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను· ఇ.ఐ.డి· ప్యారీ కంపెనీ, తాడేపల్లి, దాదాపు 200 మంది వర్కర్లకు యిల్లీగల్‌గా వసలేదీ పంపించే కార్యక్రమం తీసుకుంటే మీ యంత్రాంగం నిద్రపోతున్నది· అలాగే కృషి ఇంజన్స్‌లో 300 మంది వర్కర్లు ఉన్నారు· వ్యవసాయదారులను ఆదుకునే నిమిత్తం వారికి కావలసిన మిషనరీని తయారుచేసే అతి పూర్వాతనమైనటువంటి ఫ్యాక్టరీ అనగా కృషి యింజన్స్‌వారు చెప్పా పెట్టకుండా మామూలుగా పనికిపోతే ఫ్యాక్టరీకి రాకపోతే ఈ పరిస్థితులను గమనించవలసిన బాధ్యత మంత్రిగారి మీద కార్మిక మంత్రాంగం మీద వుంది· కార్మిక మంత్రిగారిని అడుగుతున్నాను మీ యంత్రాంగం దేనికి వుంది? కోట్ల రూపాయల ప్రజల డబ్బు యీ యంత్రాంగం మీద వెచ్చించబడుతున్నది· దాని కొరకు పెట్టిన యంత్రాంగం – అలాంటి విషయాలు పరిశీలించడానికే కార్మిక యంత్రాంగం వుందని మనవిచేస్తున్నాను· అది పూర్తిగా బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నదని చెప్పడానికి యిది ఒక ఉదాహరణ అని మనవి చేస్తున్నాను· ఇక అయిదు సంవత్సరాలుగా డి బి ఆర్· మిల్లు మూతపడి వుంది· ఆ సమస్య, సమస్యగానే మిగిలి వుంది· దాదాపు 4 వేల మంది వర్కర్లు వున్న సర్‌సిల్క్ 85 నుండి మూసివేయబడి వుంది· వారి పరిస్థితి హృదయ విదారకంగా వుంది· టి·డె పి·, సి·పి ఐ·, సి·పి·యం·, కాంగ్రెస్ పార్టీలకు చెందిన శాసనసభ్యులు యీ సభలో 85 శాసనం తరువాత అనేకసార్లు ఆ విషయాన్ని పరస్పానకు తీసుకురావడం జరిగింది· వారి పరిస్థితి ఎంత హృదయవిదారకంగా వుందో ఆలోచించండి· ఒక్కడి కార్మికులు తిండి లేక ఆ ఫ్యాక్టరీకి ఎదురుగా మర్రిచెట్టు వుంటే, దానికి ఉరి వేసుకొని ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు వున్నవని మనవిచేస్తున్నాను· ఎందుకు యీ ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నది, ఎందుకు కార్మికులు తరపున నిలబడడం లేదని అడుగుతున్నాను· ఎందుకు టాటాలను, బిర్లాలను, నయా టాటాలను, నయా బిర్లాలను

ప్రోత్సహిస్తున్నారు? ఆ విధానాన్ని గనుక మీరు మార్చుకోకపోతే – దురదృష్టవశాత్తు యీ రాష్ట్రములో కార్మిక శక్తి రాజకీయంగా డివైడ్ అయివుంది – కార్మిక శక్తిని సంఘటిత పరిస్తే, ఆ టాటాలు, ఆ బిర్లాలు జరన్నాథ చక్రాల క్రింద కొట్టుకుపోతారని మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకోవాలని హెచ్చరిస్తున్నాను. బజరంగ్ జ్యూట్ మిల్లు నా పట్టణములో వుంది. నాలుగు వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. కార్మికుల తప్పు అసలే లేదు యాజమాన్యం దుర్బుద్ధితో, దురాలోచనతో ఆ ఫ్యాక్టరీకి సంబంధించిన అసెట్సును అన్నింటిని ధిల్లీకి తరలించడానికి వేయబడిన ప్లాను అని మనవి చేస్తున్నాను ప్రభుత్వ దృష్టికి తెచ్చాను. దానిని తెరిపించండి అని అడిగాను. మంత్రిగారు హామీ యిచ్చారు, యజమానిని అరెస్టు చేస్తామన్నారు. అరెస్టుచేసి అవసరమైతే ఆ అసెట్సును స్వాధీనం చేసుకుంటామన్నారు. కాని మాటలు తప్ప ఆచరణలో శూన్యం కనబడుతున్నది. అందుకని మంత్రిగారు యిచ్చే సమాధానములో ఆ ఫ్యాక్టరీ విషయములో ప్రభుత్వ వైఖరి ఏమిటో తెలియపర్చాలని మనవి చేస్తున్నాను. వేయిమంది వున్న ఎ.పి. కార్పయిడ్స్, 4,500 మంది వున్న చల్లపల్లి షుగర్సు మూతపడి పోయినవి. ఈ పరిస్థితుల వల్ల కార్మికులు ఆకలి చావులకు గురి అవుతూ వుంటే కార్మికశాఖ నిద్రపోతుందా? ఇప్పటికైనా మేలుకోవాలి. మేలుకోకపోతే కార్మిక శక్తి సంఘటితమైనప్పుడు దానిని మీరు ఎదురుకోలేరు. అందుకని యిప్పటికైనా తగిన కార్యక్రమాలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. సిక్ యిండస్ట్రీస్‌కు సంబంధించి యిక్కడ ఒక రిపోర్టు వుంది.

"Report of tne Committee on Workers' Participation in Management INDUSTRIAL SICKNESS AND PROTECTION OF WORKERS ON INTERESTS IN SICK INDUSTRIES"

అని యిప్పుడు చెప్పిన యీ ఫ్యాక్టరీస్‌కు సంబంధించినది. దానికి కమిటీని వేశారు. ఆ కమిటి బ్రహ్మాండమైనటువంటి రిపోర్టును యిచ్చింది. బ్రహ్మాండమైనటువంటి సూచనలను యిచ్చింది. కార్మిక మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఒకసారి కార్మికపక్ష నాయకులందరిని పిలిచి ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి దీనిని పూర్తిగా చర్చించినట్లయితే ఒక మార్గాన్ని అన్వేషించడానికి వీలుంటుంది. చక్కటి సూచనలు వున్నవి దానిని కార్మిక మంత్రిగారు చేస్తే, చేసే ప్రయత్నాలలో ఒక అడుగు ముందుకు అయినా వేయడానికి, ఒక మాటను ఆనర్ చేసినవారు అవుతారు.

మరొక ప్రధాన విషయము. అతి ప్రాముఖ్యమైన విషయం. ఇక్కడ వున్న శాసన సభ్యులందరిని ఆందోళన పరుస్తున్న విషయము. ఉపాధి కల్పన, నిరుద్యోగ నిర్మూలన – ఈ మూడు అతి ప్రాముఖ్యత కలిగినటువంటిది. ఈ రాష్ట్రములో చదువుకున్న నిరుద్యోగులు వున్నారు. చదువులేని స్కిల్ వుండి పని లేనివారు వున్నారు. వారి సంఖ్య పెరిగిపోతున్నది. వారికి పని కల్పించే విధానాన్ని రూపొందించాలి. ఇది అత్యంత ప్రాముఖ్యమైనటువంటిది. అది చేసినవాడు యీ రాష్ట్రములో అందరు సంక్షేమంగా వుండడానికి వీలు వుంటుంది. తిండి లేక ఆకలి చావులకు గురి కాకుండా వీలు వుంటుందని మనవి చేస్తున్నాను ఈ రాష్ట్రములో తెలుగుదేశము పార్టీ అధికారములోకి వచ్చినప్పుడు – 1983లో చదువుకున్న నిరుద్యోగులు ఎంప్లాయిమెంటు ఆఫీసులలో పేర్లు నమోదు చేసుకున్నవారు 16 లక్షలు

ండి· అయితే యీ ప్రభుత్వ 7 సంవత్సరాల పాలనలో ఆ సంఖ్య 16 ప్లస్ 16, 32 లక్షలు యింది· అందుకని చదువుకున్న నిరుద్యోగులను 32 లక్షలకు పెంచిన ఘనత యీ ప్రభుత్వానికే దక్కింది· ఈ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయడానికి ఒక్క పర్య కూడా తీసుకోలేదని చెప్పడానికి విచారిస్తున్నాను· ప్రభుత్వపరంగా గాని, ప్రభుత్వ సంస్థలలో గాని దాదాపు 60 వేల మందికి రావలసిన ఉద్యోగాలు ఖాళీగా వున్నవని మనవి చేస్తున్నాను· ఈ ప్రభుత్వానికి ఏదైనా విధానం అంటూ వుంటే కనీసము ప్రభుత్వ యాజమాన్యములో వున్న ఖాళీలను అయినా భర్తీ చేయడానికి కృషి చేయాలని మనవి చేస్తున్నాను· తెలుగుదేశము పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పుకున్నారు – అందరికి ఉద్యోగాలు యిస్తామని – అది ఎక్కడ వుంది? మాటలకు చేతలకు పొలిక ఎక్కడ? ఈ విధంగా ప్రజా కేకాన్ని ద్రోహం చేయలేరు· చదువుకున్న నిరుద్యోగులను మోసం చేయలేరు· ఈ సభలో ఎనేక మంది సభ్యులు చెప్పారు· మీ దివాళాకోరు విధానము వల్ల అనేకమంది చదువుకున్న యువకులు, సన్నలేక, నక్సల్లైట్సుగా, విప్లవకారులుగా, టెర్రరిస్టులుగా తయారు అయ్యే ప్రమాదం వుందని మనవి చేస్తున్నాను· అడవుల్లో నక్సల్లైటు కార్యక్రమాలు సాగిస్తున్న వారిలో అలాంటివారు ఎక్కువ మంది వున్న సంగతి ప్రభుత్వం గ్రహించిందా? అందుకే పనిలేనివారికి పని కల్పించే విధానాన్ని రూపొందించాలి· అది రాష్ట్రము-యొక్క భవిష్యత్తుకు, క్షేమానికి, మంచికి తోడ్పడుతుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను· మాటల మూటలతో పనికాదు· ప్రజలకు కావలసిన వాస్తవ కార్యక్రమాలను రూపొందించాలని మనవిచేస్తున్నాను·

అధ్యక్షా, ఉపాధికల్పన కోసం కార్యక్రమాలు తీసుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను మన రాష్ట్రంలో చెల్లు లేబరు సమస్య తీవ్రంగా ఉంది· లక్షలాదిమంది కార్మికులు హోటల్సులో, పుగాకు కంపెనీలలో, కాటన్ జిన్నింగు ఫ్యాక్టరీలలో పని చేస్తున్నవారు ఉన్నారు· ఆ ఫ్యాక్టరీలకు లైసెన్సు ఉండదు, దొంగచాటుగా అక్కడ కార్యక్రమాలు జరుపుతూ ఉంటారు· చెల్లు లేబరుకు 3, 4 రూపాయలు ఇస్తున్నారు· ముఖ్యంగా గుంటూరు, ప్రకాశం జిల్లాలలో ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి· మీ చట్టాలన్నారా వారికి తగిన జీతాలు ఇప్పించడానికి కార్యక్రమం తీసుకోవాలని మనవి చేస్తున్నాను ఇది చాలా ప్రాముఖ్యత కలిగిన విషయం అని కూడా మనవి చేస్తున్నాను· వ్యవసాయ కూలీలకు కనీసవేతన చట్టాన్ని అమలు చేయడానికి – గ్రామీణ ప్రాంతానికి యంత్రాంగాన్ని తరలించవలసిందని మనవి చేస్తున్నాను· అగ్రికల్చర్ లేబరుకు పెన్షను సదుపాయాలు చేస్తామని చెప్పి 1, 2 సంవత్సరాలు మీరు దానిని ఇంప్లిమెంటు చేయడం జరిగింది· గత రెండు సంవత్సరాలనుంచి పెన్షన్సు డెఫిసిట్ వల్ల ఆ కార్యక్రమం ఆపడం జరిగింది· దీనిని మళ్ళీ రివైవ్ చేయవలసిందిగా కోరుతున్నాను· వ్యవసాయ కార్మికుడు – ఒక్కాడితే కాని ఒక్కాడని వ్యక్తి 55, 60 సంవత్సరాల వరకు పని చేయగలుగుతాడు, తరువాత పని చేయలేడు· అందుచేత అతని జీవనోపాధికోసం – కనీసం ఒకపూట గంజికోసం అయినా పెన్షను సదుపాయం అందుకొంటుందనే ఆశ ఉంది· దానిని ఆపివేశారు· దానిని రివైవ్ చేయాలని కోరుతున్నాను· అలాగే ఇ.ఎస్.ఐ· కార్పొరేషను ఉంది· దీనికి సంబంధించిన నిధులు 90 శాతం కేంద్రప్రభుత్వం మంజూరు చేస్తుంది· దానికి రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం యాడ్ చేయవలసిన అవసరం ఉంది మీరు దీనిని సమర్థవంతంగా నిర్వహించడం లేదు· ఇకముందైనా కార్మికుల సంక్షేమం కోసం పనికివచ్చే ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా

ముందుకు తీసుకొని పోవలసిన అవసరం ఉంది. 1984వ సంవత్సరంలో పబ్లిక్ సెక్టారులో కార్మికులకోసం 200 బెడ్సు హాస్పిటలు స్థాపించడానికి శంఖుస్థాపన చేయడం జరిగింది. శ్రీమతి ఇందిరాగాంధీగారు అనాడు దానికి ఆ కార్యక్రమం తీసుకొనడం జరిగింది. దానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం డబ్బు ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం దానిని పర్స్యూచేసి అది తొందరగా పూర్తి కార్మికులను అదుకోవాలని మనవిచేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని టేకప్‌చేయాలని మనవిచేస్తున్నాను.

ఈ సందర్భంగా నేను ఒక విషయం మనవిచేస్తాను. నెల్లిమర్ల, ఏలూరు, గుంటూరులలో జూట్ మీల్సు ఉన్నాయి. అవి అధిక లాభాలలో నడుస్తున్నాయి. నెల్లిమర్ల జూట్ మిల్సులో గత సంవత్సరం, ఈ సంవత్సరం కార్మికులకు బోతాలు రివైవ్ చేయడం జరిగింది. వారికి ఎక్కువ శాతం బోనస్ కూడా ఇవ్వడం జరిగింది. ఏలూరులో గత సంవత్సరం సమ్మెచేస్తే ఆ కార్మికుల డిమాండ్సును ఆ యాజమాన్యం ఒప్పుకొనడం జరిగింది. కాని గుంటూరులో ఉన్న జూట్ మిల్సులో ఎందుకు నష్టం వస్తున్నదో ఆలోచించాలి. దీనిని సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం ఉంది. రెండున్నర సంవత్సరాల నుంచి భజరంగ జూట్ మిల్సు మూసివేయడం జరిగింది. ఈ నెలలో అకలిచావులకు అరుగురు కార్మికులు చనిపోవడం జరిగింది. యజమాని మోసగాడు దొంగ. అతను ఈ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడు, కార్మికులను మోసం చేస్తున్నాడు అని మనవిచేస్తున్నాను. ఈ ఫ్యాక్టరీకి సంబంధించిన ఎసెట్సు ధీల్చి తరలించడానికి ప్రయత్నం చేస్తున్నాడని మనవి చేస్తున్నాను. అందువల్ల ఆ ఫ్యాక్టీరికి సంబంధించిన యజమానిని అరెస్టుచేసి వారి ఆసెట్సు అన్నీ ప్రభుత్వం స్వాధీనంచేసుకొని ఆ కార్మికులను అదుకోవడానికి కార్యక్రమాలు తీసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో అనేకమైన ఫ్యాక్టరీలలో సమ్మెలు జరిగాయి. యంత్రాంగం యొక్క లోపభూయిష్టమైన విధానాలవల్ల యజమానులు లాభాలు పొందుతున్నారు తప్ప కార్మికులు లాభాలు పొందలేని పరిస్థితి ఉంది. దాని ప్రభావం ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థమీద ఉంటుంది. ఉత్పత్తులు తగ్గిపోయే పరిస్థితులు ఉన్నాయి. లిస్ట్ అవుట్‌చేస్తే దాదాపు 50 ఫ్యాక్టరీలలో 50 లక్షలమంది వర్కర్సు ఎఫెక్ట్ అయ్యేట్టు మొన్నటి డిశెంబరు 31వరకు కార్యక్రమాలు ఉన్నాయని మనవిచేస్తున్నాను. మీ యంత్రాంగం ద్వారా మీరు వర్సించి దీనిని ఎవాయిడ్‌చేసి కార్మిక శాంతికోసం, కార్మికులను అదుకోవడం కోసం ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను. 21 చట్టాలు ఉన్నాయి అని చెబుతున్నారు. మంచి చట్టాలు తెచ్చాము అని చెబుతున్నారు. వాటిని ఇంప్లిమెంటు చేయడానికి కార్యక్రమాలు తీసుకోవాలని ఈ సందర్భంగా మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Mr. Chairman:- The House will meet again at 4.00 P.M. to-day.

(The House adjourned at 1.27 P.M. till 4.00 P.M.)

సభ తిరిగి సాయంత్రము 4.05 గంటలకు సమావేశమైనది.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

Mr. Deputy Speaker:- The House stands adjourned for 15 minutes.

(The House then adjourned at 4-05 P.M.)

సభ తిరిగి సాయంత్రం 4-20 గంటలకు సమావేశమైనది

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

ప్రకటన

(1) ప్రభుత్వ లెక్కల సమితికి ఎన్నికయిన సభ్యులు

Mr. Speaker :

I am to announce to the House, that the following members are declared to have been duly elected as members of the Committee on Public Accounts for the financial year 1989-90:

1. Sri K. Venkateswar Rao
2. Sri G. Prathap Reddy
3. Sri J.C. Divakar Reddy
4. Sri S. Satyanarayana
5. Dr. S. Venugopala Chary
6. Sri T. Jayaprakash
7. Sri P. Krishna Murthy
8. Sri Chikkala Ramachandra Rao
9. Sri M. Kasi Reddy
10. Sri N. Rama Krishna
11. Sri Shikari Viswanatham
12. Sri P. Penchalaiah
13. Sri Ch. Rajeswara Rao
14. Sri Paturu Ramayya
15. Sri Mohd. Amanulla Khan

Under Rule 178 (1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate SRI K. VENKATESWAR RAO to be the Chairman of the above Committee.

(2) అంచనాల సమితికి ఎన్నికయిన సభ్యులు

Mr. Speaker:

I am to announce to the House that the following members are declared to have been duly elected as members of the Committee on Estimates for the Financial Year 1989-90:

1. Dr. V. Venkateswar Rao
2. Smt. Pratti Manemma
3. Sri V. Chander Rao
4. Sri C. Ramachandra Reddy
5. Sri P. Appala Naidu
6. Sri M. Rangaiah
7. Sri E. Ramakrishna Reddy
8. Sri N. Moola Reddy
9. Sri Gadi Lingappa
10. Sri P. Chalapathi Rao
11. Sri M. Mallesh
12. Sri M.V. Mysura Reddy
13. Sri D. Sripad Rao
14. Sri V. Rambhupal Chowdary
15. Sri Mohd. Rajab Ali

Under Rule 178 (1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Dr. K. VENKATESWAR RAO to be the Chairman of the above Committee.

(3) ప్రభుత్వ సంస్థల సమితికి ఎన్నికయిన సభ్యులు

Mr. Speaker:

I am to announce to the House that the following members are declared to have been duly elected as members of the Committee on Public Undertakings for the Financial Year 1989-90:

1. Sri Y. Ramakrishnudu
2. Sri Kagita Venkata Rao
3. Sri K. Srinivasa Rao
4. Sri M. Venkateswara Rao
5. Sri D. Dundarayya
6. Sri A. Bala Krishnaiah
7. Sri B. Sanjeeva Rao
8. Sri R. Narayana Reddy

అనేక కోరికలను వారు కోరియున్నారు, ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాలు పిని కొన్ని మార్పులు ప్రతిపాదించడం జరిగినప్పుడు వాటికి సంబంధించిన సవరణలను శాసనసభలో ప్రవేశపెట్టినప్పుడు దానికి సంబంధించి యితర సవరణలు పెట్టవలసి వచ్చినప్పుడు తగినంత సమయం లేకుండా ఆదరాబాదరాగా ఆర్డినెన్సు ప్రకటించడం జరిగింది. దీని వలన రాష్ట్రానికి 20 కోట్ల రూపాయలు ఆదాయం పోతుందని చెప్పారు. 20 కోట్ల రూపాయలు పోయినా వచ్చేది కదా, యిది పెద్ద వ్యాపారస్థులకు సంబంధించినటువంటిది, రాష్ట్ర ఆదాయానికి సంబంధించినటువంటిది, యిట్లాగు జి.ఓ.ల ద్వారాను, ఆర్డినెన్సుల ద్వారాను ప్రకటించి బిల్లును యిప్పుడు ప్రవేశపెట్టి ఆదరాబాదరాగా ఆమోదించమని మంత్రిగారు కోరుతున్నారు. ఇవేమీ చిన్న చిన్న సవరణలు కావు. దీనికి మౌలికమైన బిల్లును తీసుకుని వచ్చారు యిప్పుడు. దీనిని తప్పనిసరిగా సెలక్టు కమిటీకి పంపించాలి. ఆర్డినెన్సు వచ్చింది. బిల్లు చేయకపోతే విధిలేదని చెప్పడం ఈ ప్రభుత్వానికి న్యాయం కాదని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం బాధ్యతారహితంగా శాసనసభకు అవకాశం యివ్వకుండా తీసుకుని రావడం మంచిది కాదు. యింకొకనాడు తీసుకుందామని. సెలక్టు కమిటీకి రిఫరు చేయండి. అప్పుడు ఈ చట్టాన్ని ఆమోదించడానికి వీలు ఉంటుంది. ఇప్పటికిప్పుడు ఆదరాబాదరాగా తీసుకుని వచ్చి ఆమోదించమని కోరడం మంచిది కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు చాలా తొందరపడుతున్నారు. తొందరగా ఈ బిల్లును పాసు చేయించుకోవాలని మంత్రిగారు అతృతపడుతున్నారు అది కూడా ఒక పూట. అయిదు బిల్లులు ఒకేసారి పెట్టారు. ఈ బిల్లు ఒక్కటే కాదు మంత్రిగారు తొందరగా పాసుచేయించాలనే తొందరలో ఉన్నారు. మాకు అర్థము చేయించండి. మీరు అర్థము చేసుకుని తరువాత పబ్లిక్‌కు అర్థము అయ్యేలాగున చెయివలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఈ అసెంబ్లీలో మూడుసార్లు సవరణ వచ్చింది. యిది నాలుగవ సవరణ. ఈ పది రోజులలో మరొకసారి సవరణ ఎందుకు తెచ్చారు. దీనికి సెలక్టు కమిటీకి వేయండి. అందులో మనం అందరం అధికారులము కూర్చుని దీని మంచిచెడ్డలు చర్చించుకోవచ్చును. కాని ఆదరాబాదరాగా దీనిని తీసుకుని రాకండి. మంత్రిగారు చెప్పారు ఏవో కొన్ని భాగాలకు సవరణలు తీసుకుని వచ్చామని చెప్పారు. టేబిలు ఏవో చిన్నపాటు చేసుకుంటే ఈ సవరణలు తీసుకుని వచ్చామని చెప్పారు. ఇది చిన్నది కాదు. వారికి సౌలభ్యము కలిగించడం కోసము వచ్చే 20 కోట్ల రూపాయలు రాష్ట్రానికి వచ్చే ఆదాయం రాకుండా పోతుందని చెప్పారు. వర్తకుల మొర పిన్న మాదిరగానే యిటు రైతుల మొర కూడా వినండి. మోటారు స్పిరిటుపైన 14.49 పర్సంటు టాక్సు విధిస్తున్నారు. యింత పన్ను ఏ రాష్ట్రములోనూ లేదని చెప్పవచ్చు. ఇక్కడ పన్నువేస్తే, వేసింది మాకు వస్తున్నదా అది కూడా లేదు. ఒక మోటు సామెత ఉంది. మీకు రావడం లేదు. రైతుకు భారం తప్పడం లేదు. ఎందుకీ పరిస్థితి? ఢిల్లీ వర్తకులు ఇక్కడకు స్పిరిటును మోసుకొని వచ్చి, అమ్ముకొని పోతున్నారు. లాభము వారికి పోతున్నది. తమిళనాడులో ఈ రోజే హిందూ పేపరులో వచ్చింది, అక్కడ దీనిపై పన్ను తీసివేశారు. హిందూలోని పేపరు కటింగును తమరికి పంపిస్తున్నాను. మంత్రిగారికి పంపవలసిందిగా కోరుతున్నాను.

(కాపీని అందజేశారు)

సుభ్రహ్మణ్యంగారు స్కూటర్‌కు, పెంపుసెట్లకు నాలుగున్నర శాతం, మహారాష్ట్రలో స్కూటర్‌కు మోటారుతో సహా 5 శాతం ఉంది, వేరే విడిగా కొంటే 9 శాతం ఉంది. కేరళలో మనంత లేదు. ఇక్కడ 14 శాతం ఎందుకు పెట్టారు? సంవత్సరానికి 82 వేలు విద్యుత్ కనెక్షన్లు ఇస్తామని ఎలక్ట్రిసిటీ మంత్రిగారు మొన్న ప్రకటించారు. 82 వేలు కనెక్షన్లు ఇస్తే, 82 వేలు స్కూటర్లను కావలెను. దానికితోడుగా చెడిపోయినచో అడిషనల్‌గా 20 వేలు పెట్టుకొనవలెను. ఒక్కొక్క రైతు రూ. 100లు అదనంగా బరువు మోయవలసి ఉన్నది. ఉన్నది ఉన్నట్లుగా లేదు, కుక్క తీన్నట్లా లేదు, మీకు చెందలేదు, రైతుకు ఉపయోగం లేదు. ధర భయంవల్ల బ్లాక్‌మార్కెట్ స్కూటర్ కావలసిన స్థితి రైతుకు కలుగుతున్నది. స్కూటరు మీద పన్నుతీసివేసి, తక్కువగా లేదా 3-4 శాతం అయినా పెట్టండి. దానివల్ల మేకు ఆదాయం వస్తుంది. అవతల నుండి ఇక్కడకు వచ్చి దొంగతనంగా అమ్ముకొనే సంస్కృతి పోతుంది. రైతాంగము మీద భారం తగ్గుతుంది. అదేవిధంగా ట్రాక్టరుకు కొంత ఇస్తామని చెప్పారు. దానికి, మిగతా పరికరాలు వాటికి ఇది ఎత్తివేయడానికి ఆలోచించాలని, కోరుతున్నాను.

పి వి.సి. పైపులైను ఎక్కువగా వాడుతున్నారు. ఆ పైపు భరించకుండా వచ్చింది. పాపకైనా కిందా ఎంత పన్ను కడుతున్నామో మంత్రిగారికి తెలుసు. అదే పంటపండిస్తే, పీటీకి వచ్చే రేటు – బావి తవ్వుకొని, మోటారు పెట్టుకొని విద్యుచ్ఛక్తి బిల్లు, టాక్స్‌కడితే రైతు గడిస్తే ఏమీ ఇటువంటి దానికి మినహాయింపు చేయరా? వ్యవసాయానికి వాడే 3 ఇంచీలు రెండున్నర ఇంచీల పైపుల మీద టాక్స్ ఎగ్జెంప్షన్ ఇస్తే మంచిదని సూచిస్తున్నాను. స్కూటర్, మోటార్, పంపుసెట్లకు ఎగ్జెంప్షన్ ఇవ్వాలి. పైపుల మీద, బ్యారల్ వస్తువుల మీద ఎగ్జెంప్షన్ ఇవ్వాలి.

శ్రీ ఎం. ధర్మారావు:- ఇందులో పెట్టిన కన్సెషన్లు, లేక ప్రతిపాదనలు అన్నీ అపోజ్ చేసినవే. మీ ప్రభుత్వము పట్టుదలతో, ప్రజలకు, రాష్ట్రానికి ఉపయోగమని బిల్లును పాస్‌చేశారు అప్పుడు చేసిన తప్పును ఇపుడు దిద్దుకుంటున్నారు. అప్పుడు తప్పులు చేశారు ఇప్పుడు కన్సెషన్లు ఇస్తామని చెబుతున్నారు. ఇన్ని ధపాలుగా, ఇన్ని రకాల సవరణలు తేకుండా రాకుండగా, ఉండేటట్లు చేయాలంటే, ఈ బిల్లును సెలెక్టు కమిటీకి పంపితే డ్రై ఎండ్ లాల్చీ లోతుగా పరిశీలనచేసి, ఇంకా యాడ్ చేయవలసినది చాలా ఉన్నాయి, తదవతచేసుకు కాసెండ్లకి రాకుండా, క్షుణ్ణంగా పరిశీలన జరిపితే సరిపోతుంది. ముఖ్యమంత్రి మాత్రం వాళ్ళందరకు సహాయంచేసే మహానుభావుడులాగా కనిపించడం, ఇక్కడ ఫలితారి శాసనసభ పాస్‌చేయడం ఆ తరువాత రాజీపయి చేయడం – ఆయన దాన ధర్మాలు చేసినట్లు చేయడం, ఇటు శాసనసభ తాను చేసిన తప్పులను తన నెత్తిమీద వేసుకోవడం ఇది చూస్తే మోటివ్‌ని అనుమానించవలసి వస్తుందని మనవిచేస్తున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. ఇప్పుడు పాస్‌కాకపోతే కొంపలు మునిగిపోయింది ఏమీ లేదు. కొన్ని చిన్న చిన్న పనులు బ్రిక్ ఇండస్ట్రీస్‌గానీ, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కింద 10-20 వేల స్వంత పెట్టుబడితో నడుపుకొనే వాటిమీద కూడా సేల్స్‌టాక్స్ వేస్తే వారి బ్రతుకును దీవిధంగా సాగించుకోగలరు? అటువంటి వాటి మీద పన్నువేయడం అన్యాయం. ఇది ప్రభుత్వము డిక్లేర్‌చేసే పాలసీకి విరుద్ధంగా ఉంది. ఇండిజినస్ ఆర్టికల్స్‌మీద పన్నుతీసివేయాలి.

నిరుద్యోగాన్ని ఎరాడికేట్ చేయడానికి సెలెక్టు కమిటీకి పంపితే లోతుగా ఆలోచించేదానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను.

Mr. Speaker:- Earlier the Bill was worth sending to Select Committee but not this one. This is a small Bill of few pages.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి):- సెక్షన్ 5-బిలో రాఘవరెడ్డిగారు రాజేశ్వర రావుగారు, ధర్మారావుగారు సూచించినట్లుగా, డెలిట్‌చేస్తే, ఈ బిల్లును ఇపుడు పాస్ చేస్తాము.

శ్రీ ఎ. ధర్మారావు:- కాటేజి పరిశ్రమల మీద అగ్రికల్చరిస్టుల మీద పన్నులేకుండా చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ఏదయినా కొన్ని వాస్తవాలను వాస్తవాలుగా చూడ వలసిన అవసరం ఉంటుంది. కొత్త ప్రభుత్వము సుమారుగా ఫిబ్రవరి 18 నుండి ప్రారంభ మయిందను కుంటా. ఈ ఆర్డినెన్స్‌ను జనవరి 20వ తేదీన చేశారు అంటే ఆర్డినెన్స్ జారీ చేయడానికి, అసెంబ్లీ ప్రారంభం కావడానికి మధ్యన సుమారుగా 28 రోజులు మాత్రమే అంటే నెలలోపలనే ఉంది. ఆ నెలలోపల ఇలాంటి తీవ్రం - ఏమిటా తీవ్రం అంటే 20 కోట్ల ఆదాయాన్ని పెంచడానికి బదులు తగ్గేదాన్ని చేశారు. ఇది శాసనసభను అగౌరవపరచడం తప్ప, ఎగ్జిక్యూటివ్‌కున్న అధికారాలను దుర్వినియోగం చేసుకోవడంతప్ప, మరొకటి ఏమీ లేదని మనవిచేస్తున్నాను. గౌరవ కమర్షియల్ టాక్స్‌మంత్రిగారికి గుర్తు ఉండే ఉంటుంది తమరే ఒక సూచనచేశారు. ఆ సూచన మీద అమ్మకం పన్ను చాలా పెద్దత్తున రావలసింది రాకుండా పోతున్నది. పకడ్‌బందీగా వసూలుచేస్తే, సుమారుగా రూ. 800 కోట్లు వచ్చేది ఉంది. రూ. 24 కోట్ల వరకు ఎగవేస్తున్నారు. ప్రభుత్వానికి సరిగ్గా ఆదాయం రావడానికి, అవసరమైన సూచనలు చేయడానికి చట్టంలో లూప్ హోల్స్ ప్లగ్ చేయడానికి యంత్రాంగాన్ని పటిష్టం చేయడానికి ఒక హౌస్ కమిటీని వేయడానికి మీరు సూచించారు. ప్రభుత్వము వారు కూడా అంగీకరించారు. అది అట్లాగుంచండి. మనము ఏ ఉద్దేశముతో హౌస్ కమిటీని వేస్తున్నాము? ఆదాయాన్ని మరింతగా పెంచుకోడానికి. ఎగవేయబడుతున్న టాక్స్‌ను వివిధ పద్ధతుల ద్వారా రాబట్టుకుందామని హౌస్ కమిటీని వేసినాము. ఇట్లాంటి పరిస్థితి వచ్చినప్పుడు మనం, నిజంగానే వర్తకుల మీద అనవసరమైన హెరాస్‌మెంటు ఏమైనా ఉంటే అది తప్పనిసరిగా తగ్గించవలసిందే, అందులో కూడాను అన్యాయంగా ఎవరి మీద అయినా భారము బాగా పడుతుంటే తగ్గించవలసిందే కాని ఇవి అన్నీ ఎప్పుడు చేయాలి? అన్నీ సమగ్రంగా ఆలోచించినప్పుడు మాత్రమే సాధ్యం అవుతుంది, లేకపోతే లేదు. ఇప్పుడు మీరు సూచించిన దాంట్లో నిర్వచనం నుంచి డీలరు అనే పదాన్ని తీసిపారేస్తున్నారు. రిటేలు డీలరుని తీసిపారేస్తున్నారు. హోల్‌సేల్ డీలరుని తీసిపారేస్తున్నారు. కారణం ఏమిటంటే మనం ఇప్పుడు లైసెన్సులు ఇవ్వడంలేదు వారికి లైసెన్సులు అవసరంలేదు కనుక. అటువంటప్పుడు సహజమైన ఆశ్చర్య ఏమి ఉదయిస్తుంది? గ్రామాలలో రైతులు కూడ తాము బీయ్యాన్ని మిల్లు ఆడించుకుని అమ్ముడానికి స్వేచ్ఛ ఉన్నట్లేనా? అట్లాగే నాన్‌లెవీడింగు మిల్లు కూడ బీయ్యాన్ని ఆడించుకుని అమ్మవచ్చునా స్వేచ్ఛగా? ఆ అవకాశం ఉన్నదా?

నేనట్టా దీని ద్వారా రెండవది, ఇప్పుడు మీరు సూచించిన దాంట్లో ఒకచోట ఇది ఎంత అవసరం వస్తున్నది అంటే - to liberalise the condition of prepayment of tax on appeals while however insisting on deposit of the admitted tax for appealing. మరి దీని అర్థము ఏమిటో? నాకు కొంచెము కష్టముగానే ఉంది ఒక వైపున లిబరలైజు చేయాలి, లిబరలైజు చేయడానికి మాకు అవకాశం ఉండాలి కాని ఆ లిబరలైజేషన్ ఏమిటంటే without using or insisting upon payment of required tax. మరి దీనికి ఏమి అర్థము చెబుతారో ఏమిటి ఇది? వారికి వీలైన విధంగా వారికి అర్థం చెప్పి అసలు మనకు పన్నులు రావలసిన దానిని మనం వదులుకొనడానికి దారితీసే తప్పుడు పద్ధతి తప్ప మరొకటి కాదు. అట్లాగే మీరు అప్పెలేటు ట్రిబ్యునల్‌ని పెట్టారు. అప్పెలేటు ట్రిబ్యునల్‌లో ఇదివరకు ఉన్న ఒక నాన్ అఫిషియల్ కాకుండా ఒక జుడిషియల్‌లో పనిచేస్తున్న వారిని అట్లాగే మిగిలినటువంటి ఎక్స్ అఫిషియో మెంబర్సుని వాళ్లని వాళ్లని పెట్టారు. పాయింటల్లా ఇక్కడ ఏమిటంటే మీరు అసలు మనకు రావలసినటువంటి వనరులు అన్నీ రాబట్టడానికి ఉన్నటువంటి మాగ్జిమమ్ ఎఫర్ట్స్ చేయకుండా ఉన్నవాటిలో నుంచో 20 కోట్లు వదులుకునే ప్రతిపాదనల్ని చేయడం వల్లగా ఇంతవరకు కామ్రేడ్ రాఘవరెడ్డిగారు చెప్పినట్టుగా రెవెన్యూ మీద, వారికి స్టార్టర్స్‌మీద అలాగే వారి అగ్రికల్చర్ ఇంప్లిమెంట్స్ మీద వేసే పన్నుల విషయంలో ఏ విధమైన రాయితీలు ఆలోచించకుండా ఇంత హడావుడిగా చేయడం అనేది ఒక రకంగా చెప్పాలి అంటే మమ్మల్ని మీరు బలవంతంగా పెట్టి ఒప్పుకుంటారా లేదు మాకు అవతల మెజారిటీ ఉన్నది అని ఆ విధంగా దండ చూపించి పాస్‌చేసుకునే విధంగా అంటే అటువంటి పెద్ద మాట వాడినందుకు మీరు తప్పు పట్టుకోరు అని భావిస్తున్నాను. ఆ విధంగా చేయడం వల్ల ఎవరికి లాభం ఉంటుంది? ఏమి ఉంటుంది? వల్లగా మీకు ఇంకొక విషయం మనవి చేస్తున్నాను. ఏదైనా ఒక బిల్లు వేసినప్పుడు మేము ప్రతిపక్షాలుచేసే సూచనలు ప్రభుత్వం వారు నిరాకరించారు. అవతల వాళ్లు కొంతమంది రిప్రజెంటేషన్ చేశారు కాబట్టి మార్చుకుంటున్నాము అన్నారు. అటువంటప్పుడు చట్టానికి విలువ ఏమి ఉంది? శాసనసభకు విలువ ఏమి ఉంది? ఎందుకు చర్చించాలి? ఎందుకు పాస్‌చేయాలి? చేసిన తరువాత మీ ఇష్టము వచ్చినట్టుగా మార్చుకొనడంలో దాని అంతర్యము ఏమిటి? అటువంటప్పుడు శాసనసభా అధికారాలను ముఖ్యమంత్రిగాని ఎగ్జిక్యూటివ్, ఓవర్‌రైడు చేసినట్టు కాదా? ఈ విధంగా పోతూ ఉంటే మళ్లీ ఇట్లాంటి తీవ్రమైన విషయం నాలుగు గంటలకు ఇప్పుడు మీరు సమావేశము పెట్టి నాలుగు బిల్లులు ముందరపెట్టి సగటున బిల్లుకి 20 నిముషాలు కూడ లేని పరిస్థితి కల్పించి ఒప్పుకుంటారా, ఒప్పుకోండి లేకపోతే లేదు అనే పద్ధతిలో పోతూ ఉన్నారు. నేను దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. ఈ బిల్లుని మొత్తానికి మొత్తం మీరు ఈ సభ కమిటీకి దీనిని అప్పజెప్పండి. ఇప్పటికిప్పుడు కొంప మునిగింది ఏమీ లేదు. దీనిని ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. బాల్‌రెడ్డి :- అధ్యక్షా, మళ్ళీ పాయింటు నుంచి సింగిల్ పాయింటుకి తీసుకు రావడానికి సవరింపు అని చెప్పారు. కాని గతములో కూడ ఈ రాష్ట్ర ప్రభుత్వము 58 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాలకు రిటైర్‌మెంటుని తీసుకువచ్చింది. ప్రజా ప్రతినిధులు అందరు కూడ ప్రభుత్వం చేసిన విధానానికి వ్యతిరేకం తెల్పితే తిరిగి ప్రభుత్వం 58

సంవత్సరాలకు మార్చుకుంది అయితే గతములో కూడ ప్రతిపక్ష పార్టీలు అన్నీ చెప్పినా ఏనేమిరా అని, లెక్కచేయకుండా ఈ సింగిల్ పాయింటును మళ్ళీ పాయింటులోనికి తీసుకు రావడానికి ప్రజలను పీడించడానికా, వ్యాపారస్థులను పీడించడానికా, అయితే ఈవేళ వ్యాపారస్తులు ఏదో మొరపెట్టుకుంటే నేనేదో ఉదార స్వభావంతో నా ఇష్టానుసారంగా నేను రాజ్యం ఏలుతున్నాను కనుక తానే చేస్తున్న విధంగా భావించా చేయడం ఇది మంచిది కాదు ఆనాడు మేము ఎంత చెప్పినా వినకుండా వారి ఇష్టము వచ్చినట్లు వారు ఈ విధంగా రాయితీలు ఇవ్వడం అనేది, అందులో జనవరిలో చేసిన దానికి ఫిబ్రవరిలో మార్చిలో శాసనసభా సమావేశాలు జరుగుతున్న సందర్భాలను గుర్తుపెట్టుకుని మొదలు ఈ ఆర్డినెన్సు ఇవ్వడం మాఫీ చేయడం అనేది ఇది మాకు అర్థము కావడంలేదు నాకు ఒకటి అనుమానంగానే ఉంది. ఈ అసెంబ్లీలో కూడ ముఖ్యమంత్రిగారిని ప్రశ్నల సందర్భంలో అడగడం జరిగింది కమర్షియల్ టాక్సు వ్యవస్థను పటిష్టముగా చేయాలి అనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా అని నేను అడిగితే 'అధికారులపైన విశ్వాసం నాకు లేదు' 'ప్రజాస్వామ్యంపైన నాకు నమ్మకం ఉంది,' అనే మాట అన్నాడు 'అది నిజమేనా అని ఈనాడు అడుగుతున్నాను ఎ సి.టి.ఓ.కి డి.సి.టి ఓ.కి ఉన్న అధికారాలను తొలగించి సి టి.ఓ కి ఇచ్చి సి.టి ఓ.కి ఉన్నటువంటి, ఇది ఎట్లా ఉంది అంటే సంవత్సరానికి ఏదో పోయి తనిఖీచేయాలి, అది కూడ చేస్తే చేయాలి, లేకపోతే లేదు, వాడు కడితే కట్టని అనే పద్ధతిలో మాట్లాడుతున్నారు. రెండవ ప్రక్కన ఎన్‌ఫోర్స్‌మెంటునిపెట్టి వ్యాపారస్థులను తాను ఇచ్చినటువంటి లిస్టు ద్వారా వేధింపు చర్యలకు గురిచేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. ముఖ్యమంత్రిగారి హయాములో డైరెక్టర్ ఆఫ్ విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అనే సంస్థలు పెట్టుకోవడం జరిగింది. మరి ఈ విధంగా వారి ఇష్టము వచ్చినట్లు చాల మటుకు వ్యాపారస్థులను వేధించిన సంఘటనలు మనకు కనిపిస్తున్నాయి. ఇది ఆర్డరు చేశారు ఒక దిక్కు ఏమిటంటే అధికారులకు ఎందుకు అధికారాలు ఇవ్వాలి ప్రజల మీద నాకు నమ్మకం ఉన్నది అని అంటూ వేధింపు చర్యలు చేస్తున్నారు ఇది మంచి పద్ధతి కాదు. వ్యాపారస్థులకు మళ్ళీ పాయింటు నుంచి సింగిల్ పాయింటు చేసినందుకు నేను పూర్తిగా సమర్థిస్తున్నాను కాని ఈ రకంగా దొడ్డిదారిన పోయి వ్యాపారస్థులను వేధించే చర్యమంచిది కాదు

రెండవ విషయం సామాన్య ప్రజలు ఇల్లు కట్టుకోవాలన్నా ఎన్నో తిప్పలుపడుతున్నారు. పెద్దలు సామెత చెప్పారు ఇల్లు కట్టి చూడు పెళ్ళిచేసి చూడు అని భార్య మెళ్ళో పెస్తెలు కూడ అమ్ముకుని ఇటుకగాని, రాయిగానే, కంకరగాని కొనాలన్నా లేబరు పనిచేసే వడ్డరివాళ్లు, ఎరుకలవాళ్లు, ఇటుక సప్లయిచేసే వాళ్లు, ఇసుక సప్లయిచేసే వాళ్లు ఇటువంటి వాళ్లపైన కూడ వేధింపు చర్యలు ఉన్నాయి. ఒక దిక్కు బాండెడ్ లేబరుని రిలీజు చేస్తాము అంటున్నాము. రాయికొట్టుకునే వాడికి స్వేచ్ఛనిస్తాము అంటున్నాము మళ్ళీ ఈ అధికారులే వస్తారు. దానిపైన ఇంత టాక్సు ఉంది, దీనిపైన ఇంత టాక్సు ఉంది అని లారీలను ఆపుతారు, రాయి ఎంత, ఇసుక ఎంత అని వేధింపు చర్యలుచేస్తారు. ఇటువంటి వేధింపు చర్యలకు స్వస్తిచెప్పాలి. సామాన్యుడు ఇల్లుకట్టుకునే ఇసుకపైన, రాయిపైన ఇటుకపైన టాక్సు ఉండకూడదని మా పార్టీ తరపున నేను చెబుతున్నాను కమర్షియల్ టాక్సు ద్వారా వసూలుచేసే దాంట్లో ఒక పద్ధతి చెబుతారు, అన్ని అధికారాలు

ఉపయోగిస్తారు. ఇది మంచి పద్ధతి కాదు. నిజంగా వ్యాపారస్తులకు, ప్రజలకు మేలు కలగడానికి చేసేటటువంటి ఈ బిల్లును తొందరపాటుతో పాస్‌చేయడంకాక సెలెక్ట్ కమిటీకి పంపించాలని మా పార్టీ తరపున నేను మనవి చేస్తున్నాను. అనేకమైన లొసుగులు ఉన్నటువంటి ఈ బిల్లును పాస్ చేసుకోవడం మంచిది కాదు. కాబట్టి సెలెక్ట్ కమిటీకి పంపి మా సూచనలను దృష్టిలో పెట్టుకుని సమగ్రంగా సంపూర్ణంగా ఈ బిల్లును తీసుకువచ్చి ప్రజలకు, వ్యాపారస్థులకు మేలుచేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లుకో మనం ప్రెలిమినరీగానే డిస్కస్ చేస్తున్నాను. కాబట్టి మిత్రులందరు వ్యక్తపరిచినటువంటి అభిప్రాయాలు ఏవైతే ఉన్నాయో -

మిస్టర్ స్పీకర్:- ప్రెలిమినరీ ఏమిటి? మామూలుగానే డిస్కస్ చేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:-నేను ప్రెలిమిన్‌రీ అనుకుంటున్నాను. అది చెప్పమనండి We are all under the impression that it is priliminary discussion.

Mr. Speaker:- There cannot be any priliminary or final discussion. Whether the proposal made by Sri N. Raghava Reddy will be accepted or not, is the question. The Minister will answer to it. You say yes or no for referring it to a Select Committee.

Sri C. Ananda Rao:- It is the view of the Government.

Mr. Speaker:- It may not be lead to an impression that it is a part-heard case.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మనం క్లాజ్‌వైజ్ పోయేముందు, నా మనవి ఏమిటంటే, మిత్రులు చెప్పినట్లుగా ఒక మాసం ముందే, ఒక మాసంలో అసెంబ్లీ మీట్ అవుతుందనగా ఆర్డినెన్సు పాస్‌చేసి మా నెత్తిన రుద్ది కన్సిడర్ చేయకపోతే ఇది ల్యాప్స్ అవుతుంది అనే ధోరణి అవలంభించడం మంచి పద్ధతి కాదు. అది అప్రజాస్వామిక వైఖరి అవుతుంది. దానికితోడు సభ హుందాతనానికి, సభా గౌరవానికి ఏ విధంగా కూడా మంచి చేయదు. This is going to be lapsed. Don't treat this House to be a just formality. Don't take the Members for a ride. అని కూడా చెబుతున్నాను. ఇందులో ముఖ్యంగా 5-బి సెక్షన్‌ను ఏదయితే క్రొత్తగా యింట్రడ్యూస్ చేశారో With regard to levy of concession of tax in respect of certain goods in - 5-బి చూసినప్పుడు మిగతా ప్రొవిజన్స్‌లో కొంత రిలీఫ్ యిచ్చినా that is in consonance with 17 C. By reading 5 (b), it makes sweeping changes. It is also a sweeping provision. It is going to have far reaching donsequences.

యివ్వినదానికి మేము వద్దని చెప్పము. That is why we have saidమీరు ఒక్కసారి ఆ ప్రొవిజన్ చదువుతే 5B. (1) Notwithstanding anything in this Act, every dealer shall pay, in respect of any sale of goods to another dealer for use by the later as raw material, component part, sub-assembly part, intermediate part, consumables and packing material of any other goods which he intends to manufacture inside the State... ఎంత ప్లెడ్‌గా పెట్టారంటే, చాలామంది దుకాణాలు బందుచేసుకొని పోయే పరిస్థితి వచ్చే విధంగా, ఆ అర్థం ఇచ్చే విధంగా మీరు 5-బి సెక్షన్‌ను యిన్‌సర్ట్ చేశారు. ఇది పెద్ద సెక్షన్ అధ్యక్షా. యాక్చువల్‌గా It is very difficult toanybody to reconcile with this new provision అధ్యక్షా, ఈ ప్రొవిజన్ చూసినప్పుడు, దాని స్కోప్‌ను ఎంత నెడెన్ చేశారంటే, It is very difficult to anybody to reconcile with this new provision ఈ విధంగా 5-బిలో స్వీపింగ్ చేంజెస్ చేస్తూ వున్నారు అధ్యక్షా. ఒక ప్రక్క 5-బిల్ చేంజెస్ చేస్తూ 17-సి క్రింద న్యూ సెక్షన్‌ను పేజ్ నం. 6లో చూడండి. 17C(1) A Deputy Commissioner shall have the powers of a Collector under the Andhra Pradesh Revenue Recovery Act, 1964 for the purpose of any amount due under this Act. ఇంత స్వీపింగ్‌గా మీరు తెచ్చేముందు. It definitely require the consideration by a Select Committee చేసిన తరువాత సెలెక్ట్ కమిటీవారు It will even ascertain the views the Members. అధ్యక్షా, తమకు కోర్ట్ వుంది. పెద్దఎత్తున ట్యాక్స్ ఎవేడన్ జరుగుతూవుంది. హౌస్ కమిటీవేసి నిర్ధారణ చేయాలని నిర్ణయం తీసుకున్నాము. కానీ ఆ నిర్ణయానికి అనుగుణంగా, ఎవేడన్ ఆఫ్ ట్యాక్స్‌ను చెక్‌చేయాలి అన్నప్పుడు మనకు ట్రేడర్ యొక్క కోఆపరేషన్ కూడా చాలా అవసరం. మనం అతన్ని కాన్‌ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి అన్నప్పుడు సెలెక్ట్ కమిటీకి పోతే - We even require the co-operation of the trader and we have to take him into confidence. Ever the common has to be consulted on this, how this is going be affected directly or indirectly. ఇదంతా దృష్టిలో పెట్టుకొన్నప్పుడు నా మనవి ఏమిటంటే Select Committee can make two or three sittings, call consumer representatives and it will not take much time. This is my submission.

Mr. Speaker:- Will it lead to multi-point or single point tax?

Sri. D.K. Samarasimha Reddy:- It will lead to single-point మేము రిలేఫ్స్ యిచ్చే దగ్గర అబ్జెక్ట్ చేయలేదు.

శ్రీ యం. ఓంకార్:- గతంలో కూడా సింగిల్ పాయింట్ పెడితే తీరిక తప్పుతుందని చెప్పడం జరిగింది.

Mr. Speaker:- If the Government is ready to do what you said some time back is true, you must appreciate.

Sri D.K. Samarasimha Reddy:- You cannot blow hot and blow cold simultaneously.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఈ యొక్క శాసనాలు చేయడం అనేది ప్రత్యేకంగా శాసనసభ యొక్క హక్కు. కానే ప్రభుత్వం అనేది ఎప్పుడూ దాన్ని ప్రక్కకుపెట్టి తమ యిష్టానుసారంగా ఆర్డినెన్సుల ద్వారా ఈ చట్టాలను శాసనసభ నెత్తిన రుద్దడం జరుగుతూ వుంది.

మిస్టర్ స్పీకర్:- ముందు చాలా ఎక్కువగా వుండేవి. ఇప్పుడు చాలావరకు తగ్గాయి.

శ్రీ సి. నర్సిరెడ్డి:- స్పీకర్‌గారికి గవర్నమెంటును బలపరచే స్వాతంత్ర్యం వుంది. దానికి మేము అభ్యంతరం చెప్పడం లేదు ఏది ఏమయినప్పటికీ మాకు చెప్పే అధికారం వుంది కదా. మీ అధికారాన్ని మీరు ఉపయోగిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు ఒకటి, రెండు ఆర్డినెన్సుల కంటే ఎక్కువ వుండడం లేదు.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఈ ఆర్డినెన్సు యొక్క అర్జెన్సీ ఏమి వుంది?

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, మేము గతంలో సింగిల్ పాయింట్ వుండాలంటే ప్రభుత్వం అర్థంచేసుకొని ఇప్పుడు తెచ్చిందని చెబుతున్నారు. వాస్తవంగా, నీజంగా ప్రభుత్వం అదే విధంగా అర్థంచేసుకొని తీసుకువచ్చి వుంటే ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పవలసి వుంటుంది ఆ విధంగా కాకుండా యింకో విధంగా కనుక ఆలోచించినట్లయితే దానికి ప్రభుత్వం ఏమయినా సమాధానం చెప్పడానికి సిద్ధంగా వుందా అనే విషయం చెప్పాలి మంత్రిగారు గతంలో శాసనసభలో తీసుకువచ్చినప్పుడు, ఈ అభిప్రాయాన్ని సభ్యులు వ్యక్తంచేశారు కనుక ఈ విధంగా మార్చి చేస్తున్నామని చెబితే వారికి అభినందనలు చెప్పడానికి అవకాశం వుండము. అది లేకుండా చేసుకున్నారు. ఏది ఏమయినప్పటికి తమకు తెలుసు మనం బడ్జెట్ సెషన్‌లో వున్నాము. బడ్జెట్ సెషన్‌లో జనరల్ డిస్కషన్‌పైన ఆరు రోజులు, డిమాండ్స్‌పైన 18 రోజులు డిస్కస్ చేయాలి. ఈ సభలో ప్రవేశపెట్టిన డిమాండ్స్ తీసుకుంటే, 3, 4 డిమాండ్స్ మాత్రమే మనం చర్చించగలిగాము. మిగతావి చర్చించగలగ లేదు. ఆ పరిస్థితి వున్నప్పుడు, డిమాండ్స్‌ను చర్చించడానికి బదులుగా దాన్ని ప్రక్కకు పెట్టి చర్చించకూడదు అనే వుద్దేశంతో, గిలెటిన్‌చేసి పాస్ చేసుకుందాము. మెజారిటీ వుంది. మీ అభిప్రాయం వున్నా లేకపోయినా, మీరు అనుమతించినా, లేకపోయినా మేము చేసుకుంటాము. ప్రభుత్వం నడుపుతాము అనే అధికారం ఎవర్నైనా చెలాయించే ప్రయత్నంచేస్తే, వారిది నిరంకుశత్వం క్రిందికి వస్తుందే తప్ప ప్రజాస్వామ్యం కాదని వారు తెలుసుకోవాలి. ఈ విషయాలు తమరు కూడా వారికి చెబితే బాగుంటుందని తమను ప్రార్థిస్తున్నాను. గతంలో పొరబాటుచేసి వాటిని సరిదిద్ది సింగిల్ పాయింట్ అన్నారు. దాన్ని మేము వ్యతిరేకించడం లేదు. ఇందులో ఏమి తప్పులు, ఎన్ని తప్పులు వున్నాయనేది క్షుణ్ణంగా

పరిశీలించవలసిన అవసరం వుంది. మా ఒక్కరి అభిప్రాయమే కాకుండా, పెద్దవారి అభిప్రాయాలు కనుక్కొని, బ్రీడర్స్‌తో చర్చించి విషయాలను తెలుసుకొని, ఇక్కడ ప్రభుత్వానికి చెప్పి పాస్ చేసుకుంటే బాగుంటుంది. మనకు మొదటి అనుభవం తక్కువ. చట్టాలను చేయడం తెలియనే తెలియదు. ఇష్టం వచ్చినట్లు ఆర్డినెన్సులను జారీ చేస్తున్నారు. అదీ మరో నెలలో సభ ప్రారంభం కాబోతున్నప్పుడు జారీ చేయవలసిన అవసరం ఏమి వుంది? ఎందుకు ఆర్డినెన్సు జారీ చేయవలసి వచ్చిందనేది మంత్రిగారు ఖచ్చితంగా చెప్పాలి. ఆర్డినెన్సు జారీ చేయకపోతే మీకు కలిగే నష్టం ఏముంది? మేము ఇక్కడ ప్రతిపక్షంలో వున్నాము కనుక అడగవలసిన అవసరం లేదు. పోని మీ తెలుగుదేశం పార్టీలోనైనా పెట్టి చర్చించి, ఇది న్యాయమైనది, సరియైనది పాస్ చేయాలని నిర్ణయం తీసుకొంటున్నారా? అది కూడా లేదు. ఇదీ ప్రజాస్వామ్యంలో సక్రమమైన పద్ధతి కాదు. ప్రజాస్వామ్యాన్ని అవలంభించడానికి అలవాటుపడాలి. దానికి భిన్నంగా వ్యవహరిస్తే, మంచి పద్ధతి కాదు. చట్టాన్ని చేసేముందు దాన్ని ప్రజల ముందు పెట్టి, ప్రజలతో చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకొని, ఇక్కడకు వచ్చి చర్చించుకొని పాస్ చేసుకుంటే బాగుంటుంది. సెలెక్ట్ కమిటీకి పంపితే నష్టమేముంది? ఆనందరావుగారు గౌరవ మంత్రిగారు భయ పడతారేమో సెలెక్ట్ కమిటీకి పంపడానికి. వారికి పంపడానికి అధికారం వుందో లేదో తెలియదు. కాని మా అభిప్రాయం మాత్రం, మా సత్ సాంప్రదాయం చాలా అనుకూలంగా రేపు పనికివచ్చేదిగా జవాబు చెప్పుకోడానికి వీలుగా వుంటుంది. మేము చెప్పినదాన్ని పరిగణనలోకి తీసుకొని, దీన్ని సెలెక్ట్ కమిటీకి రిఫర్ చేయమని రిక్వెస్ట్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– సెలెక్ట్ కమిటీకి పంపాలని అంటున్నారు.

శ్రీ సి. ఆనందరావు:– సెలెక్ట్ కమిటీకి పంపవలసిన అవసరం లేదు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:– సెలెక్ట్ కమిటీకి అవసరం లేదు. కారణం ఏమంటే, ఒక మంచి బిల్లు పెట్టినప్పుడు ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశించడం జరిగింది. ఎందుకంటే, వర్తకులను సమావేశపరచి, అనేకసార్లు చర్చించడం జరిగింది. వారినందరినీ ఆహ్వానించడం తమరికి కూడా తెలుసు. జూబ్లీ హాలులో సమావేశం ఏర్పాటుచేయడం, అనేకసార్లు కమిటీని వేయడం, ప్రతి ఎసోసియేషన్ వారి విజ్ఞప్తులను తీసుకొన్న తరువాత, ఇలా చర్చించిన తరువాత, వారి ఆమోదంమేరకు ఇవన్నీ ఎనౌన్స్‌చేసిన తరువాత చట్టరూపంలో తీసుకొనిరావడం జరిగింది. నేను దానిలో పార్టిసిపేట్ చేసినందువల్ల ఈ విషయాలు చెబుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– వారిని బిల్లు కంటెంట్స్ మీద మాట్లాడమనండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:– గౌరవసభ్యులు రామచంద్రారెడ్డిగారికి తెలియనది కాదు. అనేక సమస్యలు వచ్చినప్పుడు, సబ్ కమిటీలున్నప్పుడు, సమస్యను పరిష్కరించుటకు మంత్రిగారు ఒకరే కాదు, శాసనసభ్యులు కూడా వున్నారు. ఆ కమిటీలో అనుభవజ్ఞులున్నారు. వారితో చర్చించిన విషయం గమనార్హం. ఇంత చర్చించిన తరువాత, అత్యవసరంగా వారి నిర్ణయాలు బిల్లులో పెట్టిన తరువాత తిరిగి సెలెక్ట్ కమిటీకి అంటే, ఎవరయితే ఒత్తిడులకు లోనవుతున్నారో, ఎవరయితే కష్టనష్టాలకు గురవుతున్నారో వారి

సమస్య పరిష్కారము కోసము, వారందరితో చర్చించిన తరువాత, తీసుకొని వచ్చిన ఈ బిల్లును ఆమోదించడంలో అభ్యంతరం వుంటుందని నేను అనుకోవడం లేదు. మంత్రిగారు సమాధానము చెప్పడం కాదు. వారు సింగిల్ పాయింటులో తీసుకొని రావడంలో కొన్ని సబ్బందులు....

(ఇంటరప్షన్స్)

కనుక దీనిని సెలెక్టు కమిటీకి పంపవలసిన అవసరం లేదు. వర్తకుల ఎసోసియేషన్స్‌తో, చాంగర్ ఆఫ్ కామర్స్‌తో, వివిధ సెక్షన్ పీపుల్స్‌తో చర్చించిన తరువాతనే ఈ చట్టాన్ని తీసుకొనిరావడం జరిగింది. సెలెక్టు కమిటీకి పంపితే కాలయాపన అవుతుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నేనొక మాట చెప్పాను, పంపుసెట్స్‌కు, స్టార్టర్సుకు పన్ను తీసివేయండి. రైతుల మీద భారం పడుతున్నది. ఇతర రాష్ట్రాలలో పన్ను తక్కువగా వుంది. వున్నది వున్నట్టు లేదు, కుక్క తిన్నట్టు లేదు అన్న సామెతగా ఇక్కడ పరిస్థితి వుంది. దానిమీద ప్రభుత్వం అభిప్రాయం ఏమిటి?

శ్రీ ఎం. బాగారెడ్డి:- ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. సేల్స్ టాక్స్ డిఫరెన్స్ వివిధ స్టేట్స్‌లో వివిధ రకాలుగా వుండడంవల్ల, నా నియోజకవర్గం, కర్నాటక బార్డరులో వుంది. 200 ట్రాక్టర్లు మహారాష్ట్ర నుంచి కొనితెచ్చారు. అక్కడ కొంటే 5 వేలు తక్కువ అవుతుంది. మన స్టేటుకు వచ్చే ఆదాయం అక్కడకు పోతున్నది. మోటార్స్, పంపుసెట్స్ వీటిని మహారాష్ట్ర నుండి కొనితెస్తున్నారు. వాళ్లతో సమానంగా గాని, లేక తక్కువగా గాని మనం సేల్స్‌టాక్స్ పెడితే బాగుంటుంది. బార్డర్సులో వున్న జిల్లాలకు ఆదాయం అంతా - "పెన్నెవెడ్ పౌండ్ ఫూలిష్" తీరుగా వుంది. సెలెక్టు కమిటీకి పంపి, అక్కడ క్షుణ్ణంగా చర్చించితే రాష్ట్ర లాభము కూడా పెరుగుతుంది. కనుక దీనిని సెలెక్టు కమిటీకి పంప వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి ఆనందరావు:- మొదలు బిల్లు నేను చూచినప్పుడు చాలా పెద్దగా వుందని అనుకొన్నాను, గౌరవసభ్యులు అనుకొన్నట్టుగా తరువాత దాన్ని చూచిన పిమ్మట బిల్లులో ఏమీలేదని..

(ఇంటరప్షన్స్)

(పలువురు సభ్యులు - ఏమి లేకపోతే ఎందుకు తెచ్చారు?)

ఏమీ లేదని అంటే కాంప్లికేషన్ ఎక్కువగా లేదని అర్థం. రేట్ ఆఫ్ టాక్స్ గురించి గౌరవ సభ్యులు రాఘవరెడ్డిగారు, బాగారెడ్డిగారు చెప్పారు. రైతుకు సంబంధించిన వస్తువులపై టాక్స్ ఎక్కువ పడుతున్నది. ఈ అమెండ్‌మెంట్స్ ద్వారా వారు చెప్పిన సవరణలను తెస్తే బాగుంటుందనీ ముఖ్యంగా వారు చెప్పారు...

Mr. Speaker:- Are the Bills drafted in consultation with the Minister concerned and the Cabinet, or the Officers would draft by themselves? What is the procedure followed?

Sri C. Ananda Rao:- All these Bills are in pursuance of a policy decision, which has the approval of the Cabinet. The Department concerned approaches the Law Department and tells on what lines the Bill is to be drafted. It gets the approval of the Minister. Then it goes to the Law Department to give it a legal shape.

Mr. Speaker:- But, you said, first you had not seen the Bill and also that....

Sri C. Ananda Rao:- What I meant was the Bill and the amendments etc. were approved earlier by the previous Cabinet and I as a Minister was not there. Subsequently, when I through the Bill, I found that there is no such complication, in the Bill as apprehended by some Members.

రేటాప్ టాక్స్‌కొరకు అమెండ్‌మెంట్ అవసరంలేదు. సెక్షన్ 40 ఆఫ్ కమర్షియల్ టాక్స్ యాక్ట్‌లో అంటు ఎ.పి.జి.ఎస్.టి. యాక్ట్‌లో రేట్ ఆఫ్ టాక్స్‌ను నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వానికి సవరించే అధికారం ఉంది; ఇపుడు నోటిఫికేషన్ ద్వారానే రేట్ ఆఫ్ టాక్స్ సవరించబడ్డాయి. షెడ్యూలులో ఏ ఏ దానికి ఎంత టాక్స్ అన్నది ఎ.పి.జి.ఎస్.టి. యాక్ట్‌లో దీనికి ఇంత శాతం, దీనికి ఇంత శాతం అని అందులో చూపబడింది. ఆ షెడ్యూలులో చూపిన రేట్లు సమయానికి అనుకూలంగా మార్చుకోవచ్చు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మహారాష్ట్రలో తక్కువ టాక్స్‌వుంది, ట్రాక్టరు ఇక్కడ కొనేబదులు అక్కడ కొనవచ్చు అని అన్నారు. బయట టాక్స్ రేటు తక్కువగా ఉండి, ఇక్కడ తయారు చేసిన గూడ్స్‌ను కొనడానికి వీలులేకుండా పోయి, బయట నుండి తెచ్చుకొనే అవకాశం ఉన్నప్పుడు, అప్పుడు ప్రభుత్వము నోటిఫికేషన్ ద్వారా టాక్స్ రేటును మార్చేదానికి ప్రభుత్వానికి అధికారం ఉంది. ఇదివరకు ఎన్నో గూడ్స్‌మీద టాక్స్ ఎక్కువగా ఉంటే సెక్షన్ 40 ప్రకారం నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వము తన అధికారాన్ని పురస్కరించుకొని, ఆ రేట్ను ఎక్కువ తక్కువలు చేయడం జరిగింది. రాఘవరెడ్డిగారు చెప్పినట్లుగా స్టార్చ్‌పు మీద టాక్స్ 14 శాతం ఉందని అన్నారు. 14 శాతం కాదు, 7 శాతం ఉంది. ఇతర స్టేట్స్‌లో టాక్స్ రేటు తక్కువ ఉంటే, రెతుల నుండి రిప్రజెంటేషన్ ఉంటే, దానికి శాసనసభ అమెండ్‌మెంట్ తేసుకొని రావలసిన అవసరంలేదు. అదే పద్ధతిలో ఎక్కువ తక్కువ చేయ బడింది ఎక్కువ చేయాలన్నా తక్కువ చేయాలన్నా ఎమెండుమెంటు అక్కరలేదు. సెలెక్టు కమిటీ అక్కరలేదు. ఎప్పుడు చెప్పినా దాన్ని నోటిఫికేషన్ ద్వారా చేయవచ్చు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- మీరు సాధారణ సందర్భాలలో, శాసనసభ సమావేశంలో లేనప్పుడు వర్తక వాణిజ్యవేత్తలకు 40 షెడ్యూలు ప్రకారం తగ్గించడంగాని, పెంచడంగాని చేశారు. సవరిస్తున్నారు. ఇప్పుడు సరిగ్గా సమావేశంలో ఉండి, శాసనం తయారుచేసే సమయంలో, సమంజసమైన సమయంతో ఫలానా వ్యవసాయ పరికరాలపై పన్ను ఎక్కువగా ఉండడం మనకు చాలా నష్టదాయకంగా ఉంటుందని ఇప్పుడు దాన్ని సవరించవచ్చు. సెలెక్టు కమిటీకి పంపి, పరిశీలించి ఆలోచించవచ్చు. ఇది బాగా ఆలోచించడానికి సమంజసమైన సమయం. మేము తీసుకోవడానికి చాలా సముచితంగా ఉన్నది అని అంటున్నారు. గౌరవ శాసనసభ్యులు మీత్కులు చెప్పారు. బార్డర్‌లో ఉన్న ప్రాంతాలలో టాక్సు వేరియేషనేవల్ల

రైతాంగం చాలా నష్టపోతున్నది. రాష్ట్రవ్యాప్తంగా నష్టపడుతున్నారు. దీన్ని ఆలోచించండి? దాన్ని పరిష్కరించండి? తరువాత చేసుకుంటాము, ఇప్పుడు బిల్లు తేవాలించండి అంటే సమస్య ఏమున్నది? ఆలోచించకుండా, ఆలోచనా సమయం పూర్తి అయిన తరువాత రిప్రజెంటేషన్ ఇస్తే ఆలోచిస్తామనేది అది అన్యాయం. కాబట్టి, దయచేసి, ఇప్పుడు ఆలోచించి సవరించండి? లేదా ఒక్కరోజు సెలెక్టు, కమిటీకి పంపి, రెండవ రోజు బిల్లు పాసుచేయండి మాకు అభ్యంతరంలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- పంపుసెట్టు మీద ఎంత ఉందండి?

శ్రీ సి. ఆనందరావు:- 7 శాతం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- స్టార్టర్ మీద ఎంత ఉందండి?

శ్రీ సి. ఆనందరావు:- స్టార్టర్ మీద 10 శాతం ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- కాదండి, అధికారులను అడిగి తెలుసుకోండి.

శ్రీ ఎ. బాగారెడ్డి:- మహారాష్ట్రలో, కర్నాటకలో ఎంత ఉన్నదో చెప్పుతారా?

శ్రీ సి. ఆనందరావు:- అధికారుల దగ్గర సమాచారంలేదు. ట్రాక్టర్ను మీద 4 శాతం రెడ్యూస్ చేయడం జరిగింది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- కమర్షియల్ టాక్సువారు ఇసుక, ఇటుక, గ్రానైట్ వారి మీద వేధింపు చర్యలు తీసుకుంటున్నారు. దాన్ని పూర్తిగా విరమించుకుంటారా?

శ్రీ సి. ఆనందరావు:- ఎమెండుమెంటు వచ్చినప్పుడు ఎమెండుమెంటుకు సంబంధించి మాట్లాడవచ్చు. సమాధానం చెప్పవచ్చు. జనరల్ డిస్కషన్ వచ్చినప్పుడు ఇవన్నీ ఆలోచించి జవాబు చెప్పవచ్చు. ఎమెండుమెంటు ఒకటి ఇచ్చాక, ఈ ఎమెండుమెంటు సందర్భంలో ఇంకొక దానికి జవాబు చెప్పాలంటే మళ్ళీ తెలుసుకొని ఉన్నదా, లేదా అని తెలుసుకోవాలి. షెడ్యూల్సులో వేల గూడ్సు ఉన్నాయి. దీనికి ఎంత ఉన్నది చూడాలంటే యాక్టు చూసి చెప్పాలి. ఇసుకకు, ఇటుకకు మొదల్నెన వాటికి ఎంత ఉందో చూసి చెప్పవలసి ఉంటుంది. రేట్ ఆఫ్ టాక్సు గూడ్సు మీద తక్కువ చేయడానికి ఎమెండుమెంటు అక్కరలేదు. రేట్ ఆఫ్ టాక్సు సెక్షన్ 40 కింద, నోటిఫికేషన్ ఇచ్చి చేసే అధికారం ఉన్నది. సమయాన్నిబట్టి, సందర్భాన్నిబట్టి, రిప్రజెంటేషన్‌నుబట్టి, ఇతర రాష్ట్రాలలో తక్కువగా ఉండి, ఇక్కడ ఎక్కువగా ఉంటే ఎప్పుడు అయినా తక్కువచేసే అధికారం ప్రభుత్వానికి ఉన్నది. ఇది ఎమెండుమెంటుతో సంబంధంలేదు. అని గౌరవనీయ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- జనరల్ డిస్కషన్ అప్పుడు మాట్లాడితే ఛేంజెస్ చేయడానికి పవర్స్ ఇవ్వరు. ఇసుక, రాయి, ఇటుకమీద టాక్సు మాఫీ చేయండి చూస్తాము.

శ్రీ సి. ఆనందరావు:- టాక్సు మాఫీ చేయాలంటే, ప్రభుత్వ ఎక్స్‌చెకర్‌కు ఎంత పోతుంది చూసి చేయాలి.

మిష్టర్ స్పీకర్:- బద్దంబాల్‌రెడ్డిగారు ఎమెండుమెంటు కూడా ఇవ్వలేదు కదా?

శ్రీ సి. ఆనందరావు:- ఎవ్వరూ ఇవ్వలేదు.

శ్రీ మహమ్మద్ జానీ:- ఎమెండుమెంటు ఇవ్వడానికి మాకు అవకాశం కూడా ఇవ్వలేదు.

శ్రీ మహమ్మద్ జానీ:- ఎమెండుమెంటుపై చర్చ జరుగుతున్నది, పాసు చేయ బోతున్నాము కాబట్టి ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రైతాంగం వాడే వస్తువులపై ఎక్కువ టాక్సు మన రాష్ట్రంలో ఉన్నది కాబట్టి, దాన్ని తగ్గించడానికిగాని లేక పూర్తిగా తొలగించ డానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? తమిళనాడులో సిన్ననే దీనిపై నిర్ణయం తీసుకున్నారు. రైతులు వాడే మొత్తం మోటార్లకు సంబంధించి వాటి మీద తమిళనాడు ప్రభుత్వం పన్ను తీసేసింది. పూర్తిగా తీసివేసింది. ఆ విధంగా రాష్ట్రప్రభుత్వం కూడా ఆలోచిస్తుందని చెప్పితే సరిపోతుంది.

శ్రీ సి. ఆనందరావు:- అధ్యక్షా, బద్దంబాల్‌రెడ్డిగారు చెప్పిన దాంట్లో, సేల్ ఆఫ్ గ్రానైట్స్, స్టోన్స్, చిప్స్ వడ్డర వారికి, బ్రిబల్స్‌కు, కాంట్రాక్టర్సుకు, కోపరేటివ్ సొసైటీలకు ఎగ్జంప్షు చేయడం జరిగింది. వీటి టోటల్ సేల్ వాల్యు రూ. 50,000 వరకు ఎగ్జంప్షు చేయబడింది. ఎగ్రికల్చరు ఇంప్లిమెంట్సుకు సంబంధించి యానిమల్, మేన్ పవర్ యూజ్‌చేసే వరికరాలన్నింటిని ఎగ్జంప్షుచేయడం జరిగింది. టాక్సులేదు. ట్రాక్టర్సుకు 4 శాతం ఉన్నది. అవసరాలనుబట్టి, రివ్రజెంటేషన్స్‌బట్టి ఎప్పటికప్పుడు చేయబడతాయి. చేసే అధికారం నోటిఫికేషన్ ద్వారా ఉన్నది. సెక్షన్ 40లో ఇదివరకే కల్పించబడింది. Sale of granite stones and chips by contract societies is exempted from taxes if the total sale value is not more than 50,000/-. The G.O. was issued on 6-2-1988. All animal drawn and manual equipments are also exempt from taxes.

Mr. Speaker:- The Members asking to exempt those items which are exempted or less charged in neighbouring States. Let there be some concession.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- వారు చెప్పేది ఏమీ లేదు. ఇది ఉన్నది ఉన్నట్లు పాసు చేయండని అంటున్నారు. కనీసం మీరు హామీ ఇవ్వండి? ఆ పంపుసెట్ల మీద, వ్యవసాయ పరికరాల మీద యీ పన్ను తీసేస్తాము తమిళనాడులాగా, ఢిల్లీలాగా, మధ్యప్రదేశ్‌లాగా, మహారాష్ట్రలాగా అని, అది అయినా చెప్పండి?

శ్రీ సి. ఆనందరావు:- పరిశీలిస్తామని హామీ ఇస్తున్నామండి

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- కనీసం మిమ్మల్ని కోరింది, వ్యాపారస్థులకు ఇచ్చింది రైతులకు ఇవ్వాలని.

శ్రీ సి. ఆనందరావు:- పరిశీలించకుండా చెప్పడం అంటే. ...

Sri D.K. Samarasimha Reddy:- Our request is this may be referred to Select Committee.

Sri C. Ananda Rao:- There is no need to refer it to Select Committee. That is our stand.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎగ్రికల్చరు దానిమీద చేస్తామని హామీ ఇవ్వాలని అడుగుతున్నాను.

శ్రీ సి. ఆనందరావు:- పరిశీలిస్తామని హామీ ఇస్తున్నాము.

(ఇంటరప్షన్)

ఎట్లా హామీ ఇస్తారండి? ఆ రాష్ట్రంలో ఉన్నవి ఇక్కడ ఉండకపోవచ్చు. ఇక్కడ ఉన్న కన్సెషన్స్ ఆ రాష్ట్రంలో లేకపోవచ్చు. ఇవన్నీ పరిశీలించి చేయాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- రైతులకు తగ్గించము అనే విధానం - ఇప్పటికైనా మంత్రిగారు ఏ విధంగానూ అంగీకరించడానికి సిద్ధంగా లేరు అంటున్నారు. కనీసం యీ పంపుసెట్లమీద అయినా మీరు అంగీకరించాలని కోరుతున్నాము. వారు ఏ రూపంలో కూడా అంగీకరించడం లేదు కనుక యీ బిల్లు పాసు చేసుకోండి, మేము దీంట్లో ఉండడానికి సిద్ధంగా లేము - మా పార్టీ తరపున వాక్ఔట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.(ఎం) పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ సివాచ్? రాజేశ్వరరావు:- మీరు, మేమూ కలిసి పరిశీలిస్తాము. ఒకరోజు సెలెక్ట్ కమిటీలో కూర్చుని వ్యవసాయానికి సంబంధించి కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు పద్ధతులలో సౌకర్యాలు కల్పించడానికి, దానికి అనుగుణంగా పరిశీలిస్తామంటే చాలా సంతోషం. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలుగుతారా, లేదంటే, పరిశీలిస్తామనే అంటారా, సెలెక్ట్ కమిటీకి మేము తాపీగా పంపుతాము, తాపీగా ఆలోచిస్తాము అని అంటారో, దయచేసి, తప్పకుండా పరిశీలిస్తే మమ్మల్ని వెళ్లనీయకుండా ఉంటుంది.

శ్రీ సి. ఆనందరావు.- అధ్యక్షా, దీనికి 4 శాతం ఉండవచ్చు. మళ్లీ నోటిఫికేషన్ ద్వారా అసలు పూర్తిగా ఎగ్జంప్షన్ చేయవచ్చు. సమయాన్ని, సందర్భాన్ని బట్టి ఉంటుంది. ఇప్పుడు గౌరవసభ్యులు చెబుతున్న ఎమెండుమెంటుకు బిల్లుకు సంబంధంలేదు.

శ్రీ సివాచ్. రాజేశ్వరరావు:- ఎమెండుమెంటుకు సంబంధం ఉంది. మేము వ్యవసాయ కార్మికుల పనిముట్లు, వారు ఉపయోగించే పంపుసెట్లపై కన్సెషన్స్ అడిగాము. అట్లా మేము అడగడము తప్పులేదు. కనీసం ఆ ఎమెండుమెంటు యీ బిల్లులో పోందుపరచాలి.

శ్రీ సి. ఆనందరావు:- ఆ ఎమెండుమెంటు యిపుడు పరిశీలించవలసిన అవసరంలేదు. రైతులు, వ్యవసాయ కార్మికులు అంటే మాకు కూడా సానుభూతి ఉంది. ఆ కన్సెషన్స్ ప్రభుత్వం ఎప్పుడైనా యివ్వడానికి వీలు ఉంది కాబట్టి యీ ఎమెండుమెంటు యిప్పుడే అంగీకరించాలనేది లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– రైతాంగానికి సంబంధించినవారు వాడుకునే పనిముట్లుపై
శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:– రైతాంగానికి సంబంధించినవారు వాడుకునే పనిముట్లుపై కన్సెషన్స్ యివ్వకుండా రైతులకు వ్యతిరేకంగా ఉన్నారు కాబట్టి యీ బిల్లుకు వ్యతిరేకంగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టీ సభ్యులు వాకౌట్ చేసినారు)

శ్రీ పి. బాగారెడ్డి:– రైతే రాజు అని యీ రాష్ట్రానికి వెన్నెముక అని అన్నారు. ఈ శాసనసభలో రైతు కుటుంబాలనుంచి చాలామంది సభ్యులు ఎన్నిక అయినారు. ఈ పంపుసెట్లు, రైతులు వాడుకునే పనిముట్లు అగ్గువకి క్రిందకు రావు. రైతులు వాడుకునేవి, ఇతర రాష్ట్రాలలో రైతులు ఉపయోగించే వాటిపై టాక్సు లేదు. ఇతర రాష్ట్రాలలో కంటే యీ పనిముట్లపై, పంపుసెట్లపై టాక్సు ఎక్కువ వేస్తే అది యాంటీ అగ్రికల్చరలిస్టు పోలసీగా తయారవుతుంది గాని పో అగ్రికల్చరలిస్టు పోలసీగా ఉండదు. ఈ విధంగా వ్యవసాయ పరికరాలమీద పన్నులు పెంచినందువల్ల రాష్ట్రానికి ఆదాయము వచ్చే అవకాశము కూడా లేదు. ఎందుకంటే ఒక ట్రాక్టరు షోలాపూర్, మహారాష్ట్ర స్టేటునుంచి యిక్కడకు తెచ్చుకుంటే 5,000 రూపాయలు తక్కువ అవుతుంది. వారు మద్రాసునుంచి ట్రాక్టరు తెచ్చుకుంటే అసలు టాక్సేలేదు. అందువల్ల యీ టాక్సు పెంచడం అనేది పెన్నేవెజ్ పౌండ్ ఫూలిష్ పోలసీ క్రింద అవుతుంది. అగ్రికల్చర్ మా కల్చర్ అని చెప్పుకుంటూ యాంటి కల్చర్‌గా యీ టాక్సులు పెంచుతున్నారు. వ్యవసాయ వ్యతిరేకమైన పాలసీగా యీ బిల్లు ఉంది కాబట్టి యీ బిల్లుకు మేము పార్టీ కాదలచుకోలేదు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా మేము యీ సభనుండి వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ (ఐ) పార్టీ సభ్యులు వాకౌట్ చేసారు)

శ్రీ ఎం. ఓంకార్:– నేను రెండు అంశాలకు సంబంధించి వాకౌట్ చేస్తున్నాను. ఈ శాసనసభలో వాడాపిడిగా ఆర్డినెన్సుస్థానే యీ బిల్లును తీసుకువచ్చారు. రెండవది రైతులు వాడుకునే పనిముట్ల మీద కూడా కన్సెషన్స యివ్వడంలేదు. కాబట్టి నేను వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్ వాకౌట్ చేసినారు)

శ్రీ బి. బాల్‌రెడ్డి:– రైతే రాజన్నారు. మా బి.జె.పి. పార్టీ తరపున యీ మల్టీ పాయింటు నుంచి సింగిల్ పాయింటుచేసే పద్ధతికి యీ బిల్లును సమర్థిస్తున్నాము. కాని రైతు ఉపయోగించే పంపుసెట్లు, కరెంటు సామగ్రిమీద టాక్సు రద్దుచేయాలని కోరుతున్నాను. అంతేకాకుండా సామాన్యుడు యిళ్ల కట్టుకునేటపుడు ఉపయోగించే గ్రెనేట్, యినుక వంటి వస్తువులమీద పన్నులు పూర్తిగా రద్దు చేయాలి. దీనిని పరిశీలించడానికి కనీసం సెలక్టు కమిటీకి యీ బిల్లు రిఫర్ చేయకుండా పాస్ చేస్తున్నారు. కాబట్టి యీ బిల్లుకు వ్యతిరేకంగా ఇ.జె.పి. పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ బి. బాల్‌రెడ్డి వాకౌట్ చేసినాడు)

శ్రీ జి· నర్సయ్య (ఎల్లందు):- రైతులకు సంబంధించిన సమస్యలమీద ప్రభుత్వం మొండి వైఖరితో యీ బిల్లు పాస్ చేసుకుంటున్నది కాబట్టి దీనికి వ్యతిరేకంగా యీ సభ నుండి వాకౌట్ చేస్తున్నాను·

(శ్రీ జి· నర్సయ్య వాకౌట్ చేసినారు)

Mr. Speaker:- The Question is:

"That the Andhra Pradesh General Sales (Amendment) Bill, 1989, be taken into consideration."

(Pusè)

The motion was adopted and the Bill was considered.

Mr. Speaker:- Now I will take up the clauses.

There are no amendments to Clause 2 and 3.

The Question is:

"That Clause 2 and 3 do stand part of the Bill."

(Pause)

The motin was adopted and Clause 2 and 3 were added to the Bill.

Mr. Speaker:- The Question is:

"Clause 4 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 4 was added to the Bill.

Mr. Speaker:- There are no amendments to Clauses 5 to 15.

The Question is:

"That Clauses from 5 to 15 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses from 5 to 15 were added to the Bill.

Mr. Speaker:- There is no amendment to Clause 16.

The Question is:

"That Clause 16 do stand part of the Bill.

The motion was adopted and Clause 16 was added to the Bill.

Mr. Speaker:- There are no amendments to Clause 17 to 22, Clause I Enacting Formula and Long Title.

The Question is:

"That Clauses 17 to 22, Clause I, Enacting Formula and Long Title, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 17 to 22, Clause I, Enacting Formula and Long Title were added to the Bill.

Sri C. Ananda Rao:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Sales Tax (Amendment) Bill, 1989 be passed."

Mr. Speaker:- Motion moved.

The Question is:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1989 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed

(2) 1989, ఆంధ్రప్రదేశ్ (ఆంధ్రప్రాంత) జిల్లాపోలీసు (సవరణ) బిల్లు

(1989 సంవత్సరపు 11 వెం- ఎల్-ఎ- బిల్లు)

Minister for Home and Film Development (Sri A. Madhava Reddy):- Sir,

I beg to move:

"That the Andhra Pradesh (Andhra Area) District Police (Amendment) Bill, 1989 be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్ష, విశాఖపట్నం, విజయవాడ నగరాలలో ఇతర ప్రాంతాలనుంచి ఆ నగరాలకు ప్రజలు విపరీతంగా వస్తున్నందువల్ల అక్కడ ఎక్కువ ఇండస్ట్రీస్ ఉండడంవల్ల జనాభా పెరగడంతో అక్కడ శాంతిభద్రతల పరిస్థితి నిర్వహించలేక పోతున్నందువల్ల ఆ నగరములలో కుట్టుదిట్టముగా శాంతి భద్రతలు నిర్వహించే నిమిత్తము ప్రస్తుత పోలీసు వ్యవస్థలో మార్పు తేసుకురావడం కోసం యీ ఎమెండుమెంటు బిల్లును తీసుకురావడం జరిగింది. దీనిని గౌరవసభ్యులు పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక కన్సాలిడేటెడ్ మరియు కాంప్రెహెన్సివ్ బిల్లు ఇంట్రడ్యూస్ చేసినది. దాని విషయంలో 1985లో యిక్కడ డిస్కషన్‌కు వచ్చిన తరువాత అది చాలా రిప్రసివ్‌గా ఉందని

చెప్పడం జరిగింది. అది బియాండ్ లిమిటేషన్, వారి స్కోప్‌కు మించి ఉంది. రోడ్లమీద ఉన్న పశువులను కూడా ఛేలంజిచేసి పట్టుకునే పోవిజన్ తరాజులు దొకి పట్టుకునే పోవిజన్ అందులో ఉంది. ఇక్కడ హైదరాబాదులో షేర్ బజారు ఉంది. అందులోకి పోవిజన్ ప్రకారం ఆ ప్రెమిసెస్‌లోకి ఎవరూ ఎంటర్‌కాకుండా ప్రొహిబిట్ చేయడానికి ఉంది కాబట్టి ఆ బిల్లుతో డిఫర్ అయినాము. మాడిఫైడ్‌గా, కాంప్రెహెన్సివ్‌గా బిల్లు తెస్తే బాగుంటుంది. తెలంగాణాకి ఒకటి, ఆంధ్రాకి ఒకటి, మెడ్రాస్ స్టేట్‌కి ఒక యాక్టు అప్లయి అయి, హైదరాబాదుకి ఒకటి అని కాదు. మనది ఇంటిగ్రేటెడ్ స్టేట్ అయిన తరువాత కూడా అట్లా ఉండరాదు. ఆ క్లాజెస్ తేసేసి, మళ్లీ బిల్లు పెట్టమంటే అప్పుడు విత్‌డ్రా చేసుకున్నారు. కనీసం జనరల్ ఎలక్షన్స్ కంటే ముందుగానో లేదా వెనకో ఈ డెఫినిషన్స్, కంపారిజన్ ఉంది. అంతే, ఏదయితే బిల్లు ఊహించారో రెప్రసివ్ క్లాజెస్ తేసేసి, ఒక కాంప్రెహెన్సివ్ బిల్లు తెస్తారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఈ బిల్లు ప్రవేశపెట్టడానికే వీలులేదని నా అభిప్రాయం. సెక్షన్ 4లో – 5 ఎలో సబ్‌సెక్షన్ 1లో ఒక కమీషనర్‌ని, కొందరు డెప్యూటీ కమీషనర్స్‌ని కూడా నియమించాలని ఉంది. దీనికి ఆర్థికంగా ఎంత భారం పడుతుందో తెలిపే ఆర్థిక వివరణ లేదు. ప్రతి బిల్లుకే ఆర్థిక వివరణ ఉండాలి. అది లేకుండా బిల్లును శాసనసభ కన్సిడరేషన్‌లోకి తీసుకోవడానికి వీలులేదు. కనుక ఈ బిల్లును సభ కన్సిడరేషన్‌లోకి తేసుకోడానికి వీలులేదని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, అసలు ఫెనాన్షియల్ కమిట్‌మెంట్ లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎట్లా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అవసరాన్ని బట్టి పోస్టులను ఫిలప్ చేస్తారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎస్.పి.ని కమీషనర్‌గా చేయబోతున్నారా? చేస్తే ఎందుకు ఫెనాన్షియల్ కమిట్‌మెంట్ ఉండదు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అదే స్థానంలో ఎస్.పి. హోదా గలవారిని కూడా పెట్టవచ్చును.

మిస్టర్ స్పీకర్:– మొన్న జరిగిన సంఘటనలను బట్టి పోలీసు యంత్రాంగాన్ని పటిష్ట పరచవలసిన అవసరం ఉంది. దీని విషయంలో పెద్దగా అభ్యంతరం లేకుండా.... బడ్జెటులో పొందుపరచబడిన ఫెనాన్షియల్ లిమిట్స్‌లోనే ఉంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– పద్ధతిగా లేదు. ఆర్థిక వివరణతో రేపు తీసుకురమ్మనండి. ఇదేం పద్ధతి? శాసనసభకు గళ్ళు పాక్కుని కాదనే సమస్య ఎట్లా వస్తుంది? అక్కడ ఎస్.పి. ర్యాంకు ఒకరే ఉన్నారు. ఇది వస్తే, కొందరు డెప్యూటీ కమీషనర్స్, కమీషనర్ అవసరం అవుతారు. అసలు ఫెనాన్షియల్ కమిట్‌మెంట్ లేదని అనడం ఆశ్చర్యంగా ఉంది. ఎస్.పి.ని కమీషనర్‌గా చేస్తే జీతం పెంచాలి కదా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ లేదు కనుకనే వివరణ ఇవ్వలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఎట్లా ఉండదో తమరు చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- ఇది బడ్జెట్ సెషన్ కూడా. దానిలో వారి రిక్వైర్‌మెంట్స్ పొందుపరచారు. కనుక ఇమ్మీడియేట్ నెసిసిటీ ఉండదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- పైసా అక్కరలేదంటే ఆశ్చర్యంగా ఉంది. బిల్లులో పెట్టకుండా ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- అవసరం లేదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఆర్థిక వివరణ లేకుండా ఈ బిల్లును పాస్ చెయ్యడానికి వీలులేదు. ఇందులో కమీషనర్, డెప్యూటీ కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్, సిబ్బంది కూడా కావాలి. దానికి ఆర్థిక భారం ఉండాలి. ఆర్థిక వివరణ ఇస్తూ, రేపు సాయంత్రం బిల్లు పెట్టమన్నండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎడిషనల్ ఎక్స్‌పెండివర్ లేదు. కనుకనే వివరణ అవసరంలేదు.

మిస్టర్ స్పీకర్:- దీనికి ఇంత వత్తిడి అవసరం లేదు. గవర్నమెంటుకే వదిలేయాలి. డెఫినిషన్ మార్చడానికి ఇంత ఎందుకు? ఫేండ్ ఏమీ లేదు.

శ్రీ ఎ. ధర్మారావు:- పోలీస్ బిల్లు ప్రవేశపెట్టినప్పుడే ప్రతిపక్షాలవారం ప్రపోజ్ చేశాము. వైజాగ్ సిటీకి అప్లయి అయ్యేది. విశాఖపట్టణం, విజయవాడకు కూడా వర్తింపచేస్తే బాగుంటుంది. ఇంత గందరగోళం ఎందుకు అంటే కాదు ఉండాలి అన్నారు. ఇప్పటికయినా గవర్నమెంటు 'గుడ్ సెన్సెస్'కి వచ్చి, విజయవాడలో ఇన్ని అఘాయిత్యాలు జరిగిన తరువాతయినా, పెడుతున్నందుకు అభ్యంతరం లేదు. ఎప్పుడో చేయవలసినది. కమీషనర్ స్టేటస్ ఇచ్చిన తరువాత సిబ్బంది పెరుగుతుంది. ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ లేకుండా ఎట్లా?

Mr. Speaker:- On such occasion, in fact there are also previous rulings on this count. Now I am reading one of the Rulings wherein that particular portion got suspended and the Bill would be allowed to be moved. I will just read out:

"On a Motion moved by the Minister for Finance and adopted by the House, the Rule 16 was suspended over its application to the Railway Passengers' fares Bill, 1957, which did not contain the Financial Memorandum."

So, here also the financial implication does not contain and so i am dispensing with it. It is the Government's pleasure. Whenever they require any additional financial commitments, they must come to the House. They cannot spend. Where do they spend? How do they spend? So, ultimately, they have to come to the House back again and seek our leave to spend the money.

Now let us not go into the controversy.

Sri A. Dharma Rao:- Sir, I only want an Assurance from the Hon'ble Minister that inspite of the fact that there is no financial statement in the Bill, the Government is going to implement with all sincerity and with all the necessity, the staff required. That assurance of the Hon'ble Minister is necessary at this juncture Sir.

శ్రీ మహమ్మద్ జానీ:- విజయవాడని కమీషనరేట్ చేస్తున్నారు. నా అనుమానం మీ దృష్టికి తెస్తాను.

Mr. Speaker:- For any additional finance they have got to come to the House for additional commitments. Where do they spend and how do they spend if they will not come.

శ్రీ మహమ్మద్ జానీ:- నేను ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ గురించి అడగడం లేదు. ఎస్.పి., డి.ఎస్.పి., ఎడిషనల్ డి.ఎస్.పి. అనే ఉంది. అట్లాగే కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్‌గా ఆ రకంగా మారుస్తారా? ఏ విధంగా చేస్తారు? తగ్గిస్తారా? ఎక్కువ చేస్తారా? సెటప్ గురించి చెప్పమనండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎడిషనల్‌గా ఏమీ భారం ఉండదు. కమీషనర్ స్థానంలోనే అవసరమయితే ఎస్.పి. హోదాలో కూడా ఉంచి చేయవచ్చును.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఎస్.పి. స్థానంలో కమీషనర్‌ను ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఎస్.పి. డి.ఎస్.పి. ఉన్నారు. రేపు కమీషనరేట్ చేసిన తరువాత ఆ ఎస్.పి.గారిని కమీషనర్‌గా ప్రకటించి డి.ఎస్.పి.ని అసిస్టెంట్ కమీషనర్‌గా ప్రకటన చేస్తారా? మీరు అయన హోదాను పెంచి చేస్తారా? ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఎట్లా ఉంటుంది? ఏరకంగా చెప్పదలచుకొన్నారు? ఆ నియామకం ఎట్లా? కమీషనర్‌ను పెడతారా? ఎస్.పి.ని కమీషనర్‌గా చేస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇప్పుడు అవసరం లేదు అని చెప్పాను. అడిషనల్ ఎక్స్‌పెండిచర్ అవసరం అన్నప్పుడు.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఈ చట్టం చేసిన తరువాత వెంటనే అయన కమీషనర్‌గా ప్రకటించాలి కదా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎస్.పి.ని కమీషనర్ హోదాకు పెంచడానికి అడిషనల్ ఎక్స్‌పెండిచర్ ఏమి ఉంటుంది.

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- డెప్యూటీ కమీషనరే ఎస్.పి. హోదా గలవాళ్లు అయ్యారు.

శ్రీ మహ్మద్ జానీ:- డిల్లా ఎస్.పి. లెవెల్లో ఉంటాడా, లేకపోతే కమీషనర్ హోదాలో ఉంటారా?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- క్లారిఫికేషన్ చేయనండి.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):- ఎస్.పి.గారేమో కమీషనర్ అయ్యుంటే అడిషనల్ ఎస్.పి.ని డెప్యూటీ కమీషనర్ చేసే ప్రతిపాదన ఉన్నదా? అడిషనల్ ఎస్.పి.ని డెప్యూటీ కమీషనర్‌గా డి.ఎస్.పి.ని అసిస్టెంటు కమీషనర్‌గా. If no financial commitment is there, you tell us what kind of pattern is there. ఇప్పుడు ఐ.ఏ.ఎస్. ఉంది. సీనియర్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ ఉంటే సెక్రటరీ క్యాడర్ - కమీషనరేట్ అవుతుంది. జూనియర్ అయ్యుంటే డైరెక్టరేట్ అంటారు. అట్లాగే ఈ ఎస్.పి.ని కమీషనర్‌గా అడిషనల్ ఎస్.పి.ని డెప్యూటీ కమీషనర్‌గా చేసి అక్కడున్న డి.ఎస్.పి.ని అసిస్టెంటు కమీషనర్ చేసే ప్రతిపాదన ఉన్నది అంటే క్లియర్‌గా ఒప్పుకుంటాము.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మొదలే అది చెప్పాను.

శ్రీ మహ్మద్ జానీ:- సెట్‌అప్ ఎట్లా ఉంటుంది ఎక్స్‌ప్లెయిన్ చేయవలసిన అవసరం లేదు. వన్ క్లాజ్ బిల్. నామినిక్లేచర్ గురించి, దానిలో అంతకన్నా ఏమీ లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఏ రూపంలో తెస్తారు?

Mr. Speaker:- What is the additional thing you are getting in this?

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- హైదరాబాదులో కమీషనర్ ఉన్నారా?

మిస్టర్ స్పీకర్:- మీకు నామినిక్లేచర్ మార్చుకోవడంలో అభ్యంతరం ఉన్నదా? అది చెప్పాలి. తప్పితే సెటప్ ఎట్లా ఉంది, ఏమి అవుతుంది? ఫ్యూచర్‌లో ఏమి కాబోతోంది అంటే - డజన్స్ ఎక్స్‌టెండ్ - కాంప్రెహెన్సివ్ బిల్‌గా ఉంటే మీరు అన్నట్లు ఐ అగ్రీ.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మాకు పేరు మార్చుకోవడంలో అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్:- అంతవరకే.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మేము అడుగుతున్నది హోదాలు పెంపు చేస్తున్నారు జీతంలో ఒక్క పైసా పెంచరు అంతేనా?

శ్రీ ఏ. మాధవరెడ్డి:- జీతంలో ఒక్కప్పెసా పెరగదు. ఎస్.పి. కమీషనర్ అనుకొంటే అడిషనల్ ఎస్.పి. - డి.సి.పి.గా అలాగే డి.ఎస్.పి.లు ఎస్.పి.లుగా ఉంటారు. పెన్షానిషియల్ కమిట్‌మెంట్ ఏమీ ఉండదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- ఒక్కప్పెసా పెంచరు.

మిష్టర్ స్పీకర్:- దట్స్ రైట్.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- ఒక్కప్పెసా పెంచము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- నేను అడిగిన దానికి సమాధానం రాలేదు. మీరు ఇది వరకు కాంప్రెహెన్సివ్ బిల్ ఇంట్రడ్యూస్ చేసారు. రిప్రసివ్ క్లాజెస్ తీసివేసి మరలా ఇంట్రడ్యూస్ చేస్తామన్నారు. మాధవరెడ్డిగారు మినిస్టరుగా ఉన్నప్పుడు ఇది జరుగుతుందా?

శ్రీ ఏ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు అన్నట్లుగా 1985లో ఇది ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఈ బిల్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్ కూడా రాలేదు. గౌరవ సభ్యులకు కూడా తెలుసు. అవసరం అనుకొన్నప్పుడు మరలా కాంప్రెహెన్సివ్ బిల్లు పెట్టడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రెడ్డి:- గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనుమతి కావాలా, అధ్యక్షా?

మిష్టర్ స్పీకర్:- మీరు చలా సీనియర్ మెంబర్. అనుభవజ్ఞులు. మాధవరెడ్డిగారు మొన్ననే మినిస్టరయ్యారు. అంతగా ప్రాధేయపెట్టి ఎందుకు అడుగుతున్నారు. He has to gain some experience.

Sri P. Ramachandra Reddy:- I have got all considerations for the new Ministers.

Mr. Speaker:- That is exactly what you have stated.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- కనీసం ఇన్‌స్ట్రక్షన్స్ తీసుకొని ఎప్పటిలోగా ఆ బిల్లు సబ్మిట్ చెప్పమనండి. మెన్ సబ్‌మిషన ఈజ్.....

మిష్టర్ స్పీకర్:- మీరు సీనియర్ మెంబర్స్ వన్ క్లాజ్ బిల్లులో ఇంత వత్తిడి పడ్డారనే ఏంటిసిపేట్ చేస్తారనే అయన అనుకోలేదు. Hereafter he will be more careful.

Mr. Speaker:- Now the question is:

"That the Andhra Pradesh (Andhra Area) District Police (Amendment) Bill, 1989 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Mr. Speaker:- Now the question is:

"That clauses 2 to 4, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 2 to 4,

(pause)

clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri A. Madhava Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh (Andhra Area) District Police (Amendment) Bill, 1989 be passed."

Mr. Speaker:- Motion moved.

Now the question is:

"That the Andhra Pradesh (Andhra Area) District Police (Amendment) Bill, 1989 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(3) 1989 సం· ఆంధ్రప్రదేశ్ సార్వజనిక గ్రంధాలయాల (సవరణ) బిల్లు (1989 సం·పు· 12 నెం· ఎల్·ఎ·బిల్లు)

Smt. Y. Sita Devi:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 1989 (L.A. Bill No. 12 of 1989) be taken into consideration."

Mr. Speaker:- Motion moved.

శ్రీమతి వై· సీతాదేవి:- అధ్యక్షా, 1960లో పబ్లిక్ లైబ్రరీస్ చట్టంలో కొన్ని లూప్ హోల్స్, బాటిల్ నెక్స్ ఉండడంవల్ల కమిటీ వేయడం జరిగింది· ఆ కమిటీ రికమెండేషన్స్

శ్రీమతి వై· సీతాదేవి:- అధ్యక్షా, 1960లో పబ్లిక్ లైబ్రరీస్ చట్టంలో కొన్ని లూప్ హోల్స్, బాటిల్ నెక్స్ ఉండడంవల్ల కమిటీ వేయడం జరిగింది· ఆ కమిటీ రికమెండేషన్స్ ఆధారంగా పైనాన్స్ కమిట్‌మెంటులేని రికమెండేషన్స్ అన్నీ ఆల్‌రెడీ ఇంప్లిమెంటేషన్ వచ్చాయి· అందులో ముఖ్యంగా ఇవ్వాళ మనకు ఒక కౌన్సిల్ పెట్టమని లైబరీ కమిటీని రద్దుచేసి అని రికమెండ్ చేయడం జరిగింది· ఆ కౌన్సిల్ 17 మెంబర్స్‌తో పెట్టమని కమిటీ చెప్పడం జరిగింది· 17 మెంబర్స్‌తో కాకుండా ఈ పరిషత్తు కూడా 9 మెంబర్స్‌తో

చేయాలని పెట్టడం జరిగింది· అందులో అందరికీ కూడా అవకాశం కల్పించాము· ముఖ్యంగా అందులో పరిషత్ అన్నదానికి అన్ని రకాల పవర్స్ ఇచ్చాము· Except for the creation of new posts, acquisition of any immovable properties worth more than Rupees five lakhs. మాకు గవర్నమెంటుకు రావలసింది· మిగతా ముండెన్ థింగ్స్, ఆర్డినరీ రొటీన్ థింగ్స్ అన్నిటికీ పరిషత్‌కు పవర్సు ఇచ్చాము· పాలసీ డెసిషన్‌కి పర్చేజింగ్ ఆఫ్ బుక్స్ ప్రత్యేకంగా ఫార్ములేట్ పాలసీస్ ఫర్ డెవలపింగ్ ఆఫ్ లైబ్రరీస్ అలాగే ఓపెనింగ్ న్యూ లైబ్రరీస్ ఇన్ రూరల్ ఏరియాలకు బడ్జెటు అప్రూవల్ స్కీమ్స్ జిల్లా గ్రంథాలయ సంస్థలకు పంపించే వాటికి ప్లాన్స్ అన్నిటికి కూడా డెవలప్‌మెంట్ ఆఫ్ లైబ్రరీస్ ముఖ్యంగా వారిని నియమించి వారి ద్వారా జరుగుతుందనీ మనవిచేస్తున్నాను దీనికి ఫైనాన్షియల్ ఎక్స్‌పెండిచర్ – టర్మ్స్ ఆఫ్ ది పరిషత్ ఈజ్ తీ ఇయర్స్· ఫైనాన్షియల్ ఎక్స్‌పెండిచర్ రూ· 6·63 లాక్స్ రికరింగ్, నాన్ రికరింగ్ 4 లక్షలు· టోటల్‌గా కూడా Director of Public Libraries will meet the expenditure from the grant given by the Government in non-plan budget. అదేవిధంగా ఈ బిల్లులో ఛైర్మన్ వీల్ బి నామినేటెడ్ బైది గవర్నమెంట్ ఒకాయన డి·పి·ఎల్· మెంబర్ సెక్రటరీగా ఉంటారు· అలాగే ఎక్స్‌పర్ట్ ఇన్ లైబ్రరీ సైన్సెస్ ఒకరిని, ఇద్దరు మెంబర్స్‌ని ప్రత్యేకంగా లైబ్రరీ కోర్సు చేసినవారు కానీ, ఎడ్యుకేషన్‌కు సంబంధించిన వారిని కానీ నామినేట్ చేయడం జరుగుతుంది అలాగే ఒక ఛైర్మన్ జిల్లా గ్రంథాలయ సంస్థల నుంచీ నామినేట్ చేస్తారు· సెక్రటరీ జిల్లా గ్రంథాలయ సంస్థలో లైబ్రరీ ఫ్రంట్‌లో స్టేట్‌లో ఒకాయనను తీసుకొంటామని చెప్పి మీ ద్వారా మనవి చేస్తున్నాను· రికగ్నైజ్డ్ ఎయిడెడ్ లైబ్రరీస్ నుంచి ఒకరిని నామినేట్ చేయడం జరుగుతుంది· మొత్తం 9 మంది ఉంటారు· దీని ఉద్దేశ్యం ముఖ్యంగా అడ్మినిస్ట్రేటివ్ డిలేస్ లేకుండా ఈ లైబ్రరీ మూవ్‌మెంట్ ప్రజలకు బాగా దగ్గరగా రూరల్ ఏరియాలకు తీసుకు వెళ్లే విధంగా రూపొందించడానికి ఈ పరిషత్తును ఏర్పాటు చేయడం జరిగింది· మరి అదేవిధంగా రాఘవరెడ్డిగారు క్లాజ్-3 7 'సి'లో ఎమెండుమెంటు ఇవ్వడం జరిగింది·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అది తరువాత చెబుదురు గాని·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ఇంట్రడ్యూస్ చేసిన బిల్లు – It has got about Rs. 6.63 lakhs of recurring expenditure and Rs. 4 lakhs of non-recurring expenditure. దీనికి రూ· 6·63 లక్షలలో రూ· 4,32·300 ఒక భాగానికి అయితే రూ· 2,30,500లు టువర్డ్స్ ది ఆఫీస్ ఆఫ్ ది ఛైర్మన్ ఆఫ్ పరిషత్ కొరకు అని పెట్టారు· అధ్యక్షా, ఈ గ్రంథాలయ సంస్థ, గ్రంథాలయ సంస్థయొక్క ఉద్యమ స్వరూపాన్ని మనం తీసుకొన్నప్పుడు, గ్రామీణ ప్రాంతాలలో పొలిటికల్ అవేకనింగ్‌లేని ప్రాంతాలలో విజ్ఞానవంతుల జ్ఞానాన్ని పెంపొందించడానికి అవకాశం కల్పించుకోవడానికి, స్వాతంత్ర్యానికి పూర్వం కూడా గ్రంథాలయ సంస్థలు నిర్వహించినటువంటి పాత్రం, వాటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, మరి ఇంతకుముందు ఉన్నటువంటి ప్రొవిజన్స్, ఇంతకు ముందు గ్రంథాలయ సంస్థలు నిర్వహించినటువంటి గ్రంథాలయ సంస్థల అధ్యక్షుల పద్ధతులు ఇంకా కొనసాగుతున్నారా?

వీటిని అన్నిటిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు దాని మీద చట్టాన్ని ఇక్కడ ఇంట్రడ్యూస్ చేసారనుకున్నప్పుడు – We expect the things to improve over the past. On the contrary, we find that the things are going in the other way.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

అధ్యక్షా, మంత్రిగారు బిల్లులో చూసి ఉంటారు· బిల్లుకు ముందువున్న పూర్వపరాలను నేను మనవిచేసినట్లుగా పరిశీలనచేస్తే 2,30,500 రూపాయలు ఛైర్మన్ కార్యాలయ ఖర్చు నిమిత్తం ఉంటుదన్నారు· దానితో పాటు జిల్లా సంస్థలకు సంబంధించిన అధ్యక్షులే కార్యాలయాలకు కూడా ఎక్స్‌పెండిచర్ కొంత ఉంటుంది· దీనిలో అది ఇన్‌క్లూడ్ అయినట్లు కనిపించలేదు· అది ఏ పద్ధతిలో మీల్ అవుతారు అనేది వారి యొక్క ఫైనాన్షియల్ మెమొరాండంలో చూపించాలి· వారు ఎంత సేపు సేట్ పరిషత్‌కు సంబంధించిన ఛైర్మన్‌ల యొక్క ఏక్స్‌పెండిచర్ 2,30,500 రూపాయలుగా చాపించారు తప్ప జిల్లాలకు సంబంధించిన ఛైర్మన్‌ల వ్యవహారాన్ని గురించి ఏమి చెప్పలేదు· ఏ కారణంతో మౌనంగా వున్నారో ఈ విషయంలో నాకు అర్థం కావడం లేదు· గ్రంథాలయ సంస్థలలో ఇలాంటి అవాంఛనీయమైనవి రాకూడదు· గ్రంథాలయాలను నిస్పృహయర్‌గా అభివృద్ధి చేయాలనే తపన, అదుర్దావున్న వ్యక్తులే తత్ సంబంధించిన సభ్యుల ద్వారా ఎన్నిక కాబడాలనే పద్ధతి అనాదిగా వస్తున్నది· మరి ఈ రోజు ఆ ప్రజాస్వామ్య పద్ధతిని కాదని నామినేట్ చేసే పద్ధతిని ఈ బిల్లు ద్వారా ఇంట్రడ్యూజ్ చేయడం ఎంతో విచారకరమైన విషయం· శోచనీయమైన విషయం· ఈ నాడు ప్రభుత్వ అభిప్రాయంలో గ్రంథాలయ సంస్థలు అంటే వారికి తోచిన వాళ్లను తమ బుద్ధిపుట్టిన వాళ్లను, ఒక్కనాడు ఒక్క గ్రంథం అంటూ తెరవని వాళ్లను ఛైర్మన్‌లుగా నామినేట్ చేసుకొని, ఇది పార్టీ కాడర్‌కు లేక పొలిటికల్ వర్క్ కొరకు వుపయోగించు కోవాలనే ఉద్దేశ్యమా? లేక సిన్సియర్‌గా గ్రంథాలయాలను ఇంప్రూవ్ కావాలనే ఉద్దేశ్యం అయితే ఇక్కడ అది కనిపించడం లేదు· ఏందుకంటే నేను ఎవరి పేరు చెప్పను కానీ కొన్ని చోట్ల, కొన్ని డిట్రిక్టులలో వీళ్లు నామినేట్ చేసిన అధ్యక్షులనుబట్టి చూసినప్పుడు వాళ్ల బ్యాక్‌గ్రౌండ్, హిస్టరీ, అక్కడున్న వాళ్ల కథలుచూపినప్పుడు గ్రంథాలయాలకు సంబంధించి ఓనమాలు తెలియని వాళ్లు చాలా జిల్లాలలో గ్రంథాలయ అధ్యక్షులుగా నామినేట్ కాబడ్డారు· ఈ పద్ధతులు వారి నెత్తిన ఎందుకు పెట్టుకొంటారు? వారికి ప్రజాస్వామ్య వ్యవస్థను సంఘటితం చేస్తాము, దానిని సమన్వయం చేస్తాము, స్ట్రెంగ్థెన్ చెస్తామనే ఉద్దేశ్యం వుంటే తక్షణమే – You see that elections are conducted to these Grandhalaya Samsthas. ఇంతవరకు ఏ ప్రొవిజన్ వుండెనో ఈ ప్రకారమే ఎన్నికలు జరిగే విధంగా పెట్టండి· ##### ## ### ### ######## representatives either to modity it or run according to existing procedure or whatever they would like to do with regard to the maintenance of the libraries. ఆ ప్రొవిజన్ లేకుండా నామినేట్ చేస్తూ ఇంత ప్రజా డబ్బును దండగ చేయడమే వున్నదని మనవిచేస్తున్నాను· Even the amount that has been shown also is not conrrect. Actually,

as I submitted earlier, some expenditure which they are going to incur is suppressed.

I hope the Minister will definitely appreciate the intention behind my criticism of this nomination business. It must come to an end. There must be free and fair elections. Even if it is Chairman or Direction or whatever be his capacity it must be done by due process of law, by democratic method of election.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- అధ్యక్షా ఇప్పుడు మంత్రిగారు ఈ బిల్లు పెడుతూ కొన్ని విషయాలు చెప్పారు· అందులో ప్రధానంగా మేము అధ్యక్షుని నామినేట్ చేస్తున్నాము, ఇంకా కొంత మందినీ నామినేట్ చేస్తున్నాము, ఈ నామినేషన్ పద్ధతి ద్వారా వ్యవహారం బ్రహ్మాండంగా నడుస్తుందని అన్నారు· మనం వున్నది ప్రజాస్వామ్య వ్యవస్థలో· ప్రజాస్వామ్యయుతంగా ప్రభుత్వం ఎన్నిక అయినట్టువంటిది· మరి ఎందుకు ప్రభుత్వానికి నామినేషన్ పద్ధతి మీద మోజు పుట్టిందో ఫూకు అర్థం కావడం లేదు· ఈ నామినేషన్ అన్న తరువాత అఖరుకు ముఖ్యమంత్రులను కూడా నామినేట్ చేసే వరకు వస్తుంది· అందుకని నామినేషన్ ప్రభుత్వాలు వద్దు· ప్రజాస్వామ్యయుతంగా ఆలోచన చేయాలి· ఆంధ్ర దేశాంలో ఒకటే అర్థం చేసుకోవలసిన అవసరం వున్నది· మనకు అసలే విద్య తక్కువ· విద్య విషయంలో భారతదేశంలో యావరేజ్ 36 శాతం వుంటే మనం 28 శాతంలో వున్నాము· ఈ 28 శాతంలో కూడా నాలుగవ తరగతి వరకు చదివి ఎంత మంది ఆగిపోతున్నారు· 7వ తరగతి వరకు చదివి ఎంత మంది ఆగిపోతున్నారు, 10వ తరగతి వరకు చదివి ఎంత మంది ఆగిపోతున్నారనేది అందరికి బాగా తెలుసు· మంత్రిగారికి మరీ బాగా తెలుసు· ఎందేకంటే వారి లెక్కలలోనే వున్నది· ఆ గ్రామీణ జనానికి కనీసం ఎల్లయ్య, మల్లయ్య పేర్లతోటి మగియవలసిందేనా? ఈ తరువాత ఏమన్నా ఫర్‌దర్ కంటిన్యుయేషన్ వుందా? వుంటే ఈ నామినేషన్ అధ్యక్షులను పొడిగిస్తారా అని అడుగుతున్నాను· అసలు గ్రంథాలయాలను పెంపు చేసే మార్గం ఆ గ్రంథాలయలను ముందుకు తీసుకపోయే మార్గము ఏమిటి? ఇదివరకు సమితికి ఒక ప్రతినిధిని ఎన్నుకొని ఆ ప్రతినిధులు అందరు కలసి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులను ఎన్నుకొనే వారు· ఇప్పుడు మండలాలు పెడుతున్నారు· పేదవాడి ముంగిటకు పరిపాలనను తీసుపోతాము అన్నారు· వండాలానికి ఒక ప్రతినిధిని పెట్టండి· సర్పంచ్‌లు అంతా కలిసి మండలానికి ఒక ప్రతినిధిని ఎన్నుకొంటారు· ఆ ప్రతినిధులంతా అధ్యక్షున్ని ఎన్నుకొంటారు· ఇందులో మీ ఇబ్బంది ఏమీ వుందని అడుగుతున్నాను? అది కూడ మాకు సాధ్యపడదు, ఈ ఎన్నికలు ఎవరు పెట్టుకొంటారు అని ఈనుకొంటే మండలానికి అప్పజెప్పండి· మండాలాలు వున్నాయిగదా? డబ్బులు వాళ్ళవే గదా? వాళ్ళు ఇంటిపన్ను వసూలు చేస్తే రూపాయకు 8 పైసల చొప్పున ఈ గ్రంథలయాలకు కడితే అదే ఆదాయం అంటారు· గ్రంథాలయాలు నడపడంలో ప్రతి మండలంలోను సమాచార కేంద్రం గ్రంథాలయానికి అటాచ్‌గా పెట్టి దాని ద్వారా ఇది ఉపయోగపరచండి· గ్రామీణ ప్రాంతాలలో పంచాయితీల ద్వారా రీనిని నడిపంచండి· ఒక వేళ సాధ్యం కాకపోతే ఎన్నుకోబడ్డ సంస్థల ద్వారా నడిపంచండని అడుగుతున్నాను· కానీ దీనికి ఏ సంబంధం లేని ఆయనను పెడితే దీనికి దానికి వున్న సంబంధం కాస్తా పోతుంది· అసలు వీళ్ళకు,

వాళ్లకు ఏ సంబంధం లేకపోయినా ఈ డబ్బులు అడిగే సంబంధంలో నాకు నీ 8 పైసల బాపతు ఇంత కట్టాలి· కట్టలేదు గనుక డబ్బులు అడిగే సంబంధంతో నాకు నీ 8 8 పైసల బాపతు ఇంత కట్టాలి· కట్టలేదు గనుకు మీరు పంపుకోండని లెక్కల్యాస్తే, నాకు, నీకు ఏమి సంబంధం· నీవు ఒక పుస్తకం ఇచ్చినాయనవా, పేపర్ ఇచ్చినాయనవా, నీకు నేను ఎందుకు కట్టాలి అని ఆయన అనడం ఆ పద్ధతి ఈ గ్రామీణ ప్రాంతాలలో ఉన్నది· పంచాయతీల ద్వారా రావలసిన గ్రంధాలయాల పన్ను వచ్చిందా అనేది అధికారులను అడిగి తెలుసుకోండి· పన్ను ఎంత వచ్చింది? వారు లెక్కలు చెప్పగలిగితే నాకు చెప్పాలి· అందుకని ఈ పన్నురావడం లేదంటే అసలు పంచాయతీలకు దీనికి సమన్వయం లేకుండా చేసినారు· ఆ సమన్వయం అనేది దయచేసి ఇప్పుడయినా మార్చండి· ఆ పంచాయతీల ద్వారా గ్రామంలో ఒక్కటే యూనిట్ ప్రభుత్వ సంస్థ ఉండేటట్లు చూడండి· ఆ యూనిట్ ద్వారా అన్ని పనులు జరిగేటట్లు చూడడండి· దాని ద్వారా ఒక సర్వేన గ్రంధాలయం గ్రామీణ ప్రాంతాలలో మండలానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయండి· ఆ రకంగా గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభివృద్ధి చేయండి· తక్కువ తరగతుల వరకు చదువుకొని మానివేసిన వాళ్ల చదువును పెంపుచేయడానికి, వాళ్లక లోకజ్ఞానం కలగడానికి అవసరమ్మైన పుస్తకాలను ఆయా గ్రంధాలయాలలో ఉండేటట్లుగా ఏర్పాటు చేయండి· ఇప్పటికి మన దారిద్ర్యం ఏమిటయ్య అంటే మనకు ఒక లైబ్రరీలో కూడా చట్టాలు దొరకవు· ఆ చట్టాలు కూడా ఇక్కడ శాసన సభ్యులకే చక్కగా అందడంలేదు· ఉన్న చట్టాలు మొత్తం ఎన్నడో బ్రిటిష్ కాలంనాడు చేసిపోతే ఆ ఇంగ్లీషు భాషను పెట్టుకొని ఇప్పటికి దాసానుదాసులుగా వ్యవహరిస్తూ ఉన్నారు తప్ప ఇంత తెలుగుదేశం అని చెప్పి ఈవాళకు తెలుగులో చట్టాలు అనువదించలేకపోయిన ప్రభుత్వాన్ని గురించి ఏడవాలో, నవ్వాలో అర్థంగాక బాధపడుతున్నాము· చట్టం లేకపోవడంవల్ల ఆ చట్టానికి అప్పటికప్పుడు వచ్చే ఈ అమెండ్‌మెంటులు, ఎలా చట్టాలను అధ్యయనం చేయాలో కూడా అర్థంకాని పరిస్థితులలో మనమే ఉంటే మరి గ్రామీణ ప్రాంతాలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవాలి· ఇది ఒకటి ఉండగానే సరిపోదమ్మా? అమెండుమెంటులు తెలుగులో ఉండాలి· అసలు చట్టం ఎక్కడ ఉన్నదో మాపించండి· ఉన్న ప్రిన్సిపుల్ చట్టాలలో ఎన్ని చట్టాలు తెలుగులో ఉన్నాయో సెక్రటరీగారిని అడగండి· సభ్యులకు సప్లయి చేయించండి అని నేను అడుగుతున్నాను· 1916వ సంవత్సరంలోనో, 1917లోనో, లేక 1913వ సంవత్సరంలోనో చేసిన చట్టాలను పెట్టుకొని అవే చట్టాల క్రింద యివాళ చేశామని చేసుకొంటున్నారు· వాటిని ఇప్పటికి కూడా అనువదించి కనీసం వాళ్లకు అర్థం అయ్యే భాషలో చెప్పలేని దుర్గతిలో ఉన్నాము అనేది అర్థం చేసుకోవాలి ప్రజా స్వామ్యయుతంగా ఎన్నుకోబడ్డ సంస్థగా ఉండాలని చెప్పి నేను కోరుతూ ఈ చట్టాని సవరించి ఈ బిల్లును ఆ రూపంలో తీసుకువస్తే మంచిది· ఈ నామినేషన్ పద్ధతి గ్రంధాలయాలను అభివృద్ధి చేయదు· వారి ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధి చేయదని మాత్రం చెబుతూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ సిపాచ్· విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, దీనికి కూడ ఆర్డినెన్సును మొదట తెచ్చారు తర్వాత బిల్లును ప్రవేశపెట్టారు· ఇది నిరంకుశమ్మైనటువంటి పద్ధతి– నిజాం నవాబుగారి యిదే విధంగా ప్రారంభించారు, తరువాత నామినేషను పద్ధతిని ప్రారంభించారు· తెలుగు దేశము ప్రభుత్వం వచ్చిన తరువాత పరిషత్తు ఛైర్మన్ సభ్యులను నామినేట్‌చేసే పద్ధతిని ఆ

బిల్లు ద్వారా ప్రవేశపెట్టారు· కేంద్రీకృత ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య వికేంద్రీకరణ యిందులో లేనేలేదు· ఇప్పుడున్న పద్ధతి చాలా ప్రజాస్వామ్య పద్ధతిలో ఉంది· ఎందుకంటే, సర్వసభ్యులందరు కూర్చొని జిల్లాలో గ్రంథాలయ సభ్యులను ఎన్నుకొంటారు, అట్లా ఎన్నిక అయిన వారందరు సమావేశమై అధ్యక్షులను ఎన్నుకొంటారు, అట్లా వచ్చిన వారందరు సభ్యులుగా ఉండా రాష్ట్ర స్థాయిలో ఛైర్మన్‌ను ఎన్నుకొంటారు· ఈ విధంగా కార్యక్రమం జరిగేది· ఇప్పుడు యీ బిల్లులో ఉన్నదేమంటే, స్పష్టంగా – రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా పరిషత్తును నియమించి, ఛైర్మన్‌ను సభ్యులను నామినేట్‌చేసే కార్యక్రమం ఉంది· ఎందుకు అట్లా చేస్తున్నారు? రెండవది, ఇందులో వ్యాసింది, ఇప్పుడున్న జిల్లా గ్రంథాలయ సంస్థలు, పురపాలక కార్పొరేషనులు, పురపాలికలు, గ్రామ పంచాయతీలు వంటి యితర స్థానిక సంస్థల మధ్య సమన్వయములేనిదని ప్రభుత్వము భావించినది అన్నారు· సమన్వయం లేనట్లు అని అంటున్నారు ఎందుకు సమన్వయం లేదు? డబ్బులు యిచ్చేది వారు, లోకల్ సెస్‌యిచ్చేవారు రైతులు· ఆ డబ్బు పోగుచేసే కార్యక్రమాలు నిర్వహించేది మరి అలాంటప్పుడు వారిలో సమన్వయం లేదనే సాకు మూపించి సక్రమంగా పనిచేయడం లేదని, పరిషత్తు ఛైర్మన్‌ను సభ్యులను నామినేట్ చేయడం నియంతృత్వ విధానము· ఈ యిదారు సంవత్సరాల నుండే నామినేట్‌చేసే పద్ధతి వచ్చింది· తెలుగుదేశము ప్రభుత్వం రాకముందు ఎన్·టి·ఆర్·గారు ఏమి చెప్పారు? కాంగ్రెస్ హయాములో కార్పొరేషన్లకు నామినేషన్లు ద్వారా చేస్తున్నారు, అది ప్రజాస్వామ్య వ్యతిరేకమైన విధానము అని చెప్పారు· కాని యిప్పుడు వారు అధికారములోకి వచ్చిన తరువాత ప్రజాస్వామ్యం పోయింది కేంద్రీకరణ ప్రజాస్వామ్యం అసలే పోయింది· ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పోయింది· నియంతృత్వ పద్ధతిని ప్రారంభించారు· ఇది చాలా పెద్ద నష్టం· పోతే స్వాతంత్ర్య పోరాటములో కూడ గ్రంథాలయ సంస్థలు చాలా ప్రాముఖ్యతను వహించాయి· ఆ రోజుల్లో గ్రంథాలయ సంస్థలు గ్రామీణ, తాలుకా, జిల్లా స్థాయిలో ఎంతో ప్రాముఖ్యతను వహించాయి· కాని యిప్పుడు చూస్తే వాటి ఆర్థిక నిర్వహణ కార్యక్రమము సాగడానికి వీలులేకుండా చేస్తున్నారు· పునర్నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొనకుండా చేస్తున్నారు· కాబట్టి యీ బిల్లును సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నాను· ఇప్పటికైనా మంత్రిగారు దీనిని ఉపసంహరించుకోవలసిన అవసరం ఉంది· ఇట్లా నియంతృత్వ పద్ధతిలో జరుగకూడదు· నామినేషను పద్ధతి తేసివేయాలి· కనీసం పరిశీలనచేసే దానికొరకైనా దీనిని సెలక్ట్ కమిటీకి పంపించండి· పరిశీలనచేసి సక్రమమైనటువంటి ప్రజాస్వామ్య పద్ధతిలో బిల్లును తీసుకు వచ్చే దానికి అవకాశం కల్పించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను· వారు బాగా ఆలోచించి, ప్రజాస్వామ్య పద్ధతిలో, సృజనాత్మకమైన దూరదృష్టితో పరిశీలనచేసి పరిపుష్టిగా ప్రజాస్వామ్యానికి పునాదులువేసే పద్ధతులను యీ బిల్లులో తేస్తే బాగుంటుంది· అందుకని దీనిని విరమించుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను· విరమించుకోకపోతే, సెలక్ట్ కమిటీకి అయినా పంపించి నాలుగైదు రోజులు పరిశీలన చేసిన తర్వాత దీనిని పాసుచేస్తే బాగుంటుంది· ఈ బిల్లు యిప్పుడు పాసుకాకపోతే అత్యవసర పరిస్థితి వచ్చేది ఏమీ లేదు· ముసిగిపోయేది ఏమీ లేదు· కాబట్టి దీనికి అంత ప్రాముఖ్యత యివ్వవలసిన అవసరంలేదు· ఇది ఎమర్జన్సీ బిల్లుకాదు· విధ్వంసకాండను అరికట్టే బిల్లుకాదు· ప్రజాస్వామ్య పద్ధతిలో పోవలసినుంటుంది· కాబట్టి మంత్రిగారు దీని విషయమ పునరాలోచించాలని కోరుతూ సెలవు [illegible]

డాక్టర్ ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి (ఆలంపూర్):– అధ్యక్షా, ముందు ఆర్డినెన్సు తెచ్చి తరువాత యీ బిల్లును మా నెత్తినపెట్టి పాసుచేయమని తెచ్చినట్లుగా ఉంది· ఈ బిల్లులో ఏ అబ్జెక్టివ్‌ను అయితే తీసుకువచ్చారో – నా భయం ఏమంటే – ఆ అబ్జెక్టివ్ నెరవేరడని చెప్పవలసివస్తుంది· ఈ ప్రభుత్వానికి పరిషత్తులు ఏర్పాటు చేయడం చాలా పోకుగా ఉంది· ఎన్నో పరిషత్తులు ఏర్పాటు చేశారు· వైద్య విధాన పరిషత్తుకు యీ గ్రంథాలయ పరిషత్తుకు తేడా కన్పించడంలేదు· అది ఏ విధంగా అయితే డిఫెక్ట్సుతో కూడా డిఫంక్ట్‌గా ఉందో, భవిష్యత్తులో యిది కూడా అదే విధంగా ఉంటుంది· కమీషనరుగా ఒక రెగ్యులర్ డాక్టరును ఉంచుతామని చెప్పడం జరిగింది· కాని ఆచరణలో ఎట్లావుంది? అందుకని నామినేషను పద్ధతి మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం· ఈ పద్ధతిని వదలివేయాలని చెబుతున్నాము· ఏడుగురిని మీరు నామినేట్ చేస్తారు· ఇంతకు ముందు సమరసింహారెడ్డిగారు యీనాడు జిల్లా గ్రంథాలయాల ఛైర్మన్ ఎట్లా ఉన్నారో చెప్పారు· ఓ·న·మా·లు తెలీదుని వారు గ్రంథాలయ ఛైర్మన్‌గా ఉన్నారు· రాజకీయాలలో వాడుకోడానికి వారికి సీటు యివ్వడం జరిగింది· ప్రతిజిల్లాలో మీ నామినేషన్ పద్ధతి ద్వారా వారిని రాజకీయ నాయకులుగా చేయడానికి పనికివస్తున్నది· ఈ గ్రంథాలయాలన్నింటిని సమన్వయం చేయడానికి మునిసిపాలిటీలను తీసుకువచ్చి కాంప్రహెన్సివ్‌గా చక్కటి అడ్మినిస్ట్రేషనులోకి తీసుకురావాలని ఆలోచన బాగానే ఉంది· కాని గ్రంథాలయాల ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచించారా?? ఎన్ని లైబ్రరీస్ ఫర్నిష్డ్‌గా ఉన్నాయి? అందులో పుస్తకాలు అభిస్తున్నవా? కనీసం గోజు పత్రిక అయినా దొరుకుతుందా? ఈ పరిస్థితిఉలలో ఛైర్మన్‌గారి కారు, ఆఫీసుకొరకు 6 లక్షలు ఖర్చుపెడుతున్నారు· లైబ్రరీస్ అస్థవ్యస్థంగా ఉన్నవి· రెగ్యులర్ పేపరు రాదు, ఎటెండర్స్‌కు జీతాలు లేవు· అటువంటి పరిస్థితులలో అరున్నర లక్షలు ఖర్చు పెట్టి ఆ ఛైర్మన్‌ను హైదరాబాదులో కూర్చోబెడుతున్నారు· అటువంటి పరిస్థితులలో కూడిన యీ బిల్లును తీసుకురావడం సమంజసం కాదు· కాబట్టి నామినేషను పద్ధతిని పూర్తిగా తొలగించి యింతకుముందు పెద్దలు చెప్పినట్లుగా – డెమొక్రటిక్ సెటప్‌లో ఎలక్షన్ సిస్టం బెస్ట్ సిస్టం కాబట్టి – ఎలక్షను పద్ధతినే ఏ విధంగా అయినా తీసుకురండి· వైద్య పరిషత్తులో ఒక కమిటీ ఉంది· అందులో కొంత మంది లెజిస్లేటర్సును నామినేట్ చేశారు· అయితే ఒక ప్యాంతాన్ని పూర్తిగా ఎవాయిడ్‌చేసి మరొక ప్యాంతం నుండీ నామినేట్ చేయడం జరిగింది· అదే పరిస్థితి గ్రంథాలయ పరిషత్‌కు వస్తుందని మనవిచేస్తున్నాను· ఈ పరిస్థితి భవిష్యత్తులో రాకుండా, నామినేషను పద్ధతి కాకుండా మరొకసారి రెవ్యూ చేయడానికి సెలక్టు కమిటీకి పంపించండి· అక్కడ అన్ని పార్టీలవారు ఉంటారు, చక్కటి నిర్ణయాలు తీసుకుంటారు· వారి సలహాలు పాటించి సమగ్రమైన బిల్లును తీసుకొని రావాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ ఎ· ధర్మారావు:– అధ్యక్షా, సింపుల్ సవరణ అనే పద్ధతిలో ఈ బిల్లును తీసుకొని వచ్చి సాయంత్రం పూట దీనిని పాస్ చేయించుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు· ఇది చాలా అన్యాయం· 1960వ చట్టంలో ఉన్నటువంటి స్వరూప స్వభావాలను ఈ బిల్లు పూర్తిగా మార్చివేస్తుంది· దీనిని సవరణ అనే దానికన్నా కొత్త బిల్లు అని పెట్టుకుంటే బాగుండేదని పిస్తున్నది ఆ సిస్టాన్నే టోటల్‌గా ఛేంజిచేసి దీనిలో 16 క్లాజులు పెట్టారు· పాతదానిలో

మెటీరియల్ క్వాలిటీలన్నీ తీసిపారవేసారు· ఒవెం యాల చనాయి, ఒలం ండ్ చేసారు· అయినప్పుడు ఆల్‌టుగెదర్ ఇది న్యూ బిల్లు· అటువంటిదానిని థరోగా స్టడీచేసి పెడితే బాగుండేది· ఆమెండు చేసేకన్నా· మా పార్టీ తరఫున ఇన్‌ప్రిన్సిపుల్ మేము దీనిని వ్యతిరేకిస్తున్నాము· రోజురోజుకు డెమోక్రసీని వృద్ధిచేస్తాము, ప్రతిష్ఠం చేస్తామని అంటూ డెమోక్రసీని ఎరోడ్ చేసివేస్తున్నారు· హరించివేస్తున్నారు రానురాను· ప్రతీదీ నామినేషను సిస్టం పెడుతున్నారు· ఈ నామినేషను సిస్టంవల్ల పొలిటికల్ రిహాబిలిటేషనుకు పొలిటికల్ ఎకామడేషనుకు పనికి వస్తుంది తప్ప లెబ్రరీ మూవ్‌మెంటును ముందుకు తీసుకొని వెళ్లడానికి పనికిరాదు· ఇది లెబ్రరీల విజ్ఞానాన్ని వ్యాపింపచేసేడటువంటి – ఎందరో మహానుభావులు పూర్వం నుంచి కృషిచేసి, త్యాగాలుచేసి బిల్డప్ చేసినటువంటి లెబ్రరీ మూవ్‌మెంటును ముందుకు తీసుకొని వెళ్లడానికి పనికిరాదు కాని ఉన్నదానిని నాశనం చేయడానికి పనికివస్తుంది· అందువల్ల ఈ బిల్లును మేము అపోజు వేస్తున్నాము· దీనిని విత్‌డ్రా చేసుకోవాలని మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ మహమ్మద్ జానీ:– అధ్యక్షా, గ్రంథాలయ ఉద్యమం మహా ఉద్యమం· వందలాది సంవత్సరాల నుంచి ఎంతోమంది మహానుభావులు ఈ ఉద్యమాలకోసం త్యాగాలుచేసి నేటి వ్యవస్థను తీసుకొని వచ్చిన సంగతి మనం గ్రహించవలసిన అవసరం ఉంది· గ్రంథాలయ ఉద్యమంలో అనేకమంది త్యాగాలుచేసారు· ఈ బిల్లు ద్వారా వారు చేసిన త్యాగాలన్నీ మట్టిపాలుచేసే పరిస్థితి కనిపిస్తున్నది· దీని ద్వారా వారికి కావలసిన స్వంత మనుషులను నామినేట్ చేసుకొనడానికి ఉద్దేశించింది తప్ప గ్రంథాలయ ఉద్యమానికి పనికి వచ్చే ఒక్క మాట కూడా దీనిలో లేదని మనవిచేస్తున్నాను· ఉద్యమాన్ని విస్తృతపరచి ప్రజాపరం చేయడానికి దీనిలో ఒక్కమాట కూడా లేదని మనవిచేస్తున్నాను· కేవలం నామినేట్ చేసుకోనడం కోసం ఇది చేయబడింది· నామినేషను పద్ధతి కాకుండా మీరు దీనిలో సూచించిన అన్ని పదవులకు ఎన్నికలు జరిపిస్తామని హామీ ఇస్తే కొంతైనా మెరుగుగా ఉంటుంది· లేకపోతే ఇది పూర్తిగా ప్రజావ్యతిరేకమైన బిల్లు; గ్రంథాలయ ఉద్యమానికి వ్యతిరేకమైన బిల్లు· కనుక దీనిని ఉపసంహరించుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను·

శ్రీ పి· అప్పలనాయుడు:– అధ్యక్షా, ఈ లెబ్రరీస్ బిల్లును నేను సమర్థిస్తున్నాను· గతంలో దీనిమీద డిస్కషను జరిగింది· గౌరవనీయులైన శ్రీ రాఘవరెడ్డిగారికి తెలుసు· శ్రీ అయ్యన్నపాత్రుడుగారు మినిస్టరుగా ఉన్నప్పుడు లెబ్రరీ సెస్ కలెక్షను గురించి ఒక ప్రశ్నవేస్తే దానిని గురించి అడగం జరిగింది· దీనిలో నాకు కొంత అనుభవం ఉంది· గ్రంథాలయాలను దేవాలయాల క్రింద చూడాలని, వాటిని అపవిత్రం చేయకూడదని దేవా మంది పెద్దలు మనవిచేస్తున్నారు· వాటిలో రాజకీయ కాలుష్యాన్ని ప్రవేశించనీయకూడదని, రాజయం ఆవినీతిని ప్రవేశించనీయకూడదని మొట్టమొదట నుంచి అనుకోవడం జరుగుతున్న విషయం అందరికి తెలుసు· అన్ని రంగాలలో ఉన్నటువంటి మేధావులందరికీ దీనిలో అవకాశం కల్పించడం జరిగింది· తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్ని కార్పొరేషన్లకు కొంత మంది ప్రొఫెసర్లను నియామకం చేయడం జరిగిందని నేను గుర్తు చేస్తున్నాను· ఆ రంగంలో ఎవరైతే అనుభవం కలిగి నడిపించగల సమర్థతగలిగినవారు ఉన్నారో వారిని నామినేట్ చేయడం జరిగింది· ఆ విధంగా ఆ సంస్థలను అభివృద్ధి చేసేటటువంటి పద్ధతి

తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొని రావడం జరిగింది. ప్రజాస్వామ్యం గురించి గొరవసభ్యులు చెప్పారు. వారి చెప్పింది కరక్టు, కాదని అనడంలేదు. ప్రజాస్వామ్యం అన్నింటిలో లేకపోలేదు. ఈ గ్రంథాలయాలలో ఓట్లు కొనుక్కునేడటువంటి పరిస్థితి రాకూడదు. చాలాకాలం నుంచి డబ్బు ఉన్నవారు ఓట్లు కొనుక్కొని గ్రంథాలయాల అధ్యక్షులు అయిన పరిస్థితి ఉంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ప్రజాస్వామ్యం అంటే డబ్బులు పెట్టి కొనుక్కోవడమా చెప్పమనండి.

శ్రీ పి. అప్పలనాయుడు:- అధ్యక్షా, నేను విశాఖపట్టణం జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యుడిగా ఉండేవాడిని ఇదివరకు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్ష పదవికి కూడా నేను పోటీచేయడం జరిగింది. నాలుగు ఓట్ల మోజారిటీలో నేను లోపలకు వెళ్లిన తరువాత ఒక్కొక్క ఓటు 8 వేల రూపాయలు చొప్పున ఆ రోజున జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా ఉన్నటువంటి వ్యక్తి ఇప్పించి రెండు ఓట్ల తేడాతో నన్ను ఓడింపించారు. నాలుగు ఓట్ల మోజారిటితో లోపలకు వెళ్లినవాడిని రెండు ఓట్ల తేడాతో ఓడిపోయి బైటకు వచ్చాడు. అందుచేత రాజయీ కాలుష్యం కాకూడదు, డబ్బుపెట్టి కొనేటటువంటి పరిస్థితి తీసుకొని రావద్దు. అది ఏ పార్టీ అయినా కావచ్చు, ఎవరైనా కావచ్చు. దీనికి అంకితమైన పని చేపడటువంటి వారిని, దీనిలో సమర్థులైనటువంటి వారిని, ఈ రంగంలో త్యాగం చేసినటువంటివారిని ఈ రంగంలోకి దించి గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్‌లుగా నియామకం చేయడం చాలా మంచిదని మనవిచేస్తున్నాను. ఇది పొలిటికల్ ఎంపాయిమెంటు కలుగజేయడానికి పనికివస్తుందని శ్రీ ధర్మారావుగారు చెప్పారు. ఈ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత లెజిస్లేటివ్ కౌన్సిలును రద్దుచేసింది. దొడ్డిదారిని అధికారంలోకి తీసుకొని వచ్చే పరిస్థితిని ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం అవుచేసి లెజిస్లేటివ్ కౌన్సిలు ఉండడానికి వీలులేదని రద్దుచేసిన పరిస్థితి మీకు గుర్తుచేస్తున్నాను. ఈ రోజున గ్రంథాలయాలు సక్రమంగా నడవడానికి గౌరవనీయులైన మంత్రిగారికి నేను ఒక సలహా ఇస్తున్నాను. ఇప్పుడున్నటువంటి జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలకు పంచాయతీల నుంచి రూపాయకి 8 పైసల చొప్పున లైబ్రరీ సెస్ రావలసి ఉంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, రాజ్యసభకు ఎందుకు పోతున్నారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత లెజిస్లేటివ్ కౌన్సిలును రద్దుచేసిందని వారు అంటున్నారు. మధ్యాసులో కౌన్సిలు రద్దుచేస్తే ఇప్పుడు నేషనల్‌ఫ్రంటు నాయకుడుగా ఉన్న శ్రీ కరుణానిధిగారు కౌన్సిలును పున: ప్రారంభించడం జరిగింది. ఇప్పుడు నేషనల్‌ఫ్రంటు ఛైర్మన్‌గా శ్రీ నందమూరి తారక రామారావుగారు వారు కూడా రేపు లెజిస్లేటివ్ కౌన్సిలు ప్రవేశపెడతారేమో. అందుచేత వారు ఆ రకంగా మాట్లాడితే ఎట్లాగ?

శ్రీ పి. అప్పలనాయుడు:- పొలిటికల్ అనెంప్లాయిమెంటు తీర్చడానికి ఈవేళ నామినేషను పద్ధతిపెట్టారని శ్రీ ధర్మారావుగారు చెప్పారు. అది కాదని చెప్పడానికి అది నేను

మనవిచేసాను. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత రాజకీయ అనెంప్లాయిమెంటు సాల్వుచేయడానికి చేయలేదు, మేధావులకు అవకాశం ఇవ్వడానికి ఈవేళ మేము చేస్తున్నామని నేను మనవిచేసాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఆయన మాట్లాడవద్దు అని అనడంలేదు. ఆయన చేప్పేదానికి, ఈ బిల్లుకు సంబంధం ఏమిటి? ఇప్పుడు 4 బిల్లులు పాస్‌చేయవలసి ఉంది. ఇంకా మనకు 15 రోజులు ఓవర్ లాపింగు బిజినెస్ ఉంది. అందుచేత ఆయనను సబ్జక్టుమీద చెప్పమనండి. శ్రీరంగనేతులు 7 సంవత్సరాల నుంచి వింటున్నాము. ఇప్పుడు ప్రజలు తెలుసుకున్నారు. ఆయన ఎంత పెద్ద ఉపన్యాసం ఇచ్చినా ప్రజల మెదడుకు ఎక్కేది లేదు, ఇంటికి పోవలసిందే. ఇది ఏమి సంబంధమని ఆయన మాట్లాడుతున్నాడు. సబ్జక్టు మీద మాట్లాడమనండి. ఆయన ఏమి మాట్లాడినా వినడానికి లేము ఇక్కడ.

శ్రీ పి. అప్పలనాయుడు:- ఈ సంస్థలు సక్రమంగా నడవడానికి వాటి నిధుల కోసం గతంలో నేను ఒక సలహా ఇవ్వడం జరిగింది. ఈ లైబ్రరీ సెస్ ఏద్దైతే వసూలు చేస్తున్నారో అది పంచాయతీలలోను, మున్సిపాలిటీలలోను నిల్వలేకుండా పంచాయతీ నిధులకు ఏర్పాటుచేసిన అది గ్రంథాలయ సంస్థ నిధులకు ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు కట్టే సిస్టం తీసుకొనిరావాలని గతంలో కూడా నేను మనవిచేయడం జరిగింది. దానికి ఒక శాసనం కూడా తీసుకొని రావలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు అభివందనములు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- జనాభాలో పురుషుల కంటే స్త్రీల సంఖ్య ఎక్కువగా ఉంది. అయినా ఇందులో స్త్రీలకు రిజర్వేషను ఇవ్వలేదు - ఇది అన్యాయం.

శ్రీమతి వై. సీతాదేవి:- ఇందులో స్త్రీలకు సపరేట్‌గా అవసరంలేదు. ఇప్పుడు మెయిన్ యాక్ట్‌లో డెలిగేట్‌చేసి పరిషత్తు ద్వారా సక్రమంగా జరగాలని ఉద్దేశం. ఇందులో ఆర్థికంగా కూడా బడ్జెట్‌లేదు. చాలామంది సభ్యులు మనవిచేసినట్లు సెస్ కలెక్షన్ కూడా సక్రమంగా జరగడంలేదు. అది జరగాలంటే దానికి పవర్స్ డీసెంట్రలైజ్ చేయాలి. ఇప్పుడు దీని ద్వారా రూరల్ ఏరియాస్‌కు విస్తరించడానికి అవకాశం ఉంటుంది. గ్రామీణ గ్రంథాలయాలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. పుస్తకాల కొనుగోలు చాలా సంవత్సరాలుగా జరగడంలేదు. ఆ పుస్తకాల కొనుగోలు చేయడంకోసం పాలసీ నిర్ణయం తీసుకుని చక్కటి పుస్తకాలు కొనడానికి అవకాశం కల్పించండి కాబట్టి, దీనిలో రికరింగ్ ఎక్స్‌పెండిచర్ కూడా ఏమీ లేదు కాబట్టి సభ్యులు ఈ బిల్లు పాస్‌చేయడానికి సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇంతకు ముందు - it was by way of election and now it is by way of nomination. What made them to switch over from the democratic method to autocratic method?

ప్రభుత్వ బిల్లులు : (1) 1982 సం. ఆంధ్రప్రదేశ్ [illegible] మార్చి, 1984 [illegible] సార్వజనిక గ్రంథాలయాల [illegible] బిల్లు.

శ్రీమతి వై. సీతాదేవి – గతంలో జరిగిన అనుభవాలు గుర్తుచేసుకొని [illegible] పెట్టడం జరిగింది – We want to select eminent persons for these things. ప్రత్యేకంగా గ్రంథాలయ మూమెంట్‌ను తీసుకోవాలంటే – మంచి వ్యక్తులను నామినేట్ చేయాలనే ఉద్దేశంతో పెట్టాము.

శ్రీ ఎ. ధర్మారావు:– మంత్రి చెప్పిన దానిని, అప్పలనాయుడుగారు చెపిపన దానిని చూస్తే – ఎన్నికల ద్వారా మంచి వ్యక్తులురారు, నామినేట్ ద్వారానే వస్తారు అని అర్థమా? గ్రంథాలయ వోటర్స్ అందరూ కరప్ట్ అయ్యారనీ అర్థమా? అలాగ్గాతే అన్నింటికీ ఎన్నికలు తీసివేస్తే సరిపోతుంది కదా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– మంత్రి చెప్పలేదు అది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్):– మంత్రి ఎమినెంట్ పర్సన్స్‌ని, గ్రంథ పఠనం మీద ఆసక్తి ఉన్నవారిని, గ్రంథాలయాపట్ల విశ్వాసం ఉన్నవారిని పెట్టాలని పట్టంలో నామినేషన్ ప్రవేశపెట్టామని అంటున్నారు. వారి అభిప్రాయం ప్రకారం ఎమినెంట్ పర్సన్సును నామినేట్ చేయడానికి స్పష్టమైన అవకాశం కల్పిస్తూ, అవగాహన ఉండేట్టు ఈ బిల్లులో పొందుపరిచి ఉంటే బాగుంటుంది. మంత్రి దానిక్కైనా ఒప్పుకుంటారా? అలా పొందుపరిస్తే అలాంటి వ్యక్తులు కాని వారిని నామినేట్ చేయకుండా ఉండే అవకాశం ఉంటుంది. ఈ సంస్థలను కాపాడటానికి అవకాశం ఉంటుంది. దయచేసి ఈ చిన్న ప్రొవిజో ఏడ్ చేస్తారి దీనికి?

శ్రీమతి వై. సీతాదేవి:– యాక్ట్‌లో ఉందండి.

శ్రీ కె. వెంకటేశ్వరరావు:– అలా అని డెఫినిషన్‌లో ఉండాలి కాదా?

Smt. Y. Sitadevi:– The Chairman is to be appointed by the Government from among the persons who have rendered eminent service for the cause of education and library movement. అమలు చేస్తారు – ప్రభుత్వం పిన్‌పాయింట్‌చేసే కొన్ని రూల్స్ రెగ్యులేషన్స్‌లలో చేస్తారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాలు ఏర్పడే పరిస్థితి ఉందా? ఎట్లా వారి విద్యాభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తారు? మండల గ్రంథాలయాలలో ఉన్న సమన్వయం ఏమిటి? మున్సిపల్ గ్రంథాలయాలలో ఉన్న సమన్వయం ఏమిటి? కోఆర్డినేషన్ ఉందా?

శ్రీమతి వై. సీతాదేవి:– సమన్వయం కల్పించడానికే గ్రంథాలయాల అధ్యక్షులను నామినేట్ చేయడం జరిగింది. రూరల్ ఏరియాస్‌లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయడానికి పరిషత్తు ఏర్పాటు చేయడం జరిగింది. బకాయిలు ఉండిపోయాయి – ఈ పరిషత్తు ద్వారా ఎక్కడైతే ప్రజలకు గ్రంథాలయం అవసరం ఉందో వారందరికీ గ్రంథాలయం స్థాపించ

స్థాపించడానికి ఈ పరిషత్తు ఏర్పాటు చేయడం జరిగింది. పరిషత్తులేనందువల్ల ఇప్పుడు ప్రతీ చిన్న విషయానికి ప్రభుత్వానికి వస్తున్నది...

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మీరు మండలాలకు అధికారం ఇచ్చినట్లయితే మండలాధిపత్యంలో వారి డబ్బుతో గ్రంథాలయం నడుస్తుంది - గ్రామాలలో పంచాయతీలకు అధికారం ఇస్తే పంచాయతీ డబ్బు ఇస్తుంది, దానితో నడుస్తుంది. ఎవరినో పెట్టి ఎక్కడో చేస్తే ఎలా? డబ్బు కావాలి కదా?

శ్రీమతి వై. సీతాదేవి:- పరిషత్తు ద్వారా ఈ రూల్స్ ఫ్రేమ్‌చేసి దానిని సమన్వయం చేయడానికి పరిషత్తు పెట్టడం జరిగింది. ఇప్పుడు ఇబడది జరుగుతున్నది ఏమంటే - ప్రతి దానికి ప్రభుత్వానికి వచ్చి కాలయాపన జరుగుతున్నది. ఎడ్మినిస్ట్రేషన్‌లో ఇబ్బంది రాకుండా పరిషత్తు ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ది క్వాలిఫికేషన్ ఫర్ చైర్మన్ గురించిన ప్రశ్న వచ్చినప్పుడు - మంత్రి పేజీ-3లో చైర్మన్ యొక్క క్వాలిఫికేషన్స్ విషయంలో వదివి చెప్పారు వొ్రివిజో - అది వేగ్‌గా ఉందని చెప్పాము. ఏడు మంది సభ్యుల నామినేషన్ విషయంలో ఒక్కొక్కరి క్వాలిఫికేషన చెప్పారు కదా. The first one is, one whall be expert having special knowledges of library science. Why don't you apply that principle to the Chairman itself. If you bring an official amendment that the Chairman shall a person who is having special knowledge of library science, we will agree.

మిష్మర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రి ఒప్పుకొన్నారు....

శ్రీమతి వై. సీతాదేవి:- దానికి అభ్యంతరంలేదు - చైర్మన్‌కు వర్తించవచ్చు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, అఫిషియల్ ఎమెండుమెంటు మూవ్ చేయమనండి. నేను సిరియస్‌గానే చెబుతున్నాను.

మిష్మర్ డెప్యూటీ స్పీకర్:- అటువంటి వారిని నామినేట్ చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఎన్నికల ద్వారా చైర్మను అయ్యేవారికి క్వాలిఫికేషను గురించి చెప్పారు. సెలెక్టెడ్ ఏడుగురు గురించి చెప్పినారు. నామినేషను పద్ధతిపెట్టి పుస్తకాలు వదవడంరానివారు, ఓనమాలు రానివారని చేసినటువంటి గ్రంథాలయ సంస్థలు మనం చూస్తూనే ఉన్నాము. మంత్రిగారు చైర్మనుకు స్పెసిఫిక్‌గా ఈ పద్ధతిగా చేస్తున్నామని చెబుతున్నారు. వేగ్‌గా ఉంది అన్నారు. ఏడుగురు మెంబరున్న నామినేట్‌చేసే విషయంలో ఒక్కొక్కరి క్వాలిఫికేషను గురించి చెప్పారు. మీరు [illegible]

టు ఛైర్మను అన్నాము. యిప్పుడే అఫిషియల్ ఎమెండుమెంటు మూవ్‌చేసి తీసుకుని రమ్మన మనండి.

శ్రీ మహమ్మద్ రజబలీ:- దానికి అనుగుణంగా ఎస్యూరెన్సు యివ్వారు. దానికి ఎమెండుమెంటు పెట్టమని చెప్పండి.

శ్రీమతి వై. సీతాదేవి:- దానికి క్లియరుగా క్లాజు (ఏ)లో ఉంది. Chairman to to be appointed by the Government from among the persons who have rendered eminent service for the cause of education and library movement. దానికి ఎమెండుమెంటు అవసరంలేదు.

శ్రీ కె. ప్రభాకరరావు:- మంత్రిగారు కన్‌సీన్సు అయ్యారు. ప్రక్కన వారు కూర్చుని వద్దు అని ప్రెషరైజ్ చేస్తున్నారు.

Mr. Deputy Speaker:- Now the question is:

"That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 1989 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CAUSE 2

Mr. Deputy Speaker:- Now the question is:

"That clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 2 was added to the Bill.

CLAUSE 3

Sri Jakka Venkaiah:- Sir, I beg to move:

"That in clause 3, in the proposed sub-section (3) of Section 7-C insert the words 'arrange payment of revised pensions to the employees of Parishad and Zilla Grandhalaya Samasthas' after the words 'functions under this Act' and before the words and such expenditure".

Mr. Deputy Speaker:- Motion moved.

శ్రీమతి వై. సీతాదేవి:- క్లాజు-3కు వారు యిచ్చిన ఎమెండుమెంటు అవసరం లేదండి. తదనుగుణంగా 1988 సవరణల రూలు ప్రకారం ఆల్‌రెడీ గవర్నమెంటులో ఉంది. ఫైనల్ స్టేజ్‌లో ఉంది. జిల్లా గ్రంథాలయా సంస్థలకు పబ్లిక్ ఎంప్లిరీస్‌కు ఏవైతే వర్తిస్తాయో వీరికి కూడా అవే రూల్స్ వర్తిస్తాయి.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- దయచేసి ఈ సమస్య ఎంత కాలం నుంచి పెండింగులో ఉందో చెప్పమనండి. అధికారుల నుంచి చిట్టి తెప్పించుకోమనండి.

శ్రీమతి. వై. సీతాదేవి:- నాకు కూడా తెలుసు. నేను అర్థము చేసుకున్నాను. నేను క్లియరు చేస్తాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి:- ఎప్పటిలోగా చేస్తారో చెప్పమనండి.

శ్రీ వై. సీతాదేవి:- వారిని తేదీన రమ్మనమని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- Now the question is:

"That in clause 3 in the proposed sub-section (3) of section 7-C insert the words 'arrange payment of revised pensions to the employees of Parishad and Zilla Grandalaya Samsthas' after the words 'functions under this Act' and before the words and such expenditure."

(Pause)

The motion was negatived and the amendment was lost.

Mr. Deputy Speaker:- Now the question is:

"That clause 3 do stand part of the Bill"

(Pause)

The motion was adopted and clause 3 was added to the Bill.

Clauses 4 to 16, clause 1
Enacting Formula & Long Title

"That clauses 4 to 16, clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 4 to 16, caluses 1, Enacting Formula and Long Title were added to the Bill.

Smt. Y. Sita Devi:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 1989 be passed."

Mr. Deputy Speaker:- Motion moved.

Now the question is:

"That the Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 1989 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(4) 1989 సం॰ ఆంధ్రప్రదేశ్ అటవీ ఉత్పత్తుల (అమ్మకపు ధరల నిర్ధారణ) బిల్లు

(1989 సం॰పు 8 నెం॰ ఎల్॰ఎ॰ బిల్లు)

Sri K. Surender Reddy:- Sir, I beg to move:

శ్రీ కె॰ సురేందర్‌రెడ్డి:-మన రాష్ట్రంలో అడవులలోని కలప్ని పరిశ్రమలు నెలకొల్పబడి ఉన్నాయి॰ పరిశ్రమలకు కావలసినటువంటి ముడిసరుకు అయిన వెదురు॰ కలప అడవుల నుంచి వీరికి కేటాయించడం జరుగుతున్నది॰ వేలాది హెక్టార్ల నుంచి వీరికి అందించడం జరుగుతున్నది॰ రిప్లేస్ చేయవలసిన అవసరం ఉంది॰ నిధులు అవసరం ఉంటుంది॰ యింతకు ముందు వారితో ఎగ్రిమెంటు అయ్యామో – ఆ ఎగ్రిమెంటు ద్వారా నిధులు సేకరించాలంటే వీలుపడదు॰ 10 సంవత్సరాల కాలము పూర్తి అయినట్టి ఎగ్రిమెంట్సును పూర్తిచేయాలనియు, మూడు సంవత్సరములపాటు అమలులో ఉండునట్లు ప్రతి సంవత్సరపు స్ట్రెండింగు రేట్లను నిర్ధారణ చేయుటకు ఆ తరువాతి మూడు సంవత్సరములకు అట్టి స్ట్రెండింగు రేట్లను పెంచుటకు లేదా తగ్గించుటకు ప్రభుత్వమునకు అధికారమివ్వవలెనని కూడా నిర్ణయించడం జరిగి, లీజు తీసుకుని అటవీ ఉత్పత్తియొక్క ధరను ప్రభుత్వమునకు చెల్లించినట్లయితే అటవీసంపద క్షీణించినట్లయితే అట్టి వాటిని కూడా రద్దుచేయాలని ఆలోచన చేయడం జరిగింది॰ పారిశ్రామిక వనసిధిని సేకరించాలని కూడా ప్రతిపాదించడం జరిగింది॰

శ్రీ యన్॰ రాఘవరెడ్డి:- మీరు పది ఏండ్లు, అయిదు ఏండ్లు అని ఎందుకు పెట్టారు? అడవి మొత్తం నరికివేశారు॰ అడవి పెంచడానికి మీరు చేస్తున్న ప్రయత్నం ఏమిటి? బీర్లాకు కన్‌సెషను మీద బాంబూ సప్లయిచేస్తూ ఉంటే వారు మీకు ఎంత కాగితము సప్లయి చేస్తున్నారు? రాష్ట్రాన్నికొట్టి కోటీశ్వర్లకు పెట్టినట్లుగా ఉంది మీ పద్ధతి॰ అదే పేదవార్నైనా మేదరవారికి ఎందుకు యివ్వరు? మిల్లు యజమానులకు మాత్రము ఎక్కువ కన్‌సెషను యిస్తున్నారు॰ ప్రజలకు ఉపయోగపడే అడవి యిది॰ అక్రమంగా ఎక్కువగా బయటకు పోతున్నది కలప॰ ఆ అక్రమ కలప రవాణాకు ప్రభుత్వము ఏమి కృషిచేస్తున్నది?

శ్రీ జి· మల్లేష్:– ఈ బిల్లు ఉద్దేశ్యము అయితే బాగానే ఉంది· యిది అమలు జరుగుతుందా లేదా అనేది ప్రశ్న· అనేకమైన బిల్లులు పాసుచేస్తూనే ఉన్నాము· అవి మూలపడిపోతూ ఉన్నాయి· పరిశీలనచేస్తే యిది బాగా ఉంది – ఈ బిల్లును పాసు చేయించుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నట్లుగా కనపడుతున్నది· దీనిలో మా ఉద్దేశ్యము కూడా మంత్రిగారు అర్థము చేసుకోవలసి ఉంది· ఈ బిల్లును అమలుచేయడంలో లెజిస్లేటర్సుతో ఫారెస్ట్ ఎడ్వజరీ కమిటీ ఏర్పాటుచేస్తే ఈ బిల్లును సరియైన పద్ధతిలో నడిపించడానికి అవకాశాలుంటాయి· మన రాష్ట్రములో అనేక జిల్లాలలో సగము కంటే ఎక్కువ ఫారెస్ట్ ఉంది· కలప విషయములో అక్రమంగా ఫారెస్ట్ డిపార్ట్మెంటు అధికారులు, స్మగ్లర్సు చేస్తున్నటువంటి కార్యకలాపాలు బహిరంగంగా మన అందరికి తెలుసు· లెక్కలు వేయగలిగే ఓపిక ప్రభుత్వానికి ఉంటే చిత్తశుద్ధి ఉండే దీని వలన చాలా విషయాలు బయటకు వస్తాయి· ప్రభుత్వానికి సంబంధించినటువంటి ఈ అడవిసంపద అంతా సర్వనాశనమవుతున్నది· ఫారెస్ట్ డిపార్ట్మెంటు అధికారులు స్మగ్లర్సు కుమ్మక్కై గందరగోళము చేస్తున్నారు· ఇటువంటివి ఉండాలని కాకుండా, దీనికి గ్యారెంటీ ఉండాలి· యింకొకటి సెంట్రల్ గవర్నమెంటు వారు కూడా మౌఖికంగా అంగీకరించారు· గ్రీడ్లెన్స్ కూడా ఇచ్చారు· ఫారెస్ట్ రోజు రోజుకు తగ్గిపోతున్నది· కొన్ని లక్షల ఎకరాల ఫారెస్ట్ భూములు పాడయిపోయి ఉన్నాయి· అవి ఉపయోగపడే విధంగా ఉన్నాయి· పాడయిపోయిన ఫారెస్ట్ భూముల లెక్కవేసి, ఫ్రీ చట్టాలు ఇచ్చి, అందులో పళ్లతోటలు పెట్టుకొని – అక్కడక్కడ అనేది కాకుండా, దానికొక బృహత్తర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టినట్లయితే, ఫారెస్ట్ అవడమే కాకుండా, మన ఫారెస్ట్ ఇంకా ఎంతో పెద్ద ఎత్తున డెవలప్చేసే అవకాశముంది· అలాంటిది టేకప్ చేయడానికి ప్రభుత్వము ముందుకు రావలెనని కోరుతున్నాను· కేంద్ర ప్రభుత్వము వారు అంగీకరించారు· దీనికి సంబంధించిన మౌఖిక విషయాలు చాలా ఉన్నాయి· దీని ఉద్దేశ్యము మంచిది అయినప్పటికీ, అమలుజరిగే గ్యారంటీ ఎక్కడా లేదు· అలాంటిది చేసేదానికి ప్రభుత్వము ఎలాటి చర్యలు తీసుకొంటున్నది? ఇంకా వివరణాత్మకంగా కొన్ని పొందుపరచి అడిషనల్గా కొన్నిలులాంటిది ఏర్పాటుచేస్తే బాగుంటుంది·

శ్రీ కె· ప్రభాకరరావు:– అధ్యక్షా, ఉద్దేశ్యము అయితే మంచిదే· కాని ఆచరణలో వచ్చేటప్పటికే లోపాలు అనేకం ఉన్నాయి· ముఖ్యంగా పేపరు మిల్లు వాటికి ఇచ్చే ఫారెస్ట్ ఏరియా అక్కడ జరిగే అక్రమాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికీ, వాటిని ఏవిధంగానూ చెక్ చేయకపోవడం జరుగుతున్నది· ఉదాహరణకు తూర్పుగోదావరి జిల్లాలో పేపరు మిల్లుకు ఏజెన్సీ ఏరియాలో ఉన్న ప్లయివుడ్ ఫ్యాక్టరీకి ఏదో కొంత ఏరియా ఇవ్వడం, అక్కడున్న మంచి మంచి వృక్షాలను కొట్టివేయడం ఇది జరుగుచున్నదని ప్రభుత్వ దృష్టికి తెచ్చినా రాజకీయవత్తిడులకు ప్రభుత్వము లొంగిపోయి, అనేక తప్పుడుపనులు జరుగుచున్నవి మనకు తెలుసు· 33 1/3 శాతం ఫారెస్ట్ ఏరియా ఉండాలని అంటే యాక్చువల్గా ఈవాళ 20 1/2 శాతంకు తగ్గిపోయింది· మనము చేసే ఎఫారెస్టేషన్ ప్రోగ్రాము ప్రోగ్రెస్ 33 శాతం రీచ్కాకుండా ఉందంటే, అనుకొన్న లక్ష్యాలను సాధించేఁ పరిస్థితిలో లేమనేది కనిపిస్తున్నది· ప్రత్యేకంగా ఈ కార్యక్రమం ఇంప్లిమెంట్ చేయడానికి చిత్తశుద్ధిగల ఆఫీసరు ఎంతయినా అవసరం· మీరు వేసే ఇటీవల కమిటీలలో మెంబర్సు కేవలం పొలిటికల్ రిహాబిలిటేషన్లాగా కాకుండా, ఎవరికయితే అభిమానము, ప్రత్యేక శ్రద్ధ, యాటిట్యూట్

ఉంటుందో అటువంటి వ్యక్తులను కమిటీలలో నామినేట్‌చేసి, ఈ చట్టాన్ని సక్రమంగా అమలు జరిగేలా చిత్తశుద్ధితో కృషిచేయాలని మనవిచేస్తున్నాను· పొలిటికల్ ప్రెషర్‌కు లొంగిపోతే లక్ష్యాన్ని సాధించలేమని మనవిచేస్తున్నాను· ఈ కార్యక్రమాన్ని చేపట్టడంలో మా అందరి సహకారం ఉంటుందని మనవిచేస్తున్నాను·

శ్రీ కె· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, పేపరు పరిశ్రమ చాలా రోజుల క్రిందట, కొందరు మోనాపలిస్టులు, కాపిటలిస్టులు తమకున్న పలుకుబడిని వినియోగించుకొని, ఆంధ్ర రాష్ట్రములో పరిశ్రమలు శీఘ్రకాలంలో అభివృద్ధిచెందే పరిశ్రమలను చేయడానికి ఉపయోగపడతాయని ఈ రాష్ట్రం చాలా నామినల్ రేట్లు నిర్ణయించి, దీర్ఘకాలిక ఒప్పందము చేసుకోవడంవల్ల లీజు అగ్రిమెంటుపై ఇటీవలకాలంలో చాలా సమస్యలు ఉత్పన్నమవడం వాస్తవమే· మన అనుభవాలను దృష్టిలోపెట్టుకొని, మోనోపలి ప్రాక్టీసే ఉద్దేశ్యముతో రాష్ట్రములోని అడవిసంపదను ఇంత చౌకపద్ధతిలో నాశనం కాకుండా, కొన్ని మంచి లక్ష్యాలతోనే బహుశా ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందే· కానీ నాకొక అనుమానం ఉంది· ఈ లక్ష్యము ఎంత విరుద్ధమైనదయినా, ఎంత విలక్షణమైనదయినా, ఈనాడు రాష్ట్రములో అడవిసంపదను మీరు పోషించి, విస్తృతంగా రాష్ట్రములో ఉన్న అడవులను రక్షించే సోధమత ఈ ప్రభుత్వానికి లేక రాష్ట్ర అటవీశాఖ ఉందాయని ప్రశ్నిస్తున్నాను? ఫారెస్ట్ డిస్ట్రక్షన్ రోజురోజుకు పెరిగిపోతున్నది తారాస్థాయికి చేరుకొంటున్నది· చివరకు మీరు మీ ఫారెస్ట్ డిపార్ట్‌మెంటును వైండప్‌చేసే పరిస్థితులు దాపురిస్తున్నాయి· The entire forest wealth of the State is on the way to extinction. ఇక్కడ మన రాష్ట్రములో ఉన్న అటవిసంపద మన పేపరు పరిశ్రమకు ఫీడ్‌చేయడానికి, సెల్లింగ్ ప్రియిస్ రేషనలైజ్‌చేసే పేరుతోనో దేనితోనే చట్టాలు తెచ్చుకొన్న సంతోషమే· వాస్తవంలో అటవీసంపదను కాపాడడంలో చేస్తున్న ప్రయత్నాలు చాలా నిరాశజనకంగా ఉన్నాయి· ప్రస్తుతం కొత్తగా పరిశ్రమలు వచ్చే అవకాశంలేదు· ప్రస్తుతమున్న పరిశ్రమలకు కూడా కలపను సరఫరాచేసే పరిస్థితిలో లేరు· రాయలసీమ పేపరు మిల్లు అతి శీఘ్రకాలంలోనే సిక్ యూనిట్ అయి, కనుమరుగయ్యే పరిస్థితి ఉంది· అటవీసంపదను పెంచుతూ, ఇతరత్రా ప్రియివేటు ఫారెస్ట్ డెవలప్ చేసుకోవడానికి ఒక పథకాన్ని రూపొందించి, ప్రోత్సాహక చర్యలు తీసుకుంటేతప్ప, రాష్ట్రములో ఇలాంటి చట్టాలను ఎన్ని తెచ్చినా, అటవీసంపదను కాపాడే, దానిపై డిపండయ్యే పరిశ్రమలను కూడా కాపాడే పరిస్థితులుంటాయని నేను అనుకోవడంలేదు· అందువల్ల ఒకవైపు ఈ బిల్లులోని ముఖ్యమైన అంశాన్ని నేను అర్థంచేసుకొన్నాను· దాన్ని నేను సపోర్ట్ చేస్తున్నాను ఈ బిల్లులోని ఉద్దేశాన్ని నేను హర్షిస్తున్నాను· ప్రధానంగా మౌళికమైన ఒక విషయం మాత్రం మరచిపోకూడదు· అటవీసంపదను కాపాడడం కోసము ఒక ఖచ్చితమైన విధానాన్ని రూపకల్పనచేసి, అమలుచేయాలి·

—బాంబూ సరఫరా చేయడంలో కూడా మేదరి వర్కర్స్ కోపరేటివ్ సొసైటీలు కొన్ని ఉన్నాయి· ఆ సొసైటీల పేరుతో కొన్ని బోగస్ సొసైటీలు తయారయ్యాయి· అందులో మధ్యదళారీలు లాభపడుతున్నారు· దానికి బదులు జన్యూన్ బాంబూ వర్కర్స్ పర్మిట్స్ ఇస్తూవచ్చి, వారి అవసరానికి సరిపోయే రేటు నిర్ణయించి ఆ రేటు ప్రకారం వారికి

డిపార్ట్‌మెంటు ద్వారా అమ్మకంచేసే పద్ధతి ఏర్పాటుచేస్తే, బాగుంటుందది. ఈ బిల్లును సమర్థిస్తూ, అటవీశాఖపై నాకున్న అభిప్రాయాన్ని వ్యక్తంచేయాలని కోరిక ఉండింది. మంత్రిగారు దీనిపై ప్రత్యేక దృష్టినిపెట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. శ్రీనివాస్‌రెడ్డి (రామాయంపేట):- చెట్లకు మన మానవ మనుగడకు ఎంతో సంబంధం ఉన్నది అన్న విషయం అందరు అంగీకరించేది. కాబట్టి కొంత ఆలస్యంగానే అయినా అంతరించిపోతున్న ఈ అడవులను కాపాడాలనే ఒక ఉద్దేశంతో ఈ బిల్లు తీసుకు రావడం మంచిదే. దీనిని మా పార్టీ తరఫున సమర్థిస్తూ ఉన్నాను. ఈ బిల్లును ఇంకా పగడ్బందీ చేయవలసిన అవసరం ఉన్నది. దీనిలో పది సంవత్సరాలు, మూడు సంవత్సరాలు తీసి పెట్టినారే దానిని ఆ విధంగా కాకుండా కలప చాలా విలువ ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉన్నది కాబట్టి వెంటవెంట ప్రతి సంవత్సరానికి పెంచే విధంగా సవరిస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను. మంత్రిగారు అంగీకరిస్తే బాగుంటుందని తెలియజేస్తూ నేను శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. సురేంద్రారెడ్డి:- అధ్యక్షా, అడవులను కొట్టడానికి పరిశ్రమలకు కేటాయించడానికి ఈ బిల్లుకాదు. ఈనాడు ఈ పరిశ్రమలకు సప్లయి చేస్తున్నటువంటి ముడి సరుకువల్ల అడవులు నష్టపోతున్నాయి. తిరిగి అడవులను పెంచవలసిన బాధ్యత ఉన్నది. లేకుంటే ఈ ముడిసరుకు దొరకదు అనే ఉద్దేశముతోనే ఈనాడు వారి దీర్ఘకాలికముగా ఉన్నటువంటి ఎగ్రిమెంట్లను రద్దుచేస్తూ వారికి కొన్ని నిబంధనలు పెట్టాము. వారిని కట్టుదిట్టములో ఉంచాలి అనే ఉద్దేశంతోనే ఈ బిల్లు ఇంటర్‌డ్యూస్ చేయడం జరిగింది. ఇకపోతే డెవలప్‌మెంటు విషయం చెప్పారు. ఆల్రెడి ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషను ఉన్నది. అలాగే కలప ఎక్కువ కొడుతున్నారు. కలప దుర్వినియోగపడుతున్నది అని చెప్పడం జరిగింది. మరి ఈనాడు ఇండస్ట్రీస్‌కు కలపను మొత్తం కోటానే తగ్గించేయడం జరిగింది. నామరల్ ఫారెస్టులో ఉన్నటువంటి బాంబూనే మేము సప్లయి చేయడం జరుగుతుంది. ఈ నిబంధనలు పెట్టడంవల్ల అడవులకు నష్టము కలుగకుండా ఉంటుంది. అదేవిధంగా తిరిగి రీప్లాంటేషన్‌చేసి మనము అడవులను అభివృద్ధి చేసుకోడానికి కూడా వీలు ఉంటుంది. దానికి ఇండస్ట్రియల్ ఫారెస్టేషన్ స్కీము క్రింద ఒకటి బృహత్తరమైన కార్యక్రమం చేపట్టబోతున్నాము. దీనికి రెండు కోట్ల రూపాయల వ్యయముతో చేపట్టాలి అన్న ప్రపోజల్సు ఉన్నాయి. వారితో ప్రభుత్వము సంప్రదించడము జరుగుతూ ఉంది. మళ్లీ ఆ యాక్షను కూడా తీసుకుని అడవులను నష్టము కాకుండా దీర్ఘకాలిక అడవుల అభివృద్ధి పథకాలను మేము చేపట్టబోతున్నాము. అధేవిధంగా దొంగరవాణా చేస్తున్న దానిని గాని లేక అడవులకు నష్టము కలిగిస్తున్న వారిపై తగిన చర్యతీసుకోవడం జరుగుతుంది. వారికి చెక్కింగు చేయడం కూడా జరుగుతుంది. మీరు ఈ బిల్లు అడవుల పెంపకానికి అడవులను అభివృద్ధి చేయడానికే ఇంటర్‌డ్యూస్ చేయడం జరిగింది కనుక దయచేసి దీనిని పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- I shall now put the motion to vote. The question is:

"That the Andhra Pradesh Forest Produce (Fixation of Selling Prices) Bill, 1989 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Mr. Deputy Speaker:- I shall now put the clauses to vote. There are no amendments moved.

The question is:

"That Clauses 2 to 10, Clause 1, Enacting formula and long title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 10, Clause 1, Enacting formula and long title were added to the Bill.

Mr. Deputy Speaker:- I shall now request the Minister for Forests and Animal Husbandry to move the motion for passing of the Bill.

Sri K. Surender Reddy:- Sir, I beg to move:

"That the Andhra Pradesh Forest Produce (Fixation of Selling Prices) Bill, 1989 be passed."

Mr. Deputy Speaker:- Motion moved.

The question is:

"That the Andhra Pradesh Forest Produce (Fixation of Selling Prices) Bill, 1989 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

(5) 1989 సం· హైదరాబాదు మహానగర నీటి సరఫరా మరియు మురుగుకాల్వల బిల్లు·

(1989 సం·పు· 5 నెం· ఎఫ్·ఎ·బిల్లు)

శ్రీ వి· రంగారావు:- అధ్యక్ష, "1989 హైదరాబాదు మహానగరము నీటి సరఫరా మరియు మురుగుపారుదల బిల్లుని పరిశీలనలోనికి తీసుకొనుటకు ప్రతిపాదిస్తున్నాను·

Mr. Deputy Speaker:- Motion moved.

శ్రీ వి· రంగారావు:- అధ్యక్ష, హైదరాబాదు వాటర్ సప్లయి అండ్ సివరేజి బోర్డు అనే నామకరణం· ముఖ్యంగా ఈ మహా పట్టణానికి వాటర్ సప్లయి, మురుగు పారుదల మెరుగుచేయడం కోసం ఏదో విధంగా బయటి ప్రపంచంలో కూడ దీనికి కావలసిన

నిధులను సమకూర్చడం కోసం ఈ బోర్డుని ఏర్పాటు చేస్తున్నాము· ఇంగ్లండులో ఉన్నటు వంటి మనకు ఎవర్నైతే సహాయం చేయాలనుకున్నారో వారి అభిప్రాయం కూడ దీనిలో ఏకీభవిస్తున్నాము· మొత్తం మా బిల్లుయొక్క వివరాలు అన్నీ తెలుగులోను, ఇంగ్లీషులోను కూడ తమ ముందు పెట్టాము· చాల వివరముగా ఉన్నాయి· దీంట్లో అధ్యాయాలు నాలుగు విడదీసి చెబుతాను· ఒకటి బాగా ఇప్పటికే చెప్పాను తమకు· ఆర్థిక వనరులు గురించి ఉన్న విధానాన్ని కూడ సమకూర్చుకోడానికి అవకాశం ఉంది· అదే విధంగా అన్నీ ప్రాంతాలకు కూడ సక్రమమైన మార్గంలో మంచినీరు సప్లయి చేయడానికి శ్రద్ధాసక్తిని ఉపయోగించి దీనిని ముందుకు తీసుకువెళ్లాలనే కోరికతో ఈ బోర్డుని ఏర్పాటు చేశామని తమకు మనవిచేస్తున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, నేను ఇందులో రెండు సూచనలు చేయదలచుకున్నాను· అయ్యా మీరేమో నామినేషన్ పిచ్చిలోపడ్డారు· ఎందుకు పడ్డారో మాకు తెలియదు· దీనిలో ఒక కమిటీ పెడుతున్నారు· ఆ కమిటీలో ముఖ్యమంత్రిగారు అధ్యక్షుడట మంత్రిగారు ఉపాధ్యక్షుడట, సెక్రటరీలతో కమిటీ అంట· ఈ సెక్రటరీలు వ్రాసి ఇస్తే ఆ సెక్రటరీలను అందర్ని కమిటీలో వేసుకున్నారు· ఇది ఎట్లాసరి అయిన పద్ధతో నాకు చెప్పాలి· డిమోక్రాటిక్‌గా ఉండాలి· మీరు ఏ పట్టణంలో పెడుతున్నారో ఆ పట్టణం అందరిచేత ఎన్నుకోబడ్డ మేయరుకి దిక్కులేకపోతే ఆ కమిటీ ఏమి కమిటీ, అందుకని ముఖ్యమంత్రిగారికి ప్రతి కమిటీ హాజరుకావడం సాధ్యమా, అసలు ఇన్ని పనులు ఉన్న ముఖ్యమంత్రిగారిని అధ్యక్షుడుగా పెట్టేకన్న మంత్రిగారు అధ్యక్షుడుగా ఉండి అసలు మేయరుని ఉపాధ్యక్షుడుగా పెట్టి అట్లాగే ఈ పట్టణంలో ఎన్నికైన ముగ్గురు కార్పొరేటర్లను ఎన్నిక ద్వారా అందులో పెట్టి దానితోబాటు ముగ్గురు లెజిస్లేటర్లను కూడా పెట్టి మిగతా వాళ్లను సెక్రటరీలను పెట్టండి· అది కొంతవరకు ప్రజాస్వామ్యయుతముగా ఉంటుంది· కనీసం ఇంత మాత్రమైనా మీరు చేయవలసిన అవసరం ఉన్నది నేను మా పార్టీ తరఫున సూచిస్తున్నాను·

పోతే రెండవది – వారు చెబుతున్నారు ఇప్పుడు· అనాడు పన్నులో వసూలు అయిన దాంట్లో 33 శాతము డ్రయినేజి సెస్సు క్రింద తీసుకుంటాడట; ఇక రేపు? ఇది ఎక్కడి శాస్త్రం? ఈ శాస్త్రం కూడ బాగలేదు· ఆ రూపములో కాకుండా డ్రయినేజి పన్ను దీనిని తగ్గించండి; అధికముగా ఉన్నది అనేది చెప్పదలచుకున్నాము· ఈ రెండు విషయాలలో మీరు డెమోక్రాటిక్‌గా ఉండడం అవసరం అనేది మీ దృష్టికి తెస్తున్నాను· మంత్రిగారు మీరు వయోవృద్ధులుగా ఇట్లా చేస్తున్నారు కాబట్టి దయచేసి ఇప్పటికైనా మీరు చేసిన చట్టము పదికాలాలపాటు ఉండి అది డెమోక్రాటిక్‌గా ఉండేటట్లు ఆలోచించాలి· మీకు అనుభవాలు ఉన్నాయి· ఈ విషయాలు ఆలోచించి మొత్తము ప్రజలచేత ఎన్నుకోబడ్డ మేయర్లను కాదని, ఎం·ఎల్·ఏ·లను కాదని అధికారులను పెట్టుకుని ఇది ఎక్కడ ఊరేగింపండి, ఇది మీకు ఎంత సంతోషం, ఎందుకు వచ్చిన సంతోషం అర్థంకాని పరిస్థితి ఉంది కనుక దయచేసి ఈ రెండు సూచనలు మాత్రమే నేను చేస్తూ, సరే ఏదో విధంగా బిల్లు ఉండడం అవసరమేను, హైదరాబాదు నగరంలో డ్రయినేజీలు బాగుపడడానికిగాను యీ బిల్లుద్వారా బోర్డును వేయడం మంచిదే కాని ఆ బోర్డులో మెంబర్ల విషయంలో నామినేషన్ పద్ధతి కాకుండా ప్రజాస్వామ్యయుతంగా ఉండాలని కోరుతున్నాను·

శ్రీ డి॰ చిన్నమల్లయ్య (ఇందుర్తి):- అధ్యక్షా, యీ బిల్లు ఉండడం అవసరం అయినప్పటికి ముఖ్యమంత్రిగారు దీనికి అధ్యక్షులుగా ఉంటున్నారు. ఈ బోర్డులో ప్రధానంగా ఎన్నికైన వ్యక్తులు లేకుండా చేస్తున్నట్లు అవుతుంది. ఇపుడు మునిసిపాలిటీ వారికి జీతాలులేవు. అక్కడ డబ్బులేదు. ఈ బోర్డులో మంత్రిగారు అధ్యక్షుడుగా, పురపాలక సంఘం నుంచి ఎన్నికైనవారు చైర్మెన్‌గా ఉన్నవారు యీ బోర్డుకు ఉపాధ్యక్షుడుగా ఉంటే బాగుంటుంది. ఇంతేకాకుండా ఎన్నికైన శాసనసభ్యులు ఆ బోర్డుతో సభ్యులుగా ఉంటే మంచిది. ఇక యీ డ్రెయినేజీ సెస్‌ను యిదివరకే బాగా ఎక్కువచేసి వసూలు చేస్తున్నారు. ఆ పన్నును తగ్గించాలని కూడా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి॰ బాల్‌రెడ్డి:- ఈ బిల్లు హైదరాబాదు పట్టణానికి అవసరమైన బిల్లు. దీనివల్ల ప్రజలకు అన్యాయం జరుగుతున్నది సరిచేయడం జరిగి హైదరాబాదు ప్రజలకు మేము జరుగుతుందేమోనని ఆశిస్తున్నాము. హైదరాబాదు నగరంలో డ్రెయినేజీ సిస్టమ్ 1921 సంవత్సరం నుంచి 1931 సంవత్సరం వరకూ కేవలం 5 1/2 లక్షల మంది ప్రజలకోసం యీ డ్రెయినేజీ స్కీము చేయబడింది. ఈరోజు హైదరాబాదు నగరంలో 40 లక్షల నుంచి 50 లక్షల జనాభాదాకా ఉన్నారు. అయినా యీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత డ్రెయినేజీలో రీమోడలింగు వర్కుకూడా చేయలేకపోతున్నారు. అనాడు కాంగ్రెసు ప్రభుత్వం విఫలం అయింది. ఇపుడు ప్రపంచ బ్యాంకు నుంచి యీ డ్రెయినేజి స్వీయరేజి పనులకోసం 75 కోట్ల రూపాయలు సహాయం అందుతున్నది. ఇంతవరకూ మొదటి దశగా 20 కోట్ల 30 లక్షల రూపాయలతో యీ డ్రెయినేజీ స్కీములు వేస్తామన్నారు. కాని నాలుగు సంవత్సరాలలో కేవలం 9 కోట్ల 61 లక్షల రూపాయలు ఖర్చుపెట్టారు. అంబర్‌పేటలో యీ ట్రీట్‌మెంటు ప్లాంటు పూర్తిగా దెబ్బతినిపోయింది. మరొక ట్రీట్‌మెంటు ప్లాంటు కడుతున్నామని 4 సంవత్సరాల క్రిందట చెప్పినా యీ రోజువరకూ అది పూర్తికాలేదు. ఇపుడు హైదరాబాదు నగర కార్పొరేషన్‌లో మజ్లిస్ పార్టీవారు అధికారంలో ఉన్నారు కాబట్టి యీ డ్రయినేజీ వర్కును ప్రభుత్వమువారే స్వాధీనపరచుకుంటున్నారు. కాని ఎక్కడయినా డ్రెయినేజి పాడయితే కార్పొరేషన్‌వారు చేయాలా? ప్రభుత్వం వారు చేయాలి? ఒక ట్రీట్‌మెంటు ప్లాంటు కట్టలేని దుస్థితి యీ ప్రభుత్వానికి ఉంది. ఈ పరిస్థితులలో ప్రభుత్వము పరిస్థితిని భగవంతుడే రక్షించాలి. ఇపుడు డ్రెయినేజీ సిస్టములో మొత్తం పైపులు వేయడానికి 75 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు యిస్తున్నప్పుడు దానిని రీపే చేయడానికి వాటర్ వర్కును డ్రెయినేజ్, స్వీవరేజ్ యీ రెండూ డిపార్టుమెంటులు సహకరిస్తేనే వారు ఆ డబ్బు యిస్తామని చెప్పడం జరిగింది. కాబట్టి దీనిని మేము వ్యతిరేకించడంలేదు. అందువల్లనే మజ్లిస్‌వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్పొరేషన్‌వారు ఒక రిజల్యూషన్ పాస్‌చేసినా, మేము ప్రభుత్వాన్ని సమర్థిస్తూ వచ్చాము. కాని మొన్న డిసెంబరు 8వ తేదీన మెయిన్‌టెనెన్సు వర్కు కూడా ప్రభుత్వం తీసుకున్నారు. డ్రెయినేజ్ క్రింద మెయిన్‌టెనెన్సు వేయడానికి మేము వ్యతిరేకులమ్ము కాదు. కాని వాటర్ వర్కును మెయిన్‌టెనెన్సు యీ బోర్డువారు తీసుకోవలసిన అగత్యము ఏమిటి? మెయిన్‌లైనును విషయంలోనే ప్రభుత్వం కార్పొరేషన్‌వారి నుంచి అగ్రిమెంటు తీసుకున్నారు. ఈ ప్రపంచబ్యాంకు లోను కార్పొరేషన్ రీపేమెంటు చేయలేదని ప్రభుత్వం వారు యీ మెన్ పైపులైనును వేయడానికి తీసుకుంటున్నామన్నారు.

దానిని మేము సమర్థిస్తున్నాము. కాని యీ మెయిన్‌టెనెన్సు వర్కు కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంవల్ల డిసెంబరు 1988 నుంచి మార్చి 1989 వరకూ యీ డ్రెయినేజీ పనులు జరగక మురికికాలువలు ఓవర్‌ఫ్లో అవుతున్నాయి. ఆ పనులను యిక్కడ కార్పొరేషన్‌వారు చేయడంలేదు. వాటర్ వర్క్సువారు పనిచేయడంలేదు. అందువల్ల మురికి నీరు వీధులలో పారి మలేరియాలాంటి వ్యాధులు వస్తున్నాయి. కాబట్టి యీ పరిస్థితులలో యీ హైదరాబాదు ప్రజలను ఎవరు కాపాడతారు? ఈ మురికి గుంటలలో పడి పసిపిల్లలు చనిపోవడం జరుగుతోంది. సబ్జిమండిలో 4 సంవత్సరాల బాలుడు ఒకడు డ్రెయినేజీకి సంబంధించిన గుంటలోపడి చనిపోయినాడు. ఈ డ్రెయినేజి ఓవర్‌ఫ్లో అవుతున్నది మూడు నెలల నుంచి అట్లాగే ఉన్నది. ప్రభుత్వం వారు ఎందుకు రిపేర్స్ తీసుకోవలడంలేదంటే కార్పొరేషన్‌వారు కోర్టుకు వెళ్లినారనే కాబట్టి యీ పనులు మేము చేయలేమని అంటున్నారు. కార్పొరేషన్‌వారు ఏమో యీ పనులు చేయడానికి ప్రభుత్వం స్వాధీనం చేసుకొందని అంటున్నారు. ఈ విధంగా యిద్దరూ పనులు చేయకుండా తప్పించుకుంటున్నారు. కాబట్టి కోర్టులో ఉన్న స్టే వేకేట్ చేయించాలి. యీ మెయిన్‌టెనెన్సు సిస్టమ్‌ను వాటర్ వర్క్సుకు తీసివేసి కార్పొరేషన్‌వారికి యివ్వాలి. అప్పుడే సక్రమంగా పనులు జరుగుతాయి. ఈ వర్షము నీరుపోవడానికి కార్పొరేషన్‌వారు యీ పనులు చేస్తున్నారు కాబట్టి వారే యీ డ్రెయినేజీ పనులు కూడా మాస్టే బాగుంటుంది. ఇపుడు హైదరాబాదు నగర కార్పొరేషన్‌లో కామాటోస్, లైన్‌మెన్ మొదలగు స్టాఫ్ లేక సతమతమవుతున్నారు. రోడ్లు సరిగాలేవు కోట్ల రూపాయలతో రోడ్లు వేస్తున్నారు. కాని డ్రెయినేజీ నీరుమూలంగా రోడ్లు కొట్టుకుపోతున్నాయి. కార్పొరేషన్‌లో మజ్దూర్‌వారు అధికారంలో ఉన్నారు కాబట్టి యీ విధంగా ప్రభుత్వం చేస్తున్నది. కాబట్టి యీ మెయిన్‌టెనెన్సు వర్కు కార్పొరేషన్‌కు యివ్వాలి. ఇపుడు బార్‌కాస్ నుంచి చాంద్రాయణగుట్టవరకూ 10 సంవత్సరాల నుంచి పైప్ లైన్ మెయిన్ రీమోడలింగు అవుతోంది. అక్కడ కేవలం డూప్లికేటు పైపులైను వేయడం ఎందుకు పూర్తిచేయడంలేదు? ఆనాడు నిజాం ప్రభుత్వంలో 1921లో డ్రెయినేజీ స్కీము మొదలుపెడితే 1931లో పనిపూర్తిచేయడం జరిగింది. ఈవేళ భారతదేశం మొత్తంలో హైదరాబాదు డ్రెయినేజీ సిస్టం ప్రసిద్ధిపొందింది, దేశంలో ఎక్కడాలేని డ్రెయినేజీ సిస్టం మన దగ్గర ఉంది. ఈనాడు పైప్ మెయిన్ యూజ్‌చేయాలి. అదే విధంగా కూకట్‌పల్లి నుంచి వచ్చే కె. మెయిన్ అంబర్‌పేటకు ఉంటే అది కొలాప్స్ అయిపోయింది. ఈ కె. మెయిన్‌కు 4,5 సంవత్సరాల నుంచి రీమోడలింగ్ పనిచేపట్టారు. ఇంతకు ముందు మేజర్ కాంట్రాక్టర్లకు, చిన్న కాంట్రాక్టర్లకు పోటీపెట్టి వ్యవహారం కోర్టులలో పడిపోయి 4 సంవత్సరాలు పని ఆగిపోయింది. 4 సంవత్సరాల తరువాత పని పార్శ్వంభమ్మెంది, పని ప్రారంభమ్మె కూడా 4 సంవత్సరాలు అయింది. కాని కె. మెయిన్ వర్క్సు ఇంతవరకు పూర్తిచేయలేదు. ఈ విధంగా ఎందుకు జాప్యం జరుగుతున్నది? హైదరాబాద్ మెట్రోపాలిటిన్ వాటర్‌వర్క్సు అండ్ సివరేజ్ బోర్డ్ క్రింద సక్రమంగా పనిచేయాలంటే పూర్తిగా మేజర్ వర్క్సు మాత్రం చేయండి, మెయిన్ లైన్స్ మాత్రం చేయండి, కాని మెయింటెనెన్స్ బోర్డుకి పోవద్దనీ చెపుతున్నాను. అసలు ఈనాడు మంచినీటినే సక్రమంగా సరఫరా చేయనీ దుస్థితి ఉంది. పాతనగరంలో డ్రెయినేజీ నీళ్లు మంచినీటి పైపుల్లో కలిసిపోయి కలుషితమ్మైన నీరు సరఫరా అవుతోంది, మేము ప్రతిరోజూ కలుషితమ్మైన నీరు సరఫరా అవుతోందనీ డిపార్ట్‌మెంట్ అధికారులకు చెపుతున్నా పట్టించుకొనే నాధుడులేడు.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్:– బిల్లు గురించి చెప్పండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– వాటర్‌వర్క్స్ వాళ్లు మంచినీళ్లు తాపుతారని అనుకొంటున్నాం, కాని డ్రైనేజ్ నీళ్లుత్రాగే దుర్గతి మాకు పట్టింది, వాటర్‌వర్క్స్ వారు సరిగి మెయింటెయిన్ చేయలేరు మేజర్ వర్క్స్‌ను మాత్రం వారికి ఇచ్చి మెయింటెనెన్స్‌ను కార్పొరేషన్‌కు ఇవ్వాలని కోరుతున్నాను. ఇక మూడు నెలలనుంచి పనులు జరగడంలేదు, రేపటి నుంచి అయినా పనులు జరగడానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలని కోరుతున్నాను. ఇక సబ్జెక్టమండిలో డ్రైనేజ్ కాలువలో పడి ఒక అమ్మాయి చనిపోయింది, అమె కుటుంబానికి ఎక్‌సగ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను.

شہری محمد احسان اللہ خان :۔ جناب ڈپٹی اسپیکر صاحب۔ آج جو بل پیش کیا گیا ہے اس تعلق سے عظیم حیدرآباد کے اندر میونسپل کارپوریشن ایک منتخبہ باڈی ہے۔ اس بل پر میں دو یا تین باتیں کہنا چاہتا ہوں۔ میٹروپولیشن واٹر ورکس کو حیدرآباد سیوریج بورڈ کے تحت کرنا چاہتے ہیں۔ حیدرآباد کو پینے کے پانی کے تعلق سے کئی بار گڑبڑ ہوئی۔ تلگو دیشم حکومت نے کئی بار وعدہ کی کہ حیدرآباد کو پینے کے پانی کی سہولت مہیا کی جائیگی۔ لیکن آج تک بھی وہ وعدہ پورا نہیں ہوا۔ اسکے باوجود پانی کے بل اتنے بڑھا دیئے گئے۔ میں سمجھتا ہوں ۵۰۰ فیصد تک کا اضافہ کیا گیا ہے۔ غریب عوام جو سلم علاقوں میں رہتی ہے انھیں پینے کا پانی نہیں مل رہا ہے۔ پھر اتنا بل کہاں سے ادا کرینگے۔ میں حکومت سے یہ درخواست کرتا ہوں کہ اس بل میں ایک ترمیم لائیں اور غریب عوام کو پانی مفت فراہم کریں۔ ان غریب لوگوں کے گھروں میں تقریباً ۵، ۶ سال سے پانی نہیں آرہا ہے۔ میٹر ریڈنگ دکھکر ان غریب لوگوں سے ۶۰،۶۰ روپئے وصول کررہے ہیں۔ اس بل میں ترمیم لانے کا مقصد یہ ہونا چاہئے کہ جتنے بھی بلس سربراہ کئے گئے ہیں جتنے بھی وہ لوگ پیسے بانڈہ دیئے ہیں ان لوگوں کو وہ پیسہ واپس کردیا جائے۔ میں کہونگا کہ جہاں کہیں پانی مہیا نہیں کیا جارہا ہے وہاں پر فوری پانی فراہم کیا جائے۔ دوسری چیز یہ جو بورڈ بنایا گیا ہے اسمیں چیف منسٹر کو ایکس افیشیو اور منسٹر اور عہدیداروں کو ممبر رکھا گیا ہے اس پر ہر پارٹی کے ممبرس نے اعتراض کیا ہے۔ چیف منسٹر کافی مصروف ترین آدمی ہوتے ہیں۔ وہ ہر میٹنگ میں شریک نہیں ہوسکتے۔ تلگو دیشم حکومت صرف اپنی ہی پارٹی کی بات کرتی ہے۔ عظیم تر حیدرآباد میں میونسپل کارپوریشن ایک منتخبہ باڈی ہے۔ تلگو دیشم حکومت ہر وقت سنٹرل حکومت پر شکایت کرتی ہے۔ وہ ہر انڈسٹری نہیں دیرہی ہے۔ یہاں پر میونسپل کارپوریشن بھی ایک منتخبہ باڈی ہے اسمیں سب ہی ممبرس عوام کے منتخبہ ہوتے ہیں۔ اس کارپوریشن پر مجلس اتحاد المسلمین پارٹی کا قبضہ ہے۔ آپ نے سیوریج بورڈ بنایا اور ڈرینیج سسٹم کررہے ہیں۔ اسکے لئے

آپ نے ۷۵ کروڑ روپیے کا بجٹ رکھا۔ آپ نے میونسپل کارپوریشن سے واٹر ورکس کے اختیارات چھیننے کیلئے ۲۸ ڈسمبر کو رات کے ۱۱ بجے ایک آرڈر نکالا۔ اگر آپ کو واٹر ورکس کو میونسپل کارپوریشن سے نکال دینا چاہ رہے تھے۔ میونسپل کارپوریشن سے بات کر سکتے تھے یہاں پر ایک منتخبہ باڈی ہے۔ اسٹانڈنگ کمیٹی کا چیرمن میئر اور ڈپٹی میئر ہیں۔ ان لوگوں سے بات چیت کرنے کے بعد لے سکتے تھے۔ جب آپ کو ورلڈ بنک سے پیسہ مل رہا تھا تو اچھی ہی بات تھی۔ لیکن بغیر کسی ممبر سے بات کر کے یہ اختیارات میونسپل کارپوریشن سے حاصل کرلیا۔ یہ انتہائی خراب بات ہے۔ یہ تو ایسا محسوس ہوتا ہے کہ یہاں پر ایک ڈکٹیٹر انداز میں کام ہو رہا ہے۔ آپ کو ورلڈ بنک سے ۷۵ کروڑ روپیے مل رہے تھے اور بنک یہ تجویز عائد کردی تھی کہ واٹر ورکس اور سیوریج بورڈ کو ایک جگہ کیا جائے اور ۱۰ لاکھ روپیہ کے جتنے بھی کام ہوتے ہیں وہ سب سیوریج بورڈ کے تحت کردیں۔ میں کہنا چاہتا ہوں کہ جتنے بھی دو لاکھ اور تین لاکھ کے کام ہوتے ہیں وہ کام میونسپل کارپوریشن کو دینا چاہیئے۔ دوسری بات یہ ہے کہ حیدرآباد سیوریج بورڈ کے اندر صرف عہدیداروں کو ممبر رکھا گیا ہے۔ میونسپل کارپوریشن ایک منتخبہ باڈی ہے۔ اسکے میئر، ڈپٹی میئر، اسٹانڈنگ کمیٹی کے چیرمن اور ہر پارٹی کے ایک ایک ایم ایل اے کو بھی بورڈ کا ممبر بنانا چاہیئے۔ میونسپل کارپوریشن بھی ایک منتخبہ باڈی ہے۔ مجبور ہوکر آپ کے خلاف کورٹ کا دروازہ کھٹکھٹانا پڑا۔ کورٹ سے بھی حکم التوا ملا۔ حیدرآباد میں روڈوں کا کیا حال ہے پانی کی لائن سے اور ڈرینج کی طرف سے جو ڈامر کی روڈیں تھیں وہ سب خراب ہوگئی ہیں۔ کوئی سڑک کی مرمت نہیں کروا رہے ہیں سڑکوں کی مرمت کرنیکا اختیار اب میونسپل کارپوریشن کو بھی نہیں رہا۔ واٹر ورکس ڈپارٹمنٹ میں عملہ بھی برائے نام ہے۔ میں حکومت سے یہ کہنا چاہتا ہوں کہ اس بل کو ھاؤز کمیٹی سے رجوع کریں۔ اس ھاؤز کمیٹی میں میونسپل کارپوریشن کے نمائندوں، میئر، اسٹانڈنگ کمیٹی کے چیرمن کو رکھا جائے اور ان لوگوں سے بات چیت کرنے کے بعد آپ اس بل کو پاس کر سکتے ہیں۔ واقعی آپ جمہوریت پر ایقان رکھتے ہیں۔ میں یہ کہنا چاہتا ہوں کہ آپ ڈکٹیٹر ذھن نہیں رکھنا چاہیئے۔ نہیں تو شہر برباد ہو جائیگا۔ شہر حیدرآباد میں طوفان اور بدبو کی وجہ سے بیماری پھیلنے کا اندیشہ ہے۔ اس بل کو پاس کرنے سے پہلے اس بل کو سلکٹ کمیٹی سے رجوع کیا جانا چاہیئے۔ اور اسمیں میئر، ڈپٹی میئر اور اسٹانڈنگ کمیٹی کے چیرمن، تلگو دیشم کے کارپوریٹر، بی جے پی اور مجلس اتحادالمسلمین اور تمام پارٹی کے کارپوریٹ کو بھی ممبرس رکھا جائے کیونکہ یہ سب عوام کے منتخبہ نمائندہ ہیں۔ میں پھر حکومت سے اپیل کرتا ہوں کہ اس بل کو ھاؤز کمیٹی سے رجوع کرنے کے بعد ہی پاس کرنا چاہیئے۔

శ్రీ నాయని నరసింహారెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు దేని గురించి బిల్లు ప్రవేశ పెట్టారో అది హైదరాబాదుకు చాలా అవసరం. అది చాలా కాలం మొదలే తీసుకొని ఉండవలసివుంది, ఆలస్యంగా తీసుకొన్నారు, అయినా ఫరవాలేదు కాని ఈ బోర్డుకు ముఖ్యమంత్రిగారికి ఛైర్మన్‌గా పెట్టారు, అలాకాకుండా మునిసిపల్‌శాఖ మంత్రిగారు ఛైర్మన్‌గా ఉంటే బాగుంటుందని మా పార్టీ అభిప్రాయం. ఇక స్థానిక శాసనసభ్యులను, ఒక్కొక్క పార్టీకి చెందిన ఒక శాసనసభ్యుడిని అందులో సభ్యులుగా పెడితే బాగుంటుంది. అదేవిధంగా మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులకు కూడా అందులో ప్రాతినిధ్యం కల్పించినట్లయితే బోర్డు ప్రజాస్వామ్యయుతంగా పనిచేసే అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. ప్రతిదానిలో ఆఫీసర్లనే నియమించి ప్రజలచేత ఎన్నిక్కెన ప్రతినిధులకు మంచిచెడ్డలు చర్చించే అవకాశంలేకుండా చేయడం సమంజసంకాదు. ఇంతకుముందు ఒక కమిటీవేశారు, అందులో ఇందిరాసేనారెడ్డిగారిని, శ్రీపతి రాజేశ్వర్‌రావుగారిని వేశారు. మీగతా పార్టీలవారికి అవకాశం ఇవ్వడంలేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఏ కమిటీలో చూసినా వాళ్ల పార్టీలవారినే వేసుకొంటున్నారు. డెమోక్రసీలో అన్ని పార్టీలవారికి అవకాశం ఇవ్వాలి, కాబట్టి ఈ బోర్డులో అన్ని పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులను సభ్యులుగా వేయాలని కోరుతున్నాను. ఆఫీసర్లను బోర్డులోవేస్తే ఫరవాలేదు, కాని ప్రజా ప్రతినిధులతోపాటు వారిని వేయాలని కోరుతున్నాను.

ఇక అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉండగా సంజీవయ్య పార్కు దగ్గర డ్రైనేజ్ కొరకు ఇనాగ్యురేషన్ చేశారు. వరల్డ్ బ్యాంకునుంచి లోన్ శాంక్షన్ అయింది. కాని సరోజిని పుల్లారెడ్డిగారు మునిసిపల్ మినిష్టరుగా ఉండగా ఎవరికి కాంట్రాక్టుకు ఇవ్వాలన్న విషయంలో తగాదావచ్చి పెండింగు అయిపోయింది. దానిని మళ్లీ ఈ ప్రభుత్వం చేపట్టింది చాలా సంతోషం. కాని ఈనాడు బాల్‌రెడ్డిగారు చెప్పినట్టు ప్రతీ ఇష్యూ కోర్టులోపడి పెండింగులో ఉండిపోతున్నది. నేను రెండుసార్లు 'జీరో అవర్'లో రెయిజ్‌చేశాను, లా మినిష్టరుగారు చెప్పారు, కోర్టునుంచి స్టేను తొలగించే ప్రయత్నం చేస్తామన్నారు, కాని ఆ ప్రయత్నం చేశారో లేదో తెలియదుకాని మూడు, నాలుగు నెలల నుంచి మా నియోజక వర్గంలో మొత్తం రోడ్లు కంపుఎత్తిపోతున్నాయి. దానివల్ల కలరా, మలేరియా వచ్చి ప్రమాదకర పరిస్థితి ఉంది. ఒక్క రోడ్డూ క్లీన్‌గాలేదు. అందువల్ల డ్రింకింగ్‌వాటర్, డ్రైనేజ్ రెండూ మెయింటెయిన్ చేయడానికి వారికి తగిన స్టాఫ్ ఉంది కాబట్టి రెండూ బోర్డు వారికి అప్పజెప్పాలన్న సజేషన్‌ను మంత్రిగారు ఆలోచించవలసిందిగా కోరుతూ, ఈ బిల్లును సమర్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, గౌరవనీయులు శ్రీ రంగారావుగారు మన రాజధానీ మహానగరమైన హైదరాబాదుకు సంబంధించి నీటిపారుదల, మురికిపారుదల మరియు కలుషిత నివారణ బిల్లును ప్రవేశపెట్టారు. కాని రంగారావుగారు మొత్తం విషయాలు, ఇందులోని సెక్షన్స్‌గాని, వివరాలుగాని వారు చదువుకున్నారో, అవగాహన చేసుకున్నారో, లేదో తెలియదు. నేను మాత్రం రెండు, మూడు సూచనలు చెప్పి ముగిస్తాను. ఈ మండల ఏర్పాటు అనేది చాలా ప్రమాదకరం. ఎందుకంటే దీనిలో ఛైర్మన్‌గా ముఖ్యమంత్రిగారు, ఉపాధ్యక్షులు సంబంధిత మంత్రిగారు, ఇతర అధికారులను

వేసుకున్నారు· తరువాత, ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకున్న కార్పొరేషన్ ఉన్నది· దాని గతి ఏమి అవుతుందో తెలియడంలేదు· దాని అధికారాలు ఏమిటో, దీని అధికారాలు ఏమిటో నాకు స్పష్టంగా చెప్పాలి· ఇప్పుడు పోటీ పరిపాలన వస్తున్నది· ఒకటి ఏమి మండల పరిపాలన, రెండవది ఏమీ కార్పొరేషన్ పరిపాలన· ఇక కార్పొరేషన్ చేయవలసిన పని ఏమి ఉన్నది ఏమీ లేదు· ప్రత్యక్షంగా ఎన్నికలు జరిగాయి కాని కార్పొరేషన్‌కు ఏమీ పనిలేదు· మురుగు నిరోధక చర్యలు తీసుకోవడానికి అధికారాలులేవు· నీరు సప్లయిచేసే అధికారం లేదు· పరిశుభ్రతచేసే అధికారంలేదు· కలుషిత నివారణచేసే అధికారంలేదు· కార్పొరేషన్‌కు ఏమీ అధికారంలేదు· మొత్తం అధికారాలను గుప్పిట్లో పెట్టుకుని యీ పోటీ పరిపాలనచేసి మన రాజధాని అయిన మహాపట్టణాన్ని దీని యొక్క పరిపాలన స్థంభించేందుకు ఇది ఒక పెద్ద కుట్ర అని నేను స్పష్టంగా చెప్పవలసి ఉంటుంది· ఎందుకంటే, కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా కార్పొరేషన్‌కు ఇప్పటికీ ఇవ్వలేదు· రూ· 20 కోట్లు ఇస్తే 5 కోట్లు మాత్రమే ఇచ్చారు· మీగతా రూ· 15 కోట్లు ఇప్పటికీ ఇవ్వలేదు· ఈ పనులన్నీ మేము చేస్తున్నామని ఇక కార్పొరేషన్‌కు ఏమీ ఇచ్చేది లేదని చెప్పవచ్చు· కార్పొరేషన్ మౌనంవహించవలసి ఉంటుంది· ఇంకేమీలేదు· ఇది పోటీ పరిపాలనకు వచ్చే బిల్లు· మంత్రిగారు మన యొక్క అంగీకారాన్ని ఏవిధంగా తీసుకోబోతున్నారో నాకు అర్థం కావడంలేదు· కార్పొరేషన్‌కు విదేశాల నుండి రూ· 250 కోట్లు లోన్ వచ్చింది· ప్రపంచ బ్యాంకు నుంచి వచ్చింది· దాన్ని మనం ఖర్చుచేయడంలేదు· ఆ డబ్బులు వస్తే గతంలో స్కెచ్లోన్‌కు అందించలేదు· ఇది గమనించవలసిన అవసరం ఉన్నది· ఒకటి నేను సూచిస్తున్నాను· అఖిలపక్ష పార్టీలను కూడా ఇందులో సభ్యులుగా పెడితే బాగుంటుంది· ముఖ్యమంత్రిని తీసివేయాల్సిన అవసరం ఉన్నది· శాసనసభ్యులకు కూడా స్థానం కల్పించాలి· ఛైర్మన్‌కు కూడా స్థానం కల్పించాలి· చీఫ్ మినిష్టరుగారు మొత్తం రాష్ట్రాన్ని చూడవలసిన బాధ్యత ఉన్నది· ఆయనకు ఇంత పెద్ద బాధ్యతను అప్పగించడం సరైంది కాదు· పురపాలకశాఖ మంత్రిగారిని ఛైర్మన్‌గా వేస్తే బాగుంటుంది· రంగారావుగారు, మీరు ఛైర్మెన్ అయితే బాగుంటుంది·

శ్రీ వి· రంగారావు:– ముఖ్యంగా ఈ బిల్లు ఉద్దేశంతో ఏదో అవగాహన చేసుకోకుండా మా వీరల్‌రెడ్డిగారు మాట్లాడినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నాను· అవగాహన చేసుకుని మాట్లాడితే చాల బాగుండేది· ఈ ముఖ్యోద్దేశం, ఈ చట్టాన్ని మిస్‌యూజ్ చేస్తున్నారు అనే ధోరణిలో మాట్లాడారు· బిల్లుని పూర్తిగా చదివి ఉంటారని కూడ నేను అనుకోవడంలేదు· అయినప్పటికి నా మిత్రుడు కాబట్టి నేను వారు వేసిన అవగాహన చేసుకుని వారికి సవివరంగా సమాధానం చెబుతున్నాను· ఇక్కడ ఏమీ లేదు; మీకు ఏమీ పవరు లేదు అన్నారు· అసలు ఆయనకి మున్సిపాలిటీకి సంబంధంలేదు· ఈ బోర్డుకిగాని, ఈ ప్రభుత్వానికిగాని ఈ కార్పొరేషనులో ఏవిధమైన చెయ్యికలుషడంగాని చెయ్యిపెట్టడంగాని ఏమీ జరగలేదు· ఇప్పటివరకు కార్పొరేషను వారికి ఉన్న పవర్సుని పూర్తిగా ఉపయోగించుకున్నారు+ వారు ఏమీ చేయడంలేదు· అసమర్థతతో వారు కొట్టుకుంటున్నారు· ఈ సంగతి వీరల్‌రెడ్డిగారికి తెలియదా?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– కార్పొరేషన్ నుంచి ఎన్నో పవర్సు ఇప్పటివరకు వారే తీసుకున్నారు·

శ్రీ వి. రంగారావు:– కార్పొరేషనుక డబ్బు ఏమీ ఇవ్వలేదనే అభిప్రాయం చెప్పారు. అది కరెక్టు కాదు. ఏప్పుడు ఏమి ఇచ్చామో, ఎంతెంత ఇచ్చామో చెబుతాను. ఉన్న కోటాలో ఇప్పటికి వారికి ఎంత డబ్బు ముట్టిందో చెబుతాను. ఉన్న కోటాలో ఇప్పటికి వారికి ఎంత డబ్బు ముట్టిందో చెబుతాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– హైదరాబాదు కార్పొరేషను పేయరు పాంగరు స్వాయికు చేశారు. అది తప్పా?

(ఇంటరప్షను)

శ్రీ వి. రంగారావు:– హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషను వారికి అనేక విధాల ఇప్పటికి 47 కోట్ల 20 లక్షల రూపాయల వరకు ఇవ్వడం జరిగింది. రూ. 10 కోట్ల 40 లక్షలు మున్సిపల్ కార్పొరేషనుకి హైదరాబాదు నగరాభివృద్ధికి ఒక కోటి 30 లక్షలు కులికుతుబ్‌షా నగరాభివృద్ధికి రూ. 4 కోట్ల 50 లక్షలు ఇచ్చాము. అంటే ఇవి అన్నీ హైదరాబాదు మెట్రోపాలిటన్ వర్కు షాపుకి రూ. 35 కోట్లు ఇచ్చాము అంటే ఇవి అన్నీ కూడ ఈ పట్టణానికి సంబంధించినవే. మొత్తం చూసుకున్నట్లయితే 115 కోట్ల రూపాయలు బడ్జెట్ అయితే మొత్తము స్టేటుకి వీరికి 47 కోట్ల రూపాయలు మేము ఇచ్చామని మనవిచేస్తున్నాను. రాఘవరెడ్డిగారు ఏమి అన్నారంటే అధ్యక్షులుగా ముఖ్యమంత్రిగారు కాదు, సంబంధిత మంత్రి ఉంటే బాగుంటుంది అన్నారు. ఎవరు ఉన్న ఒకటే అవుతుంది. వారి అభిప్రాయం చెప్పారు. దాని మీద వ్యాఖ్యానం ఉండవలసిన అవసరం లేదని. నేను అభిప్రాయపడుతున్నాను. ఇకపోతే వినమల్లయ్యగారు 35 శాతం గురించి అన్నారు. దానిని 35 శాతం మనూలు చేయము. మాగ్జిమమ్ 35 శాతం. అంటే 20 శాతం తీసుకోవచ్చు, 15 శాతం తీసుకోవచ్చు. నీటిసరఫరాకి తీసుకునే మొత్తం వచ్చులో దానికి వచ్చే ఆదాయంతో ఎంత ఇచ్చి మురుగుకు వచ్చే నరిపోతుందో అది పెర్సంటేజి. 35 మాగ్జిమమ్. ఇక దానికంటే పెరగడానికి వీల్లేదు అని. ఇక బాల్‌రెడ్డిగారు, అమానుల్లా ఖాన్‌గారు చెప్పారు. అనేక సమావేశాలు జరిపాము. దాంట్లో భాగముగానే ఈ బోర్డు వస్తూ ఉంది. ఈ బోర్డు ఎందుకు వస్తూ ఉంది అంటే మొట్టమొదట ఈ బోర్డు ఒకప్పుడు ఉంది. మళ్లీ దానిని పునరుద్ధరిస్తున్నాము. ఈ మహా పట్టణానికి మంచినీళ్ల సమస్య చాల ఎక్కువగా వేడిస్తూవుంది. దానిని ఏ విధంగా నివారించాలి, ఎవరెవరి సహాయం తీసుకోవాలి అని. దానితోబాటు డ్రెయినేజి కూడ ఉంది. మురుగుపారుదలను గురించి ఒకటి మనం గమనించవలసి ఉంది. బాల్‌రెడ్డిగారు చెప్పారు. ఇండియా మొత్తంలో గొప్పగా మురుగు పారుదల ఇక్కడనే ప్రారంభించారని. అది 5 లక్షల మంది జనాభా ఉన్నప్పుడు ప్రారంభించి చేయబడింది. గొప్పగా చేశారు. నేను ఏకీభవిస్తున్నాను. కాని అది ఎంత మందికి? 5 లక్షల జనాభాకు మాత్రమే. ఈవేళ 50 లక్షలు, 40 లక్షలు జనాభా ఉన్నాము. చెంబుడు నీళ్లుపోవడానికి పెట్టిన దాంట్లో రెండు బిందెల నీళ్లుపోస్తే పెకిరాక ఏమి అవుతుంది? మునిగిపోక ఏమవుతుంది? ఈ పట్టణానికి సహాయము చేయడానికి సిద్ధముగా ఉన్నాము. నేను కొత్త అయినా మొత్తం అర్థం చేసుకుంటున్నాను. అన్ని విధాల సహాయం చేయాలనే ఉన్నది. మురుగు అంతా వచ్చి రోడ్డుమీద పడుతోంది. (ఇంటర్షను)

వరల్డ్ బ్యాంకుని అప్పు అడగడం జరిగింది. నీటి సరఫరాను డ్రయినేజీని కలిపి మీరు ఒక బోర్డుని స్థాపించి పని కనుక ప్రారంభిస్తే ఇస్తామని అన్నారు. మన వారు రూ. 200 కోట్లు అడిగారు. వాళ్లు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. రూ. 75 కోట్లు ఇచ్చారు. 125 కోట్లు ఇంకా మనకు రావలసివుంది. దానికి వారు ఇచ్చిన నారమ్ను ప్రకారంగా ఈ బోర్డుని పెట్టాము. అది పాలించేది కాదు. పరిపాలనలో ఒక భాగము. అదే పరిపాలన చేసుకోవలసివస్తే చూద్దాము. అసెంబ్లీ మన చేతిలో ఉంటుంది. మళ్లీ మనం మార్చుకోవచ్చు. అందువల్ల ఈ పట్టణంలో మంచినీళ్ల కార్యక్రమం ముందుకు పోవడం కోసం ఇది ఉన్నది కాబట్టి దీనిని పాస్‌చేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, డ్రైనేజ్ గురించి సబ్‌జ్యుడీస్ ఉంది. కోర్టులో వ్యవుంది. మునిసిపల్ ఎలక్టెడ్ బాడీ కోర్టులో రిట్‌కు వెళ్లారు, ఇప్పుడు వ్యే ఉంది. నా సూచన ఏమంటే – యీ బిల్లును సెలక్ట్ కమిటీకి రిఫర్‌చేయండి. రిఫర్‌చేసి, మేయర్‌ను స్టాండింగ్ కమిటీ మెంబర్సును, కార్పొరేషనులో ఉన్న ఫ్లోర్ లీడర్సును ఆఫ్ ఆల్ పార్టీస్‌ను పిలిపించి నెగోషియేట్‌చేసి వ్యే వెక్టేట్ చేయించండి. పెద్ద వర్క్సు ఉంటే – మోర్ దాన్ 10 ల్యాక్స్ ఉంటే – మీరు చేయండి, లెస్ దాన్ 10 ల్యాక్స్ ఉంటే కార్పొరేషనుకు యివ్వండి. లేకపోతే డ్రేన్స్‌లో అయ్యే చోకేజ్ అవి అన్నీ ఎట్లా చేస్తారు? నేను కొత్తగా వచ్చాను, గుర్తులేదు అంటే ఎట్లా? రూ. 41 కోట్లు యిచ్చామంటే పుట్టినప్పటి నుండి 41 కోట్లా? ఎక్కడ? గ్యాంట్సు లేవు. మునిసిపల్ కార్పొరేషనులో పనిచేసే వారికి జీతాలులేవు. మొదటి తారీఖున యివ్వలసిన జీతం 25వ తారీఖున యిస్తున్నారు, మీకు గుర్తులేదా?

శ్రీ వి. రంగారావు:– దానికి దీనికి సంబంధంలేదు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– దీనిని సెలక్ట్ కమిటీకి రెఫర్ చేయండి. ఇది సబ్‌జ్యుడీస్ అవుతుంది.

శ్రీ వి. రంగారావు:– అధ్యక్షా, చిన్న సవరణ – మొట్టమొదట ప్రవేశపెట్టవలసివుంది ప్రభుత్వం తరఫున యీ సవరణను ప్రతిపాదిస్తున్నాను. బిల్లులోని 60 (4) సబ్ క్లాజును పూర్తిగా తొలగించడానికి ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– ఈ బిల్లు సెలక్ట్ కమిటీకి రెఫర్ చేయకపోతే మేము వాకౌటు చేస్తాము. సబ్‌జ్యుడీస్ అవుతుంది, కోర్టులో వ్యవుంది. బిల్లు ఎట్లా పాసు అవుతుంది? సెలక్ట్ కమిటీకి పంపించండి. మేయర్‌ను పిలిచి నెగోషియేట్ చేయండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, హైదరాబాదు మెట్రోపాలిటన్ వాటర్ సప్లయి అండ్ సివరేజ్ బోర్డుకు మా పార్టీ వ్యతిరేకం కాదు. మెజారు వర్క్సు – రూ. 75 కోట్సోకాదు. రూ. 250 కోట్లు అయినా ఖర్చుపెట్టి హైదరాబాదు నగరములో ఏరకంగా డ్రైనేజ్ సిస్టం కావాలో ఆ రకమైన సిస్టంపెట్టి రీమోడల్ చేయండి, మాకు అభ్యంతరంలేదు. కాని చిన్న చిన్న లైన్స్‌వేసి మేయిన్‌టినెన్స్ వర్కు చూడమనేది కార్పొరేషను వారి స్వాధీనములోనే ఉండాలి. దీనిని వాటరు వర్క్సు స్వాధీనములో పెట్టడం జరిగింది. అప్పటి నుండి అంటే

మూడు నెలల నుండి నయాపైసా పనిచేయడంలేదు. సిటీ అంతా కంపు కొట్టిపోయింది. ఎక్కడ చూచినా డ్రైనేజీ వాటరు పొంగిపొరలిపోతుంది. అందుకని మెయిన్‌టెనెన్సును తిరిగి కార్పొరేషనుకు యివ్వాలని కోరుతున్నాను. కార్పొరేషను నేమ తీసుకువచ్చింది మేజరు వర్కుల కొరకు కాదు, సివరేజ్ బోర్డు విషయములో కాదు. కేవలం మెయిన్‌టెనెన్సు విషయములో తెచ్చారు. అందుకని మెయిన్‌టెనెన్సు వెంటనే కార్పొరేషను స్వాధీనపరచి నగర ప్రజలను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ నాయని నర్సింహారెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు, యిది పరిపాలించే బాడీకాదు అన్నారు. అయినప్పుడు పురపాలకశాఖ మంత్రిగారు దానికి చైర్మన్‌గా ఉండి, ఎలక్ట్ అయినటువంటి శాసనసభ్యులతో, ఎన్నిక అయినటువంటి మునిసిపల్ కార్పొరేషను ప్రతినిధులతో ఒక కమిటీని వేయండి, దానితో ఆ బోర్డును ఏర్పాటు చేయండి. ఆ బోర్డును అట్లా చేయకపోతే, మీరు ఆఫీసర్సు, ముఖ్యమంత్రిగారు కూర్చునే నడిపించుకుంటామంటే మేము యీ బిల్లును సపోర్టు చేయము, అపోజ్ చేస్తాము, అవసరమైతే వాకౌట్ చేస్తాము. దీనిని కన్సిడర్ చేయాలి. ఎలక్టెడ్ యం॰ఎల్॰ఏస్॰ను తీసుకోకుండా, అఫిషియల్స్‌ను వేసుకొని మీరు నడిపించుకుంటారా?

శ్రీ వి॰ రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, దీనిలో రెండు విషయాలు ఎమర్జ్ అయినవి. నెంబరు 1, మేయరు లేకుండా దానికి గౌరవం ఉండదు, రెండవది సిటీ లెజిస్లేటర్సుకు దానిలో రిప్రజంటేషను ఉంటే ఎఫెక్టివ్‌గా ఉంటుంది. ప్రభుత్వము కూడ అమలుచేయడంలో యిబ్బంది ఉండదు, కన్‌ఫ్రంటేషన్‌కు అవకాశం ఉండదు. మేయర్‌ను, సిటీ యం॰ఎల్॰ఎస్॰ను ఎసోసియేట్ చేసుకుంటే బాగుంటుంది. దానివల్ల ప్రమాదం ఏమీ లేదు. మీరు దానిని అపిషియల్ అమెండుమెంటుగా ఒప్పుకుంటే బాగుంటుంది.

శ్రీ వి॰ రంగారావు:– అధ్యక్షా, నేను ముందే మనవిచేశాను, యీ బిల్లు ఎందుకు వెంటనే యీ రూపం దాల్చిందనేది. వరల్డ్ బ్యాంకు వారితో కావలసిన ఏర్పాట్ల కొరకు యీ బిల్లును ఏర్పాటు చేయడం జరిగింది. కార్యరూపములోకి వచ్చింది. ఈ బిల్లును అలస్యం చేయడానికి వీలులేదు. వారు అడిగినది కాదనడంలేదు. కావాలంటే ఎప్పుడైనా దీనికి సవరణలు చేసుకోవచ్చు. ఆ రైటు మనకు ఉంది. దానాని కాదనడంలేదు. అందుకని ముఖ్యంగా నేను మిత్రులను కోరేదేమంటే – ఇప్పుడు దీనిని యిక్కడ యాజ్ యిటీజ్‌గా ఒప్పుకోండి. కార్యక్రమం నడుస్తూ ఉంటుంది. పట్టణ శ్రేయస్సు తప్ప దీని ద్వారా అధికారులు పరిపాలకులుగాని ఏదో లాభం పొందాలనే అభిప్రాయం లేదు. ముఖ్యంగా యిక్కడ మంచినీటి విషయములో గాని డ్రైనేజ్ బాగుచేయాలనే విషయములో గాని అతి తొందరలో ఒక కార్యరూపందాల్చి ఏదైనా చేయాలనే ఉద్దేశముతో ఉన్నాము తప్ప వేరే దురుద్దేశం ఏమీ లేదు. దుర్బుద్ధి ఏమీ లేదు. దీనికి అలస్యం కాకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ డి॰కె॰ సమరసింహారెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు బిల్లు యొక్క ఉద్దేశాలు చెప్పారు. దాని మీద సభ్యులు మాట్లాడారు. కాని మంత్రిగారు ఎంతసేపు చెప్పినా

రు· 200 కోట్లు వస్తున్నాయని అన్నారు· సిటీని యింప్రూవ్ చేయాలన్నారు· అందుకని మేము కూడ యింతసేపు కూర్చుని ఒప్పుకోడానికి సిద్ధపడినాము····

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:– దానిలో మేయరును పెడితే, యం·ఎల్·ఎ·లను పెడితే వారు ఆ రు· 200 కోట్లు యివ్వరా? అదేమి లేదు· అందుకని దానిలో వారిని పెట్టండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అట్లా 200 కోట్ల రూపాయల కార్యక్రమం చేస్తామన్నప్పుడు ఒక అమెండుమెంటు యిక్కడ యివ్వడము జరిగింది·

In sub-clause (2) (c) of clause (3) insert the following as (i), (j), (k) and reletter the existing paras (i), (j), (k) as (l), (m), (n) respectively.

(i) Mayor of Municipal Corporation of Hyderabad – Ex-Officio Director.

(j) Three Corporators of Municipal Corporation of Hyderabad be elected by the Municipal Corporation of Hyderabad Director.

(k) Three Members of State Legislature to be elected by State Legislative Assembly – Directors. అని పెట్టాలని అమెండుమెంటు యివ్వడం జరిగింది· దానిని మంత్రిగారు సానుభూతితో పరిశీలించాలని కోరుతున్నాను· 200 కోట్ల రూపాయల కార్యక్రమము యిక్కడ జరుగుతుందన్నప్పుడు, సిటీ నుండి ప్రజల చేత ఎన్నుకోబడిన కార్పొరేటర్సును, మేయరునే గాకుండా సిటీకి యం·ఎల్·ఏస్ అందరి పాత్ర అందులో వుండడం చాలా అవసరము· అందులో ఏ పద్ధతిలో ఖర్చు పెడుతున్నారు, ఏ విధంగా దుర్వినియోగం అవుతున్నది, ప్రజల రిక్వయిర్‌మెంట్సు ఏమిటి అనే విషయాలు చూడడానికి వారికి వీలుంటుంది, కాబట్టి వారిని అందులో పెట్టడం బాగుంటుందనేది అందరి అభిప్రాయము· మంత్రిగారు దీనిని సానుభూతితో పరిశీలించాలి· ముఖ్యమంత్రిగారు వున్నారంటే వారికి మల్టిఫేరియస్ యాక్టివిటీస్· దానికితోడు – అదర్ దాన్ లెజిస్లేటివ్ యాక్టివిటీస్ – యింకా వేరే యాక్టివిటీస్ చాలా వున్నవి· వారికి సభ అటెండు కావడానికే టైము లేదు· ఎందుకంటే వారు కాళహస్తివోయి టెంపుల్స్ చుట్టూ తిరిగి – ఆఫీసర్సును తీసుకుపోయి ఎవరిని రానీయకుండా – ఆరు గంటల సేపు సినిమా షూటింగ్ స్థలం చూసుకోడానికి టైము వుంటుందిగాని దీనికి టైము వుండదు· అందుకని దానిలో మేయరును వుంచండి, శాసనసభ్యులను పెట్టండి, సమంజసంగా వుంటుంది· మంత్రిగారినే దానికి అపీషియల్ అమెండుమెంటును యివ్వమనండి, మా వైపునుండి పెడితే వారికి కష్టం అనిపిస్తుందేమో అందుకని ఆ అమెండుమెంటును వారినే తీసుకువచ్చి యిన్‌కార్పొరేట్ చేయమనండి· అప్పుడు ఎలాంటి యిబ్బంది లేకుండా ఒప్పుకుంటాము, బిల్లు పాసు చేస్తాము·

శ్రీ వి· రంగారావు:– సమరసింహారెడ్డిగారికి తెలియనిది ఏముంది? అన్నీ వారికి తెలుసు· టైము వారికేపోతుంది, ఏమిటో లాభం?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారిని ఒక్క మాట చెప్పమనండి. ఆ అమెండుమెంటును అఫిషియల్ అమెండుమెంటుగా తీసుకురానాలనే అభిప్రాయం వుందా లేదా అనేది. వారు అది ఒప్పుకుంటే చూచే మాట చెప్పవలసిన అవసరం లేదు.

శ్రీ వి. రంగారావు:– ఒక్క మంత్రి ఒప్పుకునేదా యిది?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– ఇంకెవరు, మేరే, మంత్రిగారు. కలక్టివ్ రెస్పాన్సిబిలిటి వుంటుంది. ఒకవేళ మంత్రిగారు ఒప్పుకోకపోతే Our party cannot be a party to it. వారిని చెప్పమనండి. దానిని బట్టి మేము చేసే నిర్ణయం ప్రకటిస్తాం.

శ్రీ వి. రంగారావు:– నన్ను చెప్పనివ్వండి. నేను చెప్పిన తరువాత మీరు ఆలోచిస్తూ ఉంటే అడగండి. మీది మీదే, మాది మాదే అంటే అది వేరు. అందరమూ కూర్చొని...

శ్రీ నాయని నరసింహారెడ్డి:– మీరు ఎమెండుమెంటు ఒప్పుకొంటారా లేదా?

శ్రీ వి. రంగారావు:– ఏ ఎమెండుమెంటు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– రాఘవరెడ్డిగారు ఇచ్చిన ఎమెండుమెంటు ఏముంటే ఉన్నదో దానిని మేము అందరమూ బెబుతున్నాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాఘవరెడ్డిగారు ఇచ్చిన దానిమీద వారు చెప్పారు.

శ్రీ వి. రంగారావు:– ఈ ఎమెండుమెంటులో మేయర్‌ని తీసుకోమని రాఘవరెడ్డిగారు చెప్పారు. ఇక్కడున్నటువంటి బిల్లులో కమీషనర్‌ను తీసుకొన్నారు. దానిని తీసివేయారి. వ్వే అఫిషియల్?

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– ఐ.ఏ.ఎస్. ఆఫీసర్‌ను ఎందుకు తీసుకొంబారు? మేయర్‌ని ఎందుకు తీసుకోరు? గవర్నమెంటుకి సిగ్గు కావాలి. మీకు సిగ్గు లేదు

డా॰ అల్లాడి వి. రాజకుమార్ (సికిందరాబాద్):– అధ్యక్షా, సిగ్గులేదు అంటూ మాట్లాడడం బాగోలేదు.

శ్రీ వి. రంగారావు:– సిగ్గు లేదా అని అనడం తప్పు అని తెలియక మాట్లాడుతున్నారు. వారు ఉర్దూ పండితులు, తెలుగులో సిగ్గు అనేమాట చాలా తప్పు.

శ్రీ వి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఐ విల్ సజెస్ట్ టు ద్ లెక్ దిస్. అఫీషియల్ ఎమెండుమెంటు తెస్తే సలహాలు తేవడం కొత్తకాదు. అది తేవడం వల్ల ఇక్కడ లీడర్ ఆఫ్ ది హౌస్ లేరు కాబట్టి మంత్రిగారికి ఏమీ ప్రమాదం లేదు. మేము మేయరును కూడా కాంప్రెహెన్సివ్‌గా బ్రాడ్ బేస్డ్ కమిటీగా వేయమంటున్నాము. శాసనసభనుంచీ సభ్యులుండాలి మేయర్ తప్పకుండా ఉండాలి. రాఘవరెడ్డిగారు ఇచ్చిన ఎమెండుమెంటు క్లాజ్ 3'లో అంగీకరిస్తున్నారా? లేదా? నా సలహా ఏమంటే కన్సరన్డ్ సెక్రటరీస్‌తో కన్సల్ట్ చేయండి వారి సలహా తీసుకోండి లెజిస్లేచర్ మినిస్టరుగారు ఉన్నారు. చీఫ్ విప్ ఉన్నారు మీరు కన్సల్ట్‌చేసి అప్పుడు ఈ బిల్ పాస్ కావాలి అందాము. మీరు దీనిని ఒప్పుకొంటారా? లేదా? మేయర్‌ని ఉంచుతారా లేదా? ఎం.ఎల్.ఏస్ రిప్రజెంటేటివ్స్‌ని ఉంచుతారా లేదా? కౌన్సిలర్లను

రిప్రజెంటేటివ్స్‌గా ఉంటారా లేదా? ఈ మూడిటిమీద చెప్పండి· దీనికి బదులుగా చప్పాసీలను డఫేదారులను పెడతామని కాంట్రవర్షియల్‌గా చెప్పకండి·

శ్రీ ఏ· ధర్మారావు:– మీకు ఒక్కడికే అధికారం లేదనుకుంటే సి·ఎం·గారు వచ్చేదాకా రేపటికి పోస్ట్‌పోన్ చేయండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– కావాలంటే రేపటిదాకా ఆలోచించుకోమన్ని చెప్పండి అధ్యక్షా· అఫిషియల్ ఎమెండుమెంటు మూవ్ చేస్తాము రేపటికి అని చెప్పమనండి· మాకేమీ అభ్యంతరం లేదు·

శ్రీ వి· రంగారావు:– అది కాదండీ· దీనికి నేను రిప్లయి చెబుతాను· తరువాత మీకు ఇష్టం ఉన్నా లేకపోయినా మేము ఈ బిల్లు చేయదలచుకొన్నాము· తెగేదాకా లాగితే, నేనా వెనక్కు పోయేది? ఎవరికి తోచింది వాళ్లు చెబితే నేను ఎందుకు ఇక్కడ? నన్ను చెప్పనివ్వండి·

శ్రీ ఏ· ధర్మారావు:– తమరికి పూర్తిగా అధికారాలున్నాయి అంటే మంచిదే· అది లేదు అనుకొంటే ముఖ్యమంత్రిగారు వచ్చేదాకా ఆగండి· మేము సరిపెట్టుకొంటాము·

శ్రీ వి· రంగారావు:– ఫస్ట్ దీనికి రిప్లయి ఏమిటి అంటే మేము ఇదివరకే కార్పొరేషన్ నుంచే కమీషనర్‌ను తీసుకొన్నాము· అదే విధంగా ఇక్కడ 4లో 16 – 78 – 23లో ఇది ఏదయితే కోరారో అది ఉంది మా బిల్లులో, దానిలో·····

శ్రీ డి· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, ఏమిటి ఇది? వారు ఏమి చెబుతున్నారు?

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ (సుజాతానగర్):– అధ్యక్షా, మంత్రిగారికి మనవిచేసేది ఏమంటే ఈ ఎమెండుమెంటు క్లియర్‌గా ఉంది· దానిలో చెప్పిన విషయాన్ని వారు సావధానంగా కాస్తంత దానిని వారు అధ్యయనం చేస్తే, దానిని ఒప్పుకోవడమా, కాదా అన్నది ఇప్పుడు రామచంద్రారెడ్డిగారు చెప్పారు· మేము ఇక్కడ కూర్చున్న వాళ్లు కూడా చెప్తాము· అది అంగీకరిస్తే సమస్య పరిష్కారం అవుతుంది· అంగీకరించడానికి ఏమయినా ఇబ్బంది ఉంటే రేపటికి పోస్ట్‌పోన్ చేయండి· మేము అందరమూ అలాగే బ్రిజరీ బెంచెస్ కూడా కలెక్టివ్‌గా దానిని ఆమోదించడానికి వీలుంటుంది· ఆ రకంగా జటిలం కాకుండా ఉండే మార్గాన్ని తమరు నిర్ణయించి రేపటికి పోస్ట్‌పోన్ చేసినా ఫర్వాలేదు· కాలయాపన చేసి ఎందుకు? రంగారావు గారికి చెప్పడం కుదరడం లేదు· కుదరడంలేదంటే వారు న్యూనతగా భావించకుండా, అన్యథా భావించకుండా ఎందుకంటే ఒకటి క్లియర్‌గా ఉంది· సర్క్యులేట్ అయింది మన దగ్గర ఉంది· అధ్యక్షా, దానికి వచ్చినట్లయితే సమస్య కొంచెం సునాయాసంగా పరిష్కారం కావడానికి వీలుంటుంది·

శ్రీ వి· రంగారావు:– పరిష్కారం ఏముంది? బిల్ పాస్ చేయడమే కదా·

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ:– వారు ఇబ్బంది పడకుండా రేపటికి వాయిదా వేయండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు పెట్టిన ఎమెండుమెంటుకు అంగీకరిస్తారా, లేదా?

శ్రీ వి. రంగారావు:– అన్నీ ఆలోచించి బిల్లు పెట్టాము. దానిలో ఏ విధమయిన మార్పు లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న ధోరణిలో ప్రవర్తిస్తున్నారు. ఈ ప్రభుత్వ వైఖరిపట్ల మా తీవ్ర నిరసన తెలియజేస్తున్నాను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికయిన శాసనసభ్యులను మరియు మేయర్‌ను, కార్పొరేటర్స్‌ను కించపరచే విధంగా వీళ్లు ఈనాడు ప్రవేశపెట్టిన ఈ బిల్లు మొత్తం శాసనసభ్యుల గౌరవానికి భంగకరంగా ఉన్నటువంటి పరిస్థితి ఉంది. ప్రజాస్వామ్య ప్రియులకు గొడ్డలి పెట్టు. దీనిని వ్యతిరేకిస్తూ మా పార్టీ తరపున మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ (ఐ) పార్టీ సభ్యులు వాకౌట్ చేసారు)

శ్రీ మహ్మద్ రజాబ్ అలీ:– అధ్యక్ష, రాఘవరెడ్డిగారు, జక్కా వెంకయ్యగారు మొదలగు ప్రభృతులు పెట్టిన ఎమెండుమెంటు ఏదయితే ఉన్నదో చాలా డెమోక్రటిక్ మెంటరను దానిలో సమ్మిళితము చేసేదానికి, దోహదము కలిగించే దానికి అది చాలా మంచి ఎమెండుమెంటు కూడా. దాని విషయంలో మేము ఎంత చెప్పినా అడవికి వెన్నెల కాసినట్లుగా ఉంది. ఇంతగా మేము మనవిచేసేది ఏమంటే ఒకటి కోర్టులో పెండింగ్‌లో ఉంది. స్టేలో ఉంది. రెండు. బరువు భారాలన్నీ అనఫిషియల్ చేతిలో పెట్టి దేబిరించడం అన్న పద్ధతి దానిలో కలుగజేసారు, ఆ చట్టంలో. అది కొంచెం డెమోక్రటిక్ మెథడ్‌కు చాలా దూరంగా ప్రయాణం చేస్తున్నది కాబట్టి అలాంటి చట్టాన్ని మేము అందరమూ ఏకగ్రీవంగా పాస్ చేసామని కాకుండా ఎమెండుమెంటును అంగీకరించడం లేదు. కాబట్టి నిరసనగా వాకౌట్‌చేసి వెళ్లిపోతున్నాము.

(సి.పి.ఐ. పార్టీ సభ్యులు వాకౌట్ చేసారు)

శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు):– అధ్యక్ష, బిల్లును మేము ఎమెండుమెంటు తెచ్చాము. ఈ ఎమెండుమెంటును ప్రభుత్వ డెప్యూటీ బెంచెస్ నుంచే ఆమోదిస్తారని ఆశించాము. ఇప్పుడు ఆమోదించనందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఎం. పార్టీ సభ్యులు వాకౌట్ చేసారు)

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్ష, మేము ఇంతగా ప్రభుత్వాన్ని కోరినప్పుడు పెద్దలయిన రంగారావుగారు ఒప్పుకొంటారని అనుకొన్నాము. కానీ ఒకటి మీ దృష్టికి తీసుకురాదలచుకొన్నాము. హైదరాబాదు పాత పట్టణానికి కులీకుతుబ్‌షా బోర్డును 1981లో స్థాపించడం జరిగింది. తరువాత, నందమూరి తారకరామారావుగారు, వారే ఛైర్మన్‌గా ఉన్నారు. అయితే దానిలో ఒకసారి మాత్రమే 1985లో వీఱవడం జరిగింది. ఇంతవరకూ బోర్డుద్వారా పిలవలేదు. ముఖ్యమంత్రిగారికి ఎన్నో పనులుంటాయి. కాబట్టి మునిసిపల్ శాఖామాత్యులు ఛైర్మన్‌గా ఉండాలని కోరుతున్నాను. అందులో సభ్యులు ఎవరు అనే దానిలో ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ మేయర్, కార్పొరేటర్స్‌కు సభ్యత్వం ఇవ్వాలి. అదే విధంగా సిటీలో ఉన్న ఎం.ఎల్.ఎ.లకు బోర్డులో స్థానం కల్పించాలని అన్నాము. ఆ ఎమెండుమెంటు

ప్రభుత్వం ఎట్టకేలకు ఒప్పుకోవడం లేదు· తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అంటున్నారు· ఇవ్వాళ సిటీ ప్రజలను కాపాడాలని మేము ఇంతగా కోరినప్పటికీ మేము బోర్డుకు వ్యతిరేకం కాదు· డ్రైనేజీ యొక్క మెయిన్ లైన్స్ ఇంతగా తీసుకోవడానికి మేము సమర్థించిన వాళ్లం· బి·జే·పి· వాళ్లం· దానికి మెయిన్‌టెనెన్స్ కార్పొరేషన్‌కు తిరిగి ఇవ్వమని అన్నాము· మా మాట పట్టించుకొనే నాధుడు లేడు· కాబట్టి ఇది చెప్పినా వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదు కాబట్టి మా పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము·

(బి·జె·పి· సభ్యులు వాకౌట్ చేసారు)

శ్రీ నాయుని నరసింహారెడ్డి:– వడ్డి రంగారావుగారు ప్రజాస్వామ్యవాది· పాత కాంగ్రెస్ మనిషని అనుకొన్నాము కానీ తెలుగుదేశంలోకి వెళ్లిన తరువాత ఆయన కూడా నియంతృత్వ ధోరణులలోకి పోతున్నారు· అంటే నాయకుడు ఎలా వున్నారో ఆయన ఫాలోయర్ కూడా అలాగే తయారు అయినారు కాబట్టి ఈ నియంతృత్వాన్ని మాత్రం మేము తప్పకుండా ప్రతిఘటిస్తున్నాము· వ్యతిరేకిస్తాము· ఇప్పుడు మంత్రిగారు సవరణకు ఒప్పుకోలేదు కాబట్టి డిక్టేటోరియల్‌కు వ్యతిరేకంగా మేము వాక్‌అవుట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము·

(జనతాదళ్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ :— జనాబ్ స్పీకర్ సాహబ్ - బోర్డ్ మే చీఫ్ మినిస్టర్ కో చేర్మన్ బనాయా గయా హై ఇస్కే బజాయ్ మినిస్టర్ కో చేర్మన్ బనాయా జాయే ఔర్ మెంబర్స్ మునిసిపల్ కార్పొరేషన్ కే జో నుమాయిందే హై ఉన్హే రఖా జాయే - ౧౦ లాఖ్ రుపయే సే కమ్ జో భీ కామ్ హోతా హై వో కామ్ మునిసిపల్ కార్పొరేషన్ కో కరనే కే లియే దేనా చాహియే తాకి సెపరేట్ బోర్డ్ కో - మైనే జో భీ తజావీజ్ రఖా హై ఉస్ ఏక్ అఫిషియల్ ట్రీట్‌మెంట్ కే తౌర్ పర్ లాయీ ఔర్ ఉస్కో మంజూర్ కరీం - ఆప్ నే మేరే తజావీజ్ కో ఖుబూల్ నహీం కర్ రహే హైం ఔర్ యహ్ కహ్ రహే హైం కి యే చీజేం మేరే ఇఖ్‌తియార్ మే నహీం హైం - ఇస్కా మతలబ్ యహ్ హై కి యహాం పర్ జమ్‌హూరియత్ కీ బాత్ సునా నహీం చాహ్‌తే హైం - మునిసిపల్ కార్పొరేషన్ ఏక్ మంత్రీ కీ బాడీ హై - ఇన్ కార్పొరేటర్స్ కీ బాత్ భీ సునా నహీం చాహ్ రహే హైం - మైం ఇస్ పర్ ఇహ్‌తిజాజ్ కర్‌తే హుయే హమారీ పార్టీ కీ జానిబ్ సే వాక్ ఔట్ కర్‌తా హూం -

(ఇసీ సమయ జనాబ్ మహమ్మద్ అమానుల్లా ఖాన్ గారు వాక్ ఔట్ చేశారు)

శ్రీ సి· ఆనందరావు :— తరిమి లానే కే ఇఖ్‌తియార్ నహీం హై నహీం బల్కి తరిమి లానే కీ కోయీ జరూరత్ నహీం హై -

Mr. Deputy Speaker:- The question is--

"That the Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1989 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE - 2

Mr. Deputy Speaker:- There are no amendments to clause-2

Mr. Deputy Speaker:- There are no amendments to clause-2. The question is --

"That Clause - 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-2 was added to the Bill

CLAUSE - 3

Sri N. Raghava Reddy:- Sir, I beg to move that --

"In sub-clause (2) (c) of clause 3, insert the following as (i), (j), (k) and reletter the existing paras (i), (j), (k) as (l), (m), (n) respectively.

"(i) Mayor of Municipal Corporation of Hyderabad - Ex-Officio Director.

(j) Three Corporators of Municipal Corporation of Hyderabad to be elected by the Municipal Corporation of Hyderabad - Director.

(k) Three members of State Legislature to be elected by State Legislative Assembly - Director."

Mr. Deputy Speaker:- Motion moved.

The Question is --

"In sub-clause (2) (c) of clause-3, insert the following as (i), (j), (k) and reletter the existing paras (i), (j), (k) as (l), (m), (n) respectively.

"(i) Mayor of Municipal Corporation of Hyderabad-- Ex-Officio Director.

(j) Three Corporators of Municipal Corporation of Hyderabad to be elected by the Municipal Corporation of Hyderabad - Director.

Three Members of State Legislature to be elected by State Legislative Assembly - Director."

(Pause)

The amendment was negatived.

Mr. Deputy Speaker:- The Question is --

"That Clause - 3, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-3 was added to the Bill

CLAUSES 4 TO 15

Mr Deputy Speaker:- There are no amendments to Clauses 4 to 15.

The question is --

"That Clauses 4 to 15 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 4 to 15 were added to the Bill.

CLAUSE - 16

Sri N. Raghava Reddy:- Sir, I beg to move --

"That for sub-clause (4) of clause 16 add the following proviso --

'Provided that copy of the Audit Report shall be placed on the Table of the State Legislature at its next session.'

Mr. Deputy Speaker:- Amendment moved.

The question is --

"That for sub-clause (4) of clause 16 add the following

'Provided that copy of the Audit Report shall be placed on the Table of the State Legislature at its next Session."

(Pause)

The motion was negatived.

Mr. Deputy Speaker:- The question is --

"That Clause 16 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clause 16 was added to the Bill.

CLAUSES 17 TO 21

Mr. Deputy Speaker:- The question is--

"That Clauses 17 to 21 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 17 to 21 were added to the Bill.

CLAUSE - 22

Sri N. Raghava Reddy:- Sir, I beg to move--

"Add the following proviso to clause 22.

'Provided that such rates shall subject to the approval by the State Legislature.".

Mr. Deputy Speaker:- Amendment moved.

The question is---

"That add the following proviso to clause 22.

'Provided that such rates shall subject to the approval by the State Legislature."

(Pause)

The amendment was negatived.

Mr. Deputy Speaker:- The question is that----

"Clause 22 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 22 was added to the Bill.

CLAUSE 23 TO 27

Mr. Deputy Speaker:- There are no amendments to Clause 23 to 27.

The question is---

"Clauses 23 to 27 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clauses 23 to 27 were added to the Bill.

CLAUSE - 28

Sri V. Ranga Rao (Minister for Municipal Admn.):- Sir, I beg to move--

"That in clause 28 for 'The Board may, subject to the payment by the Corporation of such charges as the Board may

determine, provide gratutious supply of wholesome water' substitute The Board may, provide free of charges, gratutious supply of wholesome water".

Mr. Deputy Speaker:- Amendment moved.

The question is---

"That in clause 28 for 'The Board may, subject to the payment by the Corporation of such charges as the Board may determine, provide gratutious supply of wholesome water' substitute. The Board may, provided free of charges, gratutious supply of wholesome water".

(Pause)

Mr. Deputy Speaker:- The question is---

"That Clause 28, as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 28, as amended, was added to the Bill.

CLAUSES 29 TO 41

Mr. Deputy Speaker:- There are no amendments to Clauses 29 to 41.

The question is---

"That Clauses 29 to 41 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and clauses 29 to 41 were added to the Bill.

CLAUSE - 42

Sri N. Raghava Reddy:- Sir, I beg to move---

"That in sub-clause (1) (b) of clause 42 insert the words is delivered; after the words "after a bill" and before the words "for such charges and sums".

Mr. Deputy Speaker:- Amendment moved.

The question is---

"That in sub-clause (1) (b) of clause 42 insert the words 'is delivered' after the words 'after a bill' and before the words for such charges and sums".

(Pause)

The amendment was negatived.

Mr. Deputy Speaker:- The question is---

"That Clause 42, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and clause 42, was added to the Bill.

CLAUSES 43 TO 47

Mr. Deputy Speaker:- The question is---

"That clauses 43 to 47 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and clauses 43 to 47 were added to the Bill.

CLAUSE - 48

Mr. Deputy Speaker:- There is one official amendment.

Sri V. Ranga Rao:- Sir, I beg to move---

"In sub-clause (1) of clause 48 for "for the execution of the work under this Chapter" substitute "for the execution of internal water supply connections of a premises".

Mr. Deputy Speaker:- Amendment moved.

The question is---

"In sub-clause (1) of Clause 48 for "for the execution of the work under this Chapter" substitute "for the execution of internal water supply connections of a premises".

(Pause)

The motion was adopted and the amendment was carried.

Mr. Deputy Speaker:- The question is---

"That Clause 48, as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 48, as amended, was added to the Bill.

CLAUSES 49 TO 54

Mr. Deputy Speaker:- There are no amendments to Clauses 49 to 54.

The question is---

"That Clauses 49 to 54 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clauses 49 to 54 were added to the Bill.

CLAUSE - 55

Sri N. Raghava Reddy:- I beg to move---

"That in clause 55 for 'twenty five percent' substitute 'twenty per cent".

Mr. Deputy Speaker:- Amendment moved.
The question is---

"That in clause 55 for 'thirty five per cent' substitute "twenty per cent".

(Pause)

The amendment was negatived.

Mr. Deputy Speaker:- The question is---

"That clause 55 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and clause 55 was added to the Bill.

CLAUSES 56 TO 59

Mr. Deputy Speaker:- The question is---

"That clauses 56 to 59 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and clauses 56 to 59 were added to the Bill.

CLAUSE - 60

Sri V. Ranga Rao:- Sir, I beg to move---

"That sub-clause 4 of Clause 60 may be delited."

Mr. Deputy Speaker:- Motion moved.
The question is---

"That sub-clause 4 of clause 60 be delited".

(Paus

Amendment was carried.

Mr. Deputy Speaker:- The question is---
"That Clause 60, as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 60, as amended, was added to the Bill.

CLAUSES 61 TO 72

Mr. Speaker:- There are no amendments to Clauses 61 to 72. The question is---

"That Clauses 61 to 72 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clauses 61 to 72 were added to the Bill.

CLAUSE - 73 CLAUSE - 73

Sri V. Ranga Rao:- Sir, I beg to move---

"In sub-clause (1) of clause 73 for "for the execution of the work under this chapter" substitute "for the execution of the work under this chapter relating to internal sewerage connections of a premises".

Mr. Deputy Speaker:- Amendment moved.

The question is---

"In sub-clause (1) of clause 73 for "for the execution of the work under this chapter" substitute "for the execution of the work under this chapter relating to internal sewerage connections of a premises".

(Pause)

The amendment was carried.

Mr. Deputy Speaker:- The question is---

"Clause 73, as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and clause 73, as amended, was added to the Bill.

CLAUSES 74 TO 79

Mr. Deputy Speaker:- There are no amendments to Clauses 74 to 79. The question is---

"That clauses 74 to 79 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clauses 74 to 79 were added to the Bill.

CLAUSE - 80

Sri N. Raghava Reddy:- Sir, I beg to move---

"Add the following proviso at the end of clause 80.

"Provided that such regulations shall be placed on the Table of the State Legislature and subject to such modifications as approved by the State Legislature".

Mr. Deputy Speaker:- Amendment moved.

The question is---

Add the following proviso at the end of clause 80.

"Provided that such regulations shall be placed on the Table of the State Legislature and subject to such modifications as approved by the State Legislature".

(Pause)

The amendment was negatived.

Mr. Deputy Speaker:- The question is---

"That Clause 80, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 80, was added to the Bill.

CLAUSES 81 TO 91

Mr. Deputy Speaker:- The question is---

That clauses 81 to 91 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clauses 81 to 91 were added to the Bill.

CLAUSE - 92

Mr. Deputy Speaker:- There are two Official amendments.

Sri V. Ranga Rao:- Sir, I beg to move---

(1) In item (d), in sub-item (ii) of sub-clause (2) of clause 92 for 'delivered at that office' substitute "if such person cannot be found, is".

(2) In item (b) in sub-clause (3) of clause 92 for 'last knowing' substitute 'the land or building".

Mr. Deputy Speaker:- Amendment moved.

The question is---

(1) In item (d) in sub-item (ii) of sub-clause (2) of clause 92 for "delivered at that office" substitute "if such person cannot be found, is".

(2) In item (b) in sub-clause (3) of clause 92 for "last knowing" substitute "the land of building".

(Pause)

The amendments were carried.

Mr. Deputy Speaker:- The question is---

"That Clause 92 as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and the Clause 92, as amended, was added to the Bill.

CLAUSES 93 TO 120

Mr. Deputy Speaker:- There are no amendments to Clauses 93 to 120.

The question is---

"That clauses 93 to 120 do stand part of the Bill".

(Pause)

The motion was adopted and clauses 93 to 120 were added to the Bill.

IST AND IIND SCHEDULES

Mr. Deputy Speaker:- There are no amendments to Ist and IInd Schedules. The question is---

"That Ist and IInd Schedules do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Ist and IInd Schedules were added to the Bill.

III RD SCHEDULE

Mr. Deputy Speaker:- There are 4 official amendments to IIIrd schedule.

Sri V. Ranga Rao:- Sir, I beg to move---

(1) In the Third Schedule delete section 64 sub-section (1) in column (1) and the entries relating there to in column (2) thereat.

(2) In column (1) of the Third Schedule for the expression "Section 64 read with sub-section (6) of Section 48" substitute the expression Section 48 (4) read with sub-section (4) of Section 73".

(3) In column (1) of Third Schedule for the expression "Section 64 read with sub-section (8) of Section 48" substitute the expression "Section 48 (3) read with sub-section (3) of Section 73".

(4) In column (1) of Third Schedule for "Section 65" substitute "Sections 49 and 74".

Mr. Deputy Speaker:- Amendment moved.

The question is---

(1) In the Third Schedule delete section 64 sub-section (1) in column (1) and the entries relating thereto in solumn (2) thereat.

(2) In column (1) of Third Schedule for the expression "Section 64 read with sub-section (6) of Section 48"

substitute the expression Section 48 (4) read with sub-section (4) of Section 73".

(3) In column (1) of Third Schedule for the expression "Section 64 read with sub-section (8) of Section 48% substitute the expression "Section 48 (3) read with sub-section (3) of Section 73".

(4) In column (1) of Third Schedule for "Section 65" substitute "Sections 49 and 74."

(Pause)

The amendments were carried.

Mr. Speaker:- The question is---

"IIIrd Schedule, as amended, do stand part of the Bill".

(Pause)

The motion was adopted and the IIIrd Schedule, as amended, was added to the Bill.

CLAUSE - 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Deputy Speaker:- The question is---

"Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri V. Ranga Rao:- Sir, I beg to move---

"That the Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1989 be passed".

Mr. Deputy Speaker:- Motion moved.

The question is---

"That the Hyderabad Metropolitan Water Supply and Sewerage Bill, 1989 be passed".

(Pause)

The motion was adopted and the Bill was passed.

Mr. Deputy Speaker:- Now (8-13 pm) the House is adjourned to meet again at 8-30 am to morrow.

(The House then adjourned at 8-13 pm till 8-30 am on Tuesday, 1989.)